# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారం, మార్చి 1, 2012

పదహారవ సమావేశము, సంపుటము III, నంబరు. 12

ఖరనామ సం. ఫాల్గుణ శు. 8

**THURSDAY, THE 1ST MARCH , 2012**

**SIXTEENTH SESSION, VOLUME III, NO.12**

**11 PHALGUN, 1933 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |

శ్రీ టి.బి. జయచందర్

శ్రీ ఎస్. దుర్గాప్రసాద్

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్‌కుమార్

**మార్షల్** : శ్రీ సి.హెచ్.వి. శెట్టి

**చీఫ్ రిపోర్టర్** : శ్రీమతి పి. శివదీక్ష

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**అధికార నివేదిక**

**గురు వారం, మార్చి 01, 2012**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమం ః

   విషయం : వాయిదా తీర్మానాల తిరస్కరణ.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

3. ప్రకటన.

4. అర్జీలు.

5. బడ్జెటుపై చర్చ.

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2012, మార్చి 1 వ తేది, గురువారం

## పదహారవ సమావేశపు పన్నెండవ రోజు

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR.CHAIRMAN: Today, I have received four Adjournment Motion Notices.

The First Adjournment Motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu & Others regarding need to discuss about the recent proposal of the Government to drop the execution of Sujala Sravanthi Irrigation Project has been disallowed.

The Second Adjournment Motion notice given by Sri Jalli Wilson Garu & Others regarding need to take necessary steps to protect the Wakf and Endowments Lands in the State and to safeguard them from encroachers, has been disallowed.

The Third Adjournment Motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu, regarding need to discuss about inaction of the government on encroachment of Wakf and Endowments lands in the State has been disallowed.

The Fourth and the last Adjournment Motion notice given by Sri M.V.S. Sarma Garu and other regarding need to discuss about the proposal to drop the Sujala Sravanthi and Kanthalapalli Irrigation Projects which are meant for development of Backward areas in North Andhra has also been disallowed.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, జల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, ఎం.వి.ఎస్. శర్మ, డా. కె. నాగేశ్వర్ తాము ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసుల మీద మాట్లాడే అవకాశం ఇవ్వాలని తమ, తమ స్థానాలలో నిలబడి కోరసాగారు)

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, మాకు ఐదు నిమిషాలు మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన తరువాత డిస్–లౌ చేయండి.

మిస్టర్ ఛైర్మన్ ః అలాగే.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానిక సంస్థలు ) ః అధ్యక్షా, మాకు ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే.. సుజల స్రవంతి అనే ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇది ప్రత్యేకించి విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించిన సాగునీటి ప్రాజెక్ట్. ఇది అమలు జరిగితే బాగుంటుందని ఆశించాం. కాని, నిన్న మీడియాలో ప్రభుత్వం దీనిని డ్రాప్ చేసుకుంటుందని, ప్రస్తుతానికి దీనిని టేకప్

చేసే పరిస్థితులు లేవని వార్తలు వచ్చాయి. కాబట్టి దీని మీద ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. జలయజ్ఞానికి ప్రియార్టీలు నిర్ణయించేటప్పుడు ఆ ప్రియార్టీలు ఏమిటో మాకు తెలియడం లేదు. ఏమి ప్రియార్టీలు ఫిక్స్ చేశారో వాటి గురించి మాకు చెప్పండి. ఏ ప్రాజెక్టును ఎప్పటి లోపు పూర్తి చేస్తారు, ఏ ప్రాజెక్టుకు ఎంత అమౌంట్‌ను ఎప్పుడెప్పుడు కేటాయిస్తారనే విషయాలను వివరంగా చెపితే స్థానికంగా ఉన్న ప్రజలకు ఒక అవగాహన ఉంటుంది. జలయజ్ఞంలో తీసుకున్న ప్రాజెక్టులలో ఏ ప్రాజెక్టు పూర్తవుతుంది, ఏ ప్రాజెక్టు పూర్తవదు, ఎప్పటిలోపు పూర్తవుతాయనే విషయాలు తెలుస్తాయి కాబట్టి వీటి గురించి వివరణను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం ఉంది. సుజల స్రవంతి ప్రాజెక్టును టేకప్ చేయకపోతే మాత్రం ఈ మూడు జిల్లాలలోనూ ముఖ్యంగా సాగునీరు లభ్యమయ్యే అవకాశాలు ఉండవు కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. సుజల స్రవంతి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తారా? లేదా? ఈ ప్రాజెక్ట్ టెండర్ స్టేజిలో ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను ఎప్పుడు ప్రారంభిస్తారనే దాని మీద ఒక స్టేట్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) : అధ్యక్షా, జలయజ్ఞంలో భాగంగా డిక్లేర్ చేసిన రెండు మేజర్ ప్రాజెక్టులైన బాబు జగజ్జీవన్‌రాం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పి.వి.నరసింహారావు గారి పేరు మీద ఉన్న కంతానపల్లి ప్రాజెక్ట్, వరంగల్ ఈ రెండింటిని విరమించుకోవడం మంచిదని సిఫారసులు చేసినట్లు మాకు తెలిసింది. ఈ సిఫారసులను ప్రభుత్వం తిరస్కరించి, జలయజ్ఞం ప్రాజెక్టుల షెడ్యూల్లో వాటిని ప్రాధాన్యతా క్రమంలో అమలు జరపాలనేది మా విజ్ఞప్తి. ఆ రకమైన ప్రకటన ప్రభుత్వం చేయాలని మేము కోరుతున్నాం. ఈ రెండూ వెనుకబడిన ప్రాంతాలు. విశాఖపట్టణం జిల్లాలో ఉన్న కాస్త నీరు స్టీల్ ప్లాంట్‌కు, ఇతర పరిశ్రమలకు తరలి పోతుంది. అక్కడి రైతులు గత మూడు దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతున్నారు. ఈ ప్రాజెక్టు లేకపోతే విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని మెట్ట ప్రాంతాలు శాశ్వతంగా కరవు ప్రాంతాలుగా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ప్రభుత్వం రైతుల ఆందోళనను గమనించి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం తిరస్కరించి, ప్రజలకు ఒక స్పష్టమైన హామీని ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) : అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో నీటి వసతి ఎంత తక్కువగా ఉన్నదో మీకు బాగా తెలుసు. దేవాదుల ప్రాజెక్ట్ వస్తుందని ఎన్నో రోజుల నుండి ఎదురు చూస్తున్నాం. ఈ ప్రాజెక్ట్ వస్తుందని ఎన్నికల ముందు వాగ్దానాలు చేశారు. కాంట్రాక్టర్లతో చర్చలు జరుగుతున్నాయన్నారు. ఈ విధంగా ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం, తరువాత ఏవో కారణాల వల్ల వదులుకున్నామని చెప్పడం జరుగుతోంది. దీనిని ఏమనాలో నాకైతే తెలియడం లేదు.

తెలంగాణ ప్రాంతంలో ఉన్న నీటి వసతిని దృష్టిలో పెటుకొని దేవాదుల ప్రాజెక్టును కంటిన్యూ చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను.

శ్రీ జల్లి విల్సన్ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మన రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమ, కోస్తా, హైదరాబాద్‌తో సహా తెలంగాణ ప్రాంతంలో ఉన్న వక్ఫ్ భూములన్నీ ఈరోజు అన్యాక్రాంతమవుతున్నాయి. 1995 చట్ట ప్రకారం సుప్రీంకోర్టు, హైకోర్టు ఇచ్చిన తీర్పులను అనుసరించి ఆ భూములను రక్షించవలసిన ప్రభుత్వం రక్షించలేనటువంటి పరిస్థితి కనబడుతోంది. పైగా పెద్ద, పెద్ద పారిశ్రామిక వేత్తలకు, ఐటీ కంపెనీలకు, ఓడ రేవులకు, విమానాశ్రయాల వంటి రకరకాల వాటికి కేటాయించడం వల్ల ముస్లింలకు చెందిన వక్ఫ్ భూములన్నీ ఈరోజు అన్యాక్రాంతమవుతున్నాయి. వాటికి రక్షణ లేకుండా పోతుంది. అలాగే, రాష్ట్రంలో లక్షలాది ఎకరాలున్న దేవాదాయ, ధర్మాదాయ భూములు కూడా ఈరోజు అన్యాక్రాంతమైపోతున్నాయి. ఆ భూములకు రక్షణ అనేది లేకుండా పోతుంది. అంతేగాకుండా, ఈ భూములను కౌలుకు చేసుకుంటున్నటువంటి పేద రైతులకు కూడా సరైన రక్షణ లేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాబట్టి, రాష్టంలో అన్యాక్రాంతమవుతున్న, ఆక్రమణలకు గురవుతున్న లక్షలాది ఎకరాల వక్ఫ్ భూములు, దేవాదాయ,ధర్మాదాయ భూములన్నింటికి రక్షణ కల్పించి, వాటిని సరైన విధంగా ఉపయోగపడే పద్ధతిలో చేయాలని ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఆ సందర్భంగా, దీనిని చర్చకు ఆమోదించవలసిందిగా తమను కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, వక్ఫ్ భూములు, దేవాదాయ భూములకు సంబంధించిన విషయం చాలా తీవ్రమైనది. దీనిని సభలో చర్చించాల్సిన అవసరం ఉంది. మొన్ననే వక్ఫ్ భూములకు సంబంధించిన 19 దస్త్రాలు మాయమైన సంఘటనను మనం చూశాం. ప్రధానమైన విషయం ఏమిటంటే.. వక్ఫ్ భూముల మీద ప్రభుత్వానికి నియంత్రణ లేదు. నియంత్రణ కోసం ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. హిందూ ఎండోమెంట్ కమిటీ ఉన్న విధంగానే, వక్ఫ్ భూములకు సంబంధించి ఒక ప్రత్యేకమైన కమిషనరేట్‌ను ఏర్పాటు చేసి దానికి ఒక ఐ.ఏ.ఎస్ అధికారిని కమీషనర్‌గా నియమించినప్పుడు మాత్రమే వక్ఫ్ భూములకు రక్షణ ఉంటుంది. ఇప్పుడు వక్ఫ్ బోర్డుకు కేవలం ఒక సీ.ఈ.వో ఉన్నాడు. ఆ సీ.ఈ.వో చెపితే ఎవరూ వినరు. దాని వల్ల, వక్ఫ్ భూములన్నీ అన్యాక్రాంతమవుతున్నాయి. అదే విధంగా, 1.45లక్షల ఎకరాల గాను, 86,500 వేల ఎకరాల భూములు కబ్జా అయ్యాయని శ్రీ ఎ.కె. రహ్మాన్, డెప్యూటీ ఛైర్మన్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ 2009 వ సంవత్సరంలో ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చింది. ఇన్ని వేల ఎకరాల భూములను అన్యాక్రాంతం చేసినా చర్యలు తీసుకోలేదు. అదే విధంగా, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో పి.వి. నరసింహారావు బ్రిడ్జి క్రింద ఉన్న 108 ఎకరాల భూమిని ముతవల్లీ పేరు మీద అమ్ముకున్నారు. దాదాపు రూ.108కోట్లు విలువ చేసే భూమిని అమ్ముకుంటే ఇటీవల కాలంలో వచ్చిన

కలెక్టర్ కూపీ లాగి ఆ భూములను స్వాధీనం చేసుకోమని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. అయినా చర్యలు తీసుకోవడం లేదు. మరొక విషయం, ఇప్పటికైనా వక్ఫ్ భూములకు సంబంధించిన రికార్డులను అన్ని జిల్లాలలో భద్రపర్చాల్సిన అవసరం ఉంది. వాటిని కంప్యూటరీకరణ చేయాల్సిన అవసరం ఉంది. ఈ అంశానికి సంబంధించి ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) ః అధ్యక్షా, హైదరాబాద్ నగరంలో 65 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్ మాజీ కలెక్టర్ నవీన్ మిట్టల్ గారు అక్రమంగా ప్రయివేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారు. దాదాపు రూ.2030కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రయివేటు వ్యక్తులకు ఇష్టం వచ్చినట్లు ఇస్తే..

MR. CHAIRMAN ః Dr. Nageshwar Garu, you are taking the name of the Senior Officer. Why don't you come under Rule-70 ( Call Attention).

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, నేను క్వశ్చన్ కూడా ఇచ్చాను కాని మీరు అనుమతించలేదు. ఆయన ప్రభుత్వ భూములను అక్రమంగా ప్రయివేటు వ్యక్తులకు ఇచ్చారు కాబట్టి ఆయన పేరును చెప్పడానికి నేను వెనుకాడదలచ లేదు.

MR. CHAIRMAN ః Dr. Nageshwar Garu, No, No. That is alright. My submission is that you can give notice under Rule-70. So that I can give notice to the Government and the Government can immediately answer to those points. Otherwise, it will go on one sided.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, ఈ అంశాన్ని గతంలో కూడా సభలో ప్రస్తావనకు తీసుకువచ్చినప్పుడు ఆయన మీద విచారణ జరిపామని హోం మంత్రి గారు సమాధానమిచ్చినా ఆ విచారణ రిపోర్ట్‌ను ఇప్పటివరకు సభకు ఇవ్వలేదు. ఆ రిపోర్ట్ గురించి లాస్ట్ సెషన్‌లో మున్సిపల్ శాఖామాత్యులు గారిని అడిగితే ఆయన నాకు సంబంధం లేదన్నారు. ఈ రిపోర్ట్‌ను డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ తయారు చేసి ముఖ్యమంత్రి గారికి పంపించారు. దీనిలో ప్రభుత్వ పెద్దల జోక్యం ఏమైనా ఉందా? ఎందుకు అవినీతి అధికారులకు పదోన్నతి కల్పిస్తున్నారు? ప్రభుత్వంలో ఉన్నటువంటి రాజకీయ పెద్దలకు కూడా ఈ భూకుంభకోణాల్లో సంబంధం ఉందని చెప్పమనండి. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయడం మా విధానమని చెప్పమనండి. లేదంటే అవినీతి అధికారులకు ప్రమోషన్లు ఇవ్వడమే మా ప్రభుత్వ విధానమని చెప్పమనండి.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః అధ్యక్షా,..

MR. CHAIRMAN : Mr. **Naradasu Laxman Rao, t**here is no notice from your side. I am going according to the papers which I have received and you can't go out of the way. Dr. K. Nageshwar has given notice.

**Madam, (Addressing Minister for Home) there is a Psycho problem in the State. Some people personally telephoned to me and telling with regard to barbaric incident. It was also published in the daily news papers. My Senior Advocate also brought to the notice of Psycho problem in the State. *Prima facie*, it was took place in Visakhapatnam later the incident took place in two places i.e. Mangaligiri and Tenali of Guntur District. One Couple was also attacked by the Psycho.** But, **there is no response from the Government side whether to deny it or to take any precautionary measures in catching the accused. Minister for Home you have to clear the issue.** దాని గురించి కొంచెం క్లియర్ చేస్తే బాగుంటుంది. మొత్తానికి సంఘటనలు జరిగాయి. చైన్ లాకెళ్లతాడు. సెల్ ఫోన్లు కూడా లాక్కెళ్లతాడు. **But, the Police Department was not able to catch the accused person so far.**

శ్రీమతి పి. సబిత ( మహేశ్వరం) ః అధ్యక్షా, నిన్న కూడా జిల్లా ఎస్.పీ గారితో ఈ విషయంపై మాట్లాడాను. ఈ సైకోను పట్టుకోవడానికి ఒక టీంను కూడా ఏర్పాటు చేశారు. వాళ్లు కూడా సైకో గురించి ఎలర్ట్‌గానే ఉండడం జరిగింది. తొందరనే యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ ః చాలా రోజులైంది. ఇంతకు ముందు విశాఖపట్టణంలో కూడా జరిగింది. ఎందుకు వస్తుంది ఈ ప్రాబ్లమ్ . అసలు ప్రాబ్లమ్ ఏమిటి? . Why proper measures were not taken to catch the accused. సైకిల్ మీద వస్తాడు లాక్కెళ్లుతున్నాడని వార్తలు వస్తున్నాయి. సెల్ ఫోన్‌ను లాక్కెళ్లితే దానిలో నెంబర్లుంటాయి. Kindly, instruct the Police Administration and furnish a detailed report to the House.

శ్రీమతి పి. సబిత ః అధ్యక్షా, నివేదిక తీసుకొని సభకు సమర్పిస్తాను.

MR. CHAIRMAN ః Now, I will take up the Question Hour.

**రోడ్డు ప్రమాదాల నివారణ**

ప్రశ్న నెం. 6295 (91)

సర్వశ్రీ అరికెల నర్సారెడ్డి, ఇబ్రహీమ్ బిన్ అబ్దుల్లా మస్కతి, దాడి వీరభద్రరావు, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోనూ హైదరాబాదు మహానగరం పరిధిలోనూ గత 5 సంవత్సరాలలో సంవత్సరం వారీగా సంభవించిన రోడ్డు ప్రమాదాలు, మరణించిన, గాయపడిన వ్యక్తుల సంఖ్య ఎంత;

ఆ) ప్రమాదాలు నివారించడానికి చేపట్టిన చర్య ఏమిటి?

ఇ) ప్రమాదాలు నివారించడానికి గత ఐదు సంవత్సరాల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన గ్రాంటుల వివరాలు ఏమిటి?

ఈ) రోడ్డు భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక సంస్థను ఏర్పాటు చేసి, పటిష్టపరచడానికి చేపట్టిన చర్య ఏమిటి?

**గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు ః (శ్రీమతి పి. సబిత)**

అ) రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా సంభవించిన రోడ్డు ప్రమాదాలు, మరణించిన, గాయపడిన వ్యక్తుల సంఖ్యను సంవత్సరం వారీగా సూచిస్తున్న వివరణ ః

-2-

| వరుస సంఖ్య | సంవత్సరం | ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం | | |
|---|---|---|---|---|
| | | ప్రమాదాల సంఖ్య | మరణించిన వ్యక్తుల సంఖ్య | గాయపడిన వ్యక్తుల సంఖ్య |
| 1 | 2007 | 45225 | 13798 | 63170 |
| 2. | 2008 | 46389 | 14529 | 64526 |
| 3. | 2009 | 44164 | 14792 | 59506 |
| 4. | 2010 | 44019 | 15533 | 57262 |
| 5. | 2011 | 42869 | 15100 | 55812 |

జి.హెచ్.ఎం.సి పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా సంభవించిన రోడ్డు ప్రమాదాలు/మరణించిన, గాయపడిన వ్యక్తుల సంఖ్యను సంవత్సరం వారీగా సూచిస్తున్న వివరణః

| వరుస సంఖ్య | సంవత్సరం | జి. హెచ్. ఎం. సి | | |
|---|---|---|---|---|
| | | ప్రమాదాల సంఖ్య | మరణించిన వ్యక్తుల సంఖ్య | గాయపడిన వ్యక్తుల సంఖ్య |
| 1 | 2007 | 6981 | 1654 | 6368 |
| 2. | 2008 | 6839 | 1657 | 6028 |
| 3. | 2009 | 6221 | 1551 | 5837 |
| 4. | 2010 | 6201 | 1608 | 5800 |
| 5. | 2011 | 6491 | 1717 | 6144 |

-3-

బి) ప్రమాదాలను నివారించడానికి ఈ క్రింది చర్యలను చేపట్టడమయింది.

i) జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, ఇతర రోడ్ల పై ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశంవున్న ప్రాంతాలను గుర్తించి, భద్రతా చర్యలుగా స్పీడ్ బ్రేకర్లు, డివైడర్లు, రేడియం స్టిక్కర్లు, జీబ్రా క్రాస్‌లైన్లు మొదలగువాటిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడమయింది.

ii) రెగ్యులర్ డ్రైవ్‌లను నిర్వహించి మద్యంతాగి వాహనాలు నడిపే డ్రైవర్ల పై కేసులను నమోదు చేయడమవుతున్నది.

iii) ప్రమాదాలు నివారించడానికి, ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశం వున్న ప్రాంతాలలో సిగ్నల్ మార్కింగ్ బోర్డులను, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేడయమయింది.

iv) జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై బెల్టు షాపులును అనధికార రెస్టారెంట్లను మూసివేయడానికి చర్యలు చేపట్టడమయింది.

v) ప్రమాదాలు అధికంగా జరుగుతున్న బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి బయోమెట్రికల్ సవరణలకొరకు రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖలకు పంపడమయింది.

vi) రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడమయింది.

vii) ట్రాఫిక్ ఉల్లంఘనలను నివారించడానికి వివిధ ప్రధాన కూడళ్లలో నిఘా కెమెరాలు, ఎర్రలైటు కెమెరాలను ఏర్పాటు చేయడమయింది.

సి) రోడ్డు ప్రమాదాలు నివారించడానికి గత ఐదు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన గ్రాంటులను సూచిస్తున్న వివరణ :

| వరుస సంఖ్య | ఆర్థిక సంవత్సరం | విడుదల చేసిన నిధులు (రూ. లక్షలలో) | | |
|---|---|---|---|---|
| | | కేంద్ర ప్రభుత్వం | రాష్ట్ర ప్రభుత్వం | మొత్తం |
| 1 | 2007-08 | ఏమీలేవు | ఏమీలేవు | ఏమీలేవు |
| 2. | 2008-09 | 200.00 | 100.00 | 300.00 |
| 3. | 2009-10 | 700.00 | 322.00 | 1022.00 |
| 4. | 2010-11 | 563.00 | 162.00 | 725.00 |
| 5. | 2011-12 | 941.52 | 244.96 | 1186.48 |
| | **మొత్తం** | **2404.52** | **828.96** | **3233.48** |

డి) బి.ఆర్.టిని పటిష్టపరచడానికి ఈ క్రింది చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. రాష్ట్రంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ ప్రణాళికకు సంబంధించిన విషయాలను మాత్రమే పరిష్కరించడానికి, రోడ్డు భద్రతా సంస్థ, ట్రాఫిక్ ప్రణాళిక (బి.ఆర్.టి) కొరకు అదనపు డి.జి.పి. హోదాలో రోడ్డు భద్రత, ఎక్స్-కేడర్ పదవిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

రోడ్డు భద్రత, ట్రాఫిక్ ప్రణాళిక సంస్థను (బిఆర్టి) పటిష్టపరచడానికి సిబ్బంది కొరకు ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

రోడ్డు భద్రతా, ట్రాఫిక్ ప్రణాళిక సంస్థను (బిఆర్టి) పటిష్టపరచడానికి ఇన్ఫోసిస్ మద్దతు తీసుకోవడమయింది.

10.20 AM

جناب ابراہیم بن عبداللہ مسقطی (Sri Ibrahim Bin Abdullah Masquati): صاحب! بات یہ ہے کہ سڑکوں کا آج یہ معاملہ ہے کہ اطراف جو سڑکیں ڈالی جارہی ہیں، یہ سیدھے نہیں ڈالی جارہی ہیں، چوطرف سے سڑکیں رکھنے کی وجہ سے بھی حادثات ہو رہے ہیں۔ دوسری بات یہ ہے کہ ہر روڈ پر شراب خانے آج بھی موجود ہیں۔ آپ بول رہے ہیں کہ شراب پی کر گاڑی نہیں چلا سکتے۔ کوئی ڈرائیور ایسا نہیں ہوتا جو گاڑی روک کر، اور شراب لے کر پیے، اور پھر گاڑی چلائے، ہر جگہ یہی ہورہا ہے۔

جناب چیرمین (Mr.Chairman): بہت سے لوگ گاڑی چلاتے ہوئے سیل فون پر بھی بات کرتے ہیں۔

جناب ابراہیم بن عبداللہ مسقطی (Sri Ibrahim Bin Abdullah Masquati): جی ہاں! سیل فون پر بھی بات کرتے ہیں، اور کافی تفصیل سے دنیا بھر کی باتیں کی جاتی ہیں۔ مگر سوال تو ایک ہی ہے کہ یہ جو آٹو رکشاؤں کے اندر بہت بڑی تعداد میں لوگ سوار ہوتے ہیں، اور مخالف جانب سے جو لاری آتی ہے، تو وہاں پر ٹکر ہوجاتی ہے، جس کی وجہ سے کئی لوگ مر رہے ہیں۔ مگر میں ہمارے ہوم منسٹر صاحب سے ایک ہی گزارش کرنا چاہتا ہوں کہ آپ کے پاس ہر قسم کی سہولت ہے، آپ کو ہر قسم کا بجٹ دیا جارہا ہے، یہ بجٹ آپ پورا کھا رہے ہیں، آخر حکومت یہ پیسہ کہاں لگارہی ہے؟ آپ نے کون سی روڈ ٹھیک کی ہے، آپ ہی بتائیے۔

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ( అసెంబ్లీ ) : అధ్యక్షా, కా న్వెంటుకు వెళ్లే చిన్న పిల్లలు తరచుగా రోడ్ల మీద స్కూలు వాహన ప్రమాదాలకు గురవుతూ మరణిస్తుండడం హైదరాబాదు నగరంలో మనం చూస్తున్నాము. వాళ్లకు ఎటువంటి నష్ట పరిహారం చెల్లించడం గానీ, ప్రమాదాలను నివారించడానికి గానీ తగిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నట్లు కనిపించడంలేదు. ఆ స్కూలు బస్సులకు తిరిగి యథావిధిగా అనుమతులు యిస్తున్నారు. స్పీడ్ కంట్రోల్ చేయడం కోసం పోలీసులు తమ వాహనాన్ని రోడ్డు మీద పెట్టుకుని, ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయకుండా ఒక చిన్న స్కూటరో లేదా సైకిల్ వాళ్లతోనో డబ్బులకోసం బార్గెయిన్ చేసుకుంటూ ఉంటారు. ఈ లోపు అనేక వాహనాలు స్పీడుగా వెళ్లిపోతూ ఉంటాయి. విధి నిర్వహణలో సరిగా పాల్గొనని సిబ్బందిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. రాత్రి పూట మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని ఫలానా సినిమా యాక్టర్‌ని అరెస్ట్ చేసారు, ఫలానా సెలబ్రిటీని అరెస్టు చేశారని ఈ మధ్య న్యూస్ పేపర్లలో మరియు టెలివిజన్ ఛానెళ్లలో చూస్తూ ఉన్నాము. రాత్రిపూట మాత్రమే కాదు పగటి పూటనే గ్రామ ప్రాంతాలలో కూడా ప్రజలు మద్యం సేవించడం నేడు ఎక్కువగా ఉండడం మనం చూస్తున్నాం. కావున గ్రామీణ ప్రాంతాలలో కూడా మద్యం సేవించడం అదుపు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని హోం శాఖా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ پوچھنا چاہوں گا کہ GHMC limits میں traffic signals کون maintain کرتا ہے؟ دوسری چیز یہ ہے کہ traffic violations کے لئے GHMC limits میں جو چالانات ہوتے ہیں، پچھلے سال کتنے چالانات ہوئے، اور اس کی رقم کتنی وصول ہوئی؟

Sri Syed Altaf Hyder Razvi : Hon'ble Chief Minister has assured that all the money collected through challans will go to GHMC as GHMC is maintaining the roads.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): تو میں ہمارے ہوم منسٹر سے کہنا چاہوں گا کہ وہ یہ بتائیں کہ چالانات کی جو رقم وصول کی جاتی ہے، وہ کہاں پر جا رہی ہے؟

డా. ఎం. గేయానంద్ ( అనంతపూర్, కర్నూలు, కడప ): అధ్యక్షా, ఈ రోడ్ టెర్రర్ గురించి మనం వార్తా పత్రికలలో చూస్తున్నాము. ప్రతి రోజూ పదుల సంఖ్యలో ప్రజలు మరణించడం జరుగుతుంది. మంత్రిగారు యిచ్చిన సమాధానంలో బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బయోమెట్రికల్ సవరణల కోసం రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖలకు పంపడమయిందని చెప్పారు. జిల్లా స్థాయిలో ఈ బ్లాక్ స్పాట్స్ గుర్తించి బయోమెట్రికల్ సవరణలం కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ? ఈ విషయంలో జిల్లా స్థాయిలో ఏవైనా వివరాలు యివ్వగలరా? జిల్లా స్థాయిలో ఏదైనా రెవ్యూ జరిగిందా ? బ్లాక్ స్పాట్స్ ఏమిటి ? బయోమెట్రికల్ సవరణలు ఏమి చేస్తున్నారు?

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, విజయవాడ - హైదరాబాదు తొమ్మిదో నెంబరు జాతీయ రహదారి రోడ్డు విస్తరణ నిర్మాణాన్ని సాగదీస్తుండడం వల్ల రోజురోజుకీ రోడ్డు ప్రమాదాలు పెరుగిపోతున్నాయి. దాని వల్ల లోబ్రిడ్జి నిర్మాణం సాగడం లేదు. ఆ జాతీయ రహదారి రోడ్డు నిర్మాణాన్ని త్వరితంగా పూర్తి చేయగలిగితే ఈ ప్రమాదాలను నివారించే వీలవుతుంది. ఎందుకంటే రోజురోజుకీ ఆ ప్రాంతంలో ప్రతీ ఊరిలోనూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో 2007 నుంచి 2011 సంవత్సరాల మధ్య ప్రమాదాల సంఖ్య తగ్గింది కానీ చనిపోయిన వారి సంఖ్య పెరిగింది. దీనికి గల కారణాలు ఏమిటో చెప్పవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. రెండవది, ఈ ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం రోడ్డు ప్రక్కల కొన్ని హెచ్చరిక బోర్డులను పెట్టడం జరిగిందని చెప్పారు. నేను మునగాల ప్రాంతంలో ఈ బోర్డును చూడడం జరిగింది. " స్పీడుగా వెళితే ఆహ్లాదకరంగా ఉంటుంది, కానీ ప్రమాదం జరుగుతుంది." ఇది ఏమి బోర్డు సర్. మరో విషయం, తెలుగు భాషలో ఈ

హెచ్చరిక బోర్డులు ఉండవు. ఇంగ్లీషు భాషలో ఈ బోర్డులను పెట్టడం జరుగుతుంది. మన డ్రైవర్లకు ఇంగ్లీషులో బోర్డులుంటే ఎలా అర్థం అవుతుంది సర్? రోడ్డు ప్రక్కల తెలుగు భాషలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. మరో విషయం, రోడ్డు ప్రక్కల ఉన్నటువంటి హోటళ్లలో మద్యం లేని హోటల్ ఉండదు. హోటల్ యజమానులకు, పోలీసు వాళ్లకు లింక్ లేకుండా ఉండదు. పోలీసు వాళ్ల వాహనాలతోనే , మామూళ్లుతోనే యిచ్చి ఆ హోటళ్లు నడుస్తున్నాయి. మరో విషయం, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఈ అవగాహన ఎక్కడా కనిపించడంలేదు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకూ ప్రజలందరికీ ఈ అవగాహన కల్పించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యింకొక విషయం, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గ్రాంటులను విడుదల చేస్తున్నాయంటున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిధులను ఎక్కువ మొత్తంలో విడుదల చేస్తున్నది. కానీ మన రాష్ట్ర ప్రభుత్వ నిధులు చాలా తక్కువగా నిధులను విడుదల చేస్తుంది. కేంద్రం యిచ్చే నిధులు ఎక్కువ. రాష్ట్రం యిచ్చే నిధులు తక్కువ. అంటే ప్రమాదాల ఎడల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో ఈ గణాంకాలను చూస్తే అర్థం అవుతుంది. ఈ విషయాలన్నీ పరిశీలించి తగిన విధంగా మంత్రిగారు సమాధానం చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, ప్రమాదాలను నివారించడానికి శాస్త్రీయమైనటువంటి పరిశీలనను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించి ప్రమాదాలకు గల కారణాల గురించి చర్చించి, నివారణ చర్యలకోసం కేటాయించిన డబ్బును ఏ విధంగా వెచ్చిస్తున్నారో అనే అంశంపై స్పష్టత లేనటువంటి పరిస్థితుల్లో గణాంకాల మీదనే మనం చర్చించవలసిన పరిస్థితి ఏర్పడింది. గౌరవ మంత్రిగారు ఆ రకమైన శాస్త్రీయమైన పరిశీలనకు సంబంధించినటువంటి వివరాలను సభ ముందు పెట్టాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను. సాధారణంగా, పిల్లలు స్కూలుకు వెళ్లే సమయంలోనూ, ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లే సమయంలోనూ, రాత్రి పది గంటలకు కార్మికులు తమ విధులను విరమించుకుని ఇంటికి వచ్చేటప్పుడు, మరియు విధులకు వెళ్లే సమయంలో ఇంటినుంచి వెళ్లే సమయంలోనూ ఈ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయనేది మా పరిశీలన. ఈ క్రూషియల్ పీరియడ్స్‌ను ఐడెంటిఫై చేసి ప్రమాదాలను నివారించడానికి తగిన జాగ్రత్తలను ఆయా కంపెనీల యొక్క యాజమాన్యాలతోనూ, పోలీసు డిపార్టుమెంటు వారితో, సంబంధించినటువంటి వారితోటి ప్రత్యేకమైన చర్యలు తీసుకునే విధంగా గౌరవ మంత్రిగారు చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాను.

ఉ10.30

శ్రీ గంగాధర్ గౌడ్ ఉల్లోళ్ళ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, నేషనల్ హైవే నెంబర్.44 రోడ్డు మీద ప్రతి రోజూ సుమారు 10 మంది వరకు దుర్మరణాల పాలవుతున్నారు. దానిమీద తగు చర్యలు తీసుకోవాలని

కోరుతున్నాను. అలాగే కామారెడ్డి సెంటర్ నుండి నిజామాబాద్ సెంటర్ వరకు డూప్లికేట్ ఆర్.టి.ఓలు కూర్చొని వాహనాలు రాగానే డబ్బులు వసూలు చేస్తున్నారు. వీటి మీద కూడా హోంశాఖా మాత్యులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. హైవేల మీద స్పీడుగా పోతున్న వెహికల్స్‌ను కంట్రోల్ చేయకుండా ఆర్.టి.ఓలు, పోలీసు డిపార్టుమెంట్ వాళ్ళు ఆపి డబ్బు వసూలు చేస్తున్నారు. దానిని కూడా కంట్రోల్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో మీ ద్వారా హోం శాఖామాత్యులు జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.వి.చంద్రమోహన్ రెడ్డి : అధ్యక్షా, చాలామంది ట్రాఫిక్ పోలీసు కానిస్టేబుల్స్ ట్రాఫిక్ వాహనాలు దగ్గర ఫైన్ వేయడం గానీ, బేరాలు చేయడం గానీ చూస్తున్నాము. ట్రాఫిక్ సెంటర్స్ దగ్గర ఆటోమేటిక్ కెమెరాలు ఏర్పాటు చేయడానికి అవకాశముందా? విదేశాలలో అంతా ఆటోమేటిక్ కెమెరాలే ఉన్నాయి. ఒకవేళ కెమెరాలు పెట్టి ఉంటే, వాటి ద్వారా ఎన్నికేసులు రిజిష్టర్ అయ్యాయి, మనకు వచ్చినటువంటి చలాన్ అమౌంట్ ఎంత అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ( స్థానిక సంస్థలు ) : ఈ మధ్య జరిగిన రోడ్డు ప్రమాదాలలో పుత్ర శోకం మిగిల్చిన అధిక రోడ్డు ప్రమాదాలు అత్యంత వేగవంతమైన వాహనాల ద్వారా వెళ్ళడం వలన జరిగినటువంటివే. వేగవంతమైన అలాంటి వాహనాలకు మన రోడ్లు సపోర్ట్ చేయడం లేదు. ఇంపోర్ట్ చేసుకుంటన్న అత్యంత వేగవంతమైన ఆ వాహనాలను బ్యాన్ చేసే అవకాశాన్ని మన ప్రభుత్వమేదైనా పరిశీలిస్తుందా? అని అడుగుతున్నాను.

శ్రీమతి సబిత( అసెంబ్లీ ) : అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ కూడా చాలా మంచి సూచనలు ఇచ్చారు. ఇంతవరకు తీసుకున్న చర్యలు చెప్పి, సభ్యుల సూచనలకు సమాధానం చెప్పడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా రోడ్ సేఫ్టీ కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలు జిల్లాలలో మూడు, నాలుగు నెలలకు ఒకసారి సమావేశాన్ని పెట్టుకొని జిల్లాలలో ఎక్కడెక్కడ యాక్సిడెంట్‌లు జరుగుతున్నాయో ఐడెంటిఫై చేసి వేరే డిపార్టుమెంట్స్‌ను కూడా ఇన్‌వాల్వ్ చేయడం జరుగుతుంది. ఈ కమిటీలో రవాణా శాఖ, ఎపిఎస్ఆర్‌టిసి, ఆర్.అండ్.బి, రెవెన్యూ శాఖను కూడా ఇన్‌వాల్వ్ చేయడం జరుగుతుంది. వారు ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయో గుర్తించి జాగ్రత్తలు, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రైడింగ్ చేయడం జరుగుతుంది. ఓవర్ స్పీడ్‌లో పోతున్న వాళ్ళను గుర్తించడం, స్కూలు బస్సులలో ఉన్న వాళ్ళకు అవగాహన ప్రోగ్రాం ఏర్పాటు చేయడం, జాతీయ రహదార్ల మీద ఆటోలను ఆపే ప్రయత్నం చేయడం, త్రాగి డ్రైవ్ చేస్తున్న వాళ్ళను గుర్తించడం లాంటివి చేయడం జరుగుతుంది.

ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది కాబట్టి ప్రత్యేకంగా దీనిమీద దృష్టి పెట్టాల్సిన అవసరముందని గమనించి గౌరవ ముఖ్యమంత్రిగారు 2011లో అడిషనల్ డిజిపి స్థాయి అధికారిని పెట్టి ప్రత్యేకంగా 'బ్యూరో ఆఫ్ రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ ప్లానింగ్' (బి.ఆర్.టి) అనే వింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అడిషనల్ డిజిపిని ఏర్పాటు చేసిన తర్వాత వారు ప్రక్క రాష్ట్రాలైన హర్యానా, తమిళనాడు, మహారాష్ట్రలలో కూడా ఏ విధంగా చేస్తున్నారో అధ్యయనం చేసి ఒక నివేదికను ప్రభుత్వానికి పంపించారు. ప్రమాదాలను నివారించాలంటే తప్పకుండా కొన్ని చర్యలు తీసుకోవాలని గమనించి హైవేల మీద ఒక 63 'హైవే పెట్రోలింగ్ ఔట్‌పోస్టులను' ఏర్పాటు చేయడం, అదే విధంగా ఒక డిఐజి స్థాయి అధికారిని, ఏడు మంది ఎస్.పిలను ప్రత్యేకంగా ట్రాఫిక్ గురించి దృష్టి పెట్టడానికి ఆ వింగ్‌కు అలాట్ చేయమని చెప్పడం జరిగింది. త్వరలోనే ప్రభుత్వం నుండి ఆ నిర్ణయం కూడా తీసుకోవడం జరుగుతుంది. ఇది సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చిన ఫండ్స్ నుండి యూస్ చేస్తాము. అందులో 70 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి, 30 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుండి కేటాయించబడుతుంది.

బి.ఆర్.టి ఏర్పాటు చేసిన తర్వాత యాక్సిడెంట్స్ జరగడానికి కారణాలేమిటి? ఏ విధంగా నివారణ చర్యలు తీసుకోవాలనే దాని మీద సంపూర్ణంగా స్టడీ చేయడం జరిగింది. తదనుగుణంగా ఈ సంవత్సరం కొన్ని యాక్షన్స్ తీసుకోవడం కూడా జరిగింది. ఒక్కొక్క నెలలో లేక ఒక వారంలో ఒక్కొక్క దాని మీద స్పెసిఫిక్‌గా స్పెషల్ డ్రైవ్ చేయమని క్రింది స్థాయి అధికారులకు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఒక వారమంతా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు ఏ విధంగా నడుపుతున్నారు? ఎవరు నడుపుతున్నారు అనే దాని మీద ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టడం వల్ల అత్యధికులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డ్రైవ్ చేస్తున్నారని గుర్తించడం జరిగింది. ఒక వారమంతా డ్రింక్ చేసి డ్రైవ్ చేస్తున్న వారినీ, మరొక వారం ఓవర్ స్పీడ్‌లో పోతున్న వారినీ, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ ఉండి కూడా లారీలలో డ్రైవర్స్ ప్రక్కన ఉండి క్లీనర్స్‌తో నడుపుతున్నవారినీ గుర్తించి చర్యలు తీసుకోవడం వల్ల గత రెండు సంవత్సరాలలో దాదాపు రెండువేలకు పైగా రహదారి ప్రమాదాలను తగ్గించగలిగాము. ఇంకా తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పిన విధంగా వంపులలో వైడెనింగ్ చేయడం, మార్కింగ్ వేయడం, పెయింటింగ్ వేయడం, సర్వెలెన్స్ కెమారాలు పెట్టడంలాంటి చాలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఏవైతే ఫండ్స్ వచ్చాయో కమీషనరేట్‌లలో గానీ, జిల్లాలలో గానీ ట్రాఫిక్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఈ ఫండ్స్ ఖర్చు పెట్టమని డైరెక్షన్స్ ఇస్తూనే వాటిని అధికారులకు అప్పజెప్పడం జరుగుతుంది. అలాగే చలాన్ల ద్వారా కలెక్టు చేసిన డబ్బులు ప్రభుత్వానికి వెళ్ళడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ ః రెగ్యులర్ చలాన్ కాకుండా ట్రాఫిక్ వాళ్ళు చలాన్లు కలెక్టు చేస్తారు. ఏదో ఒక బుక్‌లో రాస్తారు. ఆ అమౌంట్ డిపార్టుమెంట్‌కు పోకుండా మిస్ యూస్ అవుతోందంటున్నారు. ఆ అమౌంట్ ఏమవుతుంది? దేని కోసం యూస్ చేస్తారు?

శ్రీమతి సబిత : అధ్యక్షా, ఎంత కలెక్టు చేస్తున్నారనే వివరాలు ప్రస్తుతం నా దగ్గర లేవు. యాక్చువల్‌గా 50 శాతం కలెక్టు చేసిన అమౌంట్‌ను ట్రాఫిక్‌కు మాకే డైరెక్టుగా ఇవ్వమని అడుగుతున్నాము. కానీ, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల అమౌంట్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి మాకు రావడం జరుగుతోంది. ఆ విధంగా వచ్చినదానితో ట్రాఫిక్ విభాగాన్ని మెయింటైన్ చేయడం జరుగుతోంది. కనీసం 50 శాతం హైదరాబాద్ జిహెచ్ఎంసి ఏరియాలో అయినా మాకు ట్రాఫిక్ డిపార్టుమెంట్‌కు కేటాయించమని గౌరవ ముఖ్యమంత్రిగారికి ఫైల్ పెట్టాము. దానిమీద ముఖ్యమంత్రిగారు కూడా తప్పకుండా పరిశీలిస్తామని చెప్పడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : హెచ్చరిక బోర్డులు తెలుగులో పెడతారా?

శ్రీమతి సబిత : గౌరవ సభ్యులు మెన్షన్ చేసిన విధంగా తెలుగులో హెచ్చరిక బోర్డులు చాలావరకు పెడుతూ వస్తున్నాము. ఎక్కడైతే గ్యాప్ కనిపిస్తుందో, ఎక్కడైతే లేదో వాటిని కూడా మళ్ళీ తెలుగులో పెట్టడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : వి.ఐ.పి వాహనాలలో కూడా సెల్‌ఫోన్‌ను ఫ్రీక్వెంట్‌గా వాడుతున్నారు. అది ట్రాఫిక్ వాయెలేషన్ క్రింద వస్తుంది.

శ్రీమతి సబిత : సెల్‌ఫోన్ ఎవరు వాడుకుంటూ డ్రైవ్ చేస్తున్నారనే దాని మీద కూడా ఫ్రీక్వెంట్‌గా స్పెషల్ డ్రైవ్ చేస్తున్నాము. కేసులు కూడా పెరిగిపోతోంది. నెంబర్ ఇప్పుడు నేను మెన్షన్ చేయలేను.

శ్రీ సింగం బసవ పున్నయ్య ( అసెంబ్లీ ) : అధ్యక్షా, టెక్నికల్‌గా మనం చాలా అడ్వాన్స్ అయ్యాము. అందుచేత రెండుకార్లు ఎదురెదురుగా వచ్చినపుడు ఆటోమేటిక్‌గా రెండు కార్లకి బ్రేక్‌పడే సిస్టమ్ ఏదైనా డెవలప్ చేయవచ్చా? ఇంజనీరింగ్ వాళ్ళను ఎంకరేజ్ చేస్తే అలాంటి డెవలప్‌మెంట్ ఏదైనా వస్తుందేమో అనే ఆలోచన చేయమని నేను కోరుతున్నాను.

(సభలో నవ్వులు)

ఉ. 10.40

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ప్రత్యేకించి ఏర్పాటు చేయబడిన Bureau of Road Safety and Traffic Planning వాళ్లు ఫ్రీక్వెంటుగా ఇతర డిపార్టుమెంట్లతో కలిసి యాక్సిడెంట్స్‌ను ఏ విధంగా తగ్గించాలనే దానిపై అన్ని శాఖలతోనూ సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారా, లేదా? ఎన్నాళ్ళకు ఒకసారి ఆ సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు?

యాక్సిడెంట్లలో ఎక్కువగా తలకు తీవ్ర గాయాలు అవుతున్నాయి కావున ఆ బాడీలను తీసుకువెళ్ళే వారు ఎక్కడా కనిపించడం లేదు. యాక్సిడెంట్ అయిన వారికి వారు చనిపోకముందే తీవ్ర రక్తస్రావం అవుతోంది, మనకు ఎందుకులే అని ఊరుకునే పరిస్థితి ఉంటోంది. గతంలో కేంద్ర ప్రభుత్వం ట్రామా కేర్ సెంటర్లు (Trauma Care Centre) ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో నిధులను కూడా విడుదల చేసింది. కానీ, ఇంతవరకూ ఆరోగ్య శాఖ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. నేషనల్ హైవేలో ట్రామా కేర్ సెంటర్లను ఎస్టాబ్లిష్ చేయమని భారత ప్రభుత్వం వారు ఒక ప్రొవిజన్ పెట్టారు. దానిమీద మన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. హోం మినిస్టర్ గారు హెల్త్ డిపార్టుమెంట్‌తో కూడా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, జాతీయ రహదారుల మీద తరచూ యాక్సిడెంట్లు అయ్యే ప్రాంతాల దగ్గర, ముఖ్యమైన ప్రాంతాలలోనూ ఈ ట్రామా కేర్ సెంటర్లను కనుక ఏర్పాటు చేసినట్లయితే, మరణాల సంఖ్యను తగ్గించడానికి అవకాశం ఉంటుంది.

అలాగే మరొక అంశం ఆటోలకు సంబంధించింది. ఎంతలేదన్నా మనకు ఆటోల సంఖ్య ఎక్కువగా ఉంది. ఆటోలు జాతీయ రహదారి మీద నడవకూడదనే రూల్ ఉన్నప్పటికీ కూడా వాటిని అలౌ చేస్తున్నాము. కానీ ఘోరమేమిటంటే, 3, 4గురు కూర్చునే ఆటోలో 12 నుండి 15 మంది కూర్చుంటున్నారు. దీనిని పోలీసు వారు కంట్రోలు చేయవచ్చు. దానిని కూడా పోలీసువారు ఎందుకు కంట్రోలు చేయలేకపోతున్నారు? ఆటోల మీద కూడా ఎక్కువ పెనాల్టీలు వేయడమో, లేక ఆటోలను సీజ్ చేస్తే తప్ప ఇది తగ్గే పరిస్థితి ఉండదు.

అలాగే జాతీయ రహదారుల మీద ఉన్నటువంటి డివైడర్ల మెయిన్‌టినెన్స్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది. కానీ, ఆ డివైడర్లను మెయిన్‌టైన్ చేయడం లేదు. ఆ డివైడర్లు కూడా గోతులు పడిపోయి, అధ్వాన్నంగా ఉన్నాయి. స్థానికులు ఆ డివైడర్లను ఎక్కడికక్కడ కట్ చేసుకుంటున్నారు. సుమారు 200ల అడుగులకు ఒక Cross passes వస్తున్నాయి, వీటి వలన కూడా కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి నేషనల్ హైవేలో ఎక్కడెక్కడ క్రాస్ పాసేస్ ఉన్నాయి, అనాథరైజ్డ్‌గా ఎక్కడెక్కడ కట్ చేశారు, తిరిగి వాటిని మూసి వేసే పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు కావున వారితో కూడా కో-ఆర్డినేట్ చేసుకుని, వారిపై చర్యలు తీసుకుంటారా?

హెల్మెట్స్‌ను కంపల్సరీగా ఇంట్రడ్యూస్ చేసే విధానానికి మీరు పూనుకుంటేనే తప్ప ఈ హెడ్ ఇన్‌జ్యూరీస్ తగ్గే పరిస్థితి ఉండదు కావున వీటిపై కూడా తగిన చర్యలు తీసుకుంటారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: I am not allowing. There must be some full stop.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, ఈ బిఆర్‌టి ఏర్పాటు చేసిన తరువాత దీనికి ఛైర్మన్‌గా ముఖ్యమంత్రిగారే ఉంటారు. ఆరు నెలలకు ఒకసారి సమావేశాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందులో ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మొదలైన శాఖలనన్నింటినీ ఇన్‌వాల్వ్ చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఆరోగ్య శాఖతో కూడా మీరు రిక్వెస్ట్ చేసినట్లుగా మేము అడుగుతాము. ఆ శాఖను కూడా ఈ సమావేశాలలో పాల్గొనేలా రిక్వెస్ట్ చేస్తాము. ముఖ్యంగా నేషనల్ హైవేల మీద ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం కూడా జరుగుతోంది. నేషనల్ హైవే మీద అవుట్ పోస్టులను ఏర్పాటు చేయడం వల్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. డిపార్టుమెంట్ల ఆధ్వర్యంలో మూడు నెలలకు ఒకసారి బిఆర్‌టి సమావేశాలను ఏర్పాటు చేసి, అందులో తీసుకోవలసిన చర్యల గురించి, దానికి కావలసిన అమౌంట్‌ను ఏ విధంగా స్పెండ్ చేయాలనే అంశాలను చర్చించడం జరుగుతుంది. అలాగే వీటన్నింటిపై ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగింది. కావలసిన సిబ్బందిని కూడా అలొకేట్ చేయడం వలన వారు దానిమీద సరిగ్గా పనిచేయడానికి అవకాశం ఉంటుంది. ఈ అంశం కూడా ప్రభుత్వ దృష్టిలో ఉంది కావున, వెంటనే సిబ్బందిని ఏర్పాటు చేయడంపై తగిన చర్యలు తీసుకుంటాము. ఆ యాక్సిడెంట్లు జరిగినప్పుడు వారిని వెంటనే హాస్పటల్స్‌కు తీసుకువెళ్ళడానికి ప్రత్యేకంగా జాతీయ రహదారుల మీద సుమారు 225 అంబులెన్స్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆవిధంగా దగ్గరలో ఉన్న హాస్పటల్స్‌కు యాక్సిడెంట్‌కు గురైన వారిని తీసుకువెళ్ళే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంటే, వెంటనే వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం పోలీసు శాఖ తరపున చేయడం జరుగుతుంది.

## గ్రామ సభల సమావేశాలు

ప్రశ్న నెం. 5962 (92)

శ్రీ కె. ఆర్. ఆమోస్, ఎం. ఎల్.సి.

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి

ఈ

క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) 1996, పంచాయతీల (అనుసూచిత ప్రాంతాల విస్తరణ) చట్టం , 2011 ఎ.పి.పిఇఎస్ఎ

నియమావళి ప్రకారం గ్రామ సభలను నిర్వహించే గ్రామాలను ప్రకటించిన విషయం వాస్తవమేనా;

ఆ) పిఇఎస్ఎ చట్టంను సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకుంటున్న చర్యల వివరాలు ఏమిటి?

**గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖామంత్రి ః (శ్రీ కె. జానారెడ్డి )**

అ) అవునండీ

అ) ఆంధ్రప్రదేశ్‌లో పిఇఎస్ఎ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం కోసం 24-3-2011 తేదీగల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (మండలాలు.1) శాఖ జి.ఓ.ఎమ్ఎస్ నెం. 66లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. అందుకు సంబంధించిన డిపార్టుమెంట్‌ను అమలు చేయవలసిందిగా వారికి తెలియజేయడమైనది. వాటి అమలు తీరును టైం టు టైం పర్యవేక్షించడం జరుగుతుంది.

శ్రీ కె.ఆర్. అమోస్ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మొన్నీ మధ్య మీరు, స్పీకర్ గారు శ్రీకాకుళం జిల్లా, విజయనగరం లోని గిరిజన ప్రాంతాలను పర్యటించిన తరువాత special focus on Tribal Areas లో ఒక నాంది పలికినట్లు అయింది. గ్రామ సభలను గిరిజన ప్రాంతాలలో ఏర్పాటు చేయడానికి స్వయం పాలనా అధికారాన్ని ఇస్తూ, గ్రామ సభలకు కీలక పాత్రను ఇస్తూ, గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలకు తగు రక్షణ కల్పిస్తుంది. ఇదే కాక ఈ “పీసా” చట్టం ప్రకారం గ్రామ సభలు జరుపుకోవడానికి అనువుగా చట్టం నిర్మించిన విధంగా గ్రామాలను గుర్తించి, ప్రకటించవలసిన అవసరం ఉంది. గ్రామ-సభల కోసం గ్రామాలను ప్రకటించిన తరువాత గ్రామ సభ అధ్యక్షుడు సర్పంచిగా వ్యవహరిస్తారు. ఉపాధ్యక్షుడు మరియు కార్యదర్శిని ఎన్నుకోవాలి. అంటే ఇక్కడ షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన వారినే ఈ గ్రామసభలకు ఎన్నుకోవలసిన అవసరం ఉంటుంది. ఈ గ్రామ సభలను ఏర్పాటు చేసి ఇప్పటికే ఒక సంవత్సరం పూర్తి అయింది. దేశం మొత్తంలో మన ఆంధ్రప్రదేశే గ్రామ సభలను ఏర్పాటు చేసిన రాష్ట్రం మనది. ఇందులో రూల్స్‌ను మొదటగా ఫ్రేం చేసింది షెడ్యూల్డ్

ఏరియాలకు సంబంధించి మొదటగా రూల్స్‌ను ఫ్రేం చేసింది మన రాష్ట్రంలోనే. అందుకు అభినందనలు. దీనిమీద మంత్రిగారు కూడా ఫర్‌దర్‌గా చర్యలు తీసుకుంటామన్నారు కానీ, మేజర్‌గా ఇది పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌ల సహకారంతోనే కాగలదు. వీటిని సరిదిద్దడానికి మనకు ఎన్నికలు ఏమీ అడ్డు రావు. ఎందుకంటే, పంచాయతీరాజ్ ఎలక్షన్స్ పోస్టుపోన్ అయినాయి కాబట్టి, సర్పచ్ ఎలక్షన్స్ మాత్రమే అడ్డంగా ఉంటాయి. గ్రామ సభలకు అవి అడ్డం రావు కాబట్టి, ఎన్ని నెలలలో గ్రామసభలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటారు? ఈ రైట్స్ వారికి ఇవ్వడం కొరకు ప్రభుత్వం ముందుకు వస్తే, వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు ( కృష్ణా, గుంటూరు ) : అధ్యక్షా, ఈ చట్టం చాలా ముఖ్యమైనది. అయితే, ఇది సమర్ధవంతంగా అమలుజరగాలంటే పంచాయతీ రాజ్ శాఖకు, గిరిజన సంక్షేమ శాఖకు సమన్వయం అవసరం. ఈ సమన్వయం సాధించడానికి తీసుకున్న చర్యలు ఏమిటో తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, స్థానిక సంస్థల పదవీ కాలం ముగిసిన తరువాత ఈ గ్రామసభలకు అధ్యక్షులుగా ఉండవలసిన సర్పంచులు ఇప్పుడు లేరు. ఈ విషయమై ముఖ్యమంత్రిగారు ఇంకా పరిశీలిస్తామని అంటున్నారు. ఈ కాలం అంతా గిరిజనులకు గ్రామసభలను నిర్వహించుకునే హక్కు మనం నిరాకరించడానికి లేదు. ఈ విషయమై రాజ్యాంగంలో ఉంది కావున ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక రెండవ అంశం, జీ.వో. నెం. 66కు సూటబుల్‌గా వివిధ శాఖలు జీవోలను ఇవ్వాలి. ఎక్సైజ్ డిపార్టుమెంట్ గానీ, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, అటవీ శాఖ మొదలైన శాఖలు వేరే ఉత్తర్వులు ఇవ్వాలి. ఆ జీవోలను ఇంతవరకూ ఇవ్వలేదు. ప్రస్తుతం ఈ 66 జీవోను మార్చి, 2011లో ఇచ్చారు, ఇది ఇచ్చి కూడా దాదాపు సంవత్సరం అవుతోంది. ఆయా డిపార్టుమెంట్ల రిలేటెడ్ జీవోలు ఎప్పుడు ఇస్తారు, దాని కో-ఆర్డినేషన్ ఎవరు చేస్తారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు ( శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) : అధ్యక్షా ఈ పీసా చట్టమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొట్టమొదటగా రూపొందించింది. ఇది గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడడానికి, ఈ గ్రామ సభలు ఉపయోగపడతాయి. ఈ గ్రామసభలు కీలకపాత్ర పోషిస్తూ గిరిజనుల సంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షించడానికి, సమర్ధవంతంగా పనిచేయడానికి

పంచాయతీ రాజ్ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ సమన్వయంతోనూ, సమర్ధవంతంగా పనిచేయాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, తండాలు అన్నింటిలోనూ గ్రామసభలు పెట్టడానికి అవకాశం లేదు కాబట్టి, గ్రామ సభను ఏ పంచాయతీలో, ఏ గ్రామంలో పెట్టాలనేది ముందుగానే నిర్ణయించి, నోటిఫై చేయాలనేది చట్టంలో ఉన్న ప్రొవిజన్. దాని ప్రకారం ఏఏ ప్రాంతాలలో, ఏ పంచాయతీలకి గ్రామ సభలను జరిపే స్థలాలను ఎంపిక చేశారు? వీటిని టోటల్‌గా సెలెక్ట్ చేశారా, ఆ లిస్టును రేపు గానీ, ఎల్లుండి గానీ సభ ముందు పెడతారా?

ఇక రెండవ అంశం, మైనర్, మినరల్స్‌కు మాత్రమే అప్రూవల్ తీసుకోవాలి. మేజర్ మినరల్స్‌కు పంచాయతీ రాజ్ శాఖ తాలూకు, గ్రామ సభల తాలూకు అప్రూవల్ తీసుకోవక్కరలేదని చెబుతున్నారు. Rule 4 (e) of the AP PESA Rules, 2011 reads thus - Every Gram Sabhas shall approve of the plans, programs and projects for social and economic development, before such plans, programs and projects are taken up for implementation, by the Panchayats at the village level and be responsible for identification or selection of the persons as beneficiaries.

*ఉ.10.50*

చాలా స్పష్టంగా గ్రామ సభ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలను, ప్రాజెక్టులు టేకప్ చేయాలన్నా ఖచ్చితంగా సంబంధిత గ్రామసభల తాలూకు అంగీకారాన్ని, అభిప్రాయాన్ని తీసుకోవలసిన అవసరం, ఆవశ్యకత ఉంది. అది పాటించ కుండా మీకేమీ సంబంధం లేదని without the consent and knowledge of the Gram Sabhas పెద్ద పెద్ద ప్రాజెక్టులను పెట్టేస్తున్నారు. మొత్తం అన్నీ పెట్టేసి మీకేమీ హక్కు లేదు అని చెప్పే పరిస్థితి ఉంది. ఆ విధంగా కాకుండా ఈ చట్టాన్ని అమలు పరచడానికి తగినటువంటి చర్యలు తీసుకుంటారా? లేదా?

శ్రీ కె.జానారెడ్డి ( నాగార్జునసాగర్ ) : అధ్యక్షా! దీనిని చట్టాన్ని అమలు పరచడానికే చట్టము ఏర్పాటు చేయడం జరిగింది. అమలు తీరుపైన మీ సూచనలు లేక అబ్జక్షన్స్ తెలియచేశారు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ పరిశీలిస్తాను అని చెప్పినట్లుగా చెప్పినాను అన్నారు. మేము పరిశీలిస్తాము అని చెప్పలేదు. టైం టు టైం అమలు చేయడంలో నిరంతరం గవర్నమెంటు అజమాయిషీ చేసి, అమలు చేస్తాము అని చెప్పినాను. పరిశీలించడం అనే సమస్యే లేదు, చట్టం అమలులో ఉంది. అమలు చేస్తాము. దీనికి పంచాయితీరాజ్, గిరిజన శాఖ కో-ఆర్డినేషన్ అవసరం అనే విషయం మేము గమనించినాము. పంచాయితీరాజ్, గిరిజన శాఖ కో-ఆర్డినేషన్‌తో, గిరిజన శాఖ అజమాయిషీతో నిరంతరంగా నిఘా ఉంచుతూ దీనిని అమలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

తరువాత ఆ శాఖలే కాదు ఇంచు మించు అన్ని శాఖలకు సంబంధించిన వారు కూడా అమలు చేయాల్సిన అవసరం ఉంది. అందుకనే సుమారు 38,39 డిపార్టుమెంట్లకు ఈ పిఇఎస్ఎ చట్టాన్ని ఏర్పాటు చేసిన వెంటనే ఆయా శాఖలకు తెలియపరిచి వెంటనే వారిని అమలు లోకి తేవలసిందిగా కోరాము. అది జరుగుతున్నటువంటి విషయం. మీరడినట్టుగా కో-ఆర్డినేషన్ తో ఈ రెండు శాఖలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తాయి. ఏ గ్రామంలో ఈ సభ జరగాలి అనే విషయంలో ఆల్‌రెడీ 1217 గ్రామాలను డిక్లేర్ చేశాము. ఈ 1217 గ్రామలలో గ్రామ సభ జరుగుతుంది. ఎన్నికలు జరిగిలేవు ప్రెసిడెంటు లేరు కాబట్టి గ్రామ సభకు అభ్యంతరం లేదుకదా అనేటువంటి అంశాన్ని సభ్యులు సూచించారు. అవును అధ్యక్షా, అందుకు అభ్యంతరం లేదు. ప్రెసిడెంటు లేకపోయినా, వైస్ ప్రెసిడెంటును ఎన్నుకోవచ్చు కాబట్టి వైస్ ప్రెసిడెంటును ఎన్నుకొని వారి అభిప్రాయాన్ని అంగీకారాన్ని తీసుకొని స్పెషల్ ఆఫీసరు ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ఆమలు చేయాల్సి అవసరం ఉంది. ఇది మీరు ఆశించినట్లుగా ఆ ప్రాంతాలలో స్వయం పరిపాలనా షెడ్యూల్డ్ ఏరియాలలో వారి అభిప్రాయం, అంగీకారంతో నిరంతరం అభివృద్ధి జరుగేలాగా, ప్రత్యేక శ్రద్ధతో చూడడం జరుగుతుందని సభ్యులకు వివరిస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! సెక్షన్ 4(ఇ) ప్రకారం మేజర్ ప్రాజెక్టులు ఏమి టేకప్ చేయాల్సి వచ్చినా గ్రామ సభల అభిప్రాయాన్ని తీసుకోవాలి అని ఉంది. విశాఖపట్నంలో బాక్సైట్ ఇండస్ట్రీ కానివ్వండి, అల్యూమినియం ఇండస్ట్రీ కానివ్వండి వీటికి గ్రామ సభల అనుమతి లేకుండానే చేస్తున్నారు. కాబట్టి గ్రామ సభల అనుమతి తీసుకునేలాగా చర్యలు తీసుకుంటారా?

SRI M.V.S. SARMA: Sir, G.O. Ms. No. 66, PR & RD (Mdl-1) Dept, dated 24.03.2011 has a clause 'Acquisition of Land in Scheduled area' which reads thus – When the Government considers the land acquisition under any Act, the Government shall submit to the Mandal Praja Parishad, the following information along with the proposals అని ఉంది. అంటే ఏద్దైనా మేజర్ ప్రాజెక్టు క్రింద మండల ప్రజా పరిషత్‌లకు కూడా ప్రభుత్వం ప్రపోజల్స్ పంపాలి. మండల ప్రజా పరిషత్‌లు తిరస్కరిస్తే ప్రభుతం దానిని రెండవసారి పరిశీలించి రిఫర్ చేయాల్సి ఉంది. మండల ప్రజా పరిషత్తులు వారి సమయం అయిపోయినపుడు it creates vacuum. How the Government proposes to fill-up the vacuum so created?

శ్రీ కె.ఆర్. అమోస్: అధ్యక్షా! ఈ గ్రామ సభ పరిధిలో ఎక్కడెక్కడ ల్యాండు అక్విజిషన్ అవుతుందో ఈ ల్యాండ్ అక్విజిషన్ లో రీహాబిలిటేషన్ చేయడానికి కూడా సరైన పద్ధతిలో రిహాబిలిటేషన్ చేయాలని ఉంది. ఏదైతే ల్యాండు అక్విజిషన్ చేశారో వాటిని ఇప్పుడు మళ్ళీ రివ్యూ చేస్తారా? చేసిన తరువాత, ఈ గ్రామ సభల అప్రూవల్ తీసుకున్న తరువాత రెగ్యులరైజ్ చేస్తారా? తక్కిన విషయాలు అన్నీ కూడా అదేవిధంగా చేయాల్సి వస్తుంది.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా! మండల పరిధి అంటే మండలానికి కూడా స్పెషల్ ఆఫీసరు ఉండాలి. ఆ మండల పరిషత్తు చేయవలసినటువంటి విధులన్నీ కూడా మండల స్పెషల్ ఆఫీసరు నిర్వహిస్తారు. ఈ చట్టం అమలు, మండల స్పెషల్ ఆఫీసరు ఆధీనంలో కొనసాగుతూనే ఉండాలి. అలా జరిగి వుండకపోతే, సభ్యుల దృష్టికి వస్తే వెంటనే ప్రభుత్వానికి ఇన్‌ఫామ్ చేయమని కోరుతున్నాను. రెండవది, మండల పరిధిలో ఉన్నటు వంటి, ల్యాండు అక్విజిషన్‌కు సంబంధించి మండల పరిధిలో ఏ గ్రామాలు డిక్లరేషన్ అయి ఉన్నాయో, ఆ గ్రామానికి సంబంధించిన భూమిని అక్విజిషన్ చేయ దలచుకుంటే, గ్రామ సభలకు బదులు మండల పరిధిలో ఈ చట్టం అధికారాలు ఇచ్చింది. ఆ ఒక్క విషయాన్ని అప్పుడు నోటిఫై చేస్తూ దాని అవసరాన్ని తెలియచేస్తూ, ఆమోదం కొరకు తెలియచేసారు. అదేవిధంగా బాక్సైట్ విషయలో, ఇంతకు ముందే నిర్ణయం జరిగింది. జరిగినటువంటి దానిని తిరిగి పరిశీలించడానికి అవకాశం ఉంటే, పరిశీలించడం జరుగుతుంది. దీనిపైన కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల్లో గవర్నమెంటుకు అప్పీలులు, రివ్యూలు ఉన్నాయి. దానిని అనుసరించి అమలు చేయడం జరుగుతుంది. గ్రామ సభ ఆమోదించకపోతే, లేక గ్రామ సభ చట్టవిరుద్దంగా వ్యవహరిస్తే రెవ్యూచేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. ఆ విధంగా ప్రజా ప్రయోజనాలు దృష్ట్యా ప్రభుత్వ అధికారాలను నిర్ణయిస్తారు. ఈ విషయాన్ని కూడా సభ్యులు గమనించవలసి ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! గ్రామ సభలకు తగినటువంటి ప్రాతినిధ్యం ఇవ్వాలని చట్టంలో ఉంది. బాక్సైట్ విషయమే తీసుకున్నట్లయితే కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ కిశోర్ చంద్ర దేవ్ గ్రామ సభల అభిప్రాయాలను తీసుకోకుండా ప్రాజెక్టులను టేకప్ చేశారని చాలా స్పష్టంగా చెపుతున్నారు. గ్రామ సభల దగ్గరకు వెళ్ళాలి, గ్రామ సభల అభిప్రాయాన్ని కూడా తీసుకోవాలని కేంద్ర గనుల శాఖా మంత్రికి ఆయన రాయడం కూడా జరిగింది. రాష్ట్ర గిరిజనాభివృద్ధి శాఖా మంత్రులు కూడా గిరిజనుల సంక్షేమం కోసం కృషి చేయాలని చెప్పడం జరిగింది. పంచాయితీశాఖ వారి అభిప్రాయాన్ని మాత్రమే తీసుకుని గ్రామసభల దగ్గరకు మాత్రం ఎందుకువెళ్ళడం లేదు? మొన్న కాలా కమీషన్ అనేవారు ఢిల్లీ నుంచి రావడం జరిగింది. వారు గ్రామ సభల అభిప్రాయాన్ని తీసుకోవాలనే అభిప్రాయాన్ని చెపితే, విశాఖపట్నంలోని ప్రజల అభిప్రాయం తీసుకుంటున్నారు. దానివల్ల ట్రైబల్ ఏరియాలో ఉన్నటువంటి గిరిజనుల అభిప్రాయాన్ని తీసుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్యం జరిగింది. అటువంటివి జరగకుండా, గిరిజనులకు రక్షణ కల్పించడానికి గ్రామ సభలను పటిష్ట ం చేసే ఈ విషయాలన్నీ కూడా గ్రామ సభలకు వెళ్ళేలా చేస్తారా? లేదా?

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా! ఏ శాఖలు, ఉదాహరణకు గనుల శాఖ ఆ ప్రాతంలో ఒక నిర్ణయం తీసుకోవాలనుకుంటే, ఆ గనుల శాఖకు మేము పిఇఎస్ఎ చట్టాన్ని ఏర్పాటు చేసి ఆ చట్టాన్ని అన్ని

డిపార్టుమెంటులకు ఏ విధంగా ఆమలుచేయాలో పంపించి ఉన్నాము. అంటే గనుల శాఖకు అనుమతి ఇవ్వాలంటే ఆ ఆమోదం తెచ్చుకోవడం, చేయడం ఆ శాఖ నిర్వహించాలి. ఒకవేళ ఆ శాఖ అలా చట్టానికి అణుగుణంగా వ్యవహరించకపోతే అది రద్దు అవుతుంది. దాని పైన వాదోపవాదాలు ఉంటాయి. శాఖకు సంబంధించినంత వరకు చట్టాన్ని ఏర్పాటు చేసి ఎవరు అమలు చేయాలో వారందరికీ పంపి ఉన్నాము.

11.00am

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, గ్రామ సభలు జరిపి, ఏమైనా పొరపాట్లు ఉంటే వాటి మీద చర్యలు తీసుకోవడం అనేది, మీ శాఖకు సంబంధించినటువంటిది, ఆ బాధ్యత మీ శాఖ మీద ఉంది. గ్రామ సభలు జరుపకుండా మీరు ఏ నిర్ణయాలు తీసుకోకూడదు అని క్వశ్చన్ చేసే హక్కు మీ శాఖకు ఉంద ండి, వారికేముంది మైన్స్ డిపార్ట్‌మెంటు వారు మిమ్మల్ని పూర్తిగా ఇగ్నోర్ చేసే పరిస్థితిలో ఉన్నారు.

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, గ్రామ సభలు జరిపేటువంటి బాధ్యత మా శాఖకే ఉందని మేము చెప్పాము, ఇప్పుడున్నటువంటి స్పెషల్ ఆఫీసర్స్ అది నిర్వహిస్తారని చెప్పాము. ఏ శాఖ గ్రామ సభ నిర్వహించకుండా ఏది ఆక్ట్ చేయడానికి వీలు లేదు. వేరే డిపార్ట్‌మెంటు వారు మమ్మల్ని అడగాలి? మీరు గ్రామ సభలు తొందరగా కండక్ట్ చేయండి, కండెక్ట్ చేసి మమ్మల్నీ పర్మిషన్ అడిగిన వారికి మేము లైసెన్స్‌లు ఇవ్వలా? వద్దా అనేది వారి వారి డిపార్ట్‌మెంట్సు వారు మమ్మల్ని అడగాలి?

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, వేరే డిపార్టుమెంటు వారు పంచాయతీ రాజ్ శాఖ వారిని ప్రక్కకు పెట్టి, అన్ని చేసేసుకుంటున్నారని, గౌరవ మంత్రి గారికి మీ ద్వారా తెలియజేస్తున్నారు.

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, వేరే శాఖ వారు మా డిపార్టుమెంటుని ప్రక్కకు పెట్టి చేస్తే, వారికి అనుమతి రాదండి, దానికి సాంక్టిటిగా ఉండదండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, అన్నీ అనుమతులు వచ్చాయని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి ః అధ్యక్షా, అలాంటి అనుమతి తీసుకోనటువంటి శాఖలు ఏవైతే ఉన్నాయో? మీరు కంప్లైంట్ ఇవ్వండి?

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, స్వయంగా కేంద్ర గిరిజన శాఖ మంత్రి గారే ఇచ్చారని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, నాకు సంబంధించినంత వరకు మళ్లీ ఆ శాఖలకు పీసా యాక్ట్ యొక్క నిబంధనలు, నియమాలు, యాక్టు చేయవలసిన తీరు ఆయా శాఖలకు తెలియపరిచి, స్ట్రిక్ట్‌గా ఆయా శాఖల వారు అమలు చేయాలని చెప్పి, లేకపోతే వారు బాధ్యులు అవుతారని చెప్పి ఆదేశాలు ఇవ్వడం అవుతుందనీ, అలాగే మా శాఖకు సంబంధించినంతవరకు ఎటువంటి నిఘా చేయాలో అది పూర్తిగా, పెర్‌ఫెక్టుగా చేయడానికి కృషి చేస్తానని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

-- INTERRUPTIONS--

MR.CHAIRMAN: We will go with single supplementary, so that reply will go on record. LCQ No. 6165 (93) is postponed at the request of the Members. Now, Question No.6313.

**పంచాయితీరాజ్ ఆధీనంలోని రోడ్లకు కేటాయించిన నిధులు**

ప్రశ్న నెం.6313 (94)

శ్రీ యెల్లారెడ్డిగారి శివరామిరెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ ఆధీనంలో ఉన్న రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, 2004 సంవత్సరం నుండి 2011 సంవత్సరం వరకు కేటాయించిన మొత్తాలు ఎంత;

ఇ) అసంపూర్ణంగా ఉన్న పథకాలను ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

సమాధానం

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :

అ) పంచాయతీరాజ్ శాఖ ఆధీనంలో ఉన్న కొన్ని రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉన్నాయి.

ఆ) 2004-05 సంవత్సరం నుండి 2011-12 సంవత్సరం వరకు రోడ్ల కోసం పథకం వారీగా చేసిన కేటాయింపులను చూపుతున్న పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) కాంట్రాక్టు కాలం, ఒప్పందం షరతుల ప్రకారం మంజూరయిన పథకాలు / పనులను పూర్తి చేయడమవుతుంది. కాంట్రాక్టు కాలంలోగా పూర్తి కాని పథకాలు / పనులను, నిరంతరం సమీక్షించడం జరుగుతున్నది. వాటిని వేగవంతంగా పూర్తి చేయడానికి బాధ్యత తీసుకోవడం జరుగుతున్నది.

| వివరణ | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| శాసనపరిషత్తు ప్రశ్న నెం. 6313 లోని (బి) ఖండానికి సమాధానం. | | | | | | | | | |
| వరుస సంఖ్య | పథకం | కేటాయింపులు (రూ. కోట్లలో) | | | | | | | |
| | | 2004-05 | 2005-06 | 2006-07 | 2007-08 | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 |
| | ప్రణాళిక | | | | | | | | |
| 1 | పిఎంజిఎస్ వై | 356.95 | 320.79 | 556.98 | 1177.81 | 579.13 | 0.00 | 626.41 | 0.00 |
| 2 | నాబార్డు – ఆర్ ఐడిఎఫ్ | 41.12 | 76.31 | 75.76 | 307.58 | 403.50 | 315.00 | 331.84 | 150.00 |
| 3 | ఆర్ ఐఏడి – నాబార్డు | 0.00 | 0.00 | 50.00 | 25.00 | 84.95 | 40.00 | 40.00 | 40.00 |
| 4 | ఆర్ ఐఏడి – టిఎఫ్ సి | 0.00 | 0.00 | 12.50 | 31.25 | 31.25 | 87.40 | 61.62 | |
| 5 | పంచాయతీరాజ్ సంస్థలకు సహాయం | 29.00 | 37.00 | 37.00 | 34.00 | 34.00 | 7.50 | 10.00 | 72.79 |
| | మొత్తం | **427.07** | **434.10** | **732.24** | **1575.64** | **1132.83** | **449.90** | **1069.87** | **262.79** |

| వరుస సంఖ్య | పథకం | కేటాయింపులు (రూ. కోట్లలో) | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 2004-05 | 2005-06 | 2006-07 | 2007-08 | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 |
| | <u>ప్రణాళికేతర</u> | | | | | | | | |
| 1 | ఆర్ ఆర్ ఎం/ ఎం ఆర్ ఆర్ | 94.00 | 98.70 | 103.63 | 114.00 | 130.00 | 130.00 | 130.00 | 144.56 |
| 2 | 12వ ఆర్థిక సంఘం | 0.00 | 0.00 | 0.00 | 54.69 | 109.38 | 54.69 | 0.00 | 0.00 |
| 3 | 13 వ ఆర్థిక సంఘం | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 75.82 |
| | మొత్తం | **94.00** | **98.70** | **103.63** | **168.69** | **239.38** | **184.69** | **130.00** | **220.38** |

శ్రీ వై. శివరామి రెడ్డి (స్థానికసంస్థలు ) : అధ్యక్షా, ఏ ప్రాంతాలైన బాగుండాలంటె, రోడ్లు బాగుండాలి, పంచారాజ్ రోడ్లంతా అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాయి. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజక వర్గం ప్రాంతంలో దాదాపు 539 కిలో మీటర్లు పంచాయతీ రోడ్లు ఉంటే సుమారుగా 300 కిలో మీటర్లు చాలా అధ్వాన్నమయిన పరిస్థితిలో ఉన్నాయి. ఆర్.ఆర్.ఎం. గ్రాంట్స్ గాని ఎం.ఆర్.ఆర్. గ్రాంట్సు గాని సరిగా పెట్టే పరిస్థితిలో లేరు, పి.ఎం.జీ.ఎస్.వై. రోడ్లు రావడమే లేదు, ఇలాంటి పరిస్థితిలో ప్రజలు విపరీతంగా ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా అనంతపూర్, అందులోనూ ఉరవకొండ నియోజక వర్గం ఇంకా వెనుకబడిన ప్రాంతం. మా ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు కేటాయించే అవకాశం ఏమైనా ఉందా? నక్సల్స్ కూడా ఇంతకుముందు ఉరవకొండ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న పరిస్థితులున్నాయి. ఇలాంటి ప్రాంతాలు అభివృద్ధి అయితే గాని నక్సల్స్ లేకుండా ఉండేదానికి అవకాశం లేదు. దయచేసి మంత్రి గారు దీనిమీద ఏమైనా ఇమీడియెట్‌గా గ్రాంట్ ఇచ్చే అవకాశం ఉన్నదా? టి.ఎన్.జీస్.వై., ఎన్.ఆర్.జి.ఎస్. చేసిన రోడ్డు పనులలో కూడా బి.టి. రోడ్స్ ఇస్తామని చెప్పడం జరిగింది, ఇంత వరకు ఇవ్వలేదు, వాటి మీద కూడా ఏమైనా చొరవ తీసుకొనే అవకాశం ఉందా? దయచేసి మా జిల్లాకు గాని, మా నియోజక వర్గానికి గాని ఎక్కువ నిధులు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ( మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంగర్ ) : అధ్యక్షా, దేశాభివృద్ధికి పంచాయతీ రాజ్ శాఖ చాలా కీలకమైన పాత్ర వహిస్తుంది. ప్రతి గ్రామము అభివృద్ధి చెందాలంటే రోడ్లు

ఉండాలి. గ్రామానికి, గ్రామానికి మధ్య లింకు ఉండాలంటే రోడ్లు ఉండాలి. వర్షాలు పడి ఈ మధ్య చాలా రోడ్లు దెబ్బతిన్నాయి. ఈ రోడ్లు బాగు చేయడానికి ప్రతి సంవత్సరం రిపేర్స్‌కి డబ్బులు కేటాయిస్తున్నారా? అదే విధంగా రోడ్లు కొత్తగా ఎందుకు నిర్మాణం చేయడంలేదు, చేపడితే ఎన్ని చేశారనేది తెలుపవలసినదిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (స్థానిక సంస్థలు ): గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో రోడ్ల అభివృద్ధి కోసం ఖర్చు చేసినటువంటి నిధుల వివరాలు ఇచ్చారు. అందులో ఎనిమిది రకాల నిధుల వివరాలు ఇచ్చారు, వాటిలో ఏడు రకాల నిధులన్నీ సెంట్రల్ గవర్నమెంటు వారు ఇచ్చినటువంటి నిధులు. స్టేట్ గవర్నమెంటు వారు ఇచ్చినటువంటి నిధుల్ని అసిస్టెంట్ టు పి.ఆర్.ఐ.సి. అని 2004-05 కి రూ.29 కోట్లు, 2005-06కి రూ.37 కోట్లు, 2006-07 కి రూ. 37 కోట్లు, అలాగే రూ. 7 కోట్లు,, ఇలా ఇచ్చారండి. ఇది చాలా అన్యాయంగా ఉంది. మన రాష్ట్రంలో 78 శాతం భూభాగానికి, 77 శాతం ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహిస్తున్నటు వంటి 21,943 గ్రామ పంచాయితులకి మీరు ఇచ్చే నిధులు ఇవ్వా అండి? దీనిపైన మంత్రి గారు సమాధానము చెప్పాల్సిన అవసరం ఉంది. నిన్న ముఖ్యమంత్రి గారు గవర్నరు గారి రిప్లైలో చెప్పారంటే, పంచాయతీ రాజ్ శాఖలో మార్పులు, చేర్పుల గురించి మంత్రి గారు ఢిల్లీకి వెళ్లారని చెప్పారు, మరి అక్కడ ఏమి జరిగిందో ఏమో మాకు తెలియదు, మీ ద్వారా మంత్రి గారిని వివరించవలసినదిగా కోరుతున్నాను.

డా. రాయపాటి శ్రీనివాస్ (స్థానికసంస్థలు ) : గుంటూరు జిల్లా పరిషత్తుకు సంబంధించి ఫండ్స్ రూ.15 కోట్లు ఉన్నాయండి, వాటికి సంబంధించి వర్క్స్ శాంక్షన్ అయినాయి, వాటికి సంబంధించినటువంటి పేమెంటు జరగడంలేదు, ఫండ్స్ ఫ్రీజింగ్ చేస్తున్నారని అధికారులు చెప్పడం జరుతుంది. దానితోటి చేసిన వర్క్స్ డబ్బులు రాక, కొత్తగా శాంక్షన్ ఇచ్చేటువంటి వర్క్స్‌కి ఎవరు ముందుకు రానటువంటి పరిస్థితి ఉంది. దాని విషయంలో మంత్రి గారు గాని, ఫైనాన్స్ మినిష్టర్ గాని తగిన సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

11.10 a.m.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, అనంతపురం వెనుకబడిన జిల్లా కాబట్టి, ఆ జిల్లాలో వున్న ఉరవ కొండ తదితర ప్రాంతాలలో తాగునీరు, రోడ్లు వంటి విషయాలలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాం, అందులో సందేహం అక్కర్లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ శాఖ ఆధీనంలో సుమారు ఒక లక్షా నలభై వేల కిలో మీటర్ల లెంగ్త్ వుంది, అందుకు చాలా డబ్బు అవసరం వుంది. కానీ ఫైనాన్సెస్, ప్రణాళి కలు మీకందరికీ తెలుసు . దాన్ని బట్టి నిర్వహించడం జరుగుతుంది. అయినా ఈ శాఖకు ఎక్కువ నిధులు పొందడానికి ప్రయత్నం చేస్తున్నాం . ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖ మంత్రే గాకుండా టోటల్

కేబినెట్ నుంచి  – రోడ్ల నిర్మాణానికి, రోడ్ల నిర్వహణకు ఎక్కువ నిధులు కేటాయించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం . దాంట్లో భాగంగానే మీకు ఇచ్చిన పట్టికలో చూపించిన దానికంటే ఎక్కువగా ఖర్చు చేశాం, సౌత్‌వెస్ట్ మాన్‌సూన్, నార్త్‌ఈస్ట్ మాన్‌సూన్, జల్, తుఫాన్ సంభవించినపుడు, కర్నూల్‌కు ఫ్లడ్స్ వచ్చినపుడు , ఈ సంవత్సరం అంటే 2011-12లో డ్యామేజీ అయిన రోడ్ల రిపేర్లకు సుమారుగా ఐదారు వందల కోట్ల రూపాయలు మంజూరు చేసి నిర్వహించడం జరిగింది. ఇవన్నీ సెంట్రల్ ఫండ్స్ తప్ప వేరే కాదని గౌరవ సభ్యులు అంటున్నారు. సెంట్రల్ గవర్నమెంటైనా, ఈ గవర్నమెంటైనా ప్రజల కొరకు పని చేయవలసి వుంటుంది. ఇక్కడి నుంచి అక్కడికి ఇన్‌కమ్ ట్యాక్స్ పోతోందంటే ఎలా? అది కుదరదు కదా! ఏ గవర్నమెంటైనా అది ఉమ్మడి బాధ్యత. కొన్ని చట్టాలను అమలు చేయడం ఉమ్మడి బాధ్యత, ప్రజా ప్రయోజనాలను కాపాడడం ఉమ్మడి బాధ్యత . పియంజియస్‌వై తప్ప మిగతావన్నీ కూడా ప్రభుత్వ ఆధీనంలో వున్నవేననే విషయాన్ని గమనించాలి. నాబార్డు నుంచి రాష్ట్ర ప్రభుత్వం అప్పు తెచ్చుకుంటోందే గానీ అది కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కాదు. ఆర్‌ఐడియఫ్ అంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కాదు, అప్పు కోసం కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందంతే. ఈ విషయాలను గమనించాలని కోరుతున్నాను. రిపేర్ల కోసం ఏమి ఇస్తున్నారని గౌరవ సభ్యులు మోహన్‌రెడ్డి గారు అడిగారు. సుమారుగా రూ.150కోట్లు రెగ్యులర్‌గా రిపేర్ల కోసం బడ్జెటులో వున్న విషయాన్ని తెలుసుకోండి. అవసరమనుకుంటే దానికంటే ఎక్కువగా మించిపోతోంది. అయితే కొన్నిసార్లు రిలీజెస్ తక్కువగా వున్న మాట వాస్తవమే. ఫైనాన్స్ మినిస్టర్‌గారు తన బాధ చెబుతారు. ఉరవకొండలో అసలు రెన్యువల్ కాలేదని శివరామిరెడ్డిగారు ఒక స్పెషల్ రెప్రజెంటేషన్ ఇస్తే దాని మీద ఈ మధ్యనే ఒక శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఉరవకొండలో కొంత ఇబ్బంది వున్నది, వాస్తవమే. దాన్ని ప్రత్యేక దృష్టితో చూస్తున్నాం . ఏదేమైనా రోడ్ల విషయంలో మీతోబాటు నేను కూడా అంగీకరిస్తున్నాను. మీ ఆవేదన, మీ ఆందోళన ప్రభుత్వం ముందు పెట్టి, రోడ్లను సరిగా ఉంచడానికి ఎక్కువ నిధులు కేటాయించేలా కృషి చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఫ్రీజింగ్ ఆఫ్ ఫండ్స్ గురించి అడిగారు . నా కొలీగ్ ఇక్కడే ఉన్నప్పటికీ, ఆయన చెప్పినా నేను చెప్పినా అది సమిష్టి బాధ్యత . నాకు తెలియదు ఆయనకే తెలుసంటే మరి మీ బాధ్యతేమిటి అని మీరంటారు , ఈ శాఖకు మీరే నిధులు తేవాలని అంటారు . ఇదంతా సమిష్టి బాధ్యత, this is the Government. Funds freezing ను ఎత్తివేసి వెంటనే జిల్లాపరిషత్‌లకు నిధులు ఇవ్వడానికి ఏర్పాటు జరుగుతుంది, అది వారం, పది రోజుల్లో జరుగుతుందని సమిష్టి బాధ్యతగా సభకు నేను హామీ ఇస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, వీటన్నింటికీ పరిష్కార మార్గం ఏమంటే – జానారెడ్డి గారు ముఖ్యమంత్రి అయితేనే ఇవన్నీ పరిష్కారం అవుతాయి, అంతవరకూ ఏమీ కావు.

శ్రీ కె. జానారెడ్డిః ఇదొక ఇబ్బంది పెట్టే ప్రశ్న. ఆ నిధులను విడుదల చేయించడానికి నా కొలీగ్ వెంటనే చర్యలు తీసుకుంటారని నేను భావిస్తున్నాను. వారి బడ్జెటు మాటల్లో దాన్ని పూర్తి చేసి హామీ ఇస్తారని భావిస్తున్నాను.

ప్రశ్న నెం. 6357-క్యు(95) ...

డాక్టర్ కె. నాగేశ్వర్ , ఎంఎల్‌సి : గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ)ఆంధ్రప్రదేశ్ అటవీ ప్రాంతంలో తీవ్ర క్షీణత వుందన్న విషయం వాస్తవమేనా?
ఆ)అయితే, తదుపరి క్షీణతను నివారించి, అటవీ ప్రాంతాన్ని పెంచడానికి తీసుకున్న చర్యలేమిటి?

అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి(శ్రీ శత్రుచర్ల విజయరామరాజు)

అ) లేదండీ . తీవ్ర క్షీణత లేదు. అయితే 2004-2006 ల మధ్య 129 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతంలోను, 2006-2008 ల మధ్య 281 చదరపు కిలో మీటర్ల అటవీ ప్రాంతంలో క్షీణత వుందని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదించింది.

ఆ) ఈ క్రింది చర్యలను చేపట్టడమయిందిః

i. బేస్ క్యాంపులు, ప్రధాన దళాలలో స్థానిక యువతకు ప్రమేయం కల్పించడం ద్వారా అటవీ పరిరక్షణను పెంచడం

ii. అడవుల పెంపకం చర్యలను పెంచడం

iii. ఆర్ఓయఫ్ఆర్ క్లెయిములను అనుమతించడానికి సంబంధించిన కట్ ఆఫ్ డేటు కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం .

డాక్టర్ కె. నాగేశ్వర్ః అధ్యక్షా, పది పదిహేను రోజుల క్రితమే ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా - స్టేటస్ ఆఫ్ ది ఫారెస్ట్ రిపోర్టు-2011ను ప్రచురించింది. మరి మంత్రిగారు 2011 రిపోర్టు కోట్ చేశారో లేక 2009 రిపోర్టు కోట్ చేశారో నాకు తెలియదు. భారతదేశంలో తగ్గిన అడవుల విస్తీర్ణంలో more than 70% ఆంధ్రప్రదేశ్‌లోనే అని చెప్పారు. భారతదేశంలో తగ్గిన దాంట్లో 70శాతం మన రాష్ట్రంలో తగ్గితే, దానికి మంత్రిగారు తగ్గలేదంటే నేనేమి చేయాలి? నేను అడిగిన ప్రశ్నలో .. తీవ్ర క్షీణత అనలేదు, sharp decline అన్నాను. ఈ ప్రభుత్వానికి 'లేదండీ సిండ్రోమ్' అనే వ్యాధి ఉన్నట్లుంది. లేదండీ అని చెప్పడా నికి మంత్రిగారు పదాలనే మార్చి తీవ్ర క్షీణత అని పెట్టి అది లేదంటున్నారు. తీవ్ర క్షీణత అని నేను అన లేదు. నక్సలైట్ల వల్ల ఆంధ్రప్రదేశ్‌లో అడవులు తగ్గాయని ఫారెస్ట్ ఆఫ్ ఇండియా తన నివేదికలో చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల కార్యకలాపాలు తగ్గాయని ఒకవైపు ఈ రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. నక్సలైట్ల కార్యకలాపాలు తగ్గినపుడు వారి వల్ల అడవులు ఎందుకు తగ్గిపోతున్నాయో చెప్పాలని కోరుతు న్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావుః సార్, నక్సలైట్లు ఉన్నపుడే అడవులు కాపాడబడ్డాయి. గృహావసరా లకు టేకు కలపను ఉపయోగించడం నిషేధించే అవకాశాలు ఏమైనా వున్నాయా?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః సార్, గౌరవ సభ్యులు ప్రొఫెసర్ నాగేశ్వర్ గారు చక్కని ప్రశ్న అడిగారు. వారు కూడా కన్యాశుల్కం పుస్తకం చదివే వుంటారు. దాంట్లో - ఒరే వెంకటేశం, నువ్వు గిరీశం దగ్గర చదువుతున్నావు, నువ్వు అన్నీ సొల్లు కబుర్లే చెబుతుంటావు, ఏది ఒకసారి చదువు అని అంటే - గిరీ శంతో మాట్లాడడమే ఒక పెద్ద ఎడ్యుకేషన్ అని అంటాడు. అలాగే నాగేశ్వర్ గారితో ఇంటరాక్ట్ కావడం really I am happy.

(సభలో నవ్వులు)

డాక్టర్ కె. నాగేశ్వర్‌ః నేను గిరీశం అయితే మరి రామప్ప పంతులు ఎవరు, వెంకటేశం ఎవరు?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ( పాతపట్నం ) ః సార్, వారు చెప్పిన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా రిపోర్టు ఏదైతే వుందో దాంట్లోనే వుంది ఇది. 2011 కి సంబంధించి మైనస్ 281 స్క్వేర్ కిలో మీటర్లుంటే, అవుట్‌సైడ్ ఆర్‌యఫ్ 99.57 స్క్వేర్ కిలోమీటర్లు, ఇన్‌సైడ్ ఆర్‌యఫ్ 181.43 స్క్వేర్ కిలోమీటర్లు క్షీణత వుంది. The reason why…. ఈ negative change of forest in 2011 is 216.64 Sq. kms, దీంట్లో ప్లాంటేషన్ ఫాలో అప్ అంటే రిజర్వ్ ఫారెస్టులో వుండే కాజిరేనా, జామాయిల్ లాంటి వాటికి సంబంధించి 1.352 స్క్వేర్ కిలీమీటర్ల ప్లాంటేషన్ ఫాలో అప్ వుంది. యఫ్‌సి యాక్ట్ డైవర్షన్ 90.1 స్క్వేర్ కిలోమీటర్లు అంటే ఇతరత్రా other than forest activities కు ఇచ్చిన ల్యాండు, అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి గిరిజన అటవీ హక్కుల చట్టం వచ్చిన తర్వాత దాదాపు 84.02 స్క్వేర్ కిలోమీటర్లను వాళ్లు అడవుల్లో ఆక్రమించుకోవడం జరిగింది.

ఉ.11.20

MR. CHAIRMAN: LCQ No. 6126 (96) is postponed at the request of the Member. Now, Question No.6053.

**జి.ఓ. నెం. 42ను అమలు చేయుట**

ప్రశ్న నెం . 6053(97)

సర్వశ్రీ చేరుపల్లి సీతారాములు, బోడకుంటి వెంకటేశ్వర్లు, కె.వి.వి. సత్యనారాయణ రాజుః

గౌరవనీయులైన ఇందిరా క్రాంతిపథం, ఫించన్లు, ఎస్‌హెచ్‌జిలు, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం, బాలనేరస్తుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మహిళా, శిశు సంక్షేమ శాఖ జారీ చేసిన జి.ఓ ఎం ఎస్ నెం.42 ను అమలు పరచడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన ఇందిరా క్రాంతిపథం, ఫించన్లు, ఎస్‌హెచ్‌జిలు, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల అసంక్షేమం, బాలనేరస్తుల సంక్షేమ శాఖ మంత్రిగారు : శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి**

అ) లేదండీ. 19-10-2011 తేదీగల మహిళా, శిశు, వికలాంగుల, వయో వృద్ధులు (డి.డబ్ల్యు) సంక్షేమ శాఖ జి.ఓ ఎం ఎస్ నెం 42 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, వారి సంబంధిత శాఖలలో ఖాళీల లభ్యతననుసరించి, అన్ని ప్రభుత్వ శాఖలలోని పదోన్నతులలో వికలాంగుల రిజర్వేషనుకు సంబంధించిన ఉత్తరువులను అమలు పరచడమవుతున్నది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రీస్కూలు సెంటర్లుగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారా? తీసుకుంటే ఎందుకు అమలు చేయడంలేదు? రెండవ ప్రశ్న - అంగన్‌వాడీ ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించే ఆలోచన ఉన్నదా? ఆ విధంగా ఆలోచించకుండా ఉండడానికి కారణమేమిటి? పేరుకు గౌరవవేతనం అంటున్నారు గానీ, వారిచేత ప్రభుత్వ ఉద్యోగులకన్నా ఎక్కువ పని చేయిస్తున్న మాట వాస్తవమేనా?

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు వేసిన ప్రశ్న వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్ గురించి, అడిగే సప్లిమెంటరీ ప్రశ్నలు మాత్రం అంగన్‌వాడీకి సంబంధించి అడుగుతున్నారు. దయచేసి సభ్యులు దీనిని గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఒక విషయమ్మై ప్రశ్న వేసిన తరువాత దానికి రిలేటెడ్ ప్రశ్నలు లేకుండా ఎలా ఉంటాయి సార్?

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి : సీతారాములుగారూ! తమరు జీవో 42ని అమలు పరచడం గురించి అడిగారు - the said G.O. pertains to 3% Reservation to disabled persons.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అది అమలు జరగడం లేదు కదండీ.

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి : అంగన్‌వాడీ వేరు, డిజేబుల్డ్ వెల్ఫేర్‌కు సంబంధించిన అంశం వేరు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఇది చాలా సీరియస్ ఇష్యూసార్. జీవో 42కి పోటీగా జీవో55ని తీసుకువచ్చారు. కేంద్ర ప్రభుత్వం రూ.1500 వర్కర్లకు, రూ.750లు ఆయాలకు ఇస్తే ఇప్పటివరకూ

పెంచిన జీతం వారికి ఇవ్వడం లేదు. రిలేటెడ్ అంశాలు ఉంటాయి కదా సార్. మంత్రిగారు చెప్పింది కరక్ట్ కాదు.

శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు ( తూర్పు, పశ్చిమగోదావరి ) : సార్ మార్చి 8, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అసెంబ్లీలో స్పీకరుగారు ప్రత్యేకంగా గిరిజనులపై డిబేట్ పెట్టారు. ఇక్కడ కూడా మహిళలకు ప్రత్యేకంగా ఒక గంటసేపు చర్చకు అనుమతినిస్తే బాగుంటుందని తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అప్పుడు ఇక్కడ సభ ఉండదు కాబట్టి, ఏ రోజైనా సరే కొద్ది సమయం కేటాయిస్తే చాలా ఇష్యూస్ చర్చకు వస్తాయి.

శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి (నర్సాపూర్ ) : గౌరవ సభ్యులు అడిగిన దానికి జీవో నెం 42 గురించి డిజేబుల్డ్ వెల్ఫేర్‌కు సంబంధించిన డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేయడమైనది. వాళ్ల డిమాండ్స్ చాలా ఉన్నాయి, అందులో ప్రధానమైనది 3శాతం రిజర్వేషన్ ను ప్రమోషన్లలో ఇవ్వాలని వారు కోరడం జరిగింది. దానికోసం గౌరవ ముఖ్యమంత్రిగారు జీవో42ని ఇష్యూ చేయడం జరిగింది. అయితే, అది అమలు జరగడంలేదని గౌరవ సభ్యులు అన్నారు. జీవో ఇష్యూ చేసిన తరువాత మొదట ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో తరువాత ఎండోమెంట్ శాఖలో, స్కూల్ ఎడ్యుకేషన్ శాఖలో కూడా అమలు చేయడం జరిగింది. అయితే స్కూల్ ఎడ్యుకేషన్‌లో ఈ జీవో అమలు కావడంలేదని కొంతమంది కంప్లైంట్ చేసినప్పుడు మేము సంబంధిత అధికారుల ద్వారా దీనిని అమలు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

తరువాత సభ్యులు జీవో 42కు పోటీగా 55 తీసుకువచ్చారని అన్నారు. దానికీ, దీనికి సంబంధం లేదు. అంగన్‌వాడీకి సంబంధించి డిపార్ట్‌మెంట్ వేరుగా ఉంటుంది. అయినా గౌరవసభ్యులడిగిన దానికి సంబంధిత మంత్రిగా సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉన్నది. ప్రీస్కూల్ యాక్టివిటీస్‌కు సంబంధించి అంగన్‌వాడీలలో ఉన్న విద్యార్థులను స్కూలుకు వెళ్లేవిధంగా తయారు చేయాలనే ఒక ఆలోచనతో వీటిని ఏర్పాటు చేయడమైనది. వారికి పెంచిన జీతాల విషయంమై గత సంవత్సరం బడ్జెట్‌లో కేంద్రప్రభుత్వం అనౌన్స్ చేయడం జరిగింది. దానిని ఇప్పటికే కొన్ని కొన్ని జిల్లాలలో రిలీజ్ చేయడం జరిగింది. మరికొన్ని జిల్లాలలో రిలీజ్ చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ రాజు గారు అడిగిన విషయమై మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సభలో కూడా చర్చను జరుపుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. తమరు సమయం కేటాయిస్తే దాని ప్రకారం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

**పర్యాటక కేంద్రాలుగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్**

ప్రశ్న నెం. 6253 (98)

సభ్యులు శ్రీ పీర్ షబ్బీర్ అహ్మద్

గౌరవనీయులైన పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరచడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా ;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకొన్న చర్యలు ఏమిటి?

**గౌరవనీయులైన పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రిగారు ః శ్రీ వట్టి వసంత కుమార్**

అ) లేదండీ. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరచడానికి ప్రస్తుతం ఎటువంటి ప్రతిపాదన లేదు. అయితే, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడ్ మెస్సర్స్ గోల్కొండ రిసార్టులతో 2001 సంవత్సరంలో బిఓటి క్రింద ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం ద్వారా గండిపేట వద్ద సాగర్ మహల్ రిసార్ట్‌లను ఇదివరకే అభివృద్ధి చేసింది. ప్రాజెక్టు 01-01-2006 తేదీనుండి వాణిజ్యపరమయిన నిర్వహణలను ప్రారంభించింది.

ఆ) 1. ఈ శాఖ ఇప్పటికే పై ప్రయివేటు, ప్రభుత్వ భాగస్వామ్య ప్రాజెక్టు క్రింద పర్యాటక మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలను అభివద్ధి పరిచింది.

2. చిలుకూరులోని శ్రీ బాలాజి దేవాలయం వద్ద టూరిస్టు సౌకర్యాలను, వసతులను సమకూర్చింది.

جناب پیر شبیر احمد (Sri Peer Shabbir Ahmed): صاحب! ابھی ہمارے منسٹر صاحب نے کہا کہ عثمان ساگر اور حمایت ساگر میں سیاحت، یعنی picnic spot نہیں ہے، جبکہ اس گریٹر حیدرآباد میں ایک کروڑ کے قریب آبادی ہوچکی ہے، لیکن ایک بھی گراونڈ ہمارا نہیں ہے۔ تو میں آپ کی طرف سے گزارش کرتا ہوں کہ عثمان ساگر اور حمایت ساگر میں برنداون گارڈن کی طرح expansion کیا جائے ،تا کہ لوگوں کو وہاں جانے کی سہولت ہو۔ دوسری بات یہ ہے کہ آپ منسٹر صاحب سے یہ پوچھ لیجئے کہ عثمان ساگر اور حمایت ساگر کے اندر آپ جیسے ہی داخل ہوں گے، وہاں جتنے جھاڑ ہیں، وہ سب پلاسٹک کے ہیں، اور وہاں پر کچرا صاف کرنے والا بھی کوئی نہیں ہے۔ وہاں پر روڈ بھی وسیع نہیں ہے، بلکہ ساگر روڈ صرف ایک ہی فٹ کی ہے، جس کی وجہ سے وہاں بچے نیچے گر رہے ہیں۔ اسی طرح پینے کے پانی میں لوگ کچرا ڈال رہے ہیں۔ وہاں پر سیڑھیاں بھی نیچے گر چکی ہیں۔

శ్రీ వట్టి వసంతకుమార్ ( ఉంగుటూరు ): ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ రెండూ ముఖ్యంగా జిహెచ్ఎమ్‌సి పరిధిలోకి వస్తాయి. ఎక్కడెక్కడ ఇటువంటి ప్రదేశాలను మా శాఖకు అప్పజెపుతారో, ఆయా ప్రాంతాలలో మేము టూరిజం ప్రాజెక్టులను టేకప్ చేస్తాము. గౌరవ సభ్యులు ఆయా ప్రదేశాలలో పడి ఉండే చెత్తా చెదారాల గురించి, ప్రహరీ గోడ గురించి , ఒక అడుగు ఎత్తులో ఉన్నది అని చెబుతున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ దృష్టికి తీసుకువెళ్లవలసిన అవసరమున్నది. సభలో వచ్చిన ఈ అంశాలను జిహెచ్ఎమ్‌సి వారికి, ఇరిగేషన్ వారికి, అలాగ్ హెచ్ఎమ్‌డబ్ల్యుఎస్ వారికి తెలియపరుస్తామని మనవి చేస్తున్నాను.

**కేంద్ర పన్నుల వసూలు**

ప్రశ్న నెం. 6311 (99)

సర్వశ్రీ సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వి, సయ్యద్ అమీనూల్ హసన్ జాఫ్రి, ఎం.ఎల్.సిలు

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) ఆదాయపు పన్ను , కార్పొరేటు పన్ను, సేవాపన్ను, కస్టమ్స్ సుంకాలు, కేంద్ర ఆబ్కారీ సుంకాలు వంటి కేంద్ర పన్నులను వసూలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ గణనీయంగా తోడ్పడుతున్న విషయం వాస్తవమేనా :

ఆ) ఆంధ్రప్రదేశ్‌లోని జిహెచ్ఎం సి ప్రాంతం నుండి వసూలయ్యే ఈ కేంద్ర పన్నులు గ ణనీయమైన దామాషాలో వున్నాయా ;

ఇ) కేంద్రప్రభుత్వం కేంద్రపన్నుల వసూళ్లలో ఒక శాతాన్ని సంక్రమణ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయిస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

ఈ) అయితే, 2007 సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి సంక్రమించిన నిధుల వివరాలేమిటి?

**గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు ః**
**శ్రీ ఎమ్. మహీధర్ రెడ్డి ః**

## సమాధానం

ఎ, బి) కేంద్ర పన్నులను కేంద్రప్రభుత్వం వసూలు చేస్తున్నది. రాష్ట్రం ప్రభుత్వం వద్ద ఆ సమాచారం ఏదీ లభ్యంగా లేదు.

సి) అవునండీ.

డి) ఆర్థిక శాఖ సమర్పించినట్లుగా వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| కేంద్ర పన్నులు | 2007-08 | 2008-09 | 2009-10 | 2010-11 |
|---|---|---|---|---|
| 1. కార్పొరేషన్ పన్ను | 3549.36 | 3869.95 | 4996.80 | 5955.48 |
| 2. ఆదాయపు పన్ను | 2382.28 | 2430.03 | 2783.42 | 3147.13 |
| 3. సంపదపై పన్ను | 3. 94 | 3.64 | 11.31 | 12.21 |
| 4. కస్టమ్స్ | 2113.91 | 2255.96 | 1699.31 | 2664.31 |
| 5. యూనియన్ ఆబ్కారీ సుంకాలు | 2018.00 | 1967.43 | 1368.81 | 1938.20 |
| 6. సేవాపన్ను | 1116.76 | 1274.93 | 1282.07 | 1519.42 |
| మొత్తం | 11184.25 | 11801.94 | 12141.72 | 15236.75 |

(పై సమాధానం గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి (టిసి.1) శాఖ
యు.ఓ.నోటు.నెం. 5290/టిసి.1/2012, తేది: 29-02-2012.

ఉ. 11.30

SRI SYED ALTAF HYDER RAZVI (Assembly) : Sir, actually this question was asked to be answered by the Ministry of Finance, but Hon'ble Minister for Municipal Administration is answering it. Anyhow, in answer to questions (a) and (b), they say they don't have the information as to what taxes have been collected. With this, the very purpose of putting this question has gone. Because the information has not come as to

how much is the State's contribution towards central taxes. Anyway, as per my information, the central taxes which have been collected from our State is Rs.50,000 Crores. Out of which, Rs.35,000 Crores comes from GHMC limits. My question is, the answer which has been given to question (d) i.e., total taxes amounting to Rs.15,236.75 Crores are given back to the State Government out of the taxes collected from here. So, out of these 15,236.75 Crores, my question is how much is being spent within the GHMC limits for various purposes of developing infrastructure. Kindly give us the figures.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ( కందుకూరు ) : అధ్యక్షా, దీనికి సంబంధించిన వివరాలు మా వద్ద లేవని ముందుగానే తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేయడం జరిగింది. తప్పకుండా ఈ విషయాన్ని ఆర్థికశాఖతో సంప్రదించి వారి ద్వారా వివరాలను సేకరించి గౌరవ సభ్యులకు నాలుగైదు రోజులలోపు అందజేస్తాము.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, our question was specifically asked to be answered by the Ministry of Finance…… But, how can it be Sir.

MR. CHAIRMAN: All right. But, it has been transferred to the Municipal Administration & Urban Development Department.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, how can the question be transferred to some other department.

MR. CHAIRMAN: If the information is available then he will present. Otherwise, he will take some time and present it later.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ( ఆత్మకూరు ) : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన ట్లు, ఇది ఆర్థికశాఖామంత్రికి పోస్ట్ చేసినప్పటికీ ఇందులో జి.హెచ్.ఎమ్.సి. పరిధి ఉంది కాబట్టి ఎమ్.ఎ.యు.డి డిపార్టుమెంటుకి ఈ ఫైల్‌ను పంపడం జరిగింది. ఈ విషయం ఒక్క ఆర్థిక శాఖకు మాత్రమే సంబంధించినది కాదు. ఈ విషయం వాణిజ్య పన్నుల శాఖ, ఎమ్.ఎ.యు.డి డిపార్టుమెంటు మరియు ఆర్థిక శాఖకు సంబంధించినది. పైగా, సెంట్రల్ టాక్సెస్ గురించి సభ్యులు అడిగారు. సెంట్రల్ టాక్సెస్, ఈ రాష్ట్రం నుంచి వచ్చేటటువంటి వసూళ్లలో రాష్ట్ర ప్రభుత్వవాటాను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి యివ్వడం ప్రతి సంవత్సరం జరుగుతంది. దానికి సంబంధించిన గణాంకాల వివరాలు బడ్జెటు గురించి చర్చ వచ్చినప్పుడు చెప్పడం జరుగుతుంది. అయితే ఈ రాష్ట్రానికి వచ్చిన మొత్తంలో జి.హెచ్.ఎమ్.సి.కి ఎంత ఖర్చు చేశారని అడిగితే, మరి ఏ ఊరుకా ఊరు, ఏ నగరానికి ఆ నగరం, ఏ పట్టణానికి ఆ పట్టణం డివైడ్ చేయడానికి కుదరదు. రాష్ట్ర బడ్జెటుకు వచ్చిన తరువాత రాష్ట్ర బడ్జెటునుంచి ఆయా శాఖలకు నిధులను విడుదల చేయడం జరుగుతుందే తప్ప సెంట్రల్ టాక్స్‌కు ఎంత వచ్చింది, స్టేట్ టాక్స్‌కు ఎంత వచ్చింది, కమర్షియల్ టాక్స్‌కు ఎంత వచ్చిందని అడగడం తగదు. ఇది రాష్ట్రం మొత్తం మీద తీసుకునే బడ్జెటు ప్రక్రియ. ఈ మూడు శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారం వారికి కావాలంటే నేను మునిసిపల్ శాఖా మంత్రిగారిని సంప్రదిస్తాను, వాణిజ్య పన్నుల శాఖ నేడు ముఖ్యమంత్రిగారి వద్ద ఉన్నది

కాబట్టి ముఖ్యమంత్రిగారి నుంచి కూడా సమాచారాన్ని తీసుకున్న తర్వాత గౌరవ సభ్యులకు పంపించే ఏర్పాటు చేస్తాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, వారు అడిగింది ఎంత అలాట్ చేస్తున్నారని కాదు. జి.హెచ్.ఎమ్.సి.కి సంబంధించి ఎంత ఖర్చు అయిందని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, ఎమ్.ఎ.యు.డి శాఖ కు సంబంధించి 2010-11, 2011-12 రాష్ట్ర బడ్జెటు నుంచి మునిసిపలు పరిపాలన శాఖకు ఎంత బడ్జెటును కేటాయిస్తామో, మునిసిపలు శాఖ ఆ బడ్జెటు నుంచి ఆయా మునిసిపల్ కార్పోరేషన్లకు, మునిసిపాలిటీలకు బడ్జెటును డివిజన్ చేయడం జరుగుతుంది. ఇందులో సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చే అనేక స్కీములున్నాయి. దానికి మాచింగ్ షేర్స్ ఉన్నాయి. ఈ టాక్సెస్ కు, దానికి ఎటువంటి సంబంధం లేదు. ఈ ప్రశ్న కూడా మూడు నాలుగు శాఖల మధ్య ఉన్న ప్రశ్న బట్టి సమాచారం కావాలంటే వెంటనే గౌరవ సభ్యులకు పంపించడం జరుగుతుంది.

## పురపాలక ప్రాంతాలలో పేదరిక నిర్మూలన

ప్రశ్న నెం. 5936 (100)

శ్రీ జూపూడి ప్రభాకరరావు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన మునిసిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) లక్షలాది మంది పేద ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి మౌళిక సదుపాయాలు లేనట్టి మురికివాడలో నివసిస్తున్నారని మునిసిపలు ప్రాంతాలలోని పేదరిక నిర్మూలన మిషన్ (ఎంఇపిఎంఎ) వెల్లడి చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) మురికివాడలలో నివసిస్తున్న పేద ప్రజల అభివృద్ధి కోసం 40 శాతం నిధులను ప్రభుత్వం కేటాయిస్తున్నదా ;

ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

## సమాధానం

గౌరవనీయులైన మునిసిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం. మహీధర్ రెడ్డి)

అ ) అవునండీ.

ఆ ) అవునండీ. తప్పనిసరిగా నికర నిధులలో 40 శాతాన్ని మురికివాడలలో ఖర్చు చేయాలని పట్టణ

స్థానిక సంస్థలకు ఆదేశిస్తూ ప్రభుత్వం 19-7-2004 తేదిగల జి.వొ.ఎం.ఎస్. నెం. 265 ను జారీ చేసింది.

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు ( నామినేటెడ్ ) : అధ్యక్షా, మంత్రిగారు దాదాపు 40 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం రాష్ట్రంలో ఉన్నటువంటి మురికి వాడలను అభివృద్ధి చేయడం కోసమని చెప్పారు. నిరంతరంగా దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న పేద ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలస రావడం, వలస వచ్చిన తరువాత వారికి సరైనటువంటి షెల్టర్స్ లేనటువంటి పరిస్థితుల్లో రోడ్ల ప్రక్కన, రైల్వే స్టేషన్ల ప్రక్కన ఉంటున్నారు. పేదరిక నిర్మూలన మిషన్ (మెప్మా) ప్రకారం దాదాపు కోటి మంది మైగ్రేట్ అయినటువంటి పెద్ద సమస్య ఇది. మురికి వాడలలో ఉన్నటువంటి ప్రజలు హైదరాబాదు నగరంలోగాని లేదా యితర నగరాలలో తీసుకున్నా, పేదరిక నిర్మూలన మిషన్ (మెప్మా) సంస్థ ప్రకారం దాదాపు ప్రభుత్వం అంగీకరించినటువంటి స్లమ్స్ మన రాష్ట్రంలో 5459 ఉన్నాయి.

MR. CHAIRMAN: You are giving answer to the House with more details. I want supplementary on your question.

SRI JUPUDI PRABHAKARA RAO: Sir, coming to that point only. ఈ మురికి వాడలలో దాదాపు 7520 స్లమ్స్‌లో సరైనటువంటి త్రాగునీరు, డ్రైనేజి సదుపాయాలు లేకపోవడం వల్ల అక్కడ నివసిస్తున్నటువంటి ప్రజలు మలేరియా, డెంగీ, చికున్‌గున్యా మొదలగు రోగాల బారిన పడుతున్నారు. వారికి ఈ రోగాల బారిన పడకుండా రక్షించడం కోసం ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని వారి ఆరోగ్యం కోసం నిధులేమైనా ఖర్చు పెడుతున్నదా? రెండవది, ఈ కోటి మంది మైగ్రేట్ అయిన తరువాత వాళ్ల పిల్లలకు చదువు కోసం ఎక్కడైనా మన దగ్గర స్కూళ్లు ఉన్నాయా? స్కూళ్లు ఉంటే వాటి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ11.40

శ్రీ యం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, నేను మొదట్లోనే నా సమాధానంలో చెప్పడం జరిగింది. మురికి వాడలలో నివసిస్తున్న పేద ప్రజల అభివృద్ధి కోసం 40 శాతం నికర నిధులను ఖర్చుపెట్టాలని చెప్పి ప్రభుత్వం టైం టు టైం ఒక జీ.ఓను గైడ్‌లైన్స్‌ను జారీ చేయడం జరుగుతోంది. స్థానిక సంస్థలలోని నిధులకు సంబంధించి లేటెస్ట్‌గా జీ.ఓ.ఆర్.టి. నెంబర్ 1048 ద్వారా 23.7.2009లో మళ్ళీ గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క స్థానిక సంస్థలలోని స్వంత ఆదాయ వనరులైన ట్యాక్స్ రిసోర్సెస్, నాన్ ట్యాక్స్ రిసోర్సెస్, అసైన్డ్ రెవెన్యూస్, నాన్ ప్లాన్ గ్రాంట్స్‌కు సంబంధించి వచ్చిన వాటిని, వీటిలో ఉన్న ఖర్చులు అవుట్ సోర్సింగ్ సర్వీసెస్‌కు గానీ, ఆఫీస్ అండ్ కంటింజెంట్ ఎక్స్పెన్సెస్‌కు గానీ ఖర్చు పెట్టిన తరువాత మిగిలిన ఆదాయం నుండి ఆయా మున్సిపాలిటీలు 40 శాతం నిధులను మురికివాడలలో ఖర్చు పెట్టాలనే ఖచ్చితమైన నిబంధనను ప్రభుత్వం జారీ చేయడం జరిగింది. అలాగే లోకల్ ఫండ్ ఆడిట్ వారికి కూడా ఈ విషయంలో మా శాఖ నుండి ఆదేశాలు పంపడం జరిగింది. వీటిని ఎప్పటికప్పుడు స్క్రుటినీ చేసి ప్రతీ మూడు నెలలకు ఒకసారి నివేదికలు పంపమని చెప్పాము. ఇలా ఖర్చు పెట్టడంలో ఎక్కడైనా అలసత్వం వస్తుందనే ఉద్దేశ్యంతోటి వార్షికాభివృద్ధి ప్రణాళిక (Annual Development Plan) కూడా తీసుకుని, రాబోయే సంవత్సరానికి మున్సిపాలిటీలకు వస్తున్న ఆదాయం, ఖర్చు వివరాలను కూడా ముందుగానే తెప్పించుకోవడం జరుగుతుంది. అలాగే అందులోని నికర ఆదాయం మీద ఉన్న 40 శాతాన్ని మురికి వాడలకు కేటాయింపు జరుగుతున్నదీ, లేనిదీ వివరాలను ముందుగానే తెప్పించుకొని, ఇక్కడే స్క్రుటినీ చేయడంతోపాటు ఆ మున్సిపాలిటీలు పెడ్తున్న ఖర్చులో, ఆ సంవత్సరం బడ్జెట్‌లో ఖచ్చితంగా అమలుచేసేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాము. తదనుగుణంగా లోకల్‌ఫండ్ ఆడిట్‌వారికి కూడా ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : మంత్రిగారు తన చక్కని సమాధానంలో ఖర్చు పెడుతున్నామన్నారు. భారతదేశంలో ఎన్నికలు వచ్చినప్పటి నుండి ఖర్చు పెడుతున్నాము. కానీ నేను అడిగేది మనం నోటిఫై చేసిన 7582 మురికివాడలలో what is the end result? ఈ మురికివాడలలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయి? ఎన్ని ఆరోగ్య కేంద్రాలున్నాయి? మీరు చికెన్‌గున్యా, మలేరియా వ్యాధిగ్రస్తులను ఎంతమందిని గుర్తించారు? I want a constructive reply from the Hon'ble Minister Sir.

శ్రీ యం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, పాఠశాలలకు, ఇతరత్రా ఆరోగ్యానికి సంబంధించి వారడిగిన పూర్తి వివరాలను ఒక రెండు రోజులలోపల వారికి అందజేయడం జరుగుతుంది. రాష్ట్రంలో దాదాపు 125 మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు పాతవి ఉంటే, అదనంగా కొత్తగా 42 మున్సిపాలిటీలు రావడం జరిగింది. ఈ వివరాలన్నీ కూడా వారికి అందజేయడం జరుగుతుంది. ఈ మురికివాడలలో స్థానిక సంస్థల నికర ఆదాయంలో పెడ్తున్న 40 శాతం ఖర్చు, కొన్ని కొన్ని మున్సిపాలిటీలలో చాలడం లేదన్న ఉద్దేశ్యంతో,

మైగ్రేషన్ శాతం ఎక్కువ ఉందన్న భావనతో ఇటీవల జె.ఎన్.యు.ఆర్.ఎం కింద కానీ, వే కింద కానీ 13వ ఫైనాన్స్ క్రింద కూడా వీటి నిధులను సంపూర్ణంగా వెచ్చించడం జరుగుతోంది.

**<u>స్వల్ప కాల వ్యవధి ప్రశ్న</u>**

**ప్రశ్న నెం.6038 (100 ఎ)**

శ్రీ మహమ్మద్ జాని, ఎం.ఎల్.సి.,

## వక్ఫ్ భూములను ఇతర శాఖలకు కేటాయించుట

గౌరవనీయులైన మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పహాడి షరీఫ్‌లోని దర్గా హజరత్ బాబా షర్ఫుద్దీన్‌కు చెందిన 2131.38 ఎకరాల విస్తీర్ణంగల భూమిని అంతర్జాతీయ విమానాశ్రయానికి కేటాయించిన విషయం వాస్తవమేనా ;

ఆ) వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా అందులో నుండి కొంత విస్తీర్ణంగల భూమిని అంతర్జాతీయ విమానాశ్రయానికి నిర్మాణం కోసం ఏపిఐఐసికి కేటాయించిన విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) అయితే, అందుకు గల కారణాలతో సహా వివరాలు ఏమిటి?

**సమాధానం**

**గౌరవనీయులు మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి**
**(శ్రీ సయ్యద్ మహమ్మద్ అహ్మదుల్లా)**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) (i) దర్గా హజరత్ బాబా షర్ఫుద్దీన్ ఆధీనంలో వున్న సర్వే నెం.99/1 లోని 2,131.38 ఎకరాల విస్తీర్ణం గల భూమిని 1309 ఫస్లీ, హైదరాబాదు భూసేకరణ చట్టం క్రింద మునుపటి హైదరాబాదు ప్రభుత్వం ప్రజా ప్రయోజనార్థం సేకరించి, 1966 సంవత్సరంలో పశు సంవర్థన శాఖ డైరెక్టరు పేరిట బదలాయించడం జరిగింది. ఆ భూమిని తదనంతరం దిగువ పేర్కొన్న విధంగా వివిధ శాఖలకు స్వాధీనం చేయడమయింది.

| | |
|---|---|
| 1) అంతర్జాతీయ విమానాశ్రయానికి | 1051.34 ఎకరాలు |
| 2) ఏపిఐఐసి లిమిటెడుకు | 981.32 ఎకరాలు |
| 3) మైనింగు రోడ్డు, పాఠశాల, నైవాసిక గృహాలు మొదలైన వాటికి | 98.12 ఎకరాలు |

(ii) వాటిలో, ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మండలికి ఏపిఐఐసి 100 ఎకరాలను కేటాయించి, స్వాధీనం చేసింది.

(iii) రెవెన్యూ శాఖ ఈ భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణిస్తున్నందున వారు వక్ఫ్ బోర్డు సమ్మతిని తీసుకోలేదు.

శ్రీ మహమ్మద్ జాని ( అసెంబ్లీ ) : సార్, ఎ ప్రశ్నకు, బి ప్రశ్నకు సమాధానంగా అవునండీ అన్నారు. సూటిగా ప్రశ్నిస్తున్నాను. మీరు చదివితే అర్థమవుతుంది. ఆ వక్ఫ్ భూమిని అమలులో లేకుండా అందులో పహాడి షరీఫ్‌లోని దర్గా హజరత్ బాబా షర్ఫుద్దీన్‌కు చెందిన 2131.38 ఎకరాల విస్తీర్ణంగల భూమిని అంతర్జాతీయ విమానాశ్రయానికి కేటాయించిన విషయం వాస్తవమేనా అని ప్రశ్నిస్తే అవునండీ అన్నారు.

వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా అందులో నుండి కొంత విస్తీర్ణంగల భూమిని అంతర్జాతీయ విమానాశ్రయానికి నిర్మాణం కోసం ఏపిఐఐసికి కేటాయించిన విషయం కూడా వాస్తవమేనా అని ప్రశ్నిస్తే అవునండీ అన్నారు. వక్ఫ్‌బోర్డు భూమి ఇది. వారి నుండి తీసుకుని ఎయిర్‌పోర్టుకు ఇచ్చారు. ఎపిఐఐసికి, హౌసింగ్ బోర్డుకు ఇచ్చారు. వక్ఫ్‌బోర్డు ఏమి చేస్తుంది? లెక్క చెప్పాలి కదా సార్. దానికి సమాధానం లేదు. టిడిపి టైంలో ఉంది. హనుమంతరావు చేసింది కాదు. లెక్క చెప్పండి.

SRI SYED ALTAF HYDER RAZVI: Chairman Sir, as rightly said by the Hon'ble Member Sri Mohammad Jani that for answers (a) and (b) the Minister for Minorities replied "Yes Sir." and for (c) the Minister replied that " the land under Sy.No.99/1, extent Acs.2,131.38 under Dargah Hzt. Baba Sharfuddin was acquired for the public purpose by the erstwhile Government of Hyderabad under the Hyderabad Land Acquisition Act, 1309 Fasli and transferred in favour of the Director of Animal Husbandry in the year 1966, which was subsequently handed over to various Departments."

Okay, we accept it Sir. But, if it is acquired then how it was Wakf Land at the time of the allotting to the International Airport. They were saying that the land was acquired way back in the year 1966 and it was allotted to the International Airport only a few years back. So, it is very contrary answer here we have. My question is if at all it was acquired what was the procedure adopted for acquisition. Whether acquisition proceedings is there or any G.O has come out. If at all anything is there then the

Minister for Minorities has to furnish the information to the august House as to what transaction took place in terms of the transferring of this land by way of compensation or alternative land.

ఉ. 11.50

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): اگر آپ نے compensation دیا ہے تو ہاؤز کو اس کے payment کی تفصیلات دینے کے لئے بولئے۔

جناب سید محمد احمداللہ (Sri Syed Mohd.Ahmedullah): الطاف حیدر رضوی صاحب نے کہا کہ اوقاف کی زمین کو وقف بورڈ والے اپنی زمین بتا رہے ہیں، جبکہ ریونیو والے اسے اپنا کہہ رہے ہیں۔ 1966ء میں land acquisition کیا گیا ہے۔ 1989ء میں وقف بورڈ نے معاملات کو اپنی تحویل میں لیا ہے۔ وقف بورڈ والے اپنی جگہ ہونے کی وجہ سے compensation کا مطالبہ کر رہے ہیں، جبکہ ریونیو والے ان کی جگہ ہونے کا دعویٰ کر رہے ہیں۔ تو اس طرح سے جھگڑا وقف بورڈ اور ریونیو ڈپارٹمنٹ میں جاری ہے۔ 1985ء میں سپریم کورٹ کا ایک آرڈر آیا ہے۔ Civil Appeal No.246/1960 کے سلسلہ میں آرڈر 26.7.1962 کو آیا۔ اس لحاظ سے ہمارے وقف بورڈ والے ہمیشہ رنگا ریڈی کلکٹر سے مطالبہ کرتے ہیں کہ زمین ہماری ہونے کی وجہ سے ہم ہی کو معاوضہ ملنا چاہئے، لیکن کلکٹر آفس والے اس کا جواب نہیں دے رہے ہیں۔

శ్రీ మహ్మద్ జానీ : అధ్యక్షా, ప్రస్తుతం ఎయిర్ పోర్టు ఉన్న భూమి వక్ఫ్‌బోర్డుది. ఖాజా దొరగారికి సంబంధించినదని గౌరవ మంత్రిగారే సమాధానం చెప్పారు ... ఆ భూమికి సంబంధించిన డబ్బులను ప్రభుత్వం నుంచి వసూలు చేసి వక్ఫ్ బోర్డుకు ఇవ్వండి.

శ్రీ ఫారూక్ హుస్సేన్ ( నామినేటెడ్ ) : అధ్యక్షా, మంత్రిగారే ఈ స్థలం వక్ఫ్‌బోర్డు ఆస్థి అని చెప్పారు. సుమారుగా 2,131.38 ఎకరాల స్థలం ఉందని చెప్పారు. దీనిలో మూడు శాఖలు ఉన్నాయని అన్నారు. అందులో ఒకటి ఇంటర్నేషల్ ఎయిర్‌పోర్టుకు, ఏపిఐఐసి లిమిటెడ్‌కు, మైనింగు రోడ్డు, పాఠశాల, నైవాసిక గృహాలు మొదలైన వాటికి 98 ఎకరాలని చెప్పారు. ఆ డబ్బు ఎందుకు రాలేదు, ఎక్కడికి

పోయింది, మీ శాఖ ఏం చేస్తోంది. గతంలో 16 ఫైళ్లు మాయమైపోయాయనే మాట వచ్చింది, ఆ ఫైళ్లు దొరికాయా? మరి వీటి సంగతి ఏమిటి? బాబా షర్ఫుద్దీన్ దగ్గరకు భక్తులు వెడితే, అక్కడ నిలబడడానికి కూడా ఒక షెల్టర్ లేదు. త్రాగడానికి నీళ్ళు కూడా లేవు. అసలు అక్కడ ఎటువంటి సౌకర్యాలు కూడా లేవు. వీటికి సంబంధించి వక్ఫ్ బోర్డు ఏం చేస్తోందని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతూ, సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ జానీ ః అధ్యక్షా, మేము కోరేది, ఎయిర్‌పోర్టు దగ్గర ఉన్న స్థలాలను వక్ఫ్‌బోర్డుకు ఇచ్చేస్తే చాలు ...

جناب سید محمد احمد اللہ (Sri Syed Mohd. Ahmedullah): وہ زمین نظام سرکار کی تھی جس کو payment کر کے حاصل کیا گیا تھا۔ ہم نے جو کام کیا، وہ 1989 میں کیا ہے۔ لیکن 2003 میں تلگودیشم پارٹی والوں نے وقف بورڈ کی جگہ ایرپورٹ وغیرہ کو بانٹ دیا، لیکن ہماری کانگریس حکومت نے ابھی ابھی وقف بورڈ کو 50 ایکڑ زمین واپس کی ہے۔ یہ ہماری کانگریس پارٹی کا greatness ہے۔ تلگودیشم والوں نے جن جن لوگوں کو چاہا بانٹ دیا۔

(ఈ దశలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ దాడి వీరభద్ర రావు గారు తమ స్థానంలో లేచి నిలబడ్డారు.)

శ్రీ మహ్మద్ జానీ ః మేము ప్రశ్న వేసినప్పుడు మీరు అడ్డు తగిలితే ఎలా... మీరేదన్నా అడుగుతున్నప్పుడు మేము ఇలాగే అడ్డుపడుతున్నామా... ముందు మంత్రిగారిని జవాబు ఇవ్వనివ్వండి...

శ్రీ దాడి వీరభద్ర రావు ః నేను అడ్డు పెట్టను సార్...

శ్రీ మహ్మద్ జాని ః ముందు మంత్రిగారిని జవాబు ఇవ్వనివ్వండి...

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా ః సార్, నిజాం సర్కార్ నుంచి భూమిని సేకరించడం జరిగింది. వారికి డబ్బు కట్టినట్లుగా సుప్రీం కోర్టు ఆర్డర్ ఉంది. సుప్రీం కోర్టును గౌరవించవలసిన బాధ్యత అందరికీ ఉంది. గౌరవ సభ్యుల దగ్గర ఏదన్నా సమాచారం ఉంటే చెప్పమనండి, వాటిపై మేము తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ మహ్మద్ జానీ ః మీరే సమాధానం చెప్పారు...

(సభ్యులు శ్రీ మహ్మద్ జానీ గారి నుంచి అంతరాయం)

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా ః అయ్యా, మీరు కోప్పడకండి, మెల్లగా మాట్లాడండి, మీకు దణ్ణం పెడతాను... జానీ భాయ్ మీకు సలామ్. హల్లూ మాట్లాడయ్యా...

శ్రీ మహ్మద్ జానీ ః సార్ మేము ఇంతకు ముందే చెప్పాము కదా, ఆ స్థలానికి సంబంధించిన డబ్బులను వసూలు చేయమనండి. ఈ స్థలం వక్ఫ్ బోర్డు భూమి అని అన్నాము, వసూలు చేయమనండి... మాకు ఇవ్వమని చెప్పడం లేదు.

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా ః సార్, అప్పటి నిజాం నుంచి భూమిని సేకరించడం జరిగింది. ఆ తరువాత దానిని వివిధ డిపార్టుమెంట్లకు కేటాయించడం జరిగింది. రెవెన్యూ, ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్‌లో జరిగి నది కావున దీనికి సంబంధించిన సమాచారం మైనారిటీ డిపార్టుమెంట్‌లో లేదు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం రెవెన్యూ డిపార్టుమెంట్‌లో గానీ, ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్లో గానీ ఉండవచ్చు. మీరు ప్రశ్న వేయవలసింది ఆ శాఖలను కానీ నన్ను కాదు.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, మాకు ఉన్నటువంటి సమాచారం మేరకు ఇది రెవెన్యూ డిపార్టుమెంటుదన్న ఉద్దేశ్యంతో ఈ భూమిని ఎయిర్‌పోర్టుకు ఇవ్వడమనేది జరిగింది. కానీ, ఇప్పుడు ఆ స్థలం వక్ఫ్ బోర్డుది అన్నప్పుడు దానికి కాంపెన్‌సేషన్ ఇవ్వాలి కదా. కాబట్టి, వక్ఫ్‌బోర్డుకు కాంపన్‌సేషన్ చెల్లించే బాధ్యత ఈ రోజు ప్రభుత్వానికి ఉంది. ఆ కాంపన్‌సేషన్ వక్ఫ్‌బోర్డుకు ఇప్పించే చర్యలు తీసుకుంటారా? ఇక రెండవది, ఎందుకంటే, ఇష్టం వచ్చినట్లు ఆ భూములను ఎయిర్‌పోర్టుకు ఇచ్చేశారని మంత్రిగారు చాలా ఆందోళన చెందారు. ఆ ఎయిర్‌పోర్టునుంచి ఇప్పుడు ఆ స్థలాన్ని తిరిగి తీసుకునే ఆలోచన ఏమైనా ఉందా?

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః అధ్యక్షా, మా బసవ పున్నయ్యగారు ఒక మొక్కు మొక్కుకున్నారండీ... ఇప్పుడు మన ఇందిరమ్మగారు గెలిస్తే, చెంగల్రాయుడి ఇల్లు ఇస్తామని ఆయన మొక్కుకున్నారండీ...

మిస్టర్ ఛైర్మన్ ః ఏమిటండీ...

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః వాళ్లు హ్యాండోవర్ చేస్తే, మేము డబ్బులు కట్టాలా? ఇదేమి వాస్తవమండీ...

(సభలో సభ్యుల నవ్వులు)

శ్రీ మహ్మద్ జానీ ః ఏం హాస్యమయ్యా... చెంగల్‌రాయుడు నువ్వు చెప్పింది హాస్యాస్పదంగా ఉంది... సుమారు 2,000 ఎకరాలకు సంబంధించిన వక్ఫ్ బోర్డు ఆస్థి ఇది... డబ్బులను వసూలు చేసి ఇవ్వమనండి...

MR. CHAIRMAN : . Definitely, we will examine this point. Mr.Mohammad Jani, please take your seat.

శ్రీ మహ్మద్ జానీ ః (శ్రీ బి. చెంగల్‌రాయుడును ఉద్దేశించి) నువ్వు కూర్చో...

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః నేను వీరభద్ర రావుగారికి చెప్పాను, నువ్వు కూర్చో...

శ్రీ మహ్మద్ జానీ ః నువ్వు కూర్చో ముందు...

శ్రీ బి. చెంగల్ రాయుడు ః నువ్వెవరయ్యా నన్ను కూర్చోమనడానికి...

(అంతరాయం)

MR. CHAIRMAN : Mr.Mohammad Jani, please Address the Chair.

శ్రీ ఫారూక్ హుస్సేన్ ః ఇది వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన ఆస్థి...

శ్రీ మహ్మద్ జానీ ః ఇప్పటికే ఈ ప్రశ్న ఇప్పటికే మూడుసార్లు పోస్ట్ పోన్ అయింది...

(అంతరాయం)

MR. CHAIRMAN : We will examine this point. The Second SNQ postponed.

Now, the House is adjourned for 15 minutes Tea Break.
(Then, the House adjourned at 11.58 a.m. )

*మ.12.30*

**(AFTER TEA BREAK, THE HOUSE REASSEMBLED AT 12.33 P.M.)**
**(HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

---

MR. CHAIRMAN: Veerabhadra Rao garu.

మిస్టర్ ఛైర్మన్: వీరభద్రరావుగారూ,

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, సార్

మిస్టర్ ఛైర్మన్: అజెండా చాలా వుంది. జనరల్ డిస్కషన్ ఆన్ బడ్జెట్, నాన్-అఫీషియల్ రిజల్యూషన్లు రెండు వున్నాయి. We have arranged working lunch for the members of the Press.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా! ట్రెజరీ బెంచెస్ తరపున కొన్ని విషయాలను మేము కూడా చెప్పుకోవాలి కదా సార్. మాకుండే బాధలు మాకున్నాయి. మాకేమీ చేయకుండా ఉంటే కష్టం. అధ్యక్ష పాత్ర న్యాయంగా ఉండాలి. పక్షపాతంగా ఉండొద్దు.

మిస్టర్ ఛైర్మన్: డిస్కషన్ చేద్దాము. దాని గురించి ఏమీ బాధ లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! లిక్కర్ సబ్జెక్టుపై డిస్కషన్ వుంది. దానిని తీసుకుంటారా, బడ్జెట్ తీసుకుంటారా?

ANNOUNCEMENT

MR. CHAIRMAN: I am to announce to the House that Working Lunch has been arranged at 1.00 P.M. today for the Hon'ble Members in the Dining Hall of the Jubilee Hall. All the Members are requested to participate in the working Lunch. The Press is also invited for the Lunch.

## ఆర్జీలు:

**శ్రీ చేరుపల్లి సీతారాములు** ( అసెంబ్లీ ) :

అధ్యక్షా! పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం పోర్టు నిర్మాణంలో సర్వం కోల్పోయిన మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని పిటీషను ఇస్తున్నాము. కృష్ణ పట్నం పోర్టులో ఉపాధిని కోల్పోయిన నిర్వాసిత కార్మికులు, పేదలు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ పునరావాస కార్డులు ఇవ్వాలని, అదేవిధంగా జిల్లలోని ఏకైక హార్బర్‌ను కూల్చివేసినందున మత్స్యకారులు హార్బర్ లో వేట చేసుకునే విధంగా ఫిషింగ్ హార్బర్ ఇవ్వాలని, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేంత వరకు ప్రతి బాధిత కుటుంబానికి ప్రతి నెలా రూ.8000/- నష్ట పరిహారం చెల్లించాలని, స్థానిక మత్స్యకార బాధిత కుటుంబానికి, కృష్ణ పట్నం పోర్టులో పర్మినెంటు ఉద్యోగం ఇవ్వాలని, నాలుగు గ్రామాల మత్స్యకారులకు ఐదు ఎకరాల స్థలం శ్మశాన వాటికకు కేటాయించాలని అక్కడ వున్నటువంటి కార్మికులు కోరుతున్నారు. అనేక రకాల సమస్యలు ఉన్నప్పటికీ పరిష్కరించాలని ఒక నిర్వాసితుల చట్టం కూడా ఉన్నది. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మత్స్యకారుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. మత్స్యకారులు ఒక మెమొరాండం కూడా ఇచ్చారు. ఆ మెమొరాండం ఉదయమే తమరికి అందించడం జరిగింది. ఏది ఏమైనా లక్షలాది మంది మత్స్యకారుల జీవితాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడకుండా వారి సమస్యలని పరిష్కరించాలని తమరి ద్వారా కోరుతూ పిటీషన్ సమర్పిస్తున్నాను సార్.

**(పిటీషన్ ను అందచేసారు)**

**శ్రీ ఎం. సుధాకర్ బాబు** ( అసెంబ్లీ ) :

అధ్యక్షా! కర్నూలు రాయలసీమ యూనివర్సిటీకి నిధులు కేటాయించి 12(బి) కింద గుర్తింపు ఇవ్వాలని, ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీని రాయలసీమ యూనివర్సిటీలో పెట్టాలని, నంద్యాల ప్రాంతంలో ఒక పి.జి సెంటర్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి పిటీషన్ ఇస్తున్నాను. అదేవిధంగా వారు ఇచ్చినటువంటి రిప్రజెంటేషన్‌ను మీకు సమర్పిస్తున్నాను సార్.

**(పిటీషన్ ను అందచేసారు)**

MR CHAIRMAN: Now, discussion on budget. Chandra Sekhar Rao garu.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మరి మద్యం మీద రేపు తీసుకుంటారా?

MR CHAIRMAN: Chandra Sekhar Rao on budget.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా! గౌరవ ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్ కొన్ని కొటేషన్లతో ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. మొదలు చాణుక్యునితో ప్రారంభించి, వరాహమిహిరుడుతో ముగించి మధ్యలో కాళోజీగారిని, శ్రీ శ్రీ గారిని గుర్తుచేశారు సార్. బడ్జెట్ ప్రసంగం కానీ, బడ్జెట్ కేటాయింపులు గానీ, వాటియొక్క స్ఫూర్తికి గానీ, భావానికి గానీ దగ్గరగా లేవు. "ఉత్పాదక ఆర్థిక కార్యకలాపాలను చేపట్టడం ద్వారా పాలకులు ఆశించిన లక్ష్యాలను, పుష్కల సంపదనూ సాధించగలడు" చాణుక్యుడు అని చెప్పి ప్రారంభించినారు. మొత్తం బడ్జెట్‌లో వివిధ అంశాలను పరిశీలిస్తే, 70 శాతము పైగా ప్రజలు ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బడ్జెట్లను పెట్టి చర్చిస్తున్న క్రమంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ని ప్రవేశ పెట్టాలనే డిమాండును రైతులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులందరూ కోరుతున్నప్పటికీ, దురదృష్టం వ్యవసాయానికి సంబంధించిన ప్రాధాన్యతని గుర్తించకపోయినా, బడ్జెట్ లో వ్యవసాయానికి సంబంధించిన కేటాయింపులను వివరించడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా, వ్యవసాయానికి బ్యాంకుల ద్వారా ఇప్పించినటు వంటి లోన్లు సుమారు రూ. 45,000 కోట్ల ఉంటే, అదే ఉత్పత్తికి, పరిశ్రమలకు ఇచ్చినటువంటి లోన్లు ఇంచుమించు రూ. 90,000 కోట్లకు పైగా ఉన్నాయి. సేవలకు, సర్వీసెస్ సెక్టార్లకు సుమారు రూ.1,50,000 కోట్ల రూపాయలు రుణ సదుపాయాన్ని గత ఏడాది కల్పించడం జరిగింది. అంటే అత్యధికంగా ప్రజలు ఆధార పడుతున్న వ్యవసాయ రంగానికి రుణ సౌకర్యాలు కల్పించే విషయంలో ఎంత తక్కువ స్థానాన్ని ఇస్తున్నామో గమనించాల్సిన అవసరం ఉంది.

12.40pm

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించినటువంటి ఇన్‌పుట్‌కి గాని లేదా రైతులకు వ్యవసాయ గిట్టుబాటు ధరలు ఇచ్చేటువంటి విషయంలోగాని, స్వామినాథన్ కమీషన్ చేసినటువంటి సిఫార్సులు కానివ్వండి, జయతి ఘోష్ కమీషన్‌కు సంబంధించి గాని వారు ఇచ్చినటువంటి రెకమెండిషన్స్ ప్రభుత్వం ఏ మాత్రం దృష్టిలో పెట్టుకోలేదు. వరికి స్వామినాథన్ గారు ఇచ్చినటువంటి ప్రొడక్షన్ కాస్టు మీద ఫిఫ్టీ పర్సెంట్ మార్జిన్ ఇవ్వాలని రెకమెండ్ చేయడం జరిగింది. దాని ప్రకారంగా రూ. 2,080 ధర ఒక క్వింటాల్‌కి మద్దతును ఇవ్వాల్సిన దగ్గర, మన ప్రభుత్వం రూ.1070 కి పరిమితం చేసినటువంటి నేపథ్యంలో మన దేశంలోనే ప్రప్రథమంగా మన రాష్ట్రంలోని రైతులు సమ్మె చేయడం, పంట విరామాన్ని ప్రకటించడం అనే తీవ్రతని ప్రభుత్వం గమనించి తగినటువంటి పద్దతులు దీనికి ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం నోటు తీసుకొని ప్రొసీడ్ కావలసిన అవసరం ఉంది. వ్యవసాయానికి, పరిశ్రమలకు, ప్రజలకు ఈ రోజున విద్యుత్ అనేది, నిత్య జీవితంలో ఒక అవసరం అయినటువంటి గాలి నీరు లాగా తీసుకున్నట్లయితే, విద్యుత్ రంగం అనేదానిని ప్రైవేటు సంస్థ గాను, వారి

దగ్గర నుండి మనదగ్గర శక్తి ఉంటే కొనుక్కోవాలి, లేకపోతే లేదు అనేది తీసుకురావటం అనేది, ఏ మాత్రం ఆమోదనీయమైనటువంటి విషయం కాదు. పవర్ పర్సెంటేజ్ అనే పాలసీని పెట్టి, ప్రజల ముఖాన పూర్తిగా పర్యావరణ కాలుష్యాన్ని, దుమ్మును, ధూళిని కొట్టి విద్యుత్ రెగ్యులేటరీ అథారిటీ అనే వారికి అధికారాలిచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటే అది సరియైనటువంటిది కాదు. వ్యవసాయ రంగానికి, పరిశ్రమలకు, గృహ అవసరాలకి గాని ఎవరికైతే విద్యుత్‌ను కొనుక్కోగలిగే శక్తి ఉన్నదో వారికి సప్లై చేయలేనటువంటి పరిస్థితిలో మన రాష్ట్రం ఉన్నది. నిన్ననే మన చిన్న పరిశ్రమల వారు, మధ్య తరహా పరిశ్రమల వారు పరిశ్రమల శాఖ మంత్రి గారిని కలిసి డెబ్బై శాతంగా విద్యుత్ కట్ అవుతుందని, సంపదను సృష్టించడం సాధ్యం కాదని, కార్మికులకు లే ఆఫ్‌లు ఇవ్వడం తప్పదని, వారందరిని రోడ్డు పాలు చేయక తప్పదని హెచ్చరించడం జరిగింది. విద్యుత్ ప్రాధాన్యతని మరిచి విద్యుత్ గురించి చాలా గొప్పలు చెప్పుకుంటున్నటువంటి ఈ ప్రభుత్వం. అదే విధంగా గత ప్రభుత్వం విద్యుత్‌ని నిర్లక్ష్యం చేసిన విషయాన్ని ఆధారం చేసుకొని, అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వానికి, విద్యుత్ విధానంలో ఉన్న లోపాల కారణంగానే ఈ ప్రజలు తిరిగి అదే గుణ పాఠం చె ప్పేటువంటి అవకాశం ఉన్నదనే విషయాన్ని ఈ ప్రభుత్వం గమనించాలని మనవి చేస్తున్నాను. మూడవ విషయం, ఉపాధికి సంబంధించినటువంటి విషయంలో అత్యంత తిరస్కారానికి గురైనటువంటి ఏ రంగాల వారిని కూడా ఆమోదించనటువంటి పరిస్థితిలో ఉన్నది. ప్రభుత్వం వారు ఇచ్చినటువంటి లెక్క ప్రకారంగానే ఐదు లక్షల నలభై ఐదు వేల మంది పర్మనెంటు కాకుండా వివిధ పేర్లతో ఉపాధిలో ఉన్నారు, అవుట్ సోర్స్‌లో ఉన్నారు, కాంట్రాక్ట్‌లో థర్డ్ పార్టీలో ఉన్నారు. మన అసెంబ్లీ, కౌన్సిల్ తో పాటుగా ఏ కార్పరేట్‌లో గాని, ప్రభుత్వ రంగంలో గాని ఈ అవుట్ సోర్స్, కంట్రాక్ట్ కార్మికులు లేరనే విషయం లేదు. ఐదు లక్షల నలభై ఐదు వేల మంది గత ఒకటి, రెండు దశాబ్దాలుగా పని చేస్తున్నటువంటి నేపథ్యంలో ఇటీవల ప్రభుత్వం ఒక లక్షా పద్దెనిమిది వేల పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చి ఈ ఉన్నటువంటి వాళ్ల తీవ్ర మనోక్షోభ వాళ్ల భవిష్యత్తుని చేదు మయం చేసేదానికి ఎత్తుగడలు వేస్తున్నారు. ఆ కార్మికులందరు కూడా ఇందిరా పార్కు దగ్గర, రాష్ట్రం మొత్తంమీద ఉన్నటువంటి వారు వచ్చి, వారి ఆవేదనని, ఆలోచనలని వెలిబుచ్చుతున్నారు. ఉపాధి కల్పన అనేటువంటిది, ఉత్పాదక రంగాలలో పెట్టుబడులు పెట్టి చేయాల్సినటువంటి చాణిక్యుల వారి సూక్తి తోటి ప్రారంభం చేసినటువంటిది ఏదైతే ఉన్నదో, వారికి సరైనటువంటి వేతనాలిచ్చి, ఉద్యోగ భద్రత కల్పించి, వారికి కొనుగోలు శక్తిని కలిగించేటువంటి వాతావరణంతోటి ఒక ఆల్టర్‌నేటీవ్ ఎకనామిక్ పాలసీని ఎంచుకోకుండా, ఏదైతే గత 20 సంవత్సరాల నుండి ఫాలో అవుతున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాల కారణంగా ప్రజలకి, ధనికులకి మధ్య ఉన్నటువంటి గ్యాప్ ఎక్కువ అవుతున్నది. అర్జున్ సేత్ కుమార్ గుప్తా గారు ఇచ్చినటువంటి రిపోర్టు మనము చూసినట్లయితే 77 శాతం మంది భారతీయులు రోజుకు రూ.20 కూడా ఖర్చు చేయలేనటువంటి పరిస్థితిలో ఉన్నారన్నారటువంటి రిపోర్టుని మనకు సాధికారికంగా అందజేయడం జరిగింది. ఈ నయా ఉదారవాద ఆర్థిక విధానాలని 20 సంవత్సరాలనుండి అవలంబిస్తున్న ఫలితంగా, బీదలు మరింత బీదలుగాను, ధనికులు మరింత ధనికులు గాను తయారవుతున్నారు. ఒక

ధనికుడు ఇల్లు కట్టుకున్నప్పుడు ఉపయోగించుకున్నటువంటి విద్యుత్‌ని, భారతదేశంలో నివసిస్తున్నటువంటి లక్ష పేద కుటుంబాలకి ఇవ్వవచ్చు అనేది ఈ రోజులలో ధనికులకి దరిద్రులకి ఉన్నటువంటి తారతమ్యం. ఈ ఉదారవాద ఆర్థిక విధానాల ద్వారా పెరుగుతున్నటువంటి నేపథ్యం మనము గమనించాల్సిన సందర్భం ఉన్నది. విధానాలన్నీ కూడా మార్కెట్ ఎకానమి వైపు, స్వేచ్ఛా వాణిజ్యం వైపు తరలి పోతున్నటువంటి సందర్భంలో, నీటిని, విద్యుత్‌ని, విద్యని, వైద్యాన్ని కూడా ఈ బడ్జెట్ సరియైనటువంటి పరిగణలోకి తీసుకోలేదు. ఆరోగ్య విషయానికి వచ్చినట్లయితే, జాతీయ స్థాయిలో మన యొక్క పరిస్థితి ఎక్కడ ఉన్నది? హ్యూమన్ అండ్ డెవలప్‌మెంటు ఇండెక్స్ స్థానంలో మనము చూసినట్లయితే, ప్రపంచంలో మన భారతదేశం స్థానం 123 నుంచి 128 స్థానానికి క్రిందకు, మీదకూ తిరుగుతూ ఉన్నది. మన దేశంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క పరిస్థితిని పరిశీలించి చూసినట్లయితే విద్య విషయంలో అందరికంటే క్రింద నుండి రెండవ, మూడవ స్థానంలో ఉన్నాము. ఆరోగ్య విషయంలో గాని, బాలింతల మరణం విషయంలో గాని, పుట్టిన పిల్లల యొక్క మరణం విషయంలో గాని, న్యూట్రిషన్స్ విషయంలో గాని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవలంబిస్తున్నటువంటి విధానాలు బీద ప్రజలకి, అత్యధిక ప్రజలకి సమాధానము చెప్పలేనటువంటి, పరిష్కారం లేనటువంటి పరిస్థితికి దిగజారిపోతున్నామనే పరిస్థితి ఉన్నది. అదేమంటే ఆరోగ్య శ్రీ అంటారు, వందల కోట్లంటారు, ఏదేదో అంకెల గారడి జరుగుతున్నటువంటి నేపథ్యంలో ప్రైవేటు, కార్పరేట్ ఆసుపత్రులను పోషించేదానికి, బీద ప్రజలకు కావలసినటువంటి ఆరోగ్యాన్ని దూరం చేసేదానికి. ప్రభుత్వరంగ సేవలు, వాటిని పూర్తిగా కనబడకుండా ఉండేటువంటి దిశగా గత బడ్జెట్‌తోపాటుగా, ఈ బడ్జెట్ కూడా కొనసాగుతున్నటువంటి నేపథ్యమని మీకు మనవి చేస్తున్నాను. ఇంత మాత్రమే కాదు, ఈరోజున వెల్ఫేరుకు సంబంధించినటువంటి విషయాలలో గాని, బి.సి. లకు సంబంధించినటువంటి విషయాలలో గాని, మొత్తం జనరల్ బడ్జెట్‌లో వచ్చినటువంటి వాటిని అన్నింటిని పరిగణలోకి తీసుకొని ఉన్నది ఈ ప్రభుత్వం. బి.సి.లకు సంబంధించినటువంటి ప్రత్యేక కాంపోనెంట్ ప్లాన్‌ని తయారుచేయాలి, ప్రత్యేకంగా వారికి బడ్జెట్ కేటాయించాలనేటువంటి డిమాండ్ అన్ని యూనివర్సిటీలనుండి, మేధావుల నుంచి, ఆయా సంఘాలనుండి కూడా ఉన్నది. ఈ విషయాన్ని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. వారు కూడా పాజిటీవ్‌గా ఆలోచన చేస్తామని చెప్పడం జరిగింది. కాని బడ్జెట్ ప్రసంగంలో గాని, బడ్జెట్ కేటాయింపులో గాని, బడ్జెట్ డాక్యుమెంటు విషయంలో గాని బి.సి. లకు సంబంధించినటువంటి విషయాల మీద తీవ్రమైనటువంటి నిర్లక్ష్యం జరుగుతుంది. జనాభా ప్రాతిపదికగా గాని, హ్యూమన్ డెవలప్‌మెంటు ఇండెక్స్ ప్రాతిపదిక మీద గాని కెటాయింపులు లేకుండా, వాణిజ్యానికి, పెట్టుబడికి వాటన్నింటికి దోహదపడే పద్ధతులలోనే, దాంట్లోనే సంక్షేమాన్ని దర్శించుకునేటువంటి పరిస్థితికి ఈ బడ్జెట్ కేటాయింపులు ఒక గుర్తుగా మనము పరిగణించాల్సిన అవసరం ఉన్నది. వీటిని సవరించుకోవలసిన పరిస్థితి ఉందని మరియు బి.సి. లకు సంబంధించినటువంటి, చేతి వృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న వారు పద్మశాలీలు గాని, రజకులు గాని లేదా నాయి బ్రాహ్మణులు గాని వారియొక్క

వృత్తులు మునిగి పోతున్నటువంటి, కనుమరుగవుతున్నటువంటి, రెమ్యునరేటుగా, ప్రత్యామ్నాయం లేనటువంటి పరిస్థితుల్లో, వలసలకి పురికొలుపుతున్నటువంటి పరిస్థితుల్లో బి.సి. లకు సంబంధించినటువంటి విషయాన్ని జనాభాలో ఒక భాగంగా మాత్రం కాకుండా, ఉపాధులు కోల్పోయి, ప్రత్యామ్నాయమైనటువంటి ఉపాధులను కల్పించనటువంటి పరిస్థితుల్లో, అత్యంత దీనావస్థలో ఉన్నటువంటి బి.సి.లు, వీరే కష్టజీవులు, వీరే సంపద సృష్టించేవారు, వీరే అసంఘటిత రంగ కార్మికులు, వీరే వలస కార్మికులు వీరే దీనావస్థకు గురౌతున్నటువంటి వారన్న విషయాన్ని గమనించి తగిన పద్ధతిలో బి.సి. లకు సంబంధించినటువంటి కమిటీని వేసి వారి సొసైటీస్‌కి గాని, వెల్ఫేర్‌కి గాని ఉత్పత్తులకు గాని, ఉపాధులకు కల్పించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంటుంది.

12.50pm

బిసి లకు సంబంధించినటువంటి ఎన్ని రెప్రజెంటేషన్స్ ప్రభుత్వం ముందున్నా వాటికి ఒక పరిష్కారం, ఒక సమాధానం గానీ ఈ బడ్జెటులో లేదు. బడ్జెటులో ఏముంది? 2009 నుంచి 2010కి, 2010 నుంచి 2011కి, 2011 నుంచి 2012 సంవత్సరానికి 20శాతం చొప్పున పెంచుకుంటూ పోయి, మాది రికార్డు బ్రేక్ అయిన బడ్జెటు అని గొప్పలు చెప్పుకునే వ్యవహారాలను ప్రభుత్వం అవలంబిస్తే, అది రికార్డు బ్రేక్ కాదు, అది మనుష్యుల, కష్టజీవుల, ప్రజల, రైతుల యొక్క వెన్నును బ్రేక్ చేసే పద్ధతిలో ఈ బడ్జెటు కేటాయింపులున్నాయి. వీటిని పునఃపరిశీలించవలసిన అవసరం వుంది. మొత్తం జనరల్ డైరెక్షన్ పీపుల్ ఓరియంటెడ్‌గా, వారి కొనుగోలు శక్తి అభివృద్ధి చేసే పద్ధతుల్లో, తద్వారా సంపదను సృష్టించడానికి, డిమాండు పెరగడానికి వీలైన పద్ధతిలో ఈ బడ్జెటు ఎట్టి పరిస్థితుల్లో లేదనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

1930లో ప్రపంచంలో వచ్చినటువంటి ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కారం చేసినటువంటి దశలో కిన్స్ అనే ఎకనామిస్ట్ – ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి ప్రభుత్వ సంస్థల్లో ప్రభుత్వం పెట్టుబడులు పెట్టి ఈ సంక్షోభం నుంచి బయట పడవలసిన తారక మంత్రాన్ని ఉపదేశించినప్పటికీ, గత 20 సంవత్సరాలుగా అవలంబిస్తున్నటువంటి దివాళా కోరు నయా ఆర్థిక విధానాల నుంచి ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాల వైపు పోవడానికి ఈ బడ్జెటు నిరాకరిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు రిప్లై ఇక్కడ ఇచ్చినపుడు ప్రైవేటీకరణే మా మార్గమని చెప్పడం జరిగింది. అదేమంటే టెలికమ్యూనికేషన్ సర్వీసెస్‌ను ప్రైవేటైజ్ చేయడం వల్లే అది పుంజుకుందని చెబుతున్నారు. ఈ ఉదారవాద ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాతే అవినీతి పెచ్చుమీరిపోయింది. అంతకు ముందు ఎప్పుడో రూ.60కోట్ల బోఫోర్స్ కుంభకోణం జరిగితే దేశమంతా అల్లకల్లోలమై, ప్రభుత్వాలు పడిపోయిన పరిస్థితులున్నాయి. కానీ ఈ నయా ఉదారవాద ఆర్థిక విధానాలు మొదలు పెట్టిన తర్వాత టెలి కమ్యూనికేషన్స్‌కు సంబంధించి 2జి స్పెక్ట్రమ్‌లో రూ.1.76లక్షల కోట్ల కుంభకోణం చోటుచేసుకుంది. ఇసుక పట్టుకున్నా, ఐరన్ పట్టుకున్నా, ఐకెపి పనులు పట్టుకున్నా, ఇక మద్యం సంగతి నడు

స్తూనే వుంది, ఆ విషయం మనందరికీ తెలుసు, అవినీతి అన్నది ఈ కేపిటలిస్ట్ వ్యవస్థకు అవసరమైన ఇంధనంగా తయారైంది. ప్రజల జీవితాలను నిర్ధేశించే అవసరమైన ప్రత్యామ్నాయ బడ్జెటు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించవలసిన అవసరం వుంది. ఈ ప్రజలు ఎదురు చూస్తున్నటు వంటి ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలకు రావలసిన అవసరం వుంది. ముఖ్యంగా అవుట్‌సోర్స్డ్, కాంట్రాక్ట్ సిస్టం ను బంద్ చేయవలసిన అవసరం వుంది. మన ప్రభుత్వమే చేసిన చట్టాల ప్రకారంగా సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వబడడం లేదు. కనీస వేతనాలను అమలుపరచడం లేదు. ఎన్‌ఫోర్స్ మెంటు మిషనరీ dead wood గా వుంది. వారికి ఇతర పనులు అప్పజెప్పుతున్నారు. ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వవలసిందిపోయి రాజీవ్ కిరణాలని, ఇంకొక పేరు పెట్టి, పదిహేను లక్షలని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఈ ప్రభుత్వం కాలమెల్లదీస్తోంది. ఇది కార్మికులు మోసం చేసే దాంతో సమానం . భద్రత లేనటువంటి ఉద్యోగాలు, భవిష్యత్తు లేని జీవితాలతో ఈ ప్రభుత్వం ఆటలాడుకున్నట్లయితే, ప్రజలు, కార్మికులు, రైతులు ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేలోపు, ఇంకా సమయం వుంది కాబట్టి, ప్రభుత్వం తన విధానాలను, మార్గాలను మార్చుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావ్ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మా అదృష్టం ఏమిటో గానీ ఆరడుగుల ఎత్తుండే పర్సనాలిటీస్ ఎవరెతే వున్నారో వారే బడ్జెటు ప్రవేశపెట్టే అదృష్టం మాపార్టీలో కలిగింది. మొన్న రోశయ్య గారు, ఇప్పుడేమో రామనారాయణరెడ్డిగారు బడ్జెటు ప్రవేశపెట్టారు. నాకు చాలా సంతోషంగా వుంది. వారితో నాకు డైరెక్టుగా పెద్దగా సంబంధాలు లేకపోయినా నెల్లూరు తో నాకు దగ్గరి సంబంధాలున్నాయి. వారి పెద్దలతో నాకు సంబంధాలున్నాయి. నిన్న వారు మాట్లాడినపుడు పని కట్టుకునీ మరీ కూర్చుని ఇక్కడ విన్నాను. ఆయనకున్న క్లారిటీ చూసి నాకు సంతోషం కలిగింది. ఆఫీసర్స్‌తో మాట్లాడి, వారు రాసిందే నేను చెబుతున్నానన్నట్లుగా నాకు కనబడలేదు. రాబోయే కష్టాలను అంచనా వేసుకుని, ఇప్పుడున్నటువంటి స్థితిని ఎలా పెంచాలన్న దాని మీద ఖచ్చితంగా వారు మాట్లాడినపుడు నేను సాయంత్రం విన్నాను. అయితే నాకున్న ఆలోచనలు మీముందు పెడుతున్నాను, ఇదెవరికీ వ్యతిరేకం కాదు, లేకపోతే ఎవరినీ ఉద్దేశించీ కాదు.

మొట్టమొదటగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రెస్ వారికి కృతజ్ఞతలు తెలియజేయవలసిన అవసరం వుంది. ఈ ప్రెస్ లేకపోతే, ఈ మీడియా లేకపోతే పార్టీలో వున్న దొంగల గురించి ఎవరికీ తెలియదు, అధికారుల్లో ఉన్న దొంగల గురించీ తెలియదు, మిగిలిన వర్గాలలో వున్న దొంగల గురించి తెలియదు. ఈరోజు అందరి బతుకులు, నిజాలు రెండూ కూడా బయటకు వస్తున్నాయి. నిజానిజాలు అంచనా వేసుకునే అవకాశం ప్రజలకు వచ్చింది. కానీ ఈ మీడియాకు బయట ప్రొజెక్ట్ చేసినప్పుడు కొంచెం restraint గా, ఖచ్చితంగా సమాచారం దగ్గర పెట్టుకుని వ్యవహరిస్తే కొంత తేలికగా ఉండడానికి అవకాశం వుందని మాత్రమే వారికి మనవి చేస్తున్నాను.

అపోజిషన్ పార్టీలో ఉన్నటువంటి మిత్రులు రైతుల గురించి మాట్లాడడం జరిగింది. అసలు ఈ రాష్ట్రమే వ్యవసాయక రాష్ట్రం . ఈ వ్యవసాయక రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు రాకపోతే ఈ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితులే కుంటుబడే పరిస్థితి వస్తుంది. ఈ స్థితిని మనం దాటాలి . తూర్పుగోదావరి జిల్లాలో రైతులు ఇచ్చిన క్రాప్ హాలిడే స్లోగన్ స్ప్రెడ్ గాకుండా వుండాలి. నేను కూడా రైతునే. ఏ పంట వేసినా కూడా గిట్టుబాటు కావడం లేదు. ఒకవేళ ఎవరైనా పదివేలు గిట్టుబాటు అయిందంటే , ఐదెకరాలున్న రైతు తనకు వచ్చిన ఆదాయంతో బిడ్డలను చదవించుకోవడం, లేదా హాస్పిటల్‌కు వెళ్లడానికి, మిగతా కార్యక్రమాలకు సరిపోతుంది. కాబట్టి per acre yield పెరగవలసిన అవసరం వుంది. స్వామినాథన్‌గారు ఏమి చెప్పారో నాకు తెలియదు గానీ మొత్తం ఇతర దేశాలను గుర్తు పెట్టుకుని ఆలోచించుకుంటే, భారతదేశంలో రైతులకు బాగా back up ఇచ్చి per acre yield ను మనం పెంచుకోవలసిన అవసరం వుంది. రెండు – వారికి కావలిసన ఫర్టిలైజర్స్ గానీ, పెస్ట్ కంట్రోల్స్ గానీ ఈ రెండింటి మీద మనం దృష్టి పెట్టి చేస్తే తప్ప ఈ ఆదాయం పెరగడానికి అవకాశం లేదు. ఎప్పుడైతే రైతులకు ఆదాయం రాదో, మంత్రిగారికి మనవి చేస్తున్నాను, మనకున్న economic constraints వల్ల, ప్రతి ఇంటికీ వెళ్లి మనం సహాయం చేయలేం . ప్రపంచంలో ఏ దేశంలో, చివరకి సోషలిస్టు దేశాలలో కూడా లేనటువంటి విధంగా మనం పేద వారి గురించి పట్టించుకుంటున్నాం .

1.10pm

ఎంత పట్టించుకుంటున్నామంటే సుమారు 80 శాతం అడ్మినిస్ట్రేషన్ ఎకానమీ ఆఫ్ డిస్ట్రిబ్యూషన్‌కే సరిపోతోంది. వృద్ధాప్య పింఛన్లు గానీ, బియ్యంగానీ, చదువుకు ఆరోగ్యానికి సంబంధించి ప్రతి రంగంలో మనం చూసినట్లయితే, డిస్ట్రిబ్యూషన్ మీద విపరీతమైన శ్రద్ధ పెట్టాము. ఈ డిస్ట్రిబ్యూషన్‌ని మొత్తం అడ్మినిస్ట్రేషన్ పరంగా వాడుకుంటున్నాము. ముఖ్యంగా కమ్యూనిస్ట్ దేశాలలో ప్రొడక్షన్ మీద కన్నా డిస్ట్రిబ్యూషన్ మీదే కాన్‌సన్‌ట్రేషన్ ఉన్నది. కానీ, చివరకు ఫెయిల్ అయ్యారు. నేను చెప్పేదేమంటే, 80 శాతం ఎకానమీని డిస్ట్రిబ్యూషన్ మీద పెడుతున్నాము. కానీ ప్రొడక్షన్ సంగతేమిటి? నిన్న ఢిల్లీలో మన్మోమోహన్ సింగ్‌గారు ఒక కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ దేశంలో మనం ఎక్కడున్నామని అందరి కాళ్లు వణకిపోయేలాగా ఆయన ఉపన్యసించారు. "వ్యవసాయక ఉత్పత్తులలో, సాంకేతిక పరిజ్ఞానంలో, విద్యలో, ఆరోగ్యంలో గానీ మనం చివరగా ఉన్నాము. దీనికి కారణమేమిటో నాకు అర్థం కావడం లేదు. ఇతర దేశాలతో పోటీ పడే పరిస్థితి మనకు లేకుండా పోయింది. మన పరిస్థితి ఏమిటి? అని ప్రధానమంత్రిగారు అన్నారు. సైంటిస్ట్‌ల గురించి మాట్లాడుతూ, అసలు ఇక్కడ సైన్సు ఉంది, ఇన్‌వెన్షన్ ఉందనే విషయం అనేక వేల కోట్లు ఖర్చుపెడుతున్నా రావడం లేదు. వ్యవసాయక రంగాలలో తగినంత ప్రగతి రావడం లేదని సైన్స్ కాన్ఫరెన్స్‌లో ప్రధానమంత్రిగారు అన్నారు. నెహ్రూగారు పెట్టిన ఐసిఆర్ ఉన్నది. దాదాపు 35వేలమంది సైంటిస్టులు

పనిచేస్తున్నారు. అనేక యూనివర్శిటీలు ఉన్నాయి. వాళ్లేమీ పనిచేయడం లేదని అనడానికి నాకేమీ బిడియం లేదు. కావలసినటువంటి నేషనల్ స్పిరిట్‌తో మనం ఉండాలి. మన్‌మోహన్ సింగ్ గారు చైనాతో చాలా విషయాలు కంపేర్ చేసి మాట్లాడారు. China is far ahead than us. చైనా ముందుకు వెడుతోందని ఆయన అన్నదానికి కారణం ఒక్కటే – దేశభక్తి . నేను పెద్దలు వ్రాసిన అనేక పుస్తకాలు చదివాను. అందుకనే కఠిన వాస్తవాలను చెప్పగలుగుతున్నాను. ఈ దేశంలో దేశభక్తి లేదు. ఎగ్జిక్యూటివ్స్‌లో దేశభక్తి లేదు. రాజకీయనాయకులలో, విద్యార్థులలో, దేశభక్తి లేదు. ఎవరికి వారికి ప్రశ్నించే భక్తి ఉన్నది కానీ, ఇది ఎందుకు అని అడగడానికి భక్తి ఉన్నది గానీ – నా బాధ్యత ఈ దేశానికి ఎంత ఉన్నది అని ఎవరికి వారు ప్రశ్నించుకునే విధానం ఇక్కడ లేదు. చరిత్రలో ఎంత రక్తంతో ఈ నేల తడిస్తే, ఈ స్వతంత్ర్యం వచ్చిందనే జ్ఞానం రాజకీయనాయకులకు లేదు. అసలు కొంతమందికి ఏమీ తెలియదు. ఇక్కడే కాదు, ఏ పార్టీలో అయినా సరే, ఇతర దేశాలు ఎందుకు ముందుకు వెడుతున్నాయో తెలుసుకోవడం లేదు. అమెరికా, చైనా వంటి దేశాలు ఏ విధంగా ముందుకు వెడుతున్నాయనే విషయాలకు సంబంధించిన పుస్తకాలు చదవడం లేదు.

ఫ్రీ ఎకానమీ ఎందుకు వచ్చిందంటే – అంతకుముందు నెహ్రూ హయాంలో లైసెన్సింగ్ రాజ్యం అనేవారు. ఈ దేశం ముందుకు వెళ్లడం లేదు అనేవారు. కానీ అది నిజం కాదు. ఇంతకు ముందు మన కామ్రేడ్ చెప్పినదానిని నేను అంగీకరించడం లేదు. ఈ లైసెన్సింగ్ రాజ్యం లేనందువల్ల 2జి స్కాం వచ్చింది. హర్షద్ మెహతా వచ్చారు. అటువంటి వారిగురించి నేను చెప్పనక్కరలేదు. అసలు ఈ సమస్య ఎందుకు వచ్చిందంటే సరైన సమయంలో రేషనలైజ్ చేసుకోకుండా, సరిగ్గా అంచనా వేసుకుని ఎక్కడ స్ట్రిక్ట్‌గా ఉండాలి, ఎక్కడ లిబరల్‌గా మనం ముందుకు వెళ్లాలి అని అనుకోకపోవడం వల్ల వచ్చిందని నా అభిప్రాయం. శ్రీ పి.వి. నరసింహారావుగారి సమయంలో ఒక రకంగా ఉండి, డా. మన్మోమోహన్ సింగ్ గారి సమయంలో రెండుతలుపులూ తీసివేయడం జరిగింది. దానిని నేనేమీ తప్పు పట్టడం లేదు. మన్మోమోహన్ సింగ్ గారు ఇండియాలో ఉన్నవారి మైండ్ సెట్ అర్థం చేసుకోలేదని నా భావం. ప్రపంచంలోని ఆర్థిక శాస్త్రవేత్తలను, ఇతర దేశాల ఎకానమీని అర్థం చేసుకున్నారే గానీ, మనతో పాటు మనవారు నడుస్తారా లేదా అనేది వారు అర్థం చేసుకోలేదు. నేను మన మంత్రిగారికి మనవి చేసేది ఏమంటే గవర్నరు గారి అడ్రసు గానీ, బడ్జెట్ విషయంలోగానీ అంకెల గారడీ అని అనడం లేదు. ఉన్నది ఉన్నట్లు ప్రజెంట్ చేశారు. కానీ, ఇన్ని అంశాలను మనం ఏవిధంగా మీట్ అవ్వగలము? రైతుల సంగతి వస్తే, మార్కెటింగ్ విషయంలో 400 గానీ 600 కోట్లు గానీ ఉన్నాయి. అసలు మార్కెటింగ్ అధికారులను అడగండి. సెస్ అక్కడనుండే రావాలి కదా ఏఏ ఐటెమ్స్ సర్‌ప్లస్ ఉన్నది? ఏఏ ఐటెమ్స్ కన్జమ్షన్ ఉన్నది? దానిమీద నిజంగా మనకు సెస్ వస్తుందా? రాదా అనేది చూడవలసిన అవసరమున్నది. రైతులను ఆదుకోవడానికి మార్కెట్ యార్డు యొక్క సెస్ చాలు. కనీసం 5,6వేల కోట్ల రూపాయలు మార్కెట్ యార్డులలో వచ్చే అవకాశం ఉన్నది. కానీ, క్రింది స్థాయి అధికారులు మాత్రం ఆ ఆదాయాన్ని రానివ్వరు,

వాళ్ల దగ్గరే తొక్కిపట్టేసే పరిస్థితి ఉన్నది. కాబట్టి, ఆర్థిక పరిస్థితులలో ముందుకు వెళ్లాలంటే అగ్రెసివ్‌గా ముందుకు వెడతారా, పాస్సివ్‌గా ముందుకు వెడతారా? పాస్సివ్‌గా ముందుకు వెడితే మిమ్మల్ని బడ్జెట్ డిఫీట్ చేస్తుంది. అగ్రెసివ్‌గా ఎకానమీలో ముందుకు వెడితే ఖచ్చితంగా సక్సెస్ అవుతారు. మార్కెటింగ్ మంత్రిగారిని మా లీడర్‌గా గర్వంగా చెప్పుకుంటాము.

ఈనాడు ప్రభుత్వం మీద చాలా బాధ్యతలు పెరిగాయి. శ్రీమతి సోనియా గాంధీ గారు, డా. మన్మోహన్‌సింగ్‌గారు వచ్చిన తరువాత కొత్త కొత్త పాలసీలను తీసుకోవడం జరిగింది. విద్యకు సంబంధించి -14 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి బిడ్డకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వవలసిన బాధ్యత మనమీద ఉంది అని ఒక కొత్త పాలసీని తీసుకువచ్చారు. ఇదేమీ చిన్న విషయం కాదు. దీనిని కాపాడడం కోసం ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది? ఇది మనం నెరవేర్చాలంటే అంత తేలికేమీ కాదు. It's not an easy job. రెండవ పక్క Right to work. ఇది గ్రామీణాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమం. దీనికే దాదాపు రూ. 75వేల కోట్ల రూపాయలు ఖర్చయ్యే పరిస్థితి ఉన్నది.

మ. 1.10

క్రొత్తగా మొన్నీ మధ్య రైట్ టు ఫుడ్ అనే పథకం పెట్టారు. వాళ్లు చెప్పే లెక్కల ప్రకారం రూ. 40 వేల కోట్లు చెప్పారు. అది నిజంగా, ప్రాక్టికల్‌గా ఫీల్డ్‌లోకి వెళ్లి ఆ రైట్ టు ఫుడ్ అనేది మనం నెరవేర్చాలంటే లక్ష కోట్ల రూపాయల కంటే తక్కువ అవుతుందని నేను అనుకోవడం లేదు. ఇందులో మన భాగం ఏ రూ. 10 వేల కోట్లో లేక రూ. 5 వేల కోట్లో ఉంటుంది. ఆ విషయం మనకు తెలియదు. ఆ బడ్జెటు విషయం మంత్రిగారికి తెలియాలి. కాబట్టి నేను మంత్రిగారికి చెప్పేదేమిటంటే, మీ మీదకు క్రొత్త బడ్జెట్లు, క్రొత్త బరువులు, క్రొత్త బాధ్యతలు వస్తున్నాయి. అన్ని రంగాలలో మీరు పనిచేయాలి, వాటిని తీసుకు రావాలంటే మీరు ఇక్కడ కార్మికులు, రైతులను వదిలిపెట్టి మిగిలిన అనేక వర్గాల మీరు టాక్స్ వేయడం లేదు. ఒక్కొక్క బిల్డింగు చూస్తుంటే, ఈ సమాజంలో కొంత మంది ఎంత మంది కడుపులు కొట్టి అలాంటి బహుళ అంతస్థుల భవనాలను నిర్మిస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. వారు కొనుక్కున్న ఫర్నీచర్ చూస్తే ఒక సోఫా ఖరీదు రూ.10 లక్షలు పైగా ఉంటుంది. వారు ప్రభుత్వానికి పదివేల రూపాయలు పన్నుల రూపంలో చెల్లించలేరా? ఉదాహరణకు గాలి జనార్ధన్ రెడ్డి ఇంట్లో ఫర్నీచర్ చూస్తే ఐదు నుంచి పది కోట్ల రూపాయలుంటుంది. If you want to lead the Country, you must close the eyes and stag the rich. Simply, if you want my Country may be prosperous, I was closed my eyes మీరు మళ్లీ నెహ్రూ గారి ఎకానమీ, ఆ దేశభక్తి, ఆ రకమైనటువంటి విషయాలలోకి మీరు వెళ్లాలి అనుకున్నప్పుడు ప్రపంచంలో ఉన్న శాస్త్రీయ విజ్ఞానాన్ని మీరు పంచుకోవాలనుకున్నప్పుడు, First of all, you are alone. మీరు అర్థం చేసుకోవలసిన విషయం, మీతో ఎవరూ లేరు. ప్రపంచంలో ఏ దేశం కూడా మీతో లేదు. దానికి బెస్ట్ ఎగ్జాంపుల్ ఆయనే చెప్పారు.

అటామిక్ ఎనర్జీ కోసం ఒప్పందం కుదుర్చుకుంటే, మద్రాసులోని ఎన్.జి.ఒ లతో మిలాఖత్ అయి, సిఐఐ వారు డబ్బు ఇచ్చి అక్కడ అటామిక్ ఎనర్జీ ప్లాంటు రాకుండా ఉండడం కోసం వాళ్లకు డబ్బు యిచ్చారని చెప్పి ఆ మూడు ఎన్.జి.ఒ లను క్లోజ్ చేసేయడం జరిగింది. అంటే ఎక్కడుంది ఇండియా? మనం ఎక్కడ నిలబడ్డాము ? మన పరిస్థితులను ఎవరు ఛాలెంజ్ చేస్తున్నారు? అసలు మనల్ని ముందుకు వెళ్లనీయడానికా, వెనక్కు లాగడానికా? మిత్ర దేశాలనే సంగతి కాదు. ఇండియన్ ఎకానమీని మనకు మనమే బెటర్ చేసుకోవలసిన అవసరముంది. అలా బెటర్ చేసుకోకుండా మనమిచ్చిన క్రొత్త హామీలను నెరవేర్చుకోవడం చాలా కష్టం. కార్మికులకు ఒక పూట క్లోజ్ చేస్తే కష్టమవుతుందని ఇప్పుడే మిత్రుడు చెప్పాడు. ఇది వాస్తవం. కానీ మనకున్నటువంటి పరిస్థితులకు అంతకంటే మించి అవకాశం లేదు. ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డిగారిని క్రొత్తగా కరెంటును లాక్కురమ్మంటే అది రబ్బరు బాండు కాదు దానిని స్ట్రెచ్ చేయడానికి. కానీ, ఇట్లాంటి పరిస్థితుల్ని ప్రధానమంత్రి డా. మన్మోమోహన్ సింగ్ గారు చెబుతున్నప్పుడు, అసలు మన దేశం గురించి మనం ఆలోచించుకుంటుంటే చాలా భయంకరమైన పరిస్థితి నేడు కనపడుతుంది. దానిని మనం కాపాడుకోవడం కోసం మీరు చూడడానికి ఆజానుబాహులుగా ఎలా ఉన్నారో, మీ ఎకానమీ కూడా అంత ఆజానుబాహులుగానే పెరగవలసిన అవసరం ఉన్నది. అసలు మీరు నిజంగా డబ్బును పోగు చేసుకుంటున్న వారిమీద టాక్స్ వేయడం లేదు. మీరందరూ టాక్సులు వేశారనుకుంటున్నారు. భూమిని ఆస్థిగా కలిగిన వారి మీద ఏమైనా టాక్స్ ఉందా? నాకు తూర్పు గోదావరి జిల్లాలో పది ఎకరాలు ఉంది. మా రాజు గారికి తూర్పు గోదావరి జిల్లాలో పది ఎకరాల భూమి ఉంది. మేము ఏమి టాక్స్ కడుతున్నాము సర్? 37 లక్షల ఎకరాలకు ఫ్రీ కరెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం యిస్తుంది. మేము ఫ్రీ కరెంటు కూడా వాడుకుని పంటలు పండించుకుంటున్నాము. మీరు ఎవరి మీదా ఏటాక్స్ విధించకుండా, అందరినీ మంచిగా, బుద్ధిగా చూసుకుందామని అనుకుంటే ఇదెలా సాధ్యమవుతుందో నాకయితే అర్థం కావడం లేదు. మీరు బోల్డ్‌గా ఫలానా వారి మీద మేము టాక్స్ వేశాము. ఈ వర్గం మీద తప్పనిసరిగా టాక్స్ వేయవలసిందే. అప్పుడే మా రాష్ట్రానికి నిధులు సమకూరతాయి అని చెప్పడానికి ఈ రోజు మీరు ఎవరి మీద టాక్సులు వేయలేదు. ప్రతి వారికీ కన్సెషన్ యిస్తే ఎలా ? ఢిల్లీలో శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారు ప్రవేశపెట్టబోయే బడ్జెటుకు ముందుగానే చాలా మంది ఆయన ఛాంబర్‌కి వెళ్లి మాకు కన్సెషన్ యివ్వండి, మాకు కన్సెషన్ యివ్వండి, అని అడుగుతున్నారు. అదే విధంగా ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో కూడా మీరు అందరికీ కన్సెషన్ యిచ్చుకోడానికి మీదగ్గర డబ్బు ఎక్కడ ఉంది ? మీరు పెట్టుకున్నటువంటి డబ్బు ఏదైతే ఉందో అది నోటికీ, చేతికీ తప్ప ఏ మాత్రం సరిపోదు. చిన్న చిన్న ప్రోగ్రాములు ఏమైతే ఉన్నాయో వాటిని కాపాడుకోవడానికి పనికి వస్తుంది తప్ప, క్రొత్తగా దేనికీ సరిపోదు. నేను ఏదో అంటున్నానని మీరు ఏమీ అనుకోవద్దు. I am feeling shy today as a citizen of this State. నేను ఎనిమిది సంవత్సరాల క్రితం సభలో శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డిగారు బడ్జెటు ప్రవేశపెట్టినపుడు ఆయనను పొగుడుతూ నెహ్రూ

గారికున్న దమ్ము మీలో ఉందని, అందుకే మీరు ఆ ప్రాజెక్టులను చేపడుతున్నారని చెప్పాను. అటువంటి ప్రాజెక్టులు మీరు చేపట్టారని పొగిడాను చెప్పాను. ఆ రోజు ఆవిధంగా పొగిడిన నాకు ఈ రోజు పరిస్థితి ఏమిటి ? ఎవరి వల్ల ఈ ప్రాజెక్టులు ఆగిపోతున్నాయి ? ప్రజల వల్ల ఆగిపోతున్నాయా? ఇంజనీర్ల వల్ల ఆగిపోతున్నాయా? మీ వల్ల ఆగిపోతున్నాయా? ఎక్కడ క్లూ ఉంది అంటే, ఎవరైతే మన దగ్గర ప్రాజెక్టులు కట్టడానికి డబ్బు అడ్వాన్సుగా తీసుకున్నారో, ఎవరైతే తాము బాగుపడాలని ఈ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేస్తామని కాంట్రాక్టులు తీసుకున్నారో వాళ్లే ఈ ప్రాజెక్టులు ఆలస్యం కావడానికి నిజమైన కారకులు, శత్రువులు, ఈ రాష్ట్ర అభివృద్ధికి నిరోధకులు. మీలో ఎవరైనా ఈ విషయాలలో వాస్తవం లేదని చెప్పగలరా ? పులి చింతల ఈ రోజు వరకూ పూర్తి కాకపోవడానికి ఏదైనా సెన్స్ ఉందా? లేకపోతే క్రొత్తగా ప్రాజెక్టులకు నీరు యివ్వలేకపోవడానికి ఏదైనా కారణం ఉందా ? ఈ ప్రాజెక్టులన్నీ ఎప్పుడు పూర్తి చేస్తారని నిన్ననే ఎవరో అడుగుతున్నారు? పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ గారు ఉన్నప్పుడు కేవలం రూ. 4500 కోట్ల బడ్జెటుతో నాగార్జున సాగర్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ఆరోజున ప్రాజెక్టు వ్యయం కేవలం రూ. 4500 కోట్లు మాత్రమే. ఈ రోజున లక్షల కోట్ల బడ్జెటు ఉండి కూడా ఎందుకు మనం చేయలేకపోతున్నాము? ఇంజనీర్లే పాలకులను మిస్‌గైడ్ చేయడం జరిగింది. ఈ మాటను అనడానికి నేనేమి ఫీల్ అవను. ఇంజనీర్లు కనుక కరెక్టుగా ఉండి ఉంటే ఈ మిస్ గైడెన్స్ జరిగేది కాదు. If they are real nationalists like Sri K.L. Rao, ఆ విధంగా మిస్‌గైడ్ చేసి ఉండేవారు కాదు. గతంలో బెజవాడలో శ్రీ క్రష్ణమూర్తి వేపా బేరేజిలో పడి తమ ప్రాణాలను కోల్పోయారు. మీ ఇంజనీర్లు నిజంగా ఈ రాష్ట్రం కోసం ఉండి ఉంటే ఇన్ని తప్పుదోవలు పట్టించేవారు కాదు. బజారులోకి మేము వెళితే స్టూడెంట్స్, పొలిటీషియన్స్ మరియు అన్ని పార్టీలవారు ఈ ప్రాజెక్టులన్నీ ఏమి చేశారని మమ్మల్ని నిలదీస్తున్నారు. పేద రైతులు, నిరు పేదల దాహార్తిని తీర్చే ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి కాకుండా What is the face of the Andhra Pradesh? రేపు మా బ్రతుకేమిటి? ఎవరు మనల్ని మిస్‌గైడ్ చేశారు? నూటికి నూరు పాళ్లు అధికారులే మిస్‌గైడ్ చేశారు. మీకు తెలియకుండా ఏమి జరగలేదు కదా. లేకపోతే క్రొత్తగా వచ్చిన గ్రేట్ పార్లమెంటేరియన్, మిత్రులు శ్రీ రామచంద్రయ్యగారి లాగా మీరు లేరు కదా. మరి ఎక్కడ తప్పు జరిగింది? ఖచ్చితంగా మిమ్మల్ని అధికారులు గతంలో మిస్‌గైడ్ చేశారు, ఈ రోజుకు ఏ ప్రాజెక్టు ఏమిటనే విషయంలోనే గాక అనేక రకాలుగా కూడా వారు ప్రభుత్వాన్ని మిస్‌గైడ్ చేస్తున్నారు. అయ్యా మా వల్ల కాదు. ఎ నుంచి జడ్ వరకూ ఉంటే ఎ,బి,సి వరకే మేము పూర్తి చేయగలుగుతాము, ఇంతకు మించి మీరు ప్రామిస్ చేయవద్దు, దీనితోనే మీరు ఆపండని మీకూ ఆ ఇంజనీర్లు చెప్పలేదు. అధికారులలో కూడా చాలా కష్టపడి 24 గంటలూ పనిచేస్తున్న వారూ ఉన్నారు. వారికి తప్పకుండా మనం కృతజ్ఞతలు తెలియచేయాలి. కానీ హాయిగా ఎసి రూములో కూర్చుని మిమ్మల్ని మోసం చేస్తున్న అధికారులు కూడా ఉన్నారు. ఈ డివిజన్‌ను ఏదైతే ఉందో, మీరు కనుక గుర్తించలేకపోతే, ఈ ప్రాజెక్టులు పూర్తి కావు. ఈ ప్రాజెక్టులు పూర్తి కాకపోతే మనం ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఫేస్ అని చెప్పడం కూడా సాధ్యపడదు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేస్తేనే భారత దేశంలో మన ఆంధ్ర రాష్ట్రానికి గౌరవముంటుంది. ఎవరో టాటా వాళ్లు

వచ్చి వంద ఉద్యోగాలు యిస్తామంటే కాదు. మొత్తం 70 లక్షల ఎకరాలు పండిస్తామని చెప్పాం. ఈ 70 లక్షల ఎకరాలు పండించకపోతే రైట్‌టు ఫుడ్ పథకాన్ని ఢిల్లీ వారు చేయలేరు. ఢిల్లీని బద్‌నామ్ చేయవలసిన అవసరం ఉంటుంది. మీరు ఒక లక్ష కోట్ల డబ్బు ఎక్కువగా తీసుకోవలసిన అవసరం ఉంటుంది. ఈ రైట్ టు ఫుడ్ ఏదైతో ఉందో చెప్పినటువంటి మాటను మనం కాపాడాలి. పేద ప్రజలను మనం కాపాడాలంటే ఖచ్చితంగా చిత్తశుద్ధితో పనిచేయాలి.

మ.1.20

విద్య అనేది పెద్ద వ్యాపారమై పోయింది. ఈ వ్యాపారం సంపాదించుకుంటే నాకేమీ ఇబ్బందిలేదు. టెన్త్ క్లాస్ నుండి చైతన్య వాళ్ళు రెండు లక్షల మందిని, నెల్లూరులో నారాయణ వాళ్ళు రెండు లక్షల మందిని తీసుకుంటున్నారు. ఇవాళ రైట్ టు ఎడ్యుకేషన్ వచ్చిన తరువాత ఎ నుండి బి దాకా వాళ్ళెందుకు పెట్టుకోరు. మొట్టమొదట ఎల్‌కెజీ నుండి వాళ్ళు విద్యా సంస్థను పెట్టుకుని అందులో నుంచే ఇంటర్మీడియట్ క్లాసుకు తీసుకోవాలి. కింద ఎల్‌కేజీ స్థాయిలో ఏదైనా డబ్బు కట్టించుకోవాల్సి వస్తే కట్టించుకోండి. విద్యా సంస్థలు పై క్లాసులలో ఎలాగూ ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. విద్యలో కొంత భాగమే పంచుకుంటాను, ఎక్కడైతే క్రీమ్ ఉందో అక్కడే తీసుకుంటాను, నేను గొప్పగా చెప్పుకుంటానని విద్యా సంస్థలు చెబుతూ మిగిలిన పేద వర్గాలనందరినీ బలి చేస్తున్నారు. విద్య అంటే ఉపాధ్యాయుల గురించి కాదు. నిజమైన విద్య గురించి మాట్లాడాలి. విద్యా సంస్థలన్నీ ఎల్‌కేజీ నుంచి పిహెచ్‌డి దాకా వాళ్ళ మీదే బరువు పెట్టుకోవాలేగానీ, మళ్ళీ మనమీద బరువు పెట్టుకునే అవసరం ఉండకూడదు. కొత్త ఎడ్యుకేషన్ పాలసీ వచ్చింది కాబట్టి ప్రైవేట్ విద్యలో విద్యా సంస్థలను భాగస్వాములను చేయాలంటే క్రింది స్థాయి నుంచే చేయాలి తప్ప పదవ తరగతి నుంచి గానీ, 8వ తరగతి నుంచిగానీ చేయడం కరెక్టు కాదు. పరిపాలనలో ఇక్కడ సెక్రటరీలకు కచ్చితమైన గైడ్‌లైన్స్ ఉండి కలెక్టరు వరకు వాళ్ళు గైడ్‌లైన్స్ ఇస్తే సరిపోతుంది. ప్రతి జిల్లాకు ఒక అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు. ప్రతి విభాగానికి ఉన్నారు. ఆ రకంగా ఒక్కొక్క జిల్లాలో వేల మంది ఉన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు సెక్రటరీ లెవల్‌లోను, జిల్లా కలెక్టర్ లెవల్‌లోను రావడంలేదు. ఆ కింద డి.యం లెవల్ నుండి, యం.డి లెవల్ నుండి, జిల్లాలోని దిగువ స్థాయి అధికారులు ఎవరెవరు ఉన్నారో వాళ్ళ ద్వారా నిత్యం చెడ్డపేరు వస్తోంది. దీనివల్ల ప్రభుత్వం ఏమి చేస్తోందని ప్రజలు అడిగే పరిస్థితి వస్తోంది. దీని విషయంలో మొన్న కలెక్టర్ సమావేశంలో రెవ్యూ చేయాల్సింది. కలెక్టర్స్‌ను 360 డిగ్రీలతో తిప్పితే ఉపయోగం లేదు. ఆయన వాళ్ళందరితో పనిచేయించాల్సిన అవసరం ఉంది. మీరు కలెక్టర్లకు జవాబుదారీ చేయాల్సి ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు లంచ్ బ్రేక్ తీసుకుందాము.

శ్రీ పాలడుగు వెంకట్రావు : మీరు నన్ను ఇంత కటువుగా చూస్తే కష్టం. మరీ నన్ను ఇంత కటువుగా చూడకండి. కొంచెం టైమివ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః నేను కటువని కాదు. మీరు అర్థం చేసుకోండి.

శ్రీ పాలడుగు వెంకట్రావు ః సార్, నన్ను కూడా అర్థం చేసుకోండి.

మిస్టర్ ఛైర్మన్ ః ఎంత సేపు మాట్లాడారని కాదు. ఏం మాట్లాడారనేది చూడాలి.

శ్రీ పాలడుగు వెంకట్రావు ః నేను పండితుడిని కాదు. మీలాగా పి.హెచ్.డి లేదు. పి.హెచ్.డి పోగొట్టుకొని ఇందులోకి వచ్చాను అన్యాయంగా.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ ః 5 రోజులు చదివితే 5 నిమిషాలలో మాట్లాడవచ్చు.

శ్రీ పాలడుగు వెంకట్రావు ః అది మీ వల్లే అవుతుంది. అందుకే మీరు అక్కడ కూర్చున్నారు. నేను ఇక్కడ కూర్చున్నాను.

(సభలో నవ్వులు)

శ్రీ పాలడుగు వెంకట్రావు ః అధ్యక్షా, మొన్న టిడిపి పెద్ద మీటింగ్ పెట్టింది. సిపియం, సిపిఐ రెండు పార్టీలు మీటింగ్‌లు పెట్టాయి. పెద్ద ఊరేగింపులు చేశారు. What is the projection you have given about the State. ఈ రాష్ట్రం గురించి. ఎకనామిక్‌గా ఏమి చెప్పారు మీరు. పేపర్ మీరు ప్రజెంట్ చేశారా? మీరు అన్ని విధాలుగా విఫలమయ్యారు. ఇప్పుడు మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. లక్ష ఎకరాల దేవాలయాల భూమి పెద్దవాళ్ళ చేతులలో ఉంది. ఈ పెద్దవాళ్ళ చేతులలోని దేవాలయాల భూమిని గురించి గానీ, ఏ భూమిని గురించి గానీ ఇది పేదవాళ్ళకి చెందాలని మీరు మాట్లాడారా? అని సిపియం, సిపిఐని అడుగుతున్నాను. ఒక్క రోజైనా ఇది పేద ప్రజలది అని స్లోగన్ తీసుకొని ఏ బజార్లో అయినా ఉండడం నేను చూడలేదు. లక్షల ఎకరాల గురించి నేను మాట్లాడుతున్నాను గానీ మీరు మాట్లాడలేదు.

(అంతరాయం)

అధ్యక్షా, అనేకసార్లు నా మిత్రులు సిపిఐ, సిపియంలు మాట్లాడడం ఇక్కడ విన్నాను. అక్కడా విన్నాను. నేను ఇప్పుడు టిడిపి మిత్రుల గురించి మాట్లాడుతున్నాను. టిడిపి మిత్రులు మీ ఇష్టం

వచ్చినంతసేపు సమయం తీసుకుని మాట్లాడండి. మీ విమర్శ అధికారులకు, క్రింద ప్రజలకు అర్థం కావాలి. మీరు మొత్తం బజార్లోకి వెళ్ళి ఈ ఊరు నుంచి ఆ ఊరు దాకా యాత్రలని పేరు చెప్పి ఎంతమంది పోలీసులను ఇస్తారని అడుగుతున్నారు. వాళ్ళందరికీ బేటాలు ఇవ్వాలా, వద్దా? కానీ ఎన్నివేలమంది పోలీసులను ఎన్ని నెలలు ఈ యాత్రలకు వాడతారు. జగన్‌గారు కావచ్చు. చంద్రబాబునాయుడుగారు కావచ్చు. పోలీసులను ఉపయోగించడానికి ఒక పరిమితి లేదు. ఎస్.పిగారితో పని ఉందని నేను అడిగితే ఫలానా అతని క్యాంపులోను, ఫలానా అతని సెక్యూరిటీలోను ఉన్నారనే సమాధానం వస్తోంది. సార్ ఇది మంచిది కాదు. పోలీసులకు, మనకు మంచిది కాదు. అధికారులను మాకు అందుబాటులో ఉంచండి. కానీ నాయకులకు ఉన్న దుర్మార్గపు లక్షణాలవల్ల వాళ్ళకి భయం ఉంది కాబట్టి వాళ్ళ కేడర్‌తో ఒక పది మందితో వెళితే వెళ్ళనివ్వండి. వంద కార్లు, వెయ్యి కార్లు, రెండువేల మంది పోలీసులు వెళ్ళడమనేది అన్యాయమైన లక్షణాలు.

నేను కోరేది ఒక్కటే ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి బడ్జెట్‌ను ఇంకో యాభై వేల కోట్ల రూపాయలకు మీరు పెంచాలి. ఎనిమిది కోట్ల మంది పనిచేస్తున్నారు. కార్మికులు, విద్యార్థులు పనిచేస్తున్నారు. ఏ రకంగా మనం నష్టపోతున్నామో మీరు ఢిల్లీని స్పీచ్ చేయకుండా, ఇంకొక యాభై వేల కోట్ల రూపాయలకు పెంచకుండా సక్సెస్‌ఫుల్‌గా మన రాష్ట్రం బయటకు వెళ్ళడం సాధ్యం కాదు. పేద వర్గాలు ఇచ్చే డిస్ట్రిబ్యూషన్ విషయంలో నాకు తగాదా లేదు. వాళ్ళకి జరిగి తీరవలసిందే. మీరు అగ్రెసివ్ ఎకానమీ ఇవ్వకుండా ప్యాసివ్ ఎకానమీ ఇచ్చి అందర్నీ మర్యాదగా చూద్దామనుకుంటే సాధ్యం కాదు. ఇండియాను, ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకువెళ్ళడం సాద్యంకాదని చెప్పి తెలియజేస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: Now, Lunch Break for 30 minutes.

(The House then adjourned at 1.30 p.m. for 30 minutes Lunch Break.)

మ. 2.10

(భోజన విరామానంతరం సభ మధ్యాహ్నం 2.10 ని.లకు ప్రారంభమైనది.)

(మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

– – –

మిస్టర్ డెప్యూటీ ఛైర్మెన్ ః సీతారాములు గారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మన బడ్జెట్ రూ.1,45,854 కోట్లు. గత బడ్జెట్ రూ.1,28,000 కోట్లతో పోలిస్తే ఇది 10 నుంచి 15 శాతం ఎక్కువ. బడ్జెట్ పెంచుతున్నారే కాని ఖర్చుపెట్టే

విషయంలో 20 నుంచి 30 తక్కువగా ఖర్చుపెడుతున్నారు. ఎందుకు రూ.1,45,000 కోట్ల బడ్జెట్ పెట్టాలి, ఆ మొత్తాన్ని ఖర్చు పెట్టకుండా ఆపాల్సిన పరిస్థితులు వస్తున్నాయి, దీనిని పరిశీలించాల్సిన అవసరం ఉంది. అందుకే బడ్జెట్ విషయానికి వస్తే ఇది బలుపుకాదు వాపు అనే పరిస్థితి వస్తున్నది. ఈ రూ.1,45,000 కోట్ల బడ్జెట్‌లో రూ.20,009 కోట్ల లోటువుంది. దీనిని ఆధారంగా చేసుకొని ప్రజలమీద పన్నుల భారం వేయడానికి అవకాశం ఉంది. ఇప్పుడు పెద్దలు వెంకట్రావుగారు మాట్లాడుతూ, ప్రజలమీద ఏమి భారాలు వేయలేదు, ఏ పన్నులు వేయలేదు అని చెప్పారు. కాని 45 కోట్ల వ్యాట్‌వేసి దానిపై లాభాలు సంపాందించారు. బస్సు, పెట్రోలు, డీజిల్, కరెంటు చార్జీలను కూడా పెంచారు. అసలు పెంచనిదేదీ లేదు. ఎక్కడ అవకాశం వుంటే అక్కడ ఛార్జీలు పెంచారు. ఆఖరుకు మున్సిపాలిటీలలో ఇళ్ల పన్నులను 100 శాతం నుంచి 200 శాతం వరకు పెంచారు. అందుకని, అసలు చార్జీలే పెంచలేదు అనేది సరైనదికాదు. అది సరిపోక ఇంకా లోటు బడ్జెట్‌ను కూడా చూపించడం జరిగింది. దీనివల్ల ప్రజలపై భవిష్యత్తులో మరిన్ని కోట్లరూపాయల భారం పడే అవకాశం ఉంది. అందుకే ప్రజలు నలిగిపోతున్నారు. వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టక మానరు, వారు బజార్లోకి రాక తప్పదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందుకే నేను బాధాకరంగా తమరికి చెప్పేదేమిటంటే మేమీ బడ్జెట్‌ను గౌరవించే, ఆమోదించే పరిస్థితిలో లేము. అదేవిధంగా రూ.1,45,000 కోట్ల బడ్జెట్ గురించి గొప్పలు చెప్పారు. కాని అప్పు గురించి ప్రస్తావించలేదు. రూ.1,60,191 కోట్ల అప్పులు మనకున్నాయి. అంటే, మనిషి ఒక్కరికీ తలసరి ఇరవై వేల రూపాయల అప్పు ఉంది. మా ఇంట్లో ఐదుగురు సభ్యులుంటే సుమారు లక్ష రూపాయల అప్పు మా నెత్తిమీద ఉంది, తెలియకుండానే జేబు ఖాళీ అవుతున్నది. టాక్సులు పడుతున్నాయి, కరెంటు ఛార్జీలు పడుతున్నాయి. రెండురూపాయలు కిలో బియ్యం తీసివేసి, రూపాయి కిలో బియ్యం పథకం పెట్టారు, భారం ఎవరిమీద పడుతుంది, మనమీదే కదా! మనమీద భారాలు వేయకుండా నిధులు ఎక్కడనుండి వస్తాయి? కాబట్టి, ఈ రకమైన విషయాలను పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఈ అప్పులను మనం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరమున్నది. కేటాయింపుల మేరకు నిధులను ఖర్చు పెట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించింది అని కాగ్ నివేదిక తప్పు పట్టింది. అదే విధంగా 2012-13 బడ్జెట్‌లో తెచ్చే రూ.20,009 కోట్ల ఋణాలను కలిపితే రాష్ట్రం యొక్క అప్పు ఎంతవుతుందో నేను ఇప్పటికే చెప్పాను. ఈ విధంగా రాష్ట్రంలో అప్పులు పెరుగుతూ పోతే కొన్ని కోట్ల రూపాయలు మనం వడ్డీ కట్టవలసిన పరిస్థితి వస్తుంది, దీనివల్ల ప్రజలపై మరింత భారం పడే ప్రమాదం ఉన్నది. ఎక్సైజ్‌కు సంబంధించిన విషయానికి వస్తే – ఈ సంవత్సరం రూ.10,820 కోట్ల రూపాయలు దీనివల్ల సంపాదించాలని ప్రభుత్వం నిర్దేశించుకున్నది. పోయిన సంవత్సరం రూ.9,014కోట్లు అయితే ఈ సంవత్సరం రూ.10,820కోట్లు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2000 సంవత్సరంలో రూ.2,500కోట్ల మద్యం అమ్మితే ఇవాళ రూ.15,000కోట్ల రూపాయల మద్యాన్ని అమ్ముతున్నారు. కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో మద్యాన్ని నిర్వీర్యం చేస్తామని చెప్పడం జరిగింది. అమ్మకుండా నిరోధిస్తామని చెప్పడం జరిగింది. కానీ, ఈ సంవత్సరం అదనంగా మూడున్నరకోట్ల లీటర్ల మద్యాన్ని తయారు చేయాలని, 30 శాతం మద్యం అధికంగా విక్రయించాలనీ,

ప్రభుత్వం అధికారులకు అదేశాలివ్వడం చూస్తే, ఈ ప్రభుత్వం మద్యం ఆదాయం మీద బ్రతకడానికి ఆలోచిస్తున్నది. మద్యం మీద వచ్చే ఆదాయమే ప్రధాన వనరుగా ఆలోచిస్తున్నదనిపిస్తున్నది. ఇది చాలా ప్రమాదకరమైనటువంటి ఆలోచన. గ్రామాలలో 15, 16 సంవత్సరాలపిల్లలు కూడా మద్యాన్ని సేవించి బజార్లలోకి వచ్చే పరిస్థితి కనిపిస్తున్నది. స్కూళ్ల వద్ద, దేవాలయాల దగ్గర మద్యం దుకాణాలు ఉన్నాయి. ఎక్కడ చూస్తే అక్కడ బెల్టు షాపులు ఉంటున్నాయి. పొద్దున మనం యాక్సిడెంట్ల విషయమై మాట్లాడుకున్నాము. ఇక్కడనుండి విజయవాడ వెళ్లే దారిలో ఏ రోడ్డుపైన ఉండే దాబాలో చూసినా మద్యం సీసాలు పుష్కలంగా ఉంటున్నాయి. దీనికి పోలీసుల వాళ్ల అనుమతులు ఉంటాయి, మామూళ్లు ఉంటాయి. అసలు ప్రభుత్వమే మద్యం ఆదాయంపై బ్రతకాలనుకుంటే ఇంక ఎవరు కంట్రోల్ చేస్తారు సార్. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, దీనిని కంట్రోల్ చేయాలనే ఆలోచన ఉంటే కావడానికి అవకాశముంటుంది. అందుకని విచ్చలవిడిగా ఎమ్ఆర్‌పి రేట్లకంటే ఎక్కువ అమ్మి వచ్చిన లాభాలను పంచుతున్నామని స్పష్టంగా చెబుతున్నారు. ఆ విధమైన పరిస్థితి నేడు మన రాష్ట్రంలో ఉండడం చాలా బాధాకరమైనటువంటిది.

వ్యవసాయ రంగానికి సంబంధించి గత సంవత్సరం రూ. 4,132.90 కోట్లు. కానీ ఖర్చు పెట్టింది కేవలం నాలుగువేల కోట్లు. ఈ సారి రూ.5,045.76 కోట్లు పెట్టారు. బడ్జెట్ పెంచారు. పెంచడం వరకూ మంచిదే. కానీ, ఖర్చు విషయానికి వస్తే, ఈ సంవత్సరం కూడా ఎక్కువ ఖర్చుపెట్టని పరిస్థితి కనిపిస్తోంది. ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయానికి సంబంధించి అసలు వ్యవసాయానికి రూ.2, 772 కోట్లు వస్తున్నది. మరి ఈ విధంగా ప్రణాళిక తగ్గిపోతే, దానివల్ల రైతాంగానికి వచ్చే లాభం కూడా లేదు. అదే విధంగా మనకు ఆరేళ్ల తరువాత ఈ సంవత్సరం కరవు వచ్చింది. ఈ ప్రభుత్వం రూ. 1,910 కోట్లు కావాలని కేంద్ర బృందాన్ని కోరింది. దొంగలు పడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగినట్లు మన భారతప్రభుత్వం నుండి ఒక బృందం మొన్న వచ్చింది. అప్పుడు వస్తే ఏ ఫలితం ఉంటుంది? ఇప్పటికీ పైసా రాలేదు. ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు పంచుతారో తెలియదు. మా నల్గొండ జిల్లాలో అకాల వర్షాలకు, వడగండ్ల వానకు రూ.85లక్షలు మంజూరు అయినాయి. కానీ, ఈ రోజుకి వాటిని రైతులకు ఇవ్వలేదు. ఇంకా నష్టపరిహారం ఏమిస్తారు? ఎంత దారుణంగా ఉంది ఈ పరిస్థితి. అంటే ప్రభుత్వం యొక్క ఆలోచన, కేంద్రప్రభుత్వం యొక్క ఆదరణ భిన్నంగా ఉన్నాయి. 51.33 లక్షలమంది రైతులు పంట కోల్పోయారని రాష్ట్రప్రభుత్వమే కేంద్రానికి నివేదిక పంపించింది. నివేదికే తప్ప నిధులు రావడం లేదు. అందుకని రైతులపై ఈ ప్రభుత్వం సరైన శ్రద్ధ పెట్టడం లేదు. అడగడమే తప్ప నిధులు తేనటువంటి పరిస్థితి ఏర్పడింది.

జలయజ్ఞం లో గత సంవత్సరం రూ.15,010కోట్లు పెట్టారు. ఖర్చు చేసింది మాత్రం రూ.8459 కోట్లు మాత్రమే. సగానికి సగం ఖర్చు పెట్టలేదు. ఈ జలయజ్ఞం పూర్తి చేయాలంటే అరవైవేల కోట్లు ఖర్చు చేయాలనీ, దానికి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని గతంలో అనుకున్నారు. కానీ, ఆచరణలో

మాత్రం అమలు జరగలేదు. ఇప్పుడు గుత్తేదారులు కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారంగా ముప్ఫైవేల కోట్లు అవసరమున్నది. కానీ, ప్రభుత్వం కేవలం రూ.15వేల కోట్ల రూపాయలు కేటాయించింది. మళ్లీ ఇది పాతదే. మళ్లీ పాత బకాయిలకే సగం పోయే ప్రమాదమున్నది. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టులకు ఇప్పటివరకూ జాతీయహోదా రాలేదు.

*మ.2.20*

కాంతానపల్లి, ఉత్తరాంధ్ర, సుజలస్రవంతి, ఏలేరు డెల్టా, నాగావళి ఆధునీకరణ వాళ్ళు ఉపసంహరించుకున్నారని నిన్న పత్రికలలో వచ్చింది, ఇవాళ వాయిదా తీర్మానం ఇచ్చారు. జలయజ్ఞం నుంచి క్రమేపీ ప్రభుత్వం బ్యాక్ అవుతున్నటువంటి పరిస్థితి. అదేవిధంగా నల్గొండ జిల్లా చిన్న నీటి వనరులు సంగతి తమరికి తెలియంది కాదు. మొన్న ఎ.ఎం.ఆర్.పి ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ఆధునీకరణ పిల్లాయపల్లి, భీమలింగం కాలువ, కోటుప్పముట్టడి, శేషులేటివాగు, మూసీపాజెక్టు వంటి, చిన్న చిన్న ప్రాజెక్టులకు మీరు, మేము కలిసి కూడా లొల్లి పెట్టాము. అయినా కానీ పైసా రాదు సార్. చిన్న చిన్న నీటి వనరులు, పెద్దవి సంగతి దేవుడెరుగు. చిన్న చిన్న నీటివనరులను సకాలంలో పూర్తి చేస్తే, భూగర్భ జలాలు రావడానికి అవకాశం ఉంది. ఆ ప్రాంతం కొంతైనా సస్యశ్యామలంగా ఉండటానికి అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితిని ఈ ప్రభుత్వం ఆలోచించడం లేదు.

త్రాగునీరుకి సంబంధించిన విషయంలో సుమారు రూ. 450 కోట్ల పోయిన సారి కేటాయించారు. సుమారు రూ. 90 కోట్లు ఖర్చు పెట్టారు. ఇప్పుడు సుమారు రూ. 626 కోట్ల కేటాయించారు. కేటాయింపు బాగానే ఉంది. పోయిన సారి ఇచ్చిన రూ. 450 కోట్లు రూ. 90 కోట్ల మాత్రమే ఖర్చు పెడితే మరి ఇప్పటి పరిస్థితి ఏమిటి? ఇంకొక విషయం ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి నిధులను కూడా మన రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా వాడుకోవడం లేదు. మంచినీరు కోసం నిధులు వస్తున్నాయి కానీ వాడుకోవడం లేదు. జలమణి పథకం కింద విద్యార్థులకు సురక్షితమైన నీరు అందించాలని కేంద్రప్రభుత్వం వాటిని అందిస్తున్నది. అవి కూడా ఉపయోగించుకోవడం లేదు.

సంపూర్ణ పారిశుధ్యం క్రింద సుమారు రూ. 200 కోట్లు కేటాయిస్తే ఇప్పటికీ వాడుకోనటువంటి పరిస్థితి. అదేవిధంగా పరిశ్రమలకు సంబంధించి రూ. 354.46 కోట్లు పోయిన సారి ఇచ్చారు కానీ ఖర్చు పెట్టింది మాత్రం సుమారు రూ. 110 కోట్లు ఇప్పుడు రూ. 630 కోట్లు ఖర్చు పెట్టారు. సంతోషం. అయితే ఎంత ఖర్చు పెట్టామనేది కాదు, ఎంత మందికి ఉపాధి కల్పించాము అనేది ముఖ్యము అని చాలా మంది పెద్దలు మాట్లాడారు.

విద్య కోసం ఎంత ఖర్చు పెట్టామనేది కాదు ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామనేది ముఖ్యం. అదే విధంగా విద్యారంగానికి సంబంధించి సుమారు రూ. 17,149 కోట్లు పోయిన సారి కేటాయిస్తే, 75% ఖర్చు పెట్టి మిగతాది ఖర్చు పెట్టనటువంటి పరిస్థితి. విశ్వవిద్యాలయాల విషయంలో ప్రభుత్వం యొక్క ఉదాసీనత, ఇతర దేశాలకు మన దేశాలకు పోటీ, గవర్నమెంటు ఎలా సరిచేసుకోవాలి అనేక విషయాలు శ్రీ చుక్కారామయ్య గారు చెప్పడం జరిగింది. నేను కూడా వారితో ఏకీభవిస్తున్నాను. వారి సలహాలనూ, సూచనలనూ పాటించాలని తమరిని కోరుతున్నాను. విద్యుత్ రంగానికి ఇప్పుడు సుమారు రూ. 5,937 కోట్లు కేటాయించారు, కానీ విచిత్రం ఏమిటంటే ప్రభుత్వమే సుమారు రూ. 9,000 కోట్ల బకాయి ఉంది. ప్రభుత్వమే బాకీ ఉంటే, మీరు కేటాయించేది బకాయిలకే సరిపోయాయి. మరి బకాయిల సంగతి ఏమిటి అంటే, మీరు ప్రజల మీద పడి వసూలు చేసుకోండి అన్నారు. సుమారు రూ. 495 కోట్లు రూపాయలు వసూలు చేసుకోవడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ప్రభుత్వానికి నివేదిక అందించారు. రేపో, మాపో మన మీద ఆ భారం పడే ప్రమాదం ఉంది. అందుకనే కరెంటు విషయంలో ప్రభుత్వానికి ముందుచూపులేదు. మనకు ఎంత అవసరం ఉంది. ఎంత ఉత్పత్తి అవుతుంది. దీనికి ఏమి చేయాలనే ఆలోచన లేదు. ఎండాకాలం వస్తున్నది. ముందు జాగ్రత్త చర్యలు ఏమి తీసుకోవాలి అనే ఆలోచన లేదు. అందుకనే ప్రభుత్వానికి కరెంటు విషయంలో ముందుచూపు విధానం లేకపోవడం వల్ల తీవ్రమైన నష్టం కలుగుతుంది. దానినికూడా సవరించుకోవాలని కోరుతున్నాను.

మహిళా శిశు సంక్షేమం – పేరుకు మాత్రం మహిళా శిశు సంక్షేమం, కానీ పోయిన సారి సుమారు రూ. 1948 కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది సుమారు రూ. 1,010 కోట్లు, తాజా కేటాయింపు బాగానే ఉంది సుమారు 2,341 కోట్లు. మహిళా శిశు సంక్షేమ విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నటువంటి పరిస్థితి ఉంది. అదే విధంగా ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో కేటాయింపులు బాగానే ఉన్నాయి. సుమారు రూ. 5890.26 కోట్లు. పోయినసారి రూ. 5,000 కోట్ల పైచిలుకు ఇచ్చారు కానీ రూ. 3,829 కోట్ల రూపాయలు మాత్రం ఖర్చు పెట్టారు. ఆరోగ్యశ్రీకి సంబంధించినటువంటి చర్చ జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రులకు ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇవ్వండి. ఆ నిధులతో మౌలిక వసతులు పెంచండి, దాని ద్వారా పేదలకు లాభం, ప్రభుత్వ ఆసుపత్రుల నైపుణ్యంలో మార్పు వస్తుంది. ఉన్న ఖాళీలను భర్తీ చేయండి. ఆరోగ్య శ్రీ పథకంలో ఆ విధమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

పురపాలక శాఖ విషయంలో 42 మునిసిపాలిటీలు కొత్తగా వచ్చాయి. చాలా సంతోషం. ఒక్కొక్క మునిసిపాలిటీకి 25 లక్షలు కూడా సరిపోవు. కేటాయించింది సుమారు రూ. 10 కోట్లు. మునిసిపాలిటీలలో అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయి. దాదాపు ఒక సంవత్సరం అయింది, ఎన్నికలు

లేవు. ఎన్నికలుంటే కొంత ఉపయోగం జరిగేది. పంచాయితీ ఎన్నికలు లేవు. వాయిదాల మీద వాయిదాలు ఇస్తూ పోతున్నటువంటి పరిస్థితి. సకాలంలో ఎన్నికలు జరగాలని నేనీ సందర్భంగా కోరుతున్నాను.

గృహ నిర్మాణం విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే లాగా వుంది. రూ.45,000 ఇస్తే ఏ మూలకూ సరిపోవడం లేదు. లెట్రిన్, బాత్రూంలకు కేవలం రూ. 3,500 ఇస్తున్నారు, అవి ఏ మూలకూ సరిపోవడంలేదు అంటే మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. నిజమేనయ్యా ఏమూలకూ సరిపోవు పెంచే ఆలోచన చేస్తాము అన్నారు. ఎన్నికలలో చెప్పినట్లు ఇప్పుడు లేదు. కేవలం రూ. 45,000 కాదు సార్, పట్టణ ప్రాంతాలలో ఇస్తున్నట్లుగా రూ. 1 లక్ష ఇచ్చి ఇళ్ళు కట్టిస్తే తప్ప ఇళ్ళు పూర్తి అయ్యే పరిస్థితి లేదు. ఇందిరమ్మ ఇళ్ళలో మౌలిక వసతులు లేవు. కరెంటు, రోడ్లు, మంచినీరు లేవు కాబట్టి అక్కడ ఇళ్ళు ఎవరూ కట్టించడం లేదు. ఆ రకమైన మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. మంత్రిగారు కూడా దీనిని అమలు చేస్తామని చెప్పారు. అమలు చేయాలని నేను కోరుకుంటున్నాను. అదేవిధంగా రహదారులకు సంబంధించిన పరిస్థితి మీకు తెలియంది కాదు. మాకన్నా ఎక్కువ కార్లు, వ్యవహారం ఉన్నటువంటి పెద్దలు చాలామంది ఉన్నారు. అధ్వానమైన రోడ్లు ఉన్నటువంటి పరిస్థితి ఉంది.

అదేవిధంగా పౌరసరఫరాలో కోతలు పెడుతున్నారు. బియ్యం రూపాయికి ఒక కిలో చేశారు సంతోషం. కానీ 16 కిలోలే ఇస్తున్నారు. నూనె తక్కువ చేశారు, కందిపప్పు, గోధుమలు ఇవ్వడం లేదు. ఈ విధంగా కోతలు పెట్టుకుంటూ గొప్పలు చెప్పుకుంటే లాభం ఏముంది. ప్రజలకు ఉపయోగపడే విధంగా ముఖ్యంగా చౌక దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరుతున్నాను.

ఉపాధి హామీ పథకానికి కేంద్రప్రభుత్వం ఇచ్చినటువంటి నిధులను కూడా సక్రమంగా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. ఎస్.సి, ఎస్.టి నిధులను నోడల్ ఏజన్సీ ద్వారా ఖర్చు పెట్టాలి. దానికి చట్టబద్దత కల్పించాలి అని చాలా పెద్ద ఎత్తున చర్చ జరిపారు. కానీ ఇప్పటికీ పక్క దారి పడుతుంది. దానికి ఖర్చులు పెట్టడం లేదు. ఇప్పటికీ గిరిజన, దళిత, వెనకబడిన వర్గాలకు సంబంధించిన వారు మరింత వెనకబాటుకు గురి అవుతున్నారు. ఆ విషయంలో కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వెనకబడిన తరగతులకు ఫెడరేషన్లు పెట్టారు కానీ పైసా డబ్బులు ఇవ్వలేదు.

రజకులకు ఈ సంవత్సరం సుమారు రూ. 57 కోట్లు కేటాయించినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. పోయిన సారి రూ. 25 లక్షలు ఇచ్చారు సార్. నేను మంత్రిగారి ఇంటికి వెళ్ళి అడిగాను. అయ్యా రజకులకు రూ. 25 లక్షలు ఇస్తే ఒక దోభీఘాట్‌కు సుమారు 4 లక్షల రూపాయలు కావాలి. అంటే ఆంధ్రాకు, తెలంగాణాకు, రాయలసీమలకు ఒక్కొక్కటి చొప్పున వస్తుంది. ఇది అన్యాయం సార్ అని అడిగాము. మంత్రిగారు దయతో ఇప్పుడు రూ. 57 కోట్లు కేటాయించారు. కానీ రూ. 57 కోట్లు

రిలీజ్ చేయాలికదా సార్. దోభీ ఘాట్ కడితే పుణ్యం వస్తుంది. బట్టలు ఉతకడానికి గ్రామాలలో నీళ్ళు ఉండటం లేదు. దోభీఘాట్ లు కట్టండి, వీటి ద్వారా రజకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

అదేవిధంగా క్షౌరవృత్తిదారులకు కూడా నిధులు పెంచారు. ధన్యవాదాలు సార్. పోయిన సారి రూ. 50 లక్షల రూపాయలు ఇచ్చారు. తిరుపతిలో వెంట్రుకలు అమ్మితే ఏడాదికి సుమారు రూ. 300 కోట్లు వస్తున్నాయి. అందులో 10 శాతము అయినా ఇవ్వరా అని అడిగారు, అందుకనే ఈ సారి సుమారు రూ. 30 కోట్లు ఇచ్చారు. వారికి కావలసిన సౌకర్యాలను కల్పించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

మత్స్యకారులకు కూడా మీరు పెంచారు. కోస్టల్ ఏరియాలలో మత్స్యకారులను ఖాళీ చేయిస్తున్నారు. పరిశ్రమలు, పోర్టులు వస్తున్నాయి. వారి జీవనోపాధి దెబ్బతింటున్నది. వారికి మాత్రం మీరు చేయూత ఇవ్వవలసిన అవసరం ఉంది.

చేనేతరంగానికి ఎంత అన్యాయం జరిగిందంటే, రాజశేఖరరెడ్డిగారు సుమారు రూ. 312 కోట్లు కేటాయిస్తే, రాజశేఖరరెడ్డిగారు (చని) పోయారు, రోశయ్యగారు వచ్చారు, వారు తమిళనాడు వెళ్ళారు. వారి తరువాత కిరణ్‌కుమార్ రెడ్డిగారు వచ్చారు. చేనేత రంగానికి రూ. 197 కోట్లు ఇచ్చారు, అందులో రూ. 100 కోట్లు రుణ మాఫీ అన్నారు. మిగిలినవి రూ. 97 కోట్లు. ఇందులో రూ. 67 కోట్లు సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చింది సార్.

2.30pm

చేనేత పరిశ్రమకు వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు రూ.312 కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు రూ.197 కోట్లు ఇచ్చారు, దాంట్లో రూ. 100 కోట్లు ఋణ మాఫీ అన్నారు. ఇక మిగిలింది రూ.97 కోట్లు, దాంట్లో రూ.65 కోట్లు సెంట్రల్ గవర్నమెంటు వారు ఇచ్చినవే, మిగిలినవి రూ.32 కోట్లు, దాంట్లో రూ.12 కోట్లు జీతాలకు పోగా. మిగిలినవి రూ.20 కోట్లు, దాంట్లో రూ.10 కోట్లు చేనేత శాఖకు, చివరగా మిగిలిన రూ.10 కోట్లు జౌళి శాఖకు ఇస్తారు. ఇదేమి అన్యాయమండి. రూ.312 కోట్లు మూడు, నాలుగు బడ్జెట్ల చూట్టూ తిప్పుతున్నారు. ఈ విధంగా ప్రజలని మోసము చేస్తున్నారు. ఈ విషయము కూడా తమరు దృష్టిలో ఉంచుకోవాలని నా విజ్ఞప్తి.

వికలాంగుల విషయంలో కూడా రూ.66 కోట్లు కేటాయించారు. చాలా సంతోషం, కాని వారికి కూడా చాలా సమస్యలున్నాయండి, వాళ్ల సమస్యలు కూడా పరిశీలించాలని నా విజ్ఞప్తి. మైనారిటీలకు పోయిన సారి రూ.301 కోట్లు కేటాయించారు. వాటిలో రూ.128 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ సారి రూ.489 కోట్లు కేటాయించారు. కాని మేమడుగుతున్నది ఏమంటే వారికున్నటువంటి వక్ఫ్ భూములు కాపాడితే చాలు సార్, మాకు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆ వక్ఫ్ బోర్డు సరిగా పని చేయడం లేదు, ఆ బీద మైనార్టీలకు ఉపయోగపడితే చాలా బాగుంటుంది. వారికి బడ్జెట్ కేటాయించి, ఖర్చు చేయక పోవడం చాలా అన్యాయమండి. ఇకపోతే, మసీదుల పునరుద్దరణ, ఖబర్‌స్థాన్‌ల పరిరక్షణ, ఇలాంటి ఆర్ధిక పరమైన సహాయం చేయండి, ముస్లిములకి ఖబర్‌స్థాన్‌లు చాలా ముఖ్యము. దాని విషయంలో డబ్బులని కేటాయించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏదైనా, బడ్జెట్ ఇస్తున్నారు, ఖర్చు పెట్టడం లేదు. డబ్బులు ఖర్చు పెట్టకుండా బడ్జెట్ దుర్వినియోగము చేస్తే ప్రజలకు హాని చేసిన వాళ్లమవుతాము. ఎందుకంటే గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు ఇప్పుడు కూడా అలాగే చేస్తారని అనుమానంతో బడ్జెట్‌ని గౌరవించలేక పోతున్నాము, అంగీకరించలేక పోతున్నాము. మీరు గనుక బడ్జెట్‌ను పూర్తిగా ఖర్చు పెడితే వచ్చేసారి ధన్యవాదాలు చెప్పుకుంటాను.

جناب فاروق حسین (Sri Farooq Hussain): صاحب! پہلے تو میں جناب کرن کمار ریڈی صاحب کا شکریہ ادا کرتا ہوں کیونکہ انہوں نے 13-2012 کا بجٹ اقلیتی بہبود کے لئے 489 کروڑ روپئے دیا ہے، جبکہ سابقہ تلگو دیشم کے دور حکومت میں اقلیتوں کا بجٹ صرف 33 کروڑ روپئے تھا۔ لیکن آج تلگو دیشم والے کہہ رہے ہیں کہ ہم نے اقلیتوں کے ساتھ انصاف کیا ہے۔ تلگو دیشم والوں سے میں یہ پوچھنا چاہتا ہوں کہ اس زمانے کے 33 کروڑ اور آج کے 489 کروڑ میں کتنا فرق ہے؟ جبکہ ان کا بجٹ اس وقت 29 کروڑ، 50 ہزار تھا۔ ساتھ ہی ساتھ اقلیتی طلبا کے لئے Group-I & Group-II کی کوچنگ، اور اقلیتوں کے لئے Study Center کا قیام، چیف منسٹر صاحب کے لئے قابل ستائش ہے۔ ساتھ ہی ساتھ ہاؤزنگ میں اقلیتوں کے لئے منڈل لیول میں 10% تحفظات اور شہری علاقوں میں 20% تحفظات دئے گئے ہیں۔ اس کا بھی میں شکریہ ادا کرتا ہوں۔ ساتھ ہی ساتھ وقف بورڈ Commissionerate قائم کرنے کا بھی وعدہ کیا گیا ہے، اگر سی ایم صاحب جلد سے جلد وقف بورڈ Commissionerate قائم کر دیں تو اوقافی جائیدادوں پر ناجائز قبضوں کا سلسلہ ختم ہو جائے گا، اور جہاں پر ناجائز قبضے ہو چکے ہیں، ان جائیدادوں کو واپس لیا جا سکے گا۔ اس سے وقف بورڈ کی آمدنی بھی بڑھ سکتی ہے۔ ساتھ ہی ساتھ نئے حج ہاؤز کی تعمیر کا وعدہ کیا گیا۔ بارہ کروڑ پچاس لاکھ روپئے کے خرچ سے City Center قائم کرنے کا وعدہ کیا گیا، اس کے لئے بھی میں شکریہ ادا کرتا ہوں۔ ساتھ ہی ساتھ دس سال تک سی ایم صاحب نے اقلیتوں کے لئے 4% تحفظات دینے کا بھی وعدہ کیا ہے۔ میں سی ایم صاحب کا اس پر بھی شکریہ ادا کرتا ہوں۔ ہزاروں طلبہ engineers, doctors, professors وغیرہ بن کر اپنے پیشوں میں آگے بڑھ رہے ہیں، میں اس کے لئے بھی شکریہ ادا کرتا ہوں۔ مکہ مسجد بم دھماکہ میں جو بے قصور نوجوانوں کو پکڑا گیا تھا، ہندوستان کی تاریخ میں پہلی بار ایسا موقع پیش آیا کہ کرن کمار ریڈی صاحب کی قیادت میں ہماری ریاستِ آندھرا پردیش میں ان بے قصور نوجوانوں کو تین لاکھ روپئے معاوضہ دیا گیا اور ان کو سرکاری ملازمتیں دینے کا وعدہ کیا گیا۔ اس کے لئے بھی میں ان کا شکریہ ادا کرتا ہوں۔ ساتھ ہی ساتھ فرقہ وارانہ فسادات میں جو نوجوان پہلی بار پکڑے گئے، چیف منسٹر صاحب نے ان کے مقدمات بند کرنے کا وعدہ کیا ہے۔ یہ اقدام بھی قابلِ تعریف ہے۔ مگر میں یہ چاہتا ہوں کہ جب بھی فرقہ وارانہ فسادات ہوتے ہیں، تو فرقہ وارانہ ذہنیت رکھنے والے پولیس آفسرس کو صحیح طریقہ پر اپنی ڈیوٹی انجام دینے کی ہدایت دینا چاہئے۔ جو اقلیتوں پر ظلم و زیادتی ہو رہی ہے اس کو روکا جانا چاہئے۔ اردو کو جو دوسری سرکاری زبان کا درجہ دیا گیا ہے، یہ سرکاری زبان بننے کے باوجود اس کو دوسری زبانوں کے ساتھ ساتھ جگہ چاہئے اور اس کو اس سے جوڑنا چاہئے۔ ساتھ ہی ساتھ ایک روپیہ فی کیلو چاول جو چار کروڑ لوگوں کے لئے فائدہ مند ہے، 2,600 کروڑ خرچ کر کے دیا جا رہا ہے، وہ بھی واقع میں قابلِ تعریف ہے، جس سے اقلیت، مسلم اور کرسچن بھائی سب پیٹ بھر کر کھا سکتے ہیں۔ جن کو دو وقت کا کھانا نہیں ملتا تھا، وہ ایک روپیہ فی کیلو چاول سے دو وقت کھانا کھا سک رہے ہیں، جو قابل تعریف ہے۔ ایک کروڑ تیس لاکھ عورتوں کو دس ہزار کروڑ روپئے کا جو قرض دیا جا رہا ہے، ان سے اقلیتوں کو زیادہ سے زیادہ فائدہ پہنچ رہا ہے۔ شری شکتی بھون، ہر مہینہ پچیس لاکھ کے خرچ سے جو بلڈنگ تعمیر کی جا رہی ہے، اس سے بھی منڈل لیول میں اقلیتوں کو فائدہ ہو گا۔ ساتھ ہی ساتھ غریب کسانوں کو زرعی زمین دینے کا وعدہ کیا گیا ہے، اس

میں بھی میں چاہتا ہوں کہ اقلیتوں کو زیادہ سے زیادہ زمین تقسیم کی جائے۔ کسانوں کو جو بغیر سود کے ایک لاکھ روپے قرض دیا جانے والا ہے، اس میں بھی اقلیتوں کو اور جو بھی مسلمان ہیں، ان کو بھی دینا چاہئے۔ اور جو دو لاکھ روپے قرض دئے جا رہے ہیں، وہ چار فیصد سود پر دئے جا رہے ہیں۔ اسی طرح راجیو یوا کرنا لو جس کا خاص طور پر سی ایم صاحب نے کونسل میں وعدہ کیا ہے، وہ اقلیتوں کے لئے ڈھائی فیصد ہے۔ مگر اس کو ڈھائی فیصد سے زیادہ کر کے اقلیتوں کو فراہم کرنا چاہئے۔ جس طرح سے سب لوگ آگے بڑھ رہے ہیں، ہم تو یہی چاہتے ہیں کہ اکثریت کے ساتھ ساتھ اقلیت بھی آگے بڑھے۔ اس کے ساتھ ساتھ غریب لڑکیوں کی اجتمائی شادیاں ہو رہی ہیں، اس کا بجٹ ایک کروڑ پچیس لاکھ روپے ہے، جس میں اضافہ کیا جانا چاہئے۔ ایک بچی کی شادی کے لئے جو پندرہ ہزار روپے دئے جا رہے ہیں، اس کو پچیس ہزار کرنا چاہئے۔ چونکہ آج مہنگائی بڑھ گئی ہے، پندرہ ہزار میں کچھ نہیں ہوتا، پچیس ہزار کرنے سے زیادہ سے زیادہ فائدہ پہنچنے کی امید ہے۔ سابق میں Minorities Finance Corporation کا بجٹ جو بہت کم تھا، اب اس کو بڑھا کر 172 کروڑ کر دیا گیا ہے، وقف بورڈ کے بجٹ میں تیس لاکھ روپے کا اضافہ کیا گیا، اردو اکاڈمی کے بجٹ میں چار کروڑ پینتیس لاکھ روپے کا اضافہ کیا گیا ہے۔ حج کمیٹی میں ایک کروڑ پچیس لاکھ روپے زیادہ کئے گئے ہیں، اور ساتھ ہی ساتھ Minorities Welfare Commission کے لئے بجٹ میں بیس لاکھ روپے کا اضافہ کیا گیا، جو قابلِ تعریف ہے۔ وقف بورڈ کے لئے Commissionerate کا ہونا بہت ضروری ہے کیونکہ ساری پارٹیاں کہہ رہی ہیں کہ اوقافی جائیدادوں پر ناجائز قبضے ہو رہے ہیں، جن کو روکنا ضروری ہے، اس میں پچیس لاکھ روپے زیادہ کئے گئے ہیں۔ Christian Finance Corporation کے لئے ایک کروڑ روپے کا اضافہ کیا گیا ہے، یہ بھی قابلِ تعریف ہے، کیونکہ کرسچوں کو بھی آگے آ کر اس کو استعمال کرنے کی کوشش کرنا چاہئے۔ ساتھ ہی ساتھ Minorities Finance Corporation کا سابق میں جب میں چیرمین تھا، اس وقت Heavy Drivers Training، سیل فون ریپیرنگ ٹریننگ اور دیگر اقلیتوں کے کورسس کی ٹریننگ دی جاتی تھی، تتکال اسکیم تھی، بیواؤں اور معذوروں کو دس ہزار روپے دئے جاتے تھے، ان کے لئے پندرہ ہزار کرنا چاہئے۔ Self Help Groups قائم کئے جانے چاہئیں، جن کی وجہ سے کرن کمار ریڈی صاحب کی حکومت جو غریبوں کی مدد کرنے والی ہے، وہ قابلِ تعریف ہوگی۔ دوسری پارٹی والے جو بول رہے ہیں کہ کانگریس پارٹی نے کچھ نہیں کیا، ان کو میں یہ بتانا چاہتا ہوں کہ

ہم آہ بھی کرتے ہیں تو ہو جاتے ہیں بدنام
وہ قتل بھی کرتے ہیں تو چرچا نہیں ہوتا

اور اس کے ساتھ ہی ساتھ چیف منسٹر، جناب کرن کمار ریڈی صاحب یہ چاہ رہے ہیں:

منزل مجھے ملے یا نہ ملے، اس کا غم نہیں
منزل کی جستجو میں میرا کارواں تو ہے

شکریہ، جے ہند۔

2.40p.m

శ్రీ యం.వి.యస్.శర్మ (శ్రీకాకుంళం, విజయనగరం, విశాఖపట్టణం ) ః అధ్యక్షా, ఈ బడ్జెట్‌కి సంబంధించి ఒక నాలుగైదు అభిప్రాయాలు సభ ముందు పెట్టాలని భావిస్తున్నాను. మొదటిది – ఈ బడ్జెటు వాస్తవ ఆర్థిక పరిస్థితిని, దాని ట్రెండును పరిగణలోకి తీసుకుని రాబోయే సంవత్సర ఆర్థిక వ్యవహారాలను నిర్వహించడానికి ఉపయోగపడాలి. కానీ ఇందులో ఇచ్చిన గ్రోత్ ప్రొజక్షన్ వాస్తవాలకు దగ్గరగా లేదని నేను భావిస్తున్నాను. నేషనల్ యావరేజ్ 8.64 ఉన్నపుడు మన రాష్ట్ర గ్రోత్ రేటు 9.26 ఉందని మనం గొప్పగా చెప్పుకున్నాం . కానీ ఈ సంవత్సరం నేషనల్ యావరేజ్ 8.64 నుంచి 6.88కి పడింది, అంటే సుమారుగా రెండు శాతం పడింది. కానీ స్టేట్ యావరేజ్ 9.26 నుంచి 6.81కి పడింది. నేషనల్ యావరేజ్ కన్నా తక్కువలో వుంది. ఈ సంవత్సరం రాష్ట్రంలో వున్న కరువు గానీ ఇతర పరిస్థితులను లెక్కలోకి తీసుకున్నపుడు బడ్జెటులో చూపించినటువంటి గ్రోత్ రేటు ఉండే అవకాశం లేదు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, ఇండికేటర్స్ తెలియజేస్తున్న దాని ప్రకారం మనం చాలా వేగంగా ముందుకు పోతున్నమనే దానికి ఆస్కారం లేదు. అటువంటి భ్రమలు పెట్టడం వల్ల పేద ప్రజలు నష్టపోతున్నారు. అదెలా అన్నది మీదృష్టికి తీసుకొస్తాను.

ఇప్పుడు ఒక వంద రూపాయలు నాదగ్గర వున్నాయి. నలుగురికి రూ.25ల చొప్పున పంచాలని నిర్ణయం. వంద రూపాయలున్నపుడు నలుగురికి రూ.25ల చొప్పున పంచవచ్చు, అది పెద్ద సమస్య కాదు. కానీ ఇద్దరికి రూ.50లు ఇచ్చి, మరో ఇద్దరికి మొండి చెయ్యి చూపించాలని అనుకున్నపుడు, రూ.200లు నాదగ్గర వున్నాయని చెప్పి ఇద్దరికీ చెరో రూ.50లు ఇచ్చి మీకు తర్వాత ఇస్తానని చెబుతాను. అసలు నాదగ్గర వున్నదే రూ.100లు . రూ.200లున్నట్లు చెప్పడం వల్ల నేను ఇవ్వాలనుకున్న వారికి చెరో రూ.50లు వస్తుంది, నేను ఎగ్గొట్టాలనుకునే ఆ ఇద్దరికీ మొండి చెయ్యి చూపిస్తాను. బడ్జెటులో మాత్రం రూ.50లు, రూ.50లు వారి పేర ఉంటుంది. ఫైనాన్స్ క్లియరెన్స్ రాదు. ఎయిడెడ్ ఉద్యోగులకు, సంక్షేమ పథకాలకు బడ్జెటు రిలీజ్ కాకపోవడం, వీటన్నింటి వెనక వున్నది ఇదే. పారిశ్రామికవేత్తలకు రాయితీలు, బడా బాబులకు అన్ని చోట్ల వారికి ఇవ్వవలసి దానికి కేటాయింపులు ఉంటున్నాయి గానీ పేద ప్రజలు, సామాన్యుల దగ్గరకు వచ్చేసరికి బడ్జెటులో కనబడుతుంది గానీ ఆచరణలో రాదు. దీనికి కారణమేమంటే over projection. మనకు లేని ఆర్థిక స్థితిగతులను, మనం ఊహించిన దాని ఆధారంగా బడ్జెటు తయారుచేసి అమలు పరచడమన్నది కూడా ఒక తప్పుడు విధానం . ఈ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మొండి చెయ్యి చూపించి సంపన్నులకు వాటాలు పంచే కార్యక్రమం చేస్తోంది. మోహిని ఏవిధంగానైతే అమృతాన్ని దేవతలకు మాత్రమే పంచి రాక్షసులకు మొండి చెయ్యి చూపించిందో ఈ బడ్జెటు కూడా ఒక మోహినీ అవతారమే. ఎటొచ్చీ ఇక్కడ ప్రజలు రాక్షసులయ్యారు, పారిశ్రామికవేత్తలు, రియల్టర్లు, కార్పోరేటు సంస్థలు దేవతలయ్యారు. ఈ ప్రభుత్వం దేవతల పక్షాన వుందే తప్ప సామాన్య ప్రజల పక్షాన

లేదనే విషయాన్ని ఈ బడ్జెటు స్పష్టంగా ఇండికేట్ చేస్తోంది. రూ.20వేల కోట్ల పైబడి వున్న ఫిస్కల్ డెఫి సిట్ నా వాదనకు మరింత బలాన్ని చేకూర్చుతోందని అభిప్రాయపడుతున్నాను.

సామర్థ్యానికి సంబంధించి – మేము చాలా సమర్థంగా నడపుతున్నామని ప్రభుత్వం చెబుతోంది. కానీ ప్రణాళికా ఖర్చులో అతి తక్కువ ఖర్చు చేస్తున్నది మన రాష్ట్రమే. It is the inability of the government to spend the plan grants. పొరుగున వున్న తమిళనాడు రాష్ట్రంలో వంద శాతం దాటి ఖర్చు చేస్తున్నారు, అక్కడ కమ్యూనిస్టు పార్టీలు పరిపాలించడం లేదు. కానీ వాళ్లు వంద శాతం దాటి ఖర్చు చేయగలుగుతున్నారు. మనమెందుకు వారి నుంచి నేర్చుకోలేకపోతున్నాం? ఇది మొదటి సంవ త్సరం కాదు, వరుసగా నాలుగు సంవత్సరాల లెక్కలు చూసుకున్నా కూడా ప్రణాళికా బడ్జెటులో చాలా ఎమౌంటును మనం ఖర్చు చేయలేకపోతున్నాం . ఇప్పుడొక ఉదాహరణ చెబుతున్నాను, Accelerated irrigation benefit programme ఉంది, ఈ AIBP క్రింద రూ.4వేల కోట్లను సెంట్రల్ గవర్నమెంటు శాంక్షన్ చేసింది. రూ.4వేల కోట్లు మనం వాడుకోలేదు. జలయజ్ఞం కార్యక్రమం చేపట్టారు రాష్ట్రంలో, ఇంత కంటె పెద్ద ఫెయిల్యూర్‌కు ఇంకొక ఉదాహరణ అక్కర్లేదు. జలయజ్ఞం టాప్ ప్రయారిటీ, కానీ AIBP క్రింద రూ.4వేల కోట్లు వస్తే, అందులో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే వాడుకున్నాం, మిగతా రూ.2వేల కోట్లను వాడుకోలేకపోయాం . దాని పర్యవసానం ఏమిటంటే – ఈ సంవత్సరం కేంద్రం రూ.2వేల కోట్లు తగ్గించింది . మీరు రూ.2వేల కోట్లే వాడుకున్నారు కదా ! రూ.2వేల కోట్లు కోత . ఇదేనా ఆర్థిక నిర్వహణలో మన సామర్థ్యం? అని అడుగుతున్నాను. నాగార్జున సాగర్ ఆధునీకరణకు వాళ్లు నాలుగు వాయిదాల్లో రూ.500కోట్ల చొప్పున ఇస్తామన్నారు. మొదట వాయిదా రూ.500కోట్లు వచ్చిన తర్వాత ఆపేశారు. ఎందుకని? దానికి మనం మ్యాచింగ్ గ్రాంటు రిలీజ్ చేయలేదు, ఖర్చు చేయలేదు కాబట్టి . అలాగే వరల్డ్ బ్యాంకు, జపాన్ వాళ్లతో కలిపి చెరువుల మరమ్మత్తుల లోను తీసుకున్నాం . మీ మ్యాచింగ్ గ్రాంటు సంగతేమిటో చెబితే గానీ మేము డబ్బులు ఇవ్వమన్నారు, ఇప్పటి వరకు దాన్ని వాడు కోలేకపోతున్నాం . ఆర్థిక వనరులు, బడ్జెటు నిర్వహణలో కేవలం ప్రభుత్వం ఒకవైపు ధనవంతుల పక్షాన ఉండడమే గాకుండా దాని అసమర్థత కూడా వుందని మనవి చేస్తున్నాను. ఈ అసమర్థత వల్ల యస్సీ,యస్టీ, బలహీన వర్గాల వాళ్లు ఎక్కువగా నష్టపోతున్నారు, వెల్ఫేర్ స్కీములకు ప్రభుత్వం చేసిన కేటాయింపులే ఒక పెద్ద ఉదాహరణ .

ఈ సంవత్సరం మొత్తం ప్లాన్ బడ్జెటు రూ.48934కోట్లు . జనాభా లెక్కల ప్రకారం అందులో యస్సీలకు 16.2శాతం, యస్టీలకు 6.6శాతం – మొత్తం 22.8శాతం వారికి కేటాయించారు. అదెంత అవు తుందంటే రూ.11157.15కోట్లు అవుతుంది. యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలు, వికలాంగుల సంక్షేమం మొత్తం కలిపి మనం కేటాయించింది రూ.12399.52కోట్లు . అందులో యస్సీ భాగం తీసేస్తే మిగిలిన వారందరికీ రూ.1241కోట్లు . మొన్న గవర్నర్ అడ్రస్‌పై ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ బిసి లకు

రూ.3వేల కోట్లకు పైబడి కేటాయించామన్నారు. కేటాయింపులు విడివిడిగా చూసినపుడు బాగానే కనబడుతుంది, కానీ కలిపి లెక్కేసుకున్నపుడు సంక్షేమ పథకాలకు కోత పడుతోంది. దీని వల్ల దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల వాళ్లు నష్టపోతున్నారు. ఉదాహరణకు – వెల్ఫేర్ హాస్టల్స్‌లో స్టూడెంట్‌కు రోజుకు భోజనం క్రింద రూ.17లు ఇస్తున్నారు. జైళ్లలో వున్న వారికి కూడా పెంచాలని నా ఉద్దేశ్యం, జైళ్లకు మేము కూడా వెళుతుంటాం కాబట్టి మాకూ ఆ ఇబ్బందులు తెలుసు. రూ.36లు జైలులో వుండే ఖైదీకి కేటాయించిన ప్రభుత్వం – దళితులు ఫ్రీ మార్కెటు కాంపిటిషన్‌లో, వాళ్లు పోటీలో నిలదొక్కుకుని అగ్రస్థానంలో ముందుకు రావాలని చెబుతున్న ప్రభుత్వం, ఒక విద్యార్థికి రూ.17లు ఇచ్చి, ఆ రూ.17లతో తిని చాలా బలవంతులుగా, ఉత్సాహవంతులుగా తయారవ్వాలనీ, పోటీ ప్రపంచంలో పెద్ద కులాలను, బడా బాబు లను తట్టుకుని నిలబడి ముందుకు రావాలని చెబుతోంది. ఇంత కంటే నయవంచన మరొకటి వుండదు. It is a sheer hypocrisy అని నా అభిప్రాయం .

ప్రజల మీద భారం మోపడం అన్నది ఫిస్కల్ డెఫిసిట్‌లో భాగమే కాదు ధరల రూపంలో విపరీతమైన భారాలు మోపుతున్నారు. ధరలను అదుపు చేసే శక్తి ఈ ప్రభుత్వం కోల్పోయింది. ఈ బడ్జెటులో ధరలను అదుపు చేసే ప్రతిపాదన ఏమీ లేదు. మార్కెటును రెగ్యులేట్ చేసేందుకు, ప్రజల నిత్యావసర వస్తువులకు సంబంధించిన ప్రస్తావన బడ్జెటులో లేదు. అంటే ఎంత insensitive గా వుందనేది మాకు ఆందోళన కలిగించే అంశం . మనం అన్ని పనులు చేయలేకపోవచ్చు. కానీ ఏ పని చేయగలుగుతామనే విషయంపై స్పృహ కోల్పోతున్న ప్రభుత్వం ఎక్కడికి పోతోందన్నది మాకు ఆందోళన కలిగిస్తున్న అంశం . ఒకప్పుడు రాజశేఖర్ రెడ్డిగారు ఇదే సభలో చెప్పారు. పేద మహిళ ఒక వంద రూపాయలతో బియ్యమే కాదు, పప్పు, మంచినూనే, పంచదార, చింతపండు వంటి నిత్యావసర వస్తువులను కొని ఇంటికి పట్టుకుపోయే పరిస్థితి రావాలనే దిశలో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని చెప్పారు. కానీ ఈరోజు ప్రభుత్వం ఆ మాట చెప్పగలిగే పరిస్థితిలో లేదు. అది most impracticable Idea అని ఇక్కడ వున్న పాలకవర్గానికి చెందిన వారు భావిస్తున్నారని నేను అనుకుంటున్నాను. లేకపోతే దాని ప్రస్తావన బడ్జెటులో వచ్చి వుండేది. అది మరచి పోయారు. చాలా విషయాలను మనం మరచిపోతున్నాం . ఒక ప్రక్క పన్నుల ఆదాయ లక్ష్యాలను అధిగమిస్తున్నామని గర్వంగా చెప్పుకుంటున్నాం, మరొక ప్రక్క ప్రజల నుంచి డబ్బులను ఎలా పిండి వసూలు చేస్తున్నామనే దాన్ని చూడడం లేదు. లీటరు పెట్రోలు ధర ఒక రూపాయి పెరిగితే రాష్ట్ర ప్రభుత్వానికి రూ.580కోట్ల ట్యాక్స్ ఆదాయం అదనంగా వస్తుంది. ఇది ముందుగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటులో ఉండదు. కానీ అదనంగా పెరిగిందంతా కూడా మేము ధరల అదుపుకు, నిత్యావసరవస్తువుల పంపిణీకి ఉపయోగిస్తామనే పద్ధతుల్లో ఎందుకు చెప్పరు? బడ్జెటులో అటువంటి ప్రతిపాదనలే లేవు. కానీ పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలు, కార్పోరేటు విద్యకు ఇచ్చే రాయితీలు, కార్పోరేటు వైద్యానికి ఇచ్చే రాయితీలు, రియల్ ఎస్టేటుకు ఇచ్చే రాయితీలు, మైనింగ్‌కు ఇచ్చే రాయితీల గురించి ప్రభుత్వాలు చాలా గొప్పగా చెబుతారు. ఈ వర్గాలు ఏవిధంగా కోట్లు గడిస్తున్నాయో, ఎంత

అక్రమంగా ఆర్జన చేస్తున్నాయో చూస్తున్నాం . ఈ వర్గాల మీద పన్నులు విధించే ప్రతిపాదన ఎందుకు లేదు? ఇంతకు ముందు వెంకట్రావ్ గారు చెప్పిన విషయంపై నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నీటిపారుదల రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నారు. గత సంవత్సరం రూ.8వేల కోట్లు ఖర్చు పెట్టారు, ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల్లో ఈ సంవత్సరం రూ.4వేల ఖర్చు పెడతారని నేను అనుకుంటున్నాను. జలయజ్ఞంలో తీసుకున్న ప్రాజెక్టులను ఎత్తేస్తున్నారు. ఇరిగేషన్ డిపార్టుమెంటు వాళ్లే చెబుతున్నారు, మనం మొదలుపెట్టిన ప్రాజెక్టులను తీసేయడం మంచిదని ప్రతిపాదించారు. ఉత్తరాంధ్రలో సుజల స్రవంతికి బాబూ జగ్జీవన్‌రామ్ పేరు పెట్టారు. కాంతానపల్లి ప్రాజెక్టుకు నర్సింహారావు గారి పేరు పెట్టారు. ఎంత గౌరవంగా పేరు పెట్టామో అంత తొందరగా వాటిని తీసేయాలని అనుకుంటున్నామంటే మన డైరెక్షన్ ఎక్కడ వుందని అడుగుతున్నాను. మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిస్థితి చూస్తే ఆదిలాబాదు జిల్లాలో ఒక 12 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను పెట్టారు, 20 సంవత్సరాలైంది, ఇప్పటికీ పూర్తి కాలేదు.

మ.2.50

అధ్యక్షా,అవి మొదలు పెట్టినప్పుడు వాటి అంచనా రూ.50కోట్లు ఉంటే ఇప్పుడు అంచనా వ్యయం పెరిగి ఒక్కొక్కటి రూ.150కోట్లు అయింది. కనీసం ఇప్పుడైనా వాటిని పూర్తి చేస్తారా? వెనుకబడిన జిల్లా అంటే ఒక్కొక్క దానికి రూ.5కోట్లు, రూ.10కోట్లు మాత్రమే కేటాయిస్తున్నారు. ఇంత చిన్న మొత్తాలు ఖర్చు కాకుండా ఉండటానికి చేసే కేటాయింపులు తప్ప ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చేసే కేటాయింపులు కాదు.

అదే విధంగా, రాష్ట్రంలో 29లక్షల బోర్లు రైతులు వాళ్ల స్వంత ఖర్చుతో వేసుకున్నారని నా పరిశీలనలో తేలింది. 29 లక్షల బోర్లను రైతులు తమ స్వంత ఖర్చులతో వేసుకొని 40 లక్షల ఎకరాలను సాగుచేస్తున్నారు. ఇన్ని సంవత్సరాల జలయజ్ఞం కంటే, అనేక రెట్లు రైతులు తమ స్వంత శక్తితో బోర్లను వేసుకుంటే కనీసం ఉచిత విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేసేటట్లు ఉండాలి కదా. నిరంతరాయంగా ఉచిత విద్యుత్తును ఇవ్వాలంటే విద్యుత్తు రంగానికి ఇచ్చే సబ్సిడీ పెరగాలి కదా. విద్యుత్తు రంగానికిచ్చే సబ్సిడీ పెంచకపోయేసరికి వాళ్లేమో ప్రజల మీద భారాలు మోపుతామంటున్నారు. మరొకప్రక్క ప్రజల మీద భారం మోపమని ప్రభుత్వం చెబుతోంది. ప్రజల మీద భారాలు మోపనైనా మోపాలి లేక ఉచిత విద్యుత్తునైనా ఎత్తి వేయాలి లేక విద్యుత్తు రంగానికిచ్చే కేటాయింపులనైనా పెంచాలి. ఈ మూడు చేయకుండా వాస్తవ పరిస్థితిని కప్పి పెడుతున్న విషయం ఈ బడ్జెట్‌లో ఉంది. ప్రభుత్వానికి రైతుల పట్ల నిజాయితీ ఉంటే, ఉచిత విద్యుత్తు భారాన్ని విద్యుత్తు బోర్డులు మోసే విధంగా విద్యుత్తు బోర్డులకు కేటాయింపులు పెంచాలని కోరుతున్నాను. ఎందుకంటే, 2.28కోట్ల టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా కేవలం 1.73కోట్ల టన్నులు మాత్రమే పండించగలిగామని గవర్నర్ ప్రసంగం ద్వారా

ప్రభుత్వమే ఒప్పుకుంది. ఇక్కడ మన ఫెయిల్యూర్‌కి క్లియర్‌గా కనపడుతుందేమిటంటే.. ఒక ప్రక్క మనం కరవులో ఉన్నాం. సహాయం కోసం అల్లల్లాడిపోతున్నాం. మరొకప్రక్క ఇదే కరవు కాలంలో 2,000 TMC ల నీరు సముద్రంలో కలిసిపోయింది. అంటే.. మనకున్న జల వనరులను సముద్రం పాలు చేసుకొని రాష్ట్రాన్ని కరవులో పెట్టుకుంటూ, వేసిన బోర్లకు రైతులకు విద్యుత్తును సరఫరా చేయలేక వ్యవహారం చేస్తూ, ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం, రైతులకు ప్రాధాన్యతను ఇస్తున్నామని చెప్పుకోవడమంటే దానికేమైనా విలువ ఉంటుందా? అలాగే, మనం ప్రారంభించిన ప్రాజెక్టులన్నింటికి జాతీయ హోదా కావాలంటున్నాం. జాతీయ ప్రాజెక్టు హోదా రావాలని మేము కూడా కోరుకుంటున్నాం. కాని, మధ్యప్రదేశ్ ప్రభుత్వం చాలా చల్లగా రెండు ప్రాజెక్టులకు జాతీయ హోదాను సంపాదించుకుంది. ఇక్కడ నుండి మనం ఇంతమంది ఎం.పీలను కేంద్రానికి పంపాం. వాళ్లు పాలక వర్గాన్ని, యూ.పీ.ఏ ప్రభుత్వ పల్లకిని జాగ్రత్తగా మోస్తున్నారు. అయినా, ఒక జాతీయ ప్రాజెక్టు హోదా కూడా రాదేం? ఎక్కడున్నాం మనం అనే దానికి ఇది ఒక సంకేతమని నేను అభిప్రాయపడుతున్నాను.

అలాగే, ఉపాధి గురించి బడ్జెట్‌లో చాలా చెప్పారు. ఐటీ రంగానికి చాలా రాయితీలు ఇచ్చి, విప్రో, సత్యం సంస్థలకు విశాఖపట్టణంలో చాలా రాయితీలతో ప్రైమ్ లాండ్ ఇచ్చారు. వాళ్లు ఒక్క ఉద్యోగం కూడా అక్కడ కల్పించలేదు. ఐదు సంవత్సరాల లోపు చెరి మూడు వేల ఉద్యోగాలు కల్పించాలని ఒప్పందం ఉన్నా, అవి ఇంతవరకు నడవకపోయినా ప్రభుత్వం ఇంతవరకు వారిపై ఎటువంటి చర్యను తీసుకోలేదు. కాబట్టి, ఐ.టీ ఉద్యోగాలు రావడమనేది ఒక బోగస్ విషయమైపోయింది. ఇంజనీరింగ్ వేలంవెర్రిలో పోతున్న జనాలు ఆ బిల్డింగులు చూసి, రేపు ప్రొద్దున మాకు ఈ కంపెనీలలో ఉద్యోగాలు వస్తాయని ఆశించారు. ఇప్పుడు వాటి చుట్టూ తిరుగుతున్నారు తప్ప వాటిల్లో ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు.

అలాగే, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతి దశాబ్దాల తరబడి కొనసాగుతోంది. దానికి ఒక పరిష్కారం ఈ బడ్జెట్‌లో వస్తుందేమోనని మేము ఆశించాం. వాళ్లను రెగ్యులరైజ్ చేసేదానికి అవసరమైన ప్రతిపాదనలు ఈ బడ్జెట్‌లో లేవు.

అలాగే, మిడిల్ క్లాస్ హౌసింగ్ గురించి చాలా ఆశలు చూపించారు. రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ గురించి ఒక ఉదాహరణ చెపుతాను. రాజీవ్ స్వగృహ కార్పోరేషన్‌లో ఇంటి కోసం ఒక పెద్ద మనిషి రూ.2.50లక్షలు కట్టాడు. ప్రాజెక్టు ముందుకు వెళ్లడం లేదని, నా డబ్బులు తిరిగి ఇచ్చేయమని దరఖాస్తు చేసుకుంటే వాళ్లు చాలా నిజాయితీగా మా ఖర్చులన్నీ పోను నీకు రూ.22వేలు తిరిగి వస్తాయని ఒక ఉత్తరం పంపారు. అంటే.. రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ తన ఖర్చులన్నీ వీళ్ల దగ్గర నుండి వసూలు చేసే కార్యక్రమం పెట్టుకుంది. ఆయనకు ఇల్లు కట్టించి ఇవ్వకపోగా ధరలు పెరిగిపోతుంటే ఎప్పటికప్పుడు

రేట్లను రివైజ్ చేస్తుంది. ప్రభుత్వం ఈ కార్పోరేషన్‌కు బడ్జెటరీ సపోర్ట్ ఇవ్వడం లేదు. బడ్జెటరీ సపోర్ట్ ఇవ్వకుండా రాజీవ్ స్వగృహ కల ఎలా నెరవేరుతుంది? మధ్య తరగతి ఉద్యోగుల కలలు నెరవేరాలంటే.. రాజీవ్ స్వగృహ కార్పోరేషన్‌కు బడ్జెట్‌లో గ్రాంట్ ఉండాలి. కొంత అమౌంట్ అయినా సబ్సిడీ ఉండాలి. కచ్చితంగా ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను కట్టేది, డ్రైవింగ్ లైసెన్స్ ఉండేది, చట్టాన్ని పాటించేది, పోలీసులను చూస్తే భయపడేది మధ్యతరగతి. వాళ్ల ఆదాయాల మీద ఈ ప్రభుత్వం బ్రతుకుతున్నా రాజీవ్ స్వగృహ దగ్గరకు వచ్చే సరికి రాయితీ ఇవ్వడానికి కనీసం నామినల్ మొత్తాన్ని కూడా కేటాయించడానికి కూడా ఈ ప్రభుత్వం ముందుకు రాలేదంటే వారి పట్ల ఎంత వివక్షత చూపుతుందో తెలుస్తోంది.

గతంలో విశాఖపట్టణంలో అంతర్జాతీయ విమానాశ్రయం అన్నారు. ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయం తిరుపతిలో అంటున్నారు. దీనికి సంబంధించి కేటాయింపులు బడ్జెట్‌లో లేవు.

అలాగే, "నిమ్స్" తరహాలో విశాఖపట్టణంలో "విమ్స్" ను అభివృద్ధి చేస్తామన్నారు. ఇది ఒక్క విశాఖపట్టాణానికి, ఉత్తరాంధ్ర జిల్లాలకే పరిమితం కాదు. ఒక ప్రాంతం వారు ఆ మూల నుండి హైదరాబాద్‌లో ఉన్న నిమ్స్ దాకా రాకుండా ఆ ప్రాంతంలోనే వైద్యం చేయించుకోవడానికి ఉపయోగపడుతుంది. అటువంటి విమ్స్‌కు బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. అక్కడ ఒక బిల్డింగ్ కట్టారు. దానికి టేకాఫ్ కావాలంటే అవసరమైన నిధులు విమ్స్‌కు బడ్జెట్‌లో కేటాయించలేదు.

అలాగే, యూనివర్శిటీకి రూ.70కోట్లు అడిగితే రూ.40కోట్లు మాత్రమే ఇచ్చారు. మిగతా రూ.30కోట్లు ఎక్కడి నుండి తీసుకువచ్చి ఆ యూనివర్శిటీని నడపాలి. అదేం వ్యాపార సంస్థ కాదు కదా లాభం సంపాదించడానికి. అడిగిన దానిలో ఏదైనా అనుచితమైనది ఉంటే దానిని తీసివేసి మిగతా అమౌంట్‌ను కేటాయించాలి. అడిగిన దానిలో అనుచితం లేకపోతే రూ.70కోట్లు కేటాయించాలి. ఇప్పుడు రూ.40కోట్లు మాత్రమే ఇచ్చారు. మిగతా రూ.30కోట్లకు సంబంధించి వాళ్లు ఏ కోర్సులను మాని వేయాలి? ఏ రీసెర్చ్ ప్రాజెక్టులను మానివేయాలి? ఏ తరగతి విద్యార్థులను బయటకు పంపించాలి? ఏ లెక్చరర్లను యూనివర్శిటీ నుండి బయటకు పంపించాలి? అదేదో వంద అడిగితే యాభై ఇస్తామనే పద్ధతులో కూరగాయల బేరంలాగా యూనివర్శిటీలను చూడటమంటే ఉన్నత విద్య పట్ల ఈ ప్రభుత్వానికి గౌరవం ఉన్నట్లు అనిపించడం లేదు. కాబట్టి ఆ విషయాన్ని ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

ముఖ్యంగా, ఈ బడ్జెట్‌లో చివరిగా మేము చెప్పదలచుకున్నదేమిటంటే.. వాస్తవ పరిస్థితిని లెక్కలోకి తీసుకొని దానికి అనుగుణంగా బడ్జెట్‌ను నిర్వహిస్తే, ప్రతి ఒక్క సందర్భంలో ఆర్థిక శాఖ అనుమతి, ఆర్థిక శాఖ క్లియరెన్స్ లేదని పనులు ఆగిపోయే దౌర్భాగ్య పరిస్థితి రాదు. ఒకసారి బడ్జెట్‌లో

కేటాయింపులు జరిపిన తరువాత ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఎందుకు ఉండదు? "ఫైనాన్స్ క్లియరెన్స్" అనే పేరుతో ఆపుతున్నారంటే ఈ కేటాయింపులు బోగస్ అని మేము భావించాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ సంవత్సరమైనా అటువంటి దుస్థితి లేకుండా చేయాలనీ, ఈ బడ్జెట్‌ను రియలిస్టిక్‌గా పేద ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా మార్చాలని కోరుతున్నాం. అటువంటి మార్పు చేయని పక్షంలో, ఈ బడ్జెట్‌ను ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ తరపున ఏ మాత్రం సమర్థించలేమని తెలియజేసుకుంటూ, ముగిస్తున్నాను.

**3.00** p.m.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): شکریہ صاحب! بجٹ discussion پر میری پارٹی کی طرف سے مجھے بولنے کا موقع دیا گیا، اس کے لئے میں شکریہ ادا کرتا ہوں۔ صاحب! جس طریقہ سے پہلے بھی ہم نے دیکھا کہ کافی طویل بجٹ کا announcement ہوا ہے، اور اگر ریاست کے سامنے موجود ground realities کو دیکھا جائے تو میں سمجھتا ہوں کہ اس کے کئی مسائل ہمارے سامنے ہیں۔ صاحب! اس میں تو سب سے پہلے میں اس بات سے شروع کرنا چاہوں گا کہ آج مہنگائی آسمان کو چھو رہی ہے اور غریب تو کیا، آج middle class کے لوگوں کا بھی جینا مشکل ہو رہا ہے۔ تو میں آپ کو جس طریقہ سے بجٹ میں announcement کیا گیا ہے، جس میں Scheduled Castes, Scheduled Tribes Backward Classes اور اقلیتوں کے بجٹ میں اضافہ کیا گیا ہے، یہ realistic نہیں ہے۔ جس حساب سے مہنگائی بڑھ رہی ہے، جس حساب سے inflation ہو رہا ہے، جس حساب سے fuel prices بڑھ رہے ہیں، میں fuel prices اس لئے کہہ رہا ہوں کہ وہ ہر سال 8-10 بار تو بڑھتے ہی ہیں، اور یہ مہنگائی کو indirectly بڑھاتے ہیں۔ جو روزمرہ کی ضروری اشیاء ہیں، جیسے چاول، گیہوں، دال، ترکاری، پھل، یہ سب اتنے مہنگے ہو گئے ہیں کہ ایک غریب آدمی آج صرف ان کو دیکھ سکتا ہے، کھا نہیں سکتا۔ مہنگائی کو روکنے کے لئے حکومت کیا کر رہی ہے، ان کا کیا programme ہے، کیا allocation دیا گیا ہے، کتنی subsidy دی جا رہی ہے؟ یہ بہت burning issue ہے صاحب۔ تو میں اس پر حکومت کو توجہ دلانا چاہتا ہوں، اس procurement کو دیکھئے، اگر ہمارے پاس shortfall ہو گیا ہے، agricultural production کم ہو گیا ہے تو ہم procurement کر رہے ہیں، جب ہم باہر سے procure کر رہے ہیں، تو export پر ban کرنے کی بات ہم کیوں کرتے ہیں؟ تو ایک بالکل غلط بات ہے، قیمتوں پر کنٹرول کیا جانا چاہئے۔

Sir, the prices of essential commodities should be within the reach of the common man. We want to be in a healthy opposition. We appreciate that there are lot of positive things in the Budget. I am not saying that our Budget has increased to 62%. If the Government goes ahead with this kind of motive, we would really appreciate Hon'ble Chief Minister, Sri N. Kiran Kumar Reddy Garu. Sir, there are certain areas where due

share of minorities have not been given by the Government. The minority population, especially in the districts which are identified in Rayalaseema, Telangana and Andhra Pradesh all those major districts where Muslim concentrated population are there, the minorities mostly reside in urban areas.

Sir, repeatedly we have been telling and even our Party Legislative Leader identified Government land of an extent of 120 acres. He has been protecting that land for the last 5 to 6 years. He has put his life in risk while trying to get it allotted to the poor for housing over there.

صاحب! وہاں پر **housing** کے لئے کوئی **substantial** کام نہیں کیا جارہا ہے۔ ہاؤزنگ میں مناسب حصہ نہیں دیا جارہا ہے۔ میں کہوں گا کہ شہر حیدرآباد میں ہاؤزنگ کے نام پر کچھ بھی نہیں دیا گیا ہے۔ صاحب! آج تک ہماری پارٹی کی طرف سے۔۔۔

So that the housing project can take off. All these things put together would make it difficult for a common man to live. Further, there is litigation in it. The stay has to be vacated. A poor man is facing a lot of difficulty especially in the City as he has to pay his house rent, provide education for his children and arrange food.

As the standard of education in the Government schools has fallen down drastically, today a poor man also strives hard to admit his children in private schools. No one wants to admit their children in Government schools as there is neither any infrastructure over there nor are the appointments of teachers being done there. Students are going to Government schools but find that there are no teachers over there. I would like to know why the appointments of teachers are not being done there.

Continuously this DSC issue is coming up every year. We frequently represent about the appointment of Urdu teachers, but implementation is not being done there. Sir, the budget for the minorities has been increased. If we have to see account-head wise, in the year 2004-05, as Hon'ble Member was telling, it was increased from Rs.39.00 crores to Rs.489 crores. As population and inflation is increasing, it has to be still increased. Sir, this increase has to be there otherwise the minorities will be left out from the growth of the state. If all the communities are provided a change to develop, the State can also develop.

At the same time, regarding GHMC issues, there is a Bio Diversity Summit. A very prestigious Summit in the days to come and I am really happy that Hyderabad has been selected for the same, and we have to set example as 7000 delegates from almost 200 countries are coming to participate in that. Sir, the City should present a very good picture of the country, of the state and of the Government. There are certain things which need to be done at a very rapid pace in the state because within 3 to 4 months monsoon will take off. We have brought this to the knowledge of the Hon'ble Chief Minister Sri N. Kiran Kumar Reddy Garu, for which he has agreed to have a meeting shortly.

Sir, regarding Phase-III Krishna Water, now the summer is round the corner. I don't know how the Government is prepared to face the crisis of water and power. These two things are very essential. There is a big gap in generation of power and supply. So, I don't know how the Government will cope up with this. Already power cuts have been started in the Hyderabad city and there is a problem of water supply, and the power tariff is likely to be increased. Already the poor is so much burdened. Now, if you hike the power tariff, the poor people will be put in a lot of difficulty.

Apart from that there are certain projects where the Government should really focus on Godavari Water supply which has been promised earlier. There should be

some grants for Quli Quthub Shah Urban Development Authority which looks after certain parts of the city.

Sir, regarding IT Industry, a very bright picture has been given to us. But, it is far from reality. The industries are shrinking. The way it is promised, it is not being implemented.

Ac.25000.00 Guntas of land have been given to SEZs for establishing various industries, for certain projects with a view to bring investment into the state and also to provide employment within the State. But, after giving so much of land on subsidized rates not much has come to our state. In Ranga Reddy district alone almost Ac.3000.00 Guntas of prime land has been given to various companies in the name of SEZs and also bringing IT companies in these lands. All those companies who got these lands promised to provide three lakh jobs. But, actually only 37,000 jobs have been provided. Ac.3000.00 Guntas of prime land worth thousands of crores of rupees. But what we could get only 37,000 jobs. This area really needs to be focused upon and the agreements of those companies which are not following the procedure after taking subsidies from the Government should be cancelled immediately.

Regarding Wakf Board, we had a lot of debate around Wakf Board and lands which have gone in various allotments. There are more than 1.5 lakh acres of Wakf Properties all over the State and protecting of those properties is not a simple job. It is the responsibility of the Government and Government must provide more grants.

I will give you an example. In our neighbouring state i.e., Karnataka, which is smaller to our State in size, the existing Wakf Properties are very less in number. There, the ruling BJP Government provided Rs.13 Crores as grant to protect the Wakf Properties. But, in Andhra Pradesh the grant given is only Rs.80 lakhs. Out of Rs.80 lakhs how we can imagine for installing boards on 1.5 lakh acres of land. We need a realistic budget and realistic allocations to protect the Wakf Properties, to have boundaries around them or to have fencing and to have a proper display boards showing that it's a Wakf Property.

Sir we have been repeatedly representing to the Government that the Wakf Board requires cadre strength. Approval of cadre strength lies within the hands of the Government even though Wakf Board is an autonomous body and works under Central Wakf Act. But, the Wakf Board works under State Government. So, it is the responsibility of the Government to sanction the cadre strength. We have very less number of staff and we have only one supervisor for the entire State. So, how can we even think of protecting these Wakf properties?

With regard to Urdu language, I have raised this issue last year and I am raising this issue this year also and I might raise this issue in future. Why the State is not implementing Urdu as Second Language in the districts which have been identified as minority concentrated districts. No where applications are accepted in Urdu.

Even we have informed the Hon'ble Chief Minister about this issue many times. In the ensuing exams which are taking place in respect of 1.28 Lakhs of jobs generated now in our state, out of them, we want the Government to make sure that the Muslims could get 4%. We also want to conduct the exams in Urdu language. If this is not done, Sir, minority people will be totally out of place from government jobs. I really strongly say this on all the remaining exams which are being conducted by the Government, exam should be taken in Urdu. After conducting the exam in Urdu language those who have qualified for the employment for such students, the recruitment board should provide grace period of six months for complying with Telugu and other languages. At the same time the budget which has been allocated for scholarships and fees reimbursement are

being given out of that budget. Very minimal budget is being given to bankable schemes. It is about 50 Crores of rupees with such a huge population. Why I am mentioning is that, the private financer has taken over this market and mafia is working in these areas where poor people don't get loans from the banks and they fall and pray to money lenders. Recently even suicides have taken place.

Regarding this Minorities Finance Corporation, I want to bring it to the Government's notice very strongly that the Budget should be increased in these Bankable Schemes. If the poor people do not get loans from the Government, they will be forced to approach private financers, who will take undue advantage from them, as a result, the poor people will be put in more difficulties. Sir, we should help the poor people. I would like the budget to be increased. Urdu Academy, Minority Commission, Minority Finance Corporation, all these three Departments are presently headless. Even today no appointments are done there. I would like to the draw the attention of the Government towards this point.

I once again appreciate the Government for being consistent in increasing the budget for Minorities for the last 8 years. I really thank the Hon'ble Chief Minister for that. I hope reply will be given on the issues raised by me and we will get an assurance from the Government on those issues.

మ. 3.10

శ్రీ బి.మోహన్‌రెడ్డి : అధ్యక్షా, శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు చాలా మంచి బడ్జెటును ప్రవేశ పెట్టడం జరిగింది. దీనికి గాను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డిగారిని, ఆర్థిక శాఖా మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిగారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. వారు చక్కని ప్రణాళికతో ఈ రాష్ట్ర ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కొరకు సుమారు లక్షా నలభైవేల కోట్ల రూపాయలకు పైగా బడ్జెటును కేటాయించి సభలో ప్రవేశపెట్టడం జరిగిందని నేను భావిస్తున్నాను. ఈ విషయంలో నేను కొన్ని సూచనలు కూడా చేయదలచుకున్నాను. మన రాష్ట్రంలో వ్యవసాయానికి 878 మండలాలలో కరవు ఏర్పడింది. ఆ కరవుకు సకాలంలో సరిగా సాయం అందకపోవడం వల్ల వ్యవసాయదారులు అనేక ఇబ్బందులు, ఇక్కట్లకు గురవుతున్నారు. పంట పండించలేని పరిస్థితి ఉంటే మనిషికి తిండి దొరకడం కూడా కష్టం. రైతులను చాలా జాగ్రత్తగా చూడవలసిన అవసరం ఉంది. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ 'అన్నపూర్ణమ్మ' గా పేరు గాంచింది. వ్యవసాయం, నీటి సౌకర్యం, విద్యుత్తు ఈ మూడు అంశాలు ఒకదానికొకటి అవినాభావ సంబంధం ఉంటుంది. ఈ మూడింటి నీ చాలా జాగ్రత్తగా రాష్ట్ర ప్రభుత్వం డీల్ చేయవలసిన అవసరం ఉంటుంది. జలయజ్ఞం మొదలైంది కానీ అది పూర్తి కావడం లేదు. ముఖ్యంగా, ప్రాణహిత - చేవెళ్ల, పోలవరం ప్రాజెక్టులు జాతీయ స్థాయి హోదా తెచ్చుకోగలిగితే ఆర్థికంగా కూడా మనకు కేంద్రం నుంచి పెద్ద మొత్తంలో సహాయం వస్తుంది. కాబట్టి ఖచ్చితంగా ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేసి ఆ ప్రాజెక్టులను పూర్తి చేయవలసినటువంటి అవసరం ఉంది.

కరెంటు సమస్య ప్రజలను చాలా ఇబ్బంది పెడుతుంది. ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియలేనటువంటి పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉంది. రైతులను రెండు గ్రూపులుగా విభజించి, ఒక

గ్రూపుకు నాలుగు గంటలు, మరో గ్రూపుకు మూడు గంటలు కరెంటు సరఫరా చేస్తున్నట్లు చెప్పడం జరిగింది. లో ఓల్టేజి సమస్యలు అనేక ప్రాంతాలలో రావడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఏడు నుంచి తొమ్మిది గంటలపాటు విద్యుత్తు సరఫరా చేయడానికి ప్రభుత్వం ప్లాన్ చేయడం జరిగింది. కనీసం ఏడు గంటల నిరంతరాయ విద్యుత్తును రైతులకు సరఫరా చేస్తే చాలా బాగుంటుందని మా అభిప్రాయం.

వేసవి కాలం వస్తుంది. మా కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి ప్రాంతంలో నీటికి చాలా కటకట ఉందని నేను మీడియా ద్వారా తెలుసుకున్నాను. ఈ మధ్యనే నేను అక్కడకు వెళ్లడం జరిగింది. ప్రతి 500 జనాభా కేవలం ఒకే ఒక్క బావిపై ఆధారపడి ఉన్నారు. వారు నీటి కోసం రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి తెచ్చుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ ఉదాహరణ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేద ప్రజలు మండుటెండలో చాలం దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకునే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి వాటర్ ట్యాంకుల ద్వారానో, బోర్ల ద్వారానో నీటి వసతి కల్పించడానికి ఇప్పటినుంచే మంచి ప్రణాళికతో ముందుకు పోవాలని ప్రభుత్వ దృష్టి కి తీసుకువస్తున్నాను. లఘు పరిశ్రమలు కరెంటు సరఫరాను సరిగా యివ్వకపోతే వారి లైసెన్సులను ప్రభుత్వానికి తిరిగి వాపసు చేస్తామని, చిన్న పరిశ్రమలను నడపలేమని ఆందోళన చేయడం ఈ మధ్యనే వార్తాపత్రికలలో చూడడం జరుగుతుంది. వాళ్లకు ఎట్లి పరిస్థితుల్లో నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసి లఘు పరిశ్రమలను విజయవంతంగా నడిపించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది.

మన రాష్ట్రంలో పాఠశాల విద్య కోసం ఈ సంవత్సరం రూ. 15,510 కోట్ల బడ్జెటును కేటాయించడం జరిగింది. పాఠశాల విద్యకు ఇంత మొత్తాన్ని కేటాయించడం నిజంగా హర్షణీయం. అయినప్పటికీ ఈ శాఖకు యింకా బడ్జెటు కావలసినటువంటి అవసరం ఉన్నది. కేంద్రం నుంచి కూడా విద్యా శాఖకు ఆర్.వి.ఎమ్ ద్వారా నిధులు వస్తున్నాయి. కాబట్టి వాటిని సమన్వయం చేసుకొని యింకా ఎక్కువ నిధులను విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తే, క్రొత్త క్రొత్త పద్ధతుల ద్వారా విద్యా ప్రమాణాలు పెరగడం కోసం మనం చక్కని ప్రణాళికలు వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇంతకు ముందే మిత్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను, ఉపాధ్యాయులను బయట కొంతమంది విమర్శించడం జరుగుతుందని, పేద వారు కూడా తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలల్లోనే చదివించాలని ప్రయత్నం చేస్తున్నారుగానీ ప్రభుత్వ పాఠశాలల్లో వారి పిల్లలను చేర్పించడం లేదని మిత్రులు పేర్కొనడం జరిగింది.

సర్, మీ దృష్టికి నేను తీసుకువచ్చే విషయమేమిటంటే, ఒక విద్యార్థికి సరిగా చదవగలిగే తెలివితేటలు ఉన్నా, లేకపోయినా ప్రభుత్వ పాఠశాలలు ఆ విద్యార్థులను జాయిన్ చేసుకుని వారికి విద్యా బుద్ధులు నేర్పించడం జరుగుతుంది. అదే కార్పోరేట్ పాఠశాలలయితే, మంచి తెలివితేటలున్న విద్యార్థికి అడ్మిషన్ టెస్ట్‌ను నిర్వహించి, పెద్ద మొత్తంలో డొనేషన్ రూపంలో తీసుకుని ఆ విద్యార్థిని చేర్చుకుంటున్నారు. టెస్ట్ నిర్వహించి, తెలివితేటలున్న విద్యార్థి అని తెలిస్తేనే ఆ విద్యార్థిని జాయిన్

చేసుకుని, చదువు చెబుతున్న కార్పోరేట్ పాఠశాలలు గొప్పా లేక, ఏ టెస్టూ లేకుండా, మొద్దు విద్యార్థులు , యావరేజ్ విద్యార్థులు, అన్ని రకాల విద్యార్థులను చిన్నప్పటినుంచి జాయిన్ చేసుకుని విద్యా బుద్ధులు నేర్పిస్తూ బాలలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వ పాఠశాలలు గొప్పా ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. నేడు ఇది ఒక చర్చగా మారింది. డబ్బులున్న వారికి ఒకరకమైనటువంటి విద్య, లేని వారికి మరొకరకమైనటువంటి విద్య దొరుకుతుంది. డబ్బులున్న వారు కార్పోరేటు పాఠశాలలకు, ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు, ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలకు రావడం జరుగుతుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంచెం ధైర్యం చేసి ఉన్న వారు, లేని వారు, ఉన్నత కులం వారు అంతా ఒక్కటే పాఠశాలకు రావాలంటే మొదటి తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకూ కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలు చదవాలని, ఏ విధమైనటువంటి ప్రయివేటు పాఠశాలలు ఉండడానికి వీల్లేదనే ఒక చట్టాన్ని తీసుకుని వస్తే తప్ప ఈ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఒక కొలిక్కి రాదన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎప్పుడయితే మొదటి తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకూ కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలు చదవాలని చట్టం చేస్తామో అప్పుడు ప్రయివేటు పాఠశాలలు ఉండడానికి అవకాశమే ఉండదు. మంత్రుల పిల్లలు, శాసన సభ్యుల పిల్లలు, అధికారుల పిల్లలు, టీచర్ల పిల్లలు, రిక్షా కార్మికుని పిల్లలు అందరూ కూడా అప్పుడు ప్రభుత్వ పాఠశాలలకు వస్తారు. ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత పెరుగుతుంది. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలను ఎట్లా స్ట్రెంగ్తెన్ చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంటే ఖచ్చితంగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలలో చదివే వారికే స్కాలర్‌షిప్పులు యిస్తామని చెబితే ఖచ్చితంగా మార్పులు వస్తాయి. తలిదండ్రులలో కూడా మార్పు వస్తుంది. మన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో చదవించడం వల్ల స్కాలర్‌షిప్పులు వచ్చి ఆర్థికంగా కూడా లాభదాయకంగా ఉంటుందనే ఉద్దేశం వారిలో కలుగుతుంది. ఆ పద్ధతిలో కొన్ని చర్యలను తీసుకోవలసిన అవసరముంది.

మ.3.20

విదేశాలకు వెళ్ళి అక్కడ చదువు ఎలా ఉంది? ఏ విధంగా అభివృద్ధి జరుగుతోందని కూడా స్టడీ చేశాము. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రైమరీ ఎడ్యుకేషన్ కేవలం ప్రభుత్వ పరిధిలోనే ఉన్నదనే విషయాన్ని కూడా మేము గమనించడం జరిగింది కాబట్టి ఆ పద్ధతిలో ప్రభుత్వమే ఆలోచన చేస్తే మంచి ఫలితాలు రావడానికి అవకాశముంటుందనే విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఏప్రిల్ 1, 2010న ప్రభుత్వం విద్యా హక్కు చట్టం తీసుకువచ్చింది. అయితే అందులోని అంశాలను ప్రభుత్వమే ఫాలో కావడంలేదు. అప్రెంటిస్‌షిప్ విధానం, కాంట్రాక్ట్ లెక్చరర్స్ విధానం ఉండకూడదని చెప్పిన ప్రభుత్వమే ఆ పద్ధతిని అమలుచేస్తోంది. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌లోగానీ, ఎడ్యుకేషన్ సొసైటీలోగానీ ఎక్కడైనా కాంట్రాక్టర్ల వ్యవస్థ ఉంది. ఇది అభివృద్ధికైతే ఏ మాత్రం దోహదపడదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఖచ్చితంగా కాంట్రాక్టర్ల వ్యవస్థ రద్దు చేసి పూర్తి జీతం ఇస్తే వారు చక్కగా బాధ్యతలు నెరవేర్చుకోవడానికి గానీ, కుటుంబాన్ని నడిపించుకోవడానికిగానీ అవకాశముంటుంది. అలాగే చాలీ చాలని జీతం ఐదు వేలు, ఆరు వేల రూపాయలు ఇస్తే, ఇటు ఉద్యోగ బాధ్యతలు, అటు కుటుంబ బాధ్యతలు నిర్వర్తించడంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు వస్తాయని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా, చాలా జిల్లాలలో తనిఖీ వ్యవస్థ లేకుండా పోయింది. ప్రభుత్వ పాఠశాలలను విమర్శించే ముందు అక్కడ మనం ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నాము? ఏ విధమైన మౌలిక సదుపాయాలున్నాయనే ఆలోచన చేయాల్సి ఉంటుంది. అక్కడ ఊడ్చడానికి స్వీపర్లు, గంట కొట్టడానికి అటెండర్‌లు, పాఠశాలను కాపాడడానికి రాత్రి కాపలాదారు ఉండరు. అలాగే కంప్యూటర్లు ఇస్తామంటున్నారు. కంప్యూటర్ బోధకుడు ఉండరు. ఇవన్నీ ఒకదానికొకటి సంబంధం ఉంటాయి. చర్యలు తీసుకోకపోతే వ్యవస్థ పాడైపోయే అవకాశముంటుంది.

ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ లేకపోవడం వల్ల డి.ఇ.ఓల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 23 జిల్లాలలో దాదాపు ఇన్‌ఛార్జీలతో నడుస్తోంది. ఈ వ్యవస్థ ఎలా బాగుపడుతుంది? 1120 మండలాలుంటే 860 మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ల పోస్టులు ఇన్‌ఛార్జీలతోనే నడుస్తోంది. ఒక హెడ్‌మాస్టర్‌కు ఇన్‌ఛార్జ్ ఎం.ఇ.ఓగా, ఇన్‌ఛార్జ్ డిప్యూటీ డి.ఇ.ఓగా, ఇన్‌ఛార్జ్ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు అప్పజెప్తారు. ఇన్ని బాధ్యతలు ఒక హెడ్‌మాస్టర్ మీద పెడితే ఆయన తన విధులను ఏ విధంగా సక్రమంగా నిర్వహిస్తారు? ఈ విధానం ఉండకూడదు.

డైట్స్‌లో డైట్ లెక్చరర్స్‌లు లేరు. ఎస్‌సిఇఆర్‌టి లో ప్రొఫెసర్‌ల పోస్టులు మొత్తం ఖాళీలున్నాయి. మొత్తం ఒరిజినల్ పోస్టులు లేక అంతా ఇంఛార్జీలతోను, డిప్యూటేషన్‌తోనూ వ్యవస్థ నడుస్తోంది. వాటికి కొన్ని చర్యలు తీసుకుంటే విద్యా వ్యవస్థ బాగుండడానికి అవకాశముంటుంది.

ఉపాధ్యాయులు దాచి పెట్టుకున్న డబ్బును, జిపిఎఫ్‌ను పెళ్ళి, ఇళ్ళు కట్టుకోవడానికి, ఇతరత్రా అవసరాలకు లోన్ తీసుకోవాలంటే నెల రోజుల నుంచి ప్రయత్నం చేస్తున్నా వారి డబ్బు వారికి

రావడంలేదు. ఉపాధ్యాయులు దాచి పెట్టుకున్న డబ్బు ఖచ్చితంగా రావలసిన అవసరం ఉంటుంది. లేకపోతే పొదుపు చేసుకొని ఏమి లాభమని ఉపాధ్యాయులు మమ్మల్ని అడుగుతున్నారు.

అదే విధంగా జూనియర్, డిగ్రీ కాలేజీలలో లెక్చరర్స్ పోస్టులు, పాఠశాలలలో గ్రేడ్ 1 ఉపాధ్యాయుల పోస్టులు, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు, వేల కొలది జూనియర్ లెక్చరర్స్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. కాంట్రాక్టు లెక్చరర్స్‌తో నడుపుతున్నారు. స్కూలు అసిస్టెంట్లకు నలభై శాతం జూనియర్ లెక్చరర్స్ పోస్టుల కోటా ఉంటే దానిని తీసేశారు. దానిగురించి ఒక నిర్ణయం తీసుకోవడంలేదు. రోశయ్యగారు ఉన్నపుడు మేము ఒత్తిడి తెస్తే డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాల్ పోస్టులు భర్తీ చేయించారు. ఆ ప్రిన్సిపాల్స్ అంతా పదవీ విరమణ చేస్తున్నారు గానీ భర్తీలు జరగడం లేదు.

డిగ్రీ కాలేజీలో లెక్చరర్స్ పూర్తి స్థాయిలో లేరు. పదవీ విరమణ వయసును 65 సంవత్సరాలకు పెంచమంటే పెంచరు. కేంద్రంలోనూ, చాలా రాష్ట్రాలలో 65 సంత్సరాల పదవీ విరమణ ఉంది గానీ మన రాష్ట్రంలో నిర్ణయం తీసుకోమంటే కమిటీ వేశాము అది నివేదిక ఇవ్వాలన్నారు. కానీ గత సంవత్సరం చాలా మంది పదవీ విరమణ చేశారు. ఈ సంవత్సరం చాలా మంది పదవీ విరమణ చేస్తున్నారు. వాళ్ళ బాధ వర్ణనాతీతం.

అదే విధంగా, ఎయిడెడ్ టీచర్స్ కాలేజీలలో పదవీ విరమణ చేసిన వారి స్థానంలో భర్తీ చేసుకోవడానికి నిషేధం ఉంది. కొత్త పోస్టులు ఇవ్వడానికి వీలు లేదు. కొత్త పోస్టులు ఇవ్వరు, ప్రమోషన్ ఇవ్వరు, రిటైర్ అయిన పోస్టులు భర్తీ చేయరు. జీ.ఓ నెం.35 తీసుకువచ్చి నిషేధం పెట్టారు. జీ.ఓ నెం.35ను విత్‌డ్రా చేసుకోమని ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు ఎంత రిక్వస్ట్ చేసినా దానిని ఉపసంహరించుకోవడం లేదు. చాలా బాగా బ్రతికిన ఎయిడెడ్ కాలేజీ, ఎయిడెడ్ స్కూల్స్ అన్నీ దెబ్బతిని పోతున్నాయి. ఎయిడెడ్ స్కూల్స్, కాలేజీలలో ఉన్న చాలా మంది పదవీ విరమణ చేశారు. కొన్నే మిగిలాయి. వాటన్నింటినీ ప్రభుత్వమే టేకప్ చేస్తే ఏ బాధ ఉండదు. మనమే గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తున్నాము. సొమ్మొకడిది, సోకొకడిది ఎందుకు కావాలి. ప్రభుత్వమే టేకప్ చేసుకుంటే బాధలన్నీ పోతాయి.

టీచర్లకు కార్లు కొనుక్కోవడానికి వడ్డీలేని డబ్బు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను రిక్వస్ట్ చేస్తున్నాము. అదే విధంగా పెట్రోల్, డీజల్ ఎప్పుడు పెరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. పిఆర్‌సి మాత్రం ఐదు సంవత్సరాలు, ఆరు సంవత్సరాలు, ఒక్కోసారి ఏడు సంవత్సరాలకు గానీ పెరగడంలేదు. కాబట్టి డీజల్, పెట్రోలు పెరగడంతో సంబంధం లేకుండా పెట్రోల్ అలవెన్స్‌ను రు.1000 లేక రు.1500గా ఏదో ఒకటి నిర్ణయం చేసి ఇస్తే పెరుగుదలకి సంబంధం లేకుండా తట్టుకునే అవకాశం ఉంటుంది.

అదే విధంగా కేంద్రంలో మహిళా ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాలు చైల్డ్ కేర్ లీవు ఇస్తున్నారు. సోనియా గాంధీ గారి నాయకత్వంలో, మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో అక్కడ రెండు సంవత్సరాలు ఇస్తున్నారు. మరి ఈ రాష్ట్రంలో ఇవ్వడంలేదు. అక్కడా, ఇక్కడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. ఇక్కడ కూడా ఇవ్వాలని మేము రిక్వస్ట్ చేస్తున్నాము.

మా డిచ్‌పల్లి దగ్గర తెలంగాణా విశ్వవిద్యాలయం ఉంది. అందులో బిల్డింగ్‌లు కంప్లీట్ కాలేదు. ప్రొఫెసర్లు, లెక్చరర్లు పూర్తిగా రాలేదు. విశ్వవిద్యాలయాలకు బిల్డింగ్‌లు గానీ, డబ్బులు గానీ, ప్రొఫెసర్లనుగానీ ఇస్తే అవి చక్కగా పనిచేయడానికి అవకాశం ఉంటుంది. అలాగే అవి విద్యార్థులను ఉత్పత్తి చేయడానికి బాగుంటుంది. విద్యాశాఖను ఒక పరిశ్రమగా మీరు ట్రీట్‌మెంట్ ఇవ్వాలని రిక్వస్ట్ చేస్తున్నాము. ఏప్రిల్‌లో పరీక్ష రాసి పాసై సర్టిఫికేట్లు తీసుకొని వచ్చిన విద్యార్థులను ఉత్పత్తులుగా భావించి విద్యాశాఖను మీరు పరిశ్రమగా చేస్తే పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తారని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

పరీక్షా విధానం బూజు పట్టిపోయింది. ఎప్పుడో ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సిస్టం ఇంకా నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో జ్ఞానాన్ని కొలిచేదిగా లేదు. జ్ఞాపకశక్తిని కొలిచే విధంగా ఇక్కడ విద్యా వ్యవస్థ ఉంది. నేను చాలా దేశాలలో చూశాను. ఎక్కడా ఇలాంటి పద్ధతి లేదు.

మ. 3.30

జ్ఞానాన్ని కొలిచే విధంగా పరిక్షా విధానం ఉండాలి. క్వశ్చన్ పేపర్ విధానం మారాలి. ఆ ప్రశ్నలకు జవాబులు విద్యార్థికి తెలిసి ఉండి సరైన సమయానికి కనుక అవి గుర్తు రాకపోతే అతని జీవిత కాలం వృధా అయిపోతుంది. ఎగ్జామినేషన్స్‌లో క్వశ్చన్ పేపర్ విధానం మారాలి. ఉదాహరణకు రాముడి భార్య ఎవరు అంటే సీత అంటారు. అదే రావణుడి భార్య ఎవరు అంటే ... ఆ సమయానికి వారికి సమాధానం తెలిసి కూడా, అక్కడ జ్ఞాపకం రాకపోతే, జీవితంలో ఫెయిల్ అయ్యే అవకాశం ఉంటుంది. వారికి ఒక ప్రశ్న పోయినా, పోయినట్టే, కాబట్టి ఎగ్జామినేషన్ విధానానికి సంబంధించి రూ. 200, 300 కోట్లు ఖర్చుపెట్టి అయినా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటును సవరించవలసిన అవసరం ఎంతో ఉందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, మోహన్ రెడ్డి గారు ఉపాధ్యాయులకు వడ్డీ లేని ఋణంతో కారును ఇప్పించాలన్నారు. అంటే, కారులో స్కూలుకు వెళ్ళడానికా! నా ఉద్దేశ్యం వారికి వద్దని కాదు, కానీ, ఇంటి దగ్గర నుంచి స్కూలుకు వస్తే ఎంత ఖర్చు డీజిలుకు అవుతుందో, ఆ అదనపు భారం వాళ్లు మోయగలరా!

ఒకవేళ హెడ్ క్వార్టర్సు వదిలి ఉండకూడదనే నియమం ఉంది. మరి వారు వేరే చోట నుండి రోజూ కార్లలో వస్తారా? ఈ రెండు విషయాల మీద ఆయన క్లారిటీ ఇస్తే, తాము ప్రభుత్వం దృష్టికి తీసుకువెడతాము.

(సభ్యుల నవ్వులు)

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, విదేశాలలో టీచర్‌కు స్వంత బంగ్లా ఉండడంతోపాటు, కనీసం 2, 3 కార్లు ఉంటాయి. కనీసం ఒక్క కారుకన్నా నోచుకోకపోతే ఎలా సార్.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ ) : అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు ప్రవేశపెట్టిన 2012-13 బడ్జెట్ సంక్షేమం, అభివృద్ధి, సమతుల్యతతో లక్ష్యంగా చేసుకుని ప్రవేశపెట్టిన ఒక ప్రగతిశీల బడ్జెట్‌గా నేను అభివర్ణిస్తున్నాను. ఈ బడ్జెట్ చూసినట్లయితే, అటు రైతాంగానికి, ఇటు మహిళలకు, యువతకు ఎంతో ఉపయోగకారిగానూ, వారి ఆలోచనలకు తగ్గట్లుగా ఒక చక్కని బడ్జెట్ అని చెప్పవచ్చు. ఈనాడు రాష్ట్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ సుమారు రూ.1,45,854కోట్లు. ఇది యావత్ భారత దేశంలోనే భారీ బడ్జెట్. సామాన్యుడికి భారం లేకుండా, ఈ రాష్ట్ర సంక్షేమాన్ని, అభివృద్ధిని కాంక్షిస్తూ, ప్రగతి పథం వైపు ముందుకు దూసుకువెళ్ళడానికి ఈ బడ్జెట్ ఉపయోగపడుతుంది. దీనికి చక్కని ప్రణాళికలను రూపొందించి తయారు చేసిన ముఖ్యమంత్రిగారికి కూడా ఈ సందర్భంగా నా అభినందనలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఆర్థిక క్రమశిక్షణకు సంబంధించి ఒకసారి సింహావలోకనం చేసుకున్నట్లయితే, పట్టాలు తప్పిన ఆర్థిక వ్యవస్థను మరల పట్టాలమీదకు తీసుకురావడంలోనూ, ఇదివరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందున్న ప్రభుత్వాలు కూడా నాటి పరిస్థితులు, కరవు, సమస్యల దృష్ట్యా, ప్రతి రోజూ ఓవర్ డ్రాఫ్ట్‌ల ద్వారా కానీ, వేస్ అండ్ మీన్స్‌కు వెళ్ళినటువంటి పరిస్థితులన్నింటిని మనం చూశాము. అటువంటి పరిస్థితులు పునరావృతం కావాలని ఎవరూ కోరుకోవడం లేదు. ఆర్థిక క్రమశిక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పెద్దపీట వేస్తోంది. ఒక చక్కని ప్రణాళిక ద్వారా రాష్ట్ర అభివృద్ధి ప్రగతిపథం వైపు ముందుకు దూసుకు వెడుతోంది. రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి అన్ని రంగాలలో కూడా చక్కని సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఏ రంగాలను గత ప్రభుత్వాలు విస్మరించి ఇబ్బందుల పాలు చేశాయో, వాటన్నింటినీ కూడా మేము దృష్టిలో పెట్టుకుని, వాటిమీద శ్రద్ధ వహించడం ద్వారా ఈ ప్రభుత్వం ముందుకు వెడుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, మేము రోజూ ఏమి అడిగినా, గతంలో మీరు చేశారు కదా, మేము చేస్తే తప్పు ఏమిటని అంటున్నారు ...

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః మేము అనేది గత ప్రభుత్వాలకు, మా ప్రభుత్వానికి మధ్య ఉన్న సమస్యలను చెప్పాము. మీరు చేసిన తప్పిదాల నుంచి మేము గుణపాఠాలు నేర్చుకుని ...

(అంతరాయం)

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి సంబంధించి చూసినట్లయితే, ఎంతో సంక్షోభంలో ఉన్న పరిస్థితిని మనం చూశాము. అటువంటి పరిస్థితిలో 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతాంగానికి ఊరటనివ్వాలని, ఉచిత విద్యుత్ ఇవ్వాలనే ఆలోచనతోనే సుమారు 29,84,000 వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నాము. దీనికోసం ఖర్చుపెట్టేది సుమారు రూ.5,950కోట్లు ఖర్చుపెట్టడం ద్వారానూ, రైతాంగానికి ఉచిత విద్యుత్‌ను అందించడం ద్వారా రైతులకు ఊరట కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం వీటన్నింటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ నాడు విద్యుత్ రంగం ఎంత సంక్షోభంలో ఉందో మాకు తెలుసు, ఆనాడు ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్‌లో నష్టాలు 21 శాతం ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ నష్టాన్ని 15 శాతానికి తగ్గించడం ద్వారా ఆ సంస్థ లాభాలబాటలో పయనించేందుకు మా ప్రభుత్వం కృషి చేసిందని తెలియజేస్తున్నాను. ఈ నాడు కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత వ్యవసాయం రంగానికి, రైతాంగానికి పెద్ద పీట వేయాలని, వారు ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి వారికి ఊరట కలిగించాలనే ఉద్దేశ్యంతో లక్ష రూపాయల లోపు ఈ రబీ పంట కాలంలో తీసుకున్న ఋణాలకు వడ్డీ లేని ఋణాలుగా ఇచ్చే ఆలోచనతో ముందుకు వెడుతున్నామని చెబుతున్నాను. రైతులకు మద్దతు ధర విషయంలో కూడా ఈ ప్రభుత్వం ఎంతో శ్రమిస్తోందని చెబుతున్నాను. ఆనాడు ఉన్న పరిస్థితులు కానీ, నాటి ప్రభుత్వాలు వ్యవసాయం మీద ఎటువంటి శ్రద్ధ చూపించకపోవడం వలన ఆనాడు రైతాంగం అధికంగా ఆత్మహత్యలు చేసుకోవడం కూడా జరిగింది. కానీ ఈ నాడు క్వింటాలు ధాన్యం బస్తాకు రూ. 1,110 ధర ఇస్తున్నప్పటికీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం మరింత ధర ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి అనేకమైన విజ్ఞప్తులు చేస్తోందని ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, బోనస్‌కు సంబంధించిన అంశంలో మన ప్రభుత్వం కేంద్రంలో వ్యవసాయ శాఖా మంత్రితో ఉత్తర ప్రత్యుత్తరాలు చేయడం కూడా అందరికీ తెలిసిన విషయమే. వ్యవసాయ రంగానికి, రైతాంగానికి ఊరట కలిగించాలనీ, గత ప్రభుత్వం అశ్రద్ధ చేసిన రంగాలకు మేము శ్రద్ధ వహిస్తున్నామని చెప్పడానికే ఇది దృష్టాంతమని చెబుతున్నాను.

వ్యవసాయ రంగంతోబాటు, అటు పశుగణాభివృద్ధి కూడా రైతుకు ఎంతో దోహదపడుతుంది, ఊరట కలుగుతుందన్న ఉద్దేశ్యంతోనే పశుగణాభివృద్ధి శాఖకు కూడా ఈ బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు

చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతంలో ఉన్న రైతాంగం వ్యవసాయంతోబాటు, పశుగణాభివృద్ధిలో కూడా అభివృద్ధిని సాధించడం ద్వారా వారికి అధిక ఆదాయం వచ్చి, రైతాంగానికి ఊరట కలుగుతుందని మనందరకు తెలుసు. ఈనాడు క్షీర విప్లవం తీసుకురావడం ద్వారా మన రాష్ట్రంలో ఉన్న గ్రామీణ రైతాంగానికి పాల ఉత్పత్తి ద్వారా అదనపు రాబడి రావడమే కాకుండా, రాబోయే ఐదు సంవత్సరాలలో సుమారు రూ.6,200కోట్లతో మిల్క్ మిషన్‌కు ఖర్చు పెట్టే పరిస్థితులు ఉన్నాయని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలనీ, వారి శ్రేయస్సు కోసం తపన పడుతున్న మన ప్రభుత్వానికి, ఖచ్చితంగా అందరూ సహకరించాలని చెబుతున్నాను.

ఇక విద్యుత్ రంగంలో ఉన్న పరిస్థితులు అందరికీ తెలుసు. విద్యుత్‌లో వినియోగానికి, ఉత్పత్తికి మధ్య ఉన్న ఆంతర్యాన్ని చూసినట్లయితే ఎంతో ఆందోళనకరంగా ఉంది. గడచిన సంవత్సరానికీ, ఈ సంవత్సరానికి విద్యుత్ అవసరాలలో చాలా వ్యత్యాసం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తూన్నాను. గడచిన సంవత్సరంలో సుమారు 137 బిలియన్ యూనిట్లు అవసరమైతే, ఈ సంవత్సరం 270 మిలియన్ యూనిట్లు అవసరం ఉందని మనందరికీ తెలుసు.

*సా.3.40*

ఇటు ఉత్పత్తికి, అవసరాలకు ఉన్నటువంటి గ్యాప్‌ని చూసినట్లతే ఉత్పత్తి 252 మిలియన్ యూనిట్లయితే ప్రతిరోజూ ఖర్చు సుమారు 275 మిలియన్ యూనిట్లు అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ప్రాధాన్యత ఇస్తూ వారికి ఏ విధమైన అంతరాయం కలగకుండా 7 గంటలు విద్యుత్‌ను ఇస్తూనే మిగతా అవసరాల నిమిత్తం కోట్లాది రూపాయలను వెచ్చించి విద్యుత్‌ను కొనుగోలు చేసి పారిశ్రామిక రంగాలను కూడా ఆదుకోవడం జరుగుతుంది. మనకు సరిపోయేంత విద్యుత్ ఉన్నప్పటికీ మనకున్నటువంటి విద్యుత్ కారిడార్స్ కొరత వల్ల కావలసినటువంటి విద్యుత్‌ను పొందలేని పరిస్థితి ఉంది. రాబోయే రోజుల్లో ఖచ్చితంగా ప్రణాళికలు వేసి అ గ్యాప్‌లను కూడా ఫిలప్ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని చెపుతున్నాను. ముఖ్యంగా పారిశ్రామిక రంగానికి వస్తే మొన్నటివరకు ఈ రాష్ట్రంలో కాన్ఫిగరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ సబ్మిట్ అసలు ఈ రాష్ట్రంలో జరుగుతుందా? లేదా? అని అనేక మంది సందేహాన్ని వ్యక్తం చేశారు. వారే కాదు, బయట వారు కూడా ఈ రాష్ట్రం ఉన్నటువంటి పరిస్థితుల్లో పార్ట్‌నర్ షిప్ సబ్మిట్ జరుగుతుందా లేదా అని అనుమాన పడ్డ పరిస్థితుల్లో, 2012 జనవరిలో అందరి సహకారంతో చాలా విజయవంతంగా చేయడం జరిగింది. ఈ సబ్మిట్‌లో వచ్చిన ప్రపోజల్స్ చూసినట్లయితే సుమారు 43 దేశాలు అందులో భాగస్వాములు కావడం, 243 పారిశ్రామిక వేత్తలు అక్కడకు వచ్చి సుమారు రూ. 6,47,000 కోట్లు పారిశ్రామిక పెట్టుబడులు పెట్టడం కోసం వారు ఒప్పందాన్ని కుదుర్చుకోవడం ఎవరైనా ఊహించారా అని ఈ సందర్భంగా నేను అడుగుతున్నాను.

దీనిలో లక్ష కోట్ల రూపాయలు ఫారెన్ డైరెక్టు ఇన్వెస్టిమెంటు ఉందని గుర్తు చేస్తున్నాను. సుమారు రూ. 1,25,000 కోట్లు ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన పెట్టుబడులు కూడా వీటిలో ఉన్నాయని చెప్పి ప్రతిపక్ష సభ్యులు కూడా గుర్తుంచుకోవాలని చెపుతున్నాను. పారిశ్రామిక అభివృద్ధితోనే ఈ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతలందరికీ ఉద్యోగాలు కల్పించాలని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డిగారు రాజీవ్ యువ కిరణాలు అనే ఒక బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టారు. మరీ ముఖ్యంగా భారతదేశంలో పారిశ్రామిక పెట్టుబడులు పెట్టడానికి అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మన రాష్ట్రం మూడవ స్థానంలో ముందున్నదని తెలియచేస్తున్నాను. మనం చేసే ఉద్యమాలు రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి ఆటంకం కలగకుండా ఉండాలని మీ అందరినీ కోరుతున్నాను. మన లక్ష్య సాధన కోసం మనం ఏమైనా చేద్దాము కానీ ఈ రాష్ట్ర ప్రగతికి గానీ, రాష్ట్ర ప్రజానీకానికి గానీ ఏ విధమైన ఇబ్బంది కలగకుండా చేసుకోవాలని మిత్రులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. భారతదేశంలో పారిశ్రామిక రంగంలో మకుటాయమానంగా వెలుగుతున్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చేయూత ఇవ్వాల్సిన బాధ్యత మనందరికీ ఉందని తెలియచేస్తున్నాను. మీకు తెలుసు గడిచిన సంవత్సరంలో ఉద్యమాలు గానీ, వర్షాభావ పరిస్థితుల వల్ల ఎన్నో ఇబ్బందులు పడినప్పటికీ, రాష్ట్ర ప్రగతి కుంటు పడకుండా సహకరించినటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి జేజేలు పలకాలని తెలియచేస్తున్నా ను. ఇటు పారిశ్రామిక, వ్యవసాయ, విద్యుత్ రంగాలకు చక్కని ప్రణాళికలను తయారు చేసుకొని ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉంది. ఇటు విద్యా, వైద్య రంగానికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తూవుంది. విద్యావ్యాప్తి కోసం అనేక ప్రణాళికలను ఈ ప్రభుత్వం చేసింది. వేలాది కోట్ల రూపాయలను ఖర్చు పెట్టింది. సాంకేతిక విద్యను చూసినట్లయితే, ఈ రాష్ట్రంలో సుమారు 710 ఇంజనీరింగు కాలేజీలు ఉన్నాయి. దాదాపు మూడులక్షల ఐదువేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రతి సంవత్సరం అడ్మిషను పొందుతున్నారు. ఒక సారి వైద్య రంగం మీద కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది అధ్యక్షా. నిరు పేదల పాలిట సంజీవని అని రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రవేశ పెట్టి, నిరుపేదల జీవితానికి ధీమా కలిగించే ఒక పథకం రాజీవ్ ఆరోగ్యశ్రీ అని 2007వ సంవత్సరం లోనే మనందరం కూడా అభినందించాము. ఈ నాడు రూ. 975 కోట్లు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి కేటాయించింది. సుమారుగా 13,25,000 శస్త్ర చికిత్సలు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా చేయడం జరిగింది. రెండు లక్షలు విలువైన నాణ్యమైన వైద్యాన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఇటువంటి చక్కని కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నాము. విద్యా,వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ, వ్యవసాయ, విద్యుత్, శాస్త్ర, సాంకేతిక రంగాలలో కూడా ముందడుగు వేస్తుంది.

శ్రీ వె.వి.బి.రాజేంద్రప్రసాద్: ఆర్థిక మంత్రిగారు రిప్లై ఇస్తున్నారా? మీరు రిప్లై ఇస్తున్నారా?

శ్రీ రుద్రరాజు పద్మరాజు: రిప్లై కాదు, బడ్జెట్ గౌరవాన్ని పెంపొందించే విధంగా నేను వాస్తవం చెపుతున్నాను. దయచేసి ఆకళింపు చేసుకోండి లేకపోతే కూర్చోండి.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్: కొత్త విషయాము ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అదేవిధంగా క్రీడా రంగానికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది. శాసన సభ నియోజక వర్గాల పరిధిలో, ప్రతి నియోజక వర్గానికి ఒక క్రీడా ప్రాంగణాన్ని పెట్టాలి దానిలో 200 నుంచి 400 మీటర్ల ట్రాక్‌ని వేయడం ద్వారా ఆ ప్రాంతంలో ఉన్నటువంటి యువకులందరూ కూడా శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండటానికి తోడ్పడుతుంది. సాంస్కృతిక పరిరక్షణ కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను. రవీంద్ర సదన్ అనేటువంటిది అటు రాజమండ్రి కానీ, ఇటు విజయవాడ కానీ, నిజామాబాద్, మెదక్‌లలో పెట్టడం ద్వారా ఇటు క్రీడలు, అటు సాంస్కృతిక రంగం రెండూ కూడా సమన్వయంతో ముందుకు వెళుతున్నాయని తెలియచేస్తున్నాను. ఇక మహిళలకు సంబంధించి ఈ రాష్ట్రంలో 12 లక్షల స్వయం సహాయక గ్రూపులు ఉన్నాయి. సుమారుగా ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల మంది సభ్యులుగా ఉన్నారు. వారికి సాలీనా రూ.10,000 కోట్లు రుణ సౌకర్యాలను కల్పిస్తుంది. యావత్ భారత దేశంలోనే రూ.22,000 కోట్లు లోన్లు ఇస్తుంటే, కేవలం మన రాష్ట్రంలోనే వారికి రూ.10,000 కోట్లు వడ్డీ లేని రుణ సౌకర్యాలను కల్పించడం ద్వారా మహిళలు సాధికారతతో ముందుకు పోయే దిశగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. చివరిగా ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు, యువతలందరికీ కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్నటువంటి 1,20,000 ఉద్యోగాలకు ఇప్పటికే నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగిందని కూడా మనవి చేస్తున్నాను.

3.50pm

అధ్యక్షా, రాజీవ్ యువకిరణాల ద్వారా రాబోయే 2014 సంవత్సరం లోపు పరిశ్రమల రంగానికి అనుసంధానం చేయాలనే ఉద్దేశంతో ఈ మూడు సంవత్సరాల కాలంలో పదిహేను లక్షల మందికి ఉపాధి కల్పించాలని మన రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే చేస్తుందో, అత్యంత గొప్పదైనటువంటిదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కాని దానిలో ఉన్నటువంటి చిన్న చిన్న లొసుగుల్ని గాని, లోపాలని గానీ సరిదిద్దాల్సినటువంటి ఆవశ్యకత ఉంది. దానికి సంబంధించిన అధికారులు కూడా దానిని చాలా జాగ్రత్తగా ఆపరేట్ చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. ఇటువంటి చక్కని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల సమాహారంతో, ఈ రాష్ట్ర సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారికి నా ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేస్తూ, అన్ని రంగాలలో బడ్జెట్‌ను అధిక మోతాదులో పెంచడం ద్వారా ఇటు మున్సిపాలిటీలలోను 77 శాతం నిధులను

పెంచడం ద్వారా రవాణా వ్యవస్థ చూసినట్లయితే ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. కి సుమారుగా 6000 బస్సులు పెంచడానికి సుమారుగా రూ.532 కోట్లు కేటాయించడం ఈ రవాణా వ్యవస్థ మీద ముందు చూపు ఉన్నటువంటి దానికి ఈ ప్రభుత్వం తార్కాణం. అదే విధంగా మున్సిపాలిటీలను గాని రూరల్ డెవలప్‌మెంటును గాని సమగ్రతతో ముందుకు తీసుకుపోతున్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఇది చాలా చక్కటి బడ్జెట్, ప్రగతిశీల బడ్జెట్, పేదలకు, యువకులకు మహిళలకు, రైతులందరికి ఉపయోగపడేటువంటి బడ్జెటని నేను అభివర్ణిస్తూ ఈ అవకాశం ఇచ్చినటువంటి ఛైర్మన్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, దాదాపు చెప్పిటువంటివి అన్ని, పద్మరాజుగారు చెప్పారు, ఫ్యూ పాయింట్స్. Sir, first let me congratulate the Hon'ble Finance Minister and the team of his Officers for receiving the Budget proposals online, so as to make the budget releases also online without any hassle. డిలేస్ లేకుండా వేటికైతే బడ్జెట్ కేటాయించారో, అన్ని ఈ సారి అందుతాయి. ఎంటుకంటే ఇంతకుముందు సంబంధిత ఇంజనీర్లను, అధికారులను, మంత్రులను కలవడం జరిగింది. గ్రీన్ ఛానల్ పెట్టడం ద్వారా చాలా సంక్షేమ పథకాలకు ఆన్‌టైమ్‌లో నిధులు అందుతున్నాయి. ఎందుకంటే ఈ రెండు వందల, మూడు వందల రచ్చబండ కార్యక్రమాలకి మేము వెళ్లినప్పుడు ఈ మిడ్ డే మీల్ అంత గందరగోళంగా ఉండేవి. ఇవ్వవలసిన డబ్బులు రెండు మూడు నెలలైనా వచ్చేవి కావు, ఇవ్వవలసిన కోడిగ్రుడ్లు, అరటిపండ్లు కూడా డబ్బులు రాలేదు కాబట్టి ఇవ్వలేదని, ఈ గ్రీన్ చానల్ పెట్టినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి గారిని, ఆర్థిక మంత్రి గారిని అభినందిస్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఒక శాస్త్రీయ పద్ధతిలో, పథకాలు అమలు చేసే దానిలో సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లారు. సకాలంలో ఎవరికి రావలసినవి వారికి ఇవ్వటం. అది, పావలా వడ్డీ కానివ్వండి, కాంట్రాక్టర్స్‌కి బకాయిలు చెల్లించే దానికి కానివ్వండి ఒక టైమ్ ఫ్రేం పెట్టి అన్నీ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పథకాల మీద ప్రజల్లో ఒక విశ్వాసం ఏర్పడింది. దాదాపు పోయిన సంవత్సరం ఈ మాసంలోనే రచ్చబండ కార్యక్రమం, స్త్రీ రైతు సదస్సులు, మళ్లీ రచ్చబండ కార్యక్రమము, ఎవరికైతే అర్హత ఉన్న వారందరికి, ఏదైతే ప్రభుత్వం ప్రామిస్ చేసిందో అన్నీ టైమ్ ఫ్రేం ప్రకారం ఇవ్వడం ద్వారా ప్రభుత్వం మీద ప్రజలకు చాలా విశ్వాసం వచ్చింది. ఉద్యోగ విషయంలో కూడా, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం అందులో ఇన్ఫ్లుయెన్స్‌కి, రెకమెండేషన్స్‌కి తావు లేకుండా అటు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో కూడా ఇంటిగ్రిటీ ఉన్న ఆఫీసర్సని వేయటం, ఈ ఇంటర్యూలు తీసివేయటం వల్ల కూడా, నిరుద్యోగుల్లో మంచి విశ్వాసం వచ్చింది. ఎందుకంటే ఈ ఉద్యోగ విషయాల్లో, ఇప్పుడున్న అవినీతి పెరుగుదల వల్ల నిరుద్యోగులు చాలా మోసపోయేవారు. ఈ వి.ఆర్.వో. మరియు ఈ వి.ఆర్.ఏ. ఉద్యోగ విషయాల్లో కూడా దాదాపు ఎనిమిది లక్షల దాకా బేరాలు జరిగాయి. ఈ ఇంటర్ వ్యూలు తీసేయడం వల్ల , నిరుద్యోగులందరికి ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా మంచి పని చేసి, వారిని అప్పుల పాలు కాకుండా చాలా సహాయపడింది. ఈ ఆరోగ్య శ్రీ అని పెట్టారని మంది హేళనచేశారు. నేను చాలా మందిని చూశాను

చాలా పేద కుటుంబాలు ఆసుపత్రులకు వెళ్లె అవకాశం కలిగింది, ఇప్పుడు కూడా కలుగుతుంది. దాంట్లో కార్పొరేట్ ఆసుపత్రుల మీద బాగా ఫోకస్ చేయకుండా, కార్పరేట్ ఆసుపత్రులకు బాగా పడి ఉండచ్చు? at the same time వేలాది మంది పేద ప్రజలకి సౌకర్యం కలిగింది. ఈ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ ఆసుపత్రులకు ఎక్కువ రోగాలను చేర్చడం చాలా సంతోషకరమైన విషయం. ఎన్.ఆర్.ఐ.జి.ఎ. స్కీమ్ లో ఎస్.సి., ఎస్.టీ. లకు కూడా మౌళిక సదుపాయాలు కల్పించడం చాలా సంతోషదాయకమైన విషయం. మామూలుగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పనులు కానిచ్చేస్తాము. అలా కాకుండా మెటీరియల్ కాంపొనెంట్ కోసం ఎస్.సి., ఎస్.టీ. కాలనీలలో కూడా సి.సి. రోడ్లు వేయడం కూడా చాలా మంచి కార్యక్రమాలు. ఇందిరా జలప్రభ కార్యక్రమము ద్వారా, చాలామంది ఎస్.సి., ఎస్.టీ . రైతులు బాగుపడుతున్నారు. ఎందుకంటే ముందు ఎస్.సి., ఎస్.టీ. ఫైనాన్స్ కార్పరేషన్ ద్వారా ఏదో సబ్సిడీ మాత్రమే తీసుకునే వారు, ఇప్పుడు మొత్తానికి మెత్తం తీసుకుంటున్నారు. నా సలహా ఏమిటంటే ఇప్పుడు నాటే మొక్కలు ఎప్పుడో పదకొండు, పన్నెండు సంవత్సరాలకు కాకుండా, వెంటనే సంవత్సరంలో ఆదాయన్ని అందించే పంటలను కూడా నాటిస్తే బాగుంటుందని అనుకుంటున్నాను.

వ్యవసాయ రంగానికి వస్తే, విప్లవాత్మకమైన మార్పులు తెస్తే గాని రైతులని, వ్యవసాయ రంగాన్ని ఆదుకోలేము. ఆల్‌మోస్టు ఐ.సి.యు. లో ఉన్నట్లే. ఇన్‌పుట్ సబ్సిడీలతో గాని ఇన్స్యూరెన్స్ దీనితో వ్యవసాయ రంగాన్ని ఆదుకునే పరిస్థితి లేదు. దాదాపు వంద ఎకరాలు ఒక యూనిట్‌గా చేసి, ఈ వెర్మి కంపోస్డ్, డ్రిప్ ఇరిగేషన్, సోలార్ ఎనర్జీ మీద ఆధారపడడం, ఇవన్నీ కూడా వాళ్లే మార్కెట్ చేసుకొని, ఒక అవగాహన తెచ్చుకొని పండిస్తే తప్ప, రెండు, మూడు ఎకరాలతో వ్యవసాయం చేస్తే, అటువంటి వాళ్లంతా ఐ.సి.యు. లో ఉన్నట్లే.

తరువాత ఈ లిక్కర్ విషయంలో కొత్త పాలసీలను తెచ్చి మొన్న కరీంనగర్‌లో పునాదులు వేసింది. ఏ.సి.బి., జి.ఏ.డి. క్రింద ఉండాలి, జి.ఏ.డి. ముఖ్యమంత్రి క్రింద ఉండాలి. కాని ఏ.సి.బి. లోకాయుక్త క్రింద ఉన్నదని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన స్వేచ్ఛ వల్ల ఈ సిండికేట్ల మీద రైడ్స్ జరగడం, తరువాత ఈ పాలసీలో మార్పు రావాలని అవగాహన రావటం చాలా సంతోషకరమైన విషయం. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన స్వేచ్ఛ వల్లనే ఈ మార్పు వచ్చింది. ఖచ్చితంగా మంత్రులను వేరే రాష్ట్రాలకు పంపిస్తామన్నారు. ఏవైతే ఈ లోపాలున్నాయో, ఇవన్నీ సరిదిద్దుకొని, మద్యపానం విస్తృతంగా అందకుండా ఉండేదానికి. ఈ సిండికేట్ల విషయంలో తావు లేకుండా ఉండే దానికి అవకాశం ఉన్నది. ఇంకా ఎన్నో సిండికేట్లున్నాయి. కాంట్రాక్టు సిండికేట్లు, సాండ్ సిండికేట్లు ఇవన్నీ రాష్ట్రంలో ట్యాకిల్ చేయాలంటే రాష్ట్రంలో లోకాయుక్త రావాలి. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా పొలిటికల్ లీడర్స్ ఇన్‌వాల్వ్‌మెంటుని ఎదుర్కోడానికి ఈ సంస్థ సరిపోదు. ఈ లోకాయుక్త కర్ణాటకలో ఉన్నది, ఉత్తరాఖాండ్‌లో ఉన్నది. చిత్తశుద్ధితో అన్ని రాజకీయ పార్టీలు ఈ వ్యవస్థను తేవాలి. అవినీతి అంటే

అధికారుల్లో ప్రజా ప్రతినిధుల్లో, ప్రజల్లో, ఈ ముగ్గురిలో కూడా అవినీతి వద్దు అనుకుంటేనే అవినీతిని తొలగించగలము. అవినీతిని తొలగించాలంటే లోకాయుక్త రావాలి.

4.00 p.m

హైయర్ ఎడ్యుకేషన్ గురించి చిన్న సజెషన్. Lot of universities have come. But we need good leadership for all the universities. Academic circles లో ఒక concern ఉండాలి. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్, విసి పోస్టులు గానీ, ప్రాపర్ లీడర్‌షిప్ వుండాలి. ఈ లీడర్‌షిప్‌లో ఎటువంటి డెఫీషియన్సీ వున్నా కూడా ఈ వ్యవస్థ దెబ్బతింటుందనే అభిప్రాయం వున్నది.

మైనింగ్ పాలసీలో First come-First serve పద్ధతి ఎప్పుడు పెట్టారో, ఎందుకు పెట్టారో నాకు తెలియదు. అప్పుడు మినరల్స్‌కు విలువ లేదు. ఇప్పుడు ఈ పాలసీలో టెండర్ పద్ధతి పెట్టి టెండర్లు పిలిస్తే కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది ప్రభుత్వానికి. First come – first serve పద్ధతికి స్వస్తి చెప్పాలి. అది కేంద్ర ప్రభుత్వ పరిధిలో వుందని అనుకుంటాను. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా సలహాలు తీసుకుంటారు కాబట్టి దానికి తోడ్పడాలని సలహా ఇస్తున్నాను.

మీ సేవ – ఒక ఘనమైన కార్యక్రమం గురించి ముఖ్యమంత్రిగారి స్పీచ్‌లో చెప్పారు. ఒక్క చిత్తూరు జిల్లాలోనే 1.20లక్షల సర్టిఫికేట్లు ఈ నాలుగు మాసాల్లో గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలు తీసు కున్నారు. ఒక సర్టిఫికేట్ కావాలంటే మామూలుగా రూ. 4వేల నుంచి రూ.5వేలు ఖర్చు అవుతుంది. విఆర్వో కి వెయ్యి రూపాయలు ఇవ్వాలి, ఏ ఎమ్మెల్యే/ఎమ్మెల్సీకి సంబంధించిన వ్యక్తి గానీ డ్రైవర్ అని చెబితే రూ.500లు ఛార్జ్ చేస్తున్నారు. ఆర్ఐకి ఇవ్వాలి, మళ్లీ ఎమ్మార్వోకి ఇవ్వాలి, ఈ ముగ్గురికి కలిపి మిని మమ్ రూ.4వేలు ఇవ్వాలి. యస్సీ, యస్టీ కుల సర్టిఫికేట్ గానీ , ఏదైనా సరే, almost begging stage లో వున్నా వాళ్లు మాత్రం వదలరు. 1.20లక్షల సర్టిఫికేట్లు ఇచ్చారంటే, 1.20లక్షలు x 4వేలు– లెక్కేస్తే, పేద ప్రజలకు ఈ నాలుగు మాసాలలో ఎంత డబ్బు మిగిలిందో ఆలోచించండి. ఈ పథకాన్ని అన్ని జిల్లా లకు విస్తరింపజేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు, దీనికి ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ, ఈ అవ కాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేశ్ ప్రసాద్: అధ్యక్షా, సాధారణంగా బడ్జెటు ప్రవేశపెట్టిన వెంటనే వచ్చే ఒక కామెంట్ ఏమంటే – ఇది అంకెల గారడీ అని, చాలా పెద్ద ఎత్తున కేటాయింపులున్నాయి గానీ, చివరికి వచ్చే సరికి కోతలు చాలా వుంటాయని. ఏ ప్రభుత్వంలోనైనా ఇది పాక్షికంగా నిజమైనప్పటికీ, శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటుకు మాత్రం ఒక ప్రత్యేకత వుంది. ఇది భారీ బడ్జెట్ అని అనడంలో ఎటువంటి సందేహం లేదు. అంకెలు కనబడుతున్నాయి, దాంతోబాటు కోతలు వుంటాయనే మాట ఏదైతే వుందో ఆ అపప్రద నుంచి బయట పడడానికి రామ నారాయణరెడ్డి గారు

exercise చేశారని నేను నమ్ముతున్నాను. దానికి correct reflection ఏమంటే – గ్రీన్ ఛానల్ పెట్టు కుని, సంక్షేమ కార్యక్రమాలకు అవసరమైన కేటాయింపులు ముందుగానే ఈ గ్రీన్ ఛానల్‌లో వనరులను సమకూర్చుకుని, ఎక్కడైనా మనం చేసే కార్యక్రమాలకు నిధులు లేవని అంతరాయం కలగకుండా ఉండ డానికి ముందుగానే నిధులు సమకూర్చుకుని, ఏదైతే కోతలుంటాయనే అభిప్రాయం వుందో దాన్ని ముందుగానే తొలగించారని ఈ సందర్భంగా నేను నమ్ముతున్నాను.

ఆనం రామనారాయణరెడ్డి గారిని మరొక విషయంలో నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఇది భారీ బడ్జెటు, ఆయనది కూడా భారీ విగ్రహం . ఈసారి ఒక ముఖ్యమైన అంశం ఏమంటే – ఒకపక్క రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో ప్రారంభించబడిన సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించవలసిన నైతిక బాధ్యత, మరొక పక్క ప్రస్తుత ప్రభుత్వం కిరణ్‌కుమార్‌రెడ్డి గారి నేతృత్వంలో మొదలు పెట్టిన కొత్త కార్య క్రమాలను సమీకరించుకోవడం, వీటితోబాటు అభివృద్ధి రంగరించుకోవడం, వీటన్నింటినీ కలుపుతూ బడ్జెటు పెట్టారంటే ఇది సామాన్యమైంది కాదు . పాత ప్రాధాన్యతలు, కొత్త ప్రాధాన్యతలతో బాటుగా అభి వృద్ధిని సమ్మిళితం చేసి ఒక ప్రత్యేకమైన బడ్జెటును పెట్టడంలో ఆనం రామనారాయణరెడ్డి గారు తన ప్రత్యేకతను చూపించారనడాన్ని తప్పకుండా ఈ సభ యావత్తు ఒప్పుకుని తీరాల్సిందే.

ఆర్థిక విషయాల గురించి మాట్లాడినపుడు– మానవ సంబంధాలన్నీ కూడా ఆర్థిక సంబంధాలే అని ఒక శాస్త్రవేత్త చెబితే దాన్ని పాటించిన ప్రభుత్వాలు కూడా వున్నాయి. ప్రతి వారిని కూడా ఆర్థికప రంగా చూసిన ప్రభుత్వాలున్నాయి. కానీ ఈ ప్రభుత్వం మాత్రం మానవుడికి వున్న అపరిమితమైన కోర్కెలను మనకున్నటువంటి పరిమిత వనరులతో ఏవిధంగా అనుసంధానం చేయాలో ఆలోచన చేయడం జరిగింది. మనకున్న లిమిటెడ్ రిసోర్సెతో అపరిమితమైన కోర్కెలను ఏవిధంగా తీర్చాలనే విష యంలో రామనారాయణ రెడ్డి గారు సరైన exercise చేశారు కనుకనే ఈరోజు ఇంత భారీ బడ్జెటు ఏర్పాటు చేసుకోగలిగాం . మనమందరమూ కూడా అర్థం చేసుకోవలసిందేమంటే, బడ్జెటంటే ఈరోజుకి ఈరోజు ఆచరణలోకి వచ్చేది కాదు. It is a vision. రాబోయే సంవత్సర కాలంలో ఈ ప్రభుత్వం ఏవి ధంగా ఆర్థిక వనరులను సమీకరించుకోవాలి, ఏవిధంగా ఆ వనరులను సంక్షేమ పథకాలకు ఖర్చు చేయా లన్నదే విజన్. స్కూల్స్‌లో మాష్టార్ మనల్ని లేపి – పెద్దయిన తర్వాత మీరు ఏమవుతారని అడిగితే, పెద్ద ఉద్యోగం సంపాదిస్తానంటే, వెరీ గుడ్ కూర్చోమంటారు. చిన్న ఉద్యోగమని చెబితే – అలా కాదు, ఎప్పుడూ కూడా చిన్న ఉద్యోగాలని అనకూడదు, we should aim high అని చెబుతారు. ఎప్పుడైతే మనం పెద్దగా ఎయిమ్ పెట్టుకుంటామో అందులో ఎంతో కొంత సాధించగలం, అదే ఈ బడ్జెటులో రిఫ్లెక్ట్ అయిందని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. మీరు పెట్టిన భారీ కేటాయింపులు ఎంతవరకు వాస్త వంగా ఆచరణలోకి వస్తాయనే మాట ఉన్నప్పటికీ, మనకు చిత్తశుద్ధి, సంకల్పం వుంటే ఈ రాష్ట్రాన్ని అభి వద్ధి చేయాలనే ఆలోచన వుంటే , ఏ ఏ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలనే విషయంపై, మహిళలు, యువ కులు, రైతులు ఎవరైతే ప్రాధాన్యతలో వున్నారో వారికి కేటాయింపులు భారీగా, కనీసం 70శాతం, 80

శాతం చేయగలిగే అవకాశం ఉంటుంది. ఆ రకమైన exercise ఈ బడ్జెటులో జరిగిందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. అందుకే ఈ బడ్జెటు అందరికీ ఉపయోగపడుతుందనే మాట మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. ఇప్పుడు నేను అంకెల జోలికి, వివిధ రంగాలకు ఎన్నెన్ని కేటాయింపులు చేశారో చెప్పడం లేదు. ఎందుకంటే బడ్జెటు పుస్తకంలో అవి స్పష్టంగా వున్నాయి. ఆర్థిక క్రమశిక్షణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా పేరు పొందింది. యఫ్ఆర్బియం నార్మ్స్ ప్రకారం వెళతామని చెబుతున్నారు. దాని ప్రకారం వెళ్లి, చేసిన కేటాయింపులను సక్రమంగా ఖర్చు చేస్తూ మీరెప్పుడు చేసే exercise ను కొనసాగించాలని, తద్వారా ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి మరింత మేలు చేయడానికి కృషి చేయాలి. కిరణ్ కుమార్‌రెడ్డి గారు, ఆనం రామనారాయణరెడ్డి గార్ల కాంబినేషన్‌లో ఈ ప్రభుత్వం చాలా మంచి కార్యక్రమాలను చేపడుతుందని, తద్వారా మనందరికీ ఆదర్శంగా నిలుస్తుందని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావుః అధ్యక్షా, బడ్జెటు మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ముందుగా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు కందుల లక్ష్మీ దుర్గేశ్ గారు మాట్లాడుతూ – మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని మార్క్స్ కొటేషన్ చెప్పడం జరిగింది. అది నిజమే. మనిషి చనిపోవడం పెద్ద లాస్ కాదు, కానీ బతికి ఉన్నపుడు మానవ సంబంధాలు లేకుండా బతకడం పెద్ద లాస్, అప్పుడే చనిపోయినట్లు లెక్క . ఇప్పుడు బడ్జెటు గురించి మాట్లాడితే .. మానవ సంబంధాలు లేకుండా, ప్రజల సంక్షేమం లేకుండా ఈ బడ్జెటును ప్రవేశపెట్టడం జరిగిందని నా ఉద్దేశ్యం . రూ.1.45లక్షల కోట్లతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా వుంది. పేదలను మరింత పేదలుగా, మధ్య తరగతి వర్గం యొక్క నడ్డి విరగ్గొట్టేలా, ధనవంతులను మరింత ధనవంతులుగా చేసేలా వుంది ఈ బడ్జెటు .

సా.4.10

అధ్యక్షా, ఈ బడ్జెట్ మొత్తాన్ని పరిశీలించిన తర్వాత మాకు ఒకటి అర్థమైంది. తెలంగాణ వనరులను ఆంధ్రా పెట్టుబడిదారులకు దోచిపెట్టే తెలంగాణ వ్యతిరేక బడ్జెట్ ఇది అని మాకు అర్థమైంది. మేము ఒకటి ఆశిస్తున్నాం. తెలంగాణ ఉద్యమం జరుగుతున్న ఈ నేపథ్యంలో, తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దడానికి ఈ బడ్జెట్‌ను ఒక చక్కటి అవకాశంగా ఈ ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని అనుకున్నాం. కాని, ఈ బడ్జెట్‌లో కేటాయించినటువంటి తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి గాని, తెలంగాణ ఉద్యోగులకు సంబంధించి గాని పరిశీలించినట్లయితే, తెలంగాణకు ఈ బడ్జెట్‌లో మొండి చెయ్యే కనిపించింది. ప్రభుత్వం కాని, సీమాంధ్రులు కాని పదేపదే ఒకటి చెపుతున్నారు. కలిసి ఉండాలని, విడిపోతే చెడిపోతామని పదే, పదే చెబుతున్నారు. సకల జనుల సమ్మె జరిగి 4.50కోట్ల మంది తెలంగాణ ప్రజలు తెలంగాణ కావాలని ఉద్యమిస్తున్న ఈ సందర్భంలో అసలు తెలంగాణ ప్రాజెక్టులకు కొన్ని ప్రత్యేక నిధులు కేటాయించి, ఆ ప్రాజెక్టులను పూర్తి చేస్తారని ఆశించాం. అటువంటిది ఈ బడ్జెట్‌లో కనబడలేదు. మేం

చేసేది మేము చేసుకుంటాం, మీరు చేసేది మీరు చేసుకోండని అన్నట్లుగా ఈ ప్రభుత్వ వ్యవహారం ఉంది. అసలు తెలంగాణ సమస్యే సాగునీటి సమస్య. 1969 వ సంవత్సరంలో ఉద్యోగాలలో జరిగిన అన్యాయాల కారణంగా అప్పుడు తెలంగాణ ఉద్యమం ప్రారంభమైతే, ఇప్పుడు ఈ రోజు సాగునీటి రంగంలో సీమాంధ్ర పాలకుల యొక్క నిర్లక్ష్యం, వివక్ష కారణంగా ఈరోజు ఈ ఉద్యమం జరుగుతోంది. అందుకొరకే విడిపోవాలనే భావన ఇక్కడి ప్రజలలో వ్యక్తమైంది.

దేవాదుల ప్రాజెక్ట్ విషయానికి వస్తే.. 2001 వ సంవత్సరంలో అప్పుడు జరిగినటువంటి తెలంగాణ ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. కాని, ఇంతవరకు దానికి తగినన్ని నిధులు కేటాయించక దేవాదుల ప్రాజెక్టు ఎప్పుడు పూర్తయ్యేది దేవతలకే తెలియకుండా ఎక్కడకో మాయమైపోయింది. మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణలోనే కాక, మొత్తం రాష్ట్రంలో రెండు లేక మూడు శాతం సాగునీటి వసతి కలిగి ఉన్నటువంటి జిల్లా. కృష్ణా, గోదావరి నదులు ప్రక్క నుండి పారుతున్నా కూడా మహబూబ్‌నగర్ జిల్లా రెండు లేక మూడు శాతం మాత్రమే సాగునీటి వసతి కలిగి ఉంది. 1998 వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ జిల్లాను దత్తత తీసుకొన్నారు. కాని ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది. తరువాత స్వర్గీయ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత జలయజ్ఞంలో భాగంగా కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా ప్రాజెక్టుల నిర్మాణం మొదలు పెట్టినా ఇప్పటివరకు తగినంత బడ్జెట్ కేటాయింపులు లేవు. తరువాత, నీటి కేటాయింపులు లేవు. అదే విధంగా, జూరాల ప్రాజెక్టును ప్రారంభించి 15 సంవత్సరాలు దాటిపోయింది. ఇప్పటికీ అది ఎక్కడ ఉండాలో అక్కడే ఉంది. శ్రీరాంసాగర్ సాగర్ ప్రాజెక్టు మొదటి దశ పూర్తయి 40 సంవత్సరాలు దాటినా కూడా నీటి సరఫరా లేదు. రెండవ దశ ఎప్పటికి పూర్తవుతుందో తెలియకుండా ఉంది. అదే విధంగా, శ్రీరాంసాగర్ వరద కాలువ 1994వ సంవత్సరంలో ప్రారంభమైంది. దీనికి మొన్న ఏవో కొన్ని అరకొర నిధులు కేటాయించారు. దానిని పూర్తి చేయడం ఈ ప్రభుత్వంలో జరుగుతుందా అనే అనుమానం ఉంది. ఇక ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.38వేల కోట్లు. ఈ బడ్జెట్‌లో దానికి కేవలం రూ.1050కోట్లు మాత్రమే కేటాయించారు. దీనికి ఒక వెయ్యి మెగా వాట్ల విద్యుత్తు అవసరముంది. అది ఎక్కడ నుండి, ఎలా తెస్తారనే దాని మీద స్పష్టత లేదు. మరొకటి దీనికి జాతీయ హోదా కల్పిస్తామంటున్నారు. ఇది ఒక తప్పుడు ఆలోచన. రాష్ట్రం నిధులు కేటాయించకుండా కేంద్రంపై నెట్టివేసేటటువంటి కుట్ర ఉంది. అసలు, ఒక రాష్ట్రానికి ఒక్కటే జాతీయ హోదా కలిగిన ప్రాజెక్ట్ ఉంటుంది. ఇప్పటికే పోలవరం ప్రాజెక్ట్ జాతీయ హోదాగా గుర్తించారు. తెలంగాణలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌ను రెండవ జాతీయ హోదా ఉన్న ప్రాజెక్ట్‌గా ఎట్లా గుర్తిస్తారో వాళ్లే చెప్పాలి.

గ్రామీణ నీటిసరఫరా పథకం విషయానికి వస్తే.. 2006వ సంవత్సరంలో శ్రీ కె. చంద్రశేఖరరావు గారు కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు రూ.360కోట్ల నిధులను వెయ్యి గ్రామాలకు మంచినీటిని

అందించడానికి పథకం మంజూరు చేయిస్తే, అప్పుడున్న ప్రభుత్వం కనీసం మార్జిన్ మనీ రూ.20కోట్లు చెల్లించకపోవడంతో వెయ్యి గ్రామాలకు త్రాగు నీరు వచ్చే సౌకర్యం లేకుండా ఈరోజు ఆ గ్రామాల వారు త్రాగు నీటికి కటకటలాడుతున్నారు.

కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ విషయానికి వస్తే.. కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్‌ను అప్పుడు కేంద్ర మంత్రిగా ఉన్న కె.సి.ఆర్ గారు మంజూరు చేయిస్తే, రాష్ట్ర ప్రభుత్వం కట్టవలసిన కొన్ని నిధులు కట్టకపోవడం వల్ల భూమిని సేకరించక పోవడం వల్ల ఆ ప్రాజెక్ట్ పెండింగ్ పడిపోయింది.

గల్ఫ్ బాధితుల విషయాని వస్తే.. ఈరోజు సమైక్య పాలనలో తెలంగాణ ప్రాంతంలో ఉద్యోగాలు లేకపోవడం వల్ల ఉపాధి లేక అనేకమంది రైతులు, యువకులు గల్ఫ్ దేశాలకు వలసపోతున్నారు. అక్కడ కూడా మధ్యవర్తుల మోసాలకు గుర్తై సర్లైన జీవనోపాధి లేకపోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కనీసం రూ.1000కోట్లను అయినా గల్ఫ్ బాధితుల కోసం కేటాయించమని ఎన్నోసార్లు ఈ ప్రభుత్వాన్ని కోరినా ఒక్క రూపాయి కూడా ఈ బడ్జెట్‌లో పెట్టలేదు. అధ్యక్షా, ప్రజలతో ఉన్న సంబంధం ఇదేనా? మానవ సంబధాలు ఇవేనా?

సిరిసిల్ల చేనేత కార్మికుల విషయానికి వస్తే.. రూ.312కోట్లు రుణ మాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా కేవలం రూ.29కోట్లు మాత్రమే మాఫీ చేసి మిగతావి మాఫీ చేయలేదు. ఒక నాడు అగ్గిపెట్టెలో ఇమడగలిగిన చీరెను నేసిన సిరిసిల్ల చేనేత కార్మికుల పరిస్థితి ఈ సమైక్య పాలనలో. ఈరోజు చాలా దారుణంగా తయారైయింది మగ్గం పట్టిన చేతులకు ఉగ్గం వచ్చింది. వాళ్లు బ్రతకలేక, జీవనోపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం దీనిని పట్టించుకోవడం లేదు. తరువాత, 12 శాతం ఉన్న మైనార్టీలకు బడ్జెట్‌లో అర శాతం నిధులు మాత్రమే కేటాయించారు. ఇది దారుణం. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు రెండు ప్రాంతాల్లో ఉన్నారు. రెండు ప్రాంతాల్లో ఉన్నప్పటికీ కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగినన్ని నిధులు కేటాయించకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర వేసుకున్నారు. రెండు ప్రాంతాల ప్రజలకు ఈ విధంగా అన్యాయం జరిగింది.

రాజీవ్ యువ కిరణాల విషయానికి వస్తే.. 1.20 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటున్నారు కాని 104 ఉద్యోగస్థులు, ఐకెపి ఉద్యోగస్థులు, కాంట్రాక్ట్ లెక్చరర్లు మొదలైన వారంతా ఉద్యోగ భద్రత కల్పించమని, రెగ్యులరైజ్ చేయమని స్ట్రైక్‌లు చేస్తున్నారు. ధర్నా చేస్తున్నారు. ఒక్కరిని కూడా పర్మినెంట్ చేయకుండా 1.20లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే. ప్రజలను మభ్య పెట్టడమే.

ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం ఇస్తామని కాంగ్రెస్ సమన్వయ కమిటీలో చెప్పడం జరిగింది. ఒక మనిషికి నాలుగు కిలోల బియ్యం నెలంతా ఎలా సరిపోతాయి? ఈ ప్రభుత్వంలో ఉన్నటువంటి పాలకులు కూడా అదే విధంగా తింటున్నారా అనేది ఆలోచించాలని కోరుతున్నాము.

ఇందిర జల ప్రభ విషయానికి వస్తే..10 ఎకరాలకు ఒక బోరు అంటున్నారు. ఒక బోరు 10 ఎకరాలు పండిస్తుందా? ఇంతకంటే ఫాల్స్ లేదు. మా దగ్గర శాతవాహన ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభమై ఇప్పటికి నాలుగు సంవత్సరాలైంది. రూ.25కోట్లు కేటాయిస్తామన్నారు. రూ.100కోట్లు అవసరముంటే రూ.25కోట్లు ఎలా సరిపోతాయి? ఇప్పటికీ రూ.5కోట్లు నిధులు కూడా విడుదల చేయలేదు. ఎస్ఆర్ఎస్పీ గోడౌన్ లోపల పాములు, తేళ్లు అటు, ఇటు పోతూ ఉంటే అక్కడ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు వాటిని చూచి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈరోజు, తెలంగాణలో ఎక్కడ చూచినా కళ తప్పిన పల్లెలే కనపడుతున్నాయి. నీళ్లు లేక, అభివృద్ధి లేక, నిధులు లేక బెంగటిల్లుతున్న గ్రామాలున్నాయి. ఒకప్రక్క పొట్టకూటి కోసం తట్ట మోయడానికి గల్ఫ్ దేశాలకు పోతున్నటువంటి వలస కూలీలు. మరొకప్రక్క పొట్ట నింపుకోవడం కోసం పొట్టలు చీల్చుకొని పుట్టినటువంటి పసి పిల్లలను గిరిజన ఆదివాసులు అమ్ముకుంటున్నారు. ఆదిలాబాద్‌లో ఆనారోగ్యంతో, నల్గొండలో ఫ్లోరైడ్‌తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం నిధులను సరైన విధంగా కేటాయించడం లేదు. అదే విధంగా, తెలంగాణ ప్రాంతంలో మూసి వేయబడుతన్న పరిశ్రమలు, రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగంతో విలవిలలాడుతున్న యువకులు, వలసపోతున్న కూలీలు, పై కప్పులు లేని పాఠశాలలు, పంతుళ్లు లేని పాఠశాలలు, డాక్టర్లు లేని ఆసుపత్రులున్నాయి. చేనేత మగ్గాలు మూసివేయబడుతున్నాయి. బీడీ కార్మికుల బ్రతుకలలో కోతలు పడుతున్నాయి. ఈరోజు సింగరేణిలో చితికిన బ్రతుకులున్నాయి. కంటికి నిద్ర లేక, ఒంటిలో చేవలేక, మెతుకు లేక, బ్రతక లేక, కాపాడే నాధుడు లేక జీవచ్ఛవంగా బ్రతుకీడుస్తున్న తెలంగాణ ఒకనాడు కోటి రతనాల వీణ. ఈరోజు వాళ్లు తినడానికి కూడు లేక బోరు,బోరున ఏడుస్తున్నారు. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ బాధితులు ఏ రకంగా అష్టవంకరలు పోయి అలమటిస్తున్నారో స్వయంగా మంత్రివర్యులు కె. జానారెడ్డి గారు చూస్తున్నారు. అందుకొరకే ఈ ఉద్యమం వచ్చింది.

4.20PM

ఎవరి రాజ్యాన్ని వారు పరిపాలించుకోవడం లోనే జీవన సౌందర్యం ఉన్నది. ఎవరి ప్రాంతాన్ని వారు పరిపాలించుకుంటేనే ఆ ప్రాంత అభివృద్ధి ఉంటుంది. అందుకొరకే రాజ్యాధికారం లేకుండా, రాజకీయాధికారం లేకుండా అభివృద్ధి కానీ, ఆత్మగౌరవం కానీ సాధ్యం కాదని నాలుగు కోట్ల తెలంగాణా ప్రజలు స్వయం పాలన కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేస్తున్నారు అధ్యక్షా. సమైక్య రాష్ట్రంలో తెలంగాణా ప్రజలకు ఏ మాత్రం న్యాయం జరగదు. ప్రాజెక్టులు కట్టబడవు. విద్యాభివృద్ధి జరగదు. వలస

కూలీలు ఆగవు. అందుకొరకే ప్రత్యేక రాష్ట్రం కొరకు మేము ఉద్యమిస్తున్నాము. మరి ప్రభుత్వం కూడా ఇస్తాము, తెస్తాము అంటున్నది కానీ, ఎప్పుడు ఇస్తదో, ఎప్పుడు తెస్తదో, మరి ప్రభుత్వం చచ్చిన తరువాత ఇస్తుందా అని అడుగుతున్నారు. ప్రభుత్వం మా దగ్గరనే ఉన్నది. మేము ఎవరినో నిందించవలసిన అవసరం లేదు. మీరు ఇచ్చిన సమయంలోపలే ముగించి నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృ తజ్ఞతలు తెలియచేస్తున్నాము. జై తెలంగాణా.

శ్రీ కె. జానారెడ్డి : ప్రభుత్వం చచ్చిన తరువాత ఇస్తుందా అంటే చచ్చినతరువాత ఎలా ఇస్తుంది సార్? ఒకవేళ మీరు అనదల్చుకుంటే ఒకవేళ ఈ ప్రభుత్వం చచ్చినతరువాత తెలంగాణా వస్తుందా! అని అనుకోండి.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి ( స్థానికసంస్థలు ) : 2012-13 సంవత్సరానికి సమతుల్యమైనటువంటి ఆర్థిక ప్రణాళికలు ప్రవేశపెట్టినటువంటి ఆర్థిక శాఖామాత్యులు శ్రీ అనం రామనారాయణ రెడ్డిగారికి మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలానే, పారిశ్రామిక పెట్టుబడులకు భాగస్వామ్య సదస్సు నిర్వహించినందుకు మీ ద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దీనిద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి, మనకు చాలా పెట్టుబడులు వచ్చాయని ఊరుకోకుండా హై లెవల్ సెల్ ఒకటి ఏర్పాటు చేయవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే ఈ హై లెవల్ సెల్ లేనందువల్ల ప్రభుత్వం కేటాయించిన భూములలో ఏ విధమైనటువంటి పరిశ్రమలు పెట్టకుండా వారి లీజు కొనసాగిస్తున్నారు. ఉదాహరణకు, గుంటూరు జిల్లాలో 12 సంవత్సరాల క్రితం అంబుజా సిమెంట్సు వారు 2000 ఎకరాలు మైనింగ్‌కు లీజుకు తీసుకున్నారు. అలాగే సంఘీ సిమెంట్సు వారు 4000 ఎకరాలు లీజుకు తీసుకున్నారు. కానీ, ఇంతవరకు పరిశ్రమ పెట్టడం కాదుగదా, ప్రాథమిక పెట్టుబడి కూడా పెట్టని దాఖలాలు ఉన్నాయి. అందుకై పారిశ్రామిక పెట్టుబడుల కొరకు మనము నిర్వహించిన భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలంటే హై లెవల్ సెల్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే, రెవెన్యూ సదస్సులు పెట్టించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. చాలావరకు రెవెన్యూ సదస్సులకు నేను హాజరవడం జరిగింది. అందులో కొన్ని లోపాలున్నాయి. కేవలం ఊరికి వెళ్లి ఫిర్యాదులు తీసుకోవడం చేస్తున్నారు గానీ, ఆ గ్రామంలో ఎన్ని ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయి, ఎసైన్డ్ భూములు ఎన్ని? ఇచ్చిన వారి చేతిలో ఉన్నాయి? ఎన్ని దురాక్రమణలకు గురయ్యాయనే వివరాలు సేకరించడంలో ఈ సదస్సులు విఫలమయ్యాయని తెలియచేస్తున్నాను. కొత్తగా విఆర్‌వో పోస్టులకోసం పరీక్షలు పెట్టారు, క్వాలిఫై అవగానే ఉద్యోగం ఇస్తామని అన్నారు. అయితే, ప్రస్తుతం ఉన్నటువంటి విఆర్‌వోలకే అగ్రామంలో రికార్డులు సరిగ్గా లేవని,

అర్థం కావడం లేదనీ అంటున్నారు కాబట్టి, కొత్తగా వచ్చే వీఆర్‌వోలకు ఒక సంవత్సరం ట్రైనింగ్ ఇచ్చి పోస్ట్ చేసినట్లయితే, గ్రామాలలో వారు చేయవలసిన విధులు సక్రమంగా నిర్వర్తించడానికి అవకాశముంటుంది. ఎందుకంటే ఇప్పుడున్నటువంటి అధికారులలో ప్రత్యేకించి నేనేదో ఒక విభాగాన్ని విమర్శిస్తున్నానని కాదుగాని, రెవెన్యూలో ఉన్నటువంటి విచ్చలవిడి అవినీతి అనేది చెప్పనలవికాదు. మా గురజాల నియోజక వర్గం దాచేపల్లి మండలంలో ఒక ఆర్.ఐ. కోటి యాభై లక్షల విలువ చేసే ఇల్లు కడుతున్నాడంటే దానిని బట్టి ఎంత అవినీతి జరుగుతుందో మనం తెలుసుకోవచ్చు. దీనిని అరికట్టాలంటే కొంతవరకు అధికారులను మనం దారిలోకి తీసుకురావాలి. డెలివరీ సిస్టమ్‌ను కూడా మనం సక్రమమైన మార్గంలో తీసుకురావాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే, 2008వ సంవత్సరంలో గురజాల పట్టణంలో అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డిగారు బి.ఓ.టి. కింద ఒక షాపింగ్ కాంప్లెక్స్‌కు శంఖుస్థాపన చేశారు. అది ఇంతవరకు మొదలు పెట్టలేదు. ఇందులో అధికారుల అలసత్వం కొట్టొచ్చినట్టుగా కనబడుతోంది.

అలాగే, విద్యా హక్కు చట్టం గురించి మనం చాలా పెద్దగా చెప్పుకున్నాము. కానీ, విద్యా హక్కు చట్టం వచ్చిన తరువాత కూడా మండలాలలో కాని, జిల్లాలలో కాని, రాష్ట్ర వ్యాప్తంగా అనుమతిలేని హైస్కూళ్లు పుంఖానుపుంఖాలుగా ఉన్నాయి. అనుమతి లేని స్కూళ్లను మనము ఎందుకు అదుపు చేయలేకపోతున్నాము. ఈ విషయంలో రెండురోజుల క్రితం విద్యాశాఖా మంత్రిగారు ఇటువంటి స్కూళ్లపై లక్ష రూపాయల వరకు జరిమానా వేసే అధికారం మాకుంది, ప్రయత్నం చేస్తున్నామన్నారు. కానీ, గుంటూరు జిల్లాలో ఎన్ని అనుమతిలేని ప్రైవేటు హైస్కూళ్లకు ఈ లక్ష రూపాయాల జరిమానా విధించారో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

అలాగే దేశం మొత్తంలో 750 ఆదర్శ పాఠశాలలు ఉంటే, దానిలో 350 ఆదర్శ పాఠశాలలు మన రాష్ట్రానికి రావడం ఎంతో ముదావహం. దానికి మీ ద్వారా ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ ఆదర్శ పాఠశాలల మాదిరిగా, మనం రాష్ట్రంలో హైయర్ ఎడ్యుకేషన్ విషయంలో మోడల్ కాలేజెస్ వస్తే బావుంటుందని నా సూచన.

అలాగే, టీచర్స్ విషయంలో మోహన్ రెడ్డిగారు చాలా సూచనలు చేశారు. చాలా ముదావహం. వారు చాలా విదేశాలు తిరిగానని చెప్పారు. విదేశాలలో మాదిరిగా మన రాష్ట్రంలో కూడా హ్యాబిటేషన్ స్కూల్స్ రావాల్సిన అవసరంవుంది. ఎందుకంటే ఇటువంటి ప్రక్రియలో రెండు కిలో మీటర్లు కానీ, పది కిలో మీటర్లు కానీ, ఆ నిర్ధారిత పరిధిలో ఉన్నవారు మాత్రమే ఆయా ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చేరగలుగుతారు. ఇప్పటికే టీచర్స్ స్కూల్స్‌లో సరియైనటువంటి బోధన చేయట్లేదు అనే విమర్శ సర్వత్రా వినిపిస్తోంది. మోహన్ రెడ్డిగారు టీచర్లకు కారు లోన్స్ ఇస్తే బావుంటుందని సూచించారు. కానీ,

హెచ్.ఆర్.ఏ. పొందుతూ ఎక్కడో ఉన్న ఉపాధ్యాయులకు ఈ కారు లోన్స్ సూచన ఏమిటో నాకు బోధపడలేదు, తరువాత వారిని వ్యక్తిగతంగా కలిసి అడుగుతాను.

అలాగే, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేవారిలో అనర్హులు కోకొల్లలుగా ఉన్నారు. తెల్ల కార్డులు కానివ్వండి లేదా ఫీజు రియెంబర్స్‌మెంటు కానివ్వండి, ఈ అనర్హులను ఎంత త్వరగా గుర్తించి తొలగిస్తే అంత లాభం చేకూరి అర్హులు త్వరగా లబ్ధిపొందే అవకాశం ఉంటుంది.

అలాగే, కొత్త జిల్లాల ప్రక్రియ మన రాష్ట్రంలో చాలా ఏళ్లుగా స్థంభించిపోయింది. ఇతర రాష్ట్రాలలో అవసరాన్నిబట్టి, పరిపాలనా సౌలభ్యాన్ని బట్టి, పనులు వేగవంతం చేయడానికి కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తున్నారు. గుంటూరు జిల్లాలో పల్నాడు కేంద్రంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయవలసినదిగా ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా, మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం గురించి కొంతమంది సభ్యులు మాట్లాడారు. నేను ఇందిర జలప్రభ కింద జిల్లాలలో ప్రారంభించిన పనులు చూశాను. అదిచూసి ఎస్.సి., ఎస్.టీ. వర్గాలవారు మాకు కూడా ఇది ప్రవేశపెట్టండి అని అంటున్నారు. గురజాల నియోజక వర్గంలోని దైనా, తేనుకుంట్ల మరియు వేమారాం మొదలైన గ్రామాలలో ఈ విధంగా అడగడం జరిగింది. ఇలాంటి పథకాన్ని విమర్శించేవారు ఈ పథకాన్ని చూసి ఎలా నడుస్తుందో చూసి విమర్శ చేస్తే బాగుంటుందని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

గుంటూరు జిల్లాలో 2008వ సంవత్సరంలో ఇప్పటి ఆర్థిక శాఖామాత్యులు, అప్పటి టూరిజం శాఖామాత్యులు నాగార్జునసాగర్ దగ్గర మెగా టూరిజం ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. కానీ, అది మొదటిదశలోనే ఉండిపోయింది. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా,మాచెర్లలో పి.జి. సెంటర్‌ని, పిడుగురాళ్లలో వంద పడకల ఏర్పాటుని, కొండవీడుని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, వ్యవసాయం గురించి చాలామంది సభ్యులు మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయంలో ఏ విధమైన ప్రక్రియ చేస్తే, రసాయనిక ఎరువులపై రైతులు ఆధారపడకుండా ఉంటారో దానిపై చర్యలు తీసుకోవాలి. రసాయనిక ఎరువుల ధరలు ఎప్పటికప్పుడు పెరుగుతూ పోతున్నాయి. ఆ నేపధ్యంలో సేంద్రియ ఎరువులను ప్రచారంలోకి తీసుకురావాలి. అందుకు సంబంధించి ఒక రీసెర్చ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ. 4.30

ఇరిగేషన్‌కు సంబంధించి ఆదునీకరణ గురించి రెండు వాక్యాలు మాత్రమే చెబుతాను. ప్రధాన కాలువలు ఆధునికీకరణ చేయకపోయనా ఫర్వాలేదు కానీ, కనీసం మేజర్ కాలువలను ఆదునీకరణ చేయకపోతే వచ్చే వ్యవసాయ ఖరీఫ్ సీజన్‌లో నాగార్జునసాగర్ కుడి వైపు భాగంలో కాలువల ద్వారా

నీరు వ్యవసాయదారులకు అందడం అనేది చాలా కష్టతరమని, దానిని వేగవంతం చేయవలసినదిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. అలాగే ప్రణాళికల గురించి చాలా మంది చాలా ఉద్దేశ్యాలు వెళ్లబుచ్చారు. కొంతమంది విమర్శించారు. కొంతమంది దానిని అభినందించారు. కానీ మనం తెలుసుకోవలసినటువంటి అసలు విషయం ఏమిటంటే, మనం ప్రణాళికలో యిచ్చినటువంటి కేటాయింపులను ఏ విధంగా కేటాయించారు, ప్రాధాన్యతా క్రమంలో యిచ్చారా, లేకపోతే ప్రాధాన్యతలను విడదీసి ప్రాధాన్యత కావలసినటువంటి వారికి ఇవ్వకుండా అప్రాధాన్యమయినటువంటి వాటికి యిచ్చారా అని బేరీజు వేసుకోవలసిన అవసరం ఉంది. దానిని కూలంకషంగా చర్చించాలి కానీ ఏకధాటిగా ప్రవేశ పెట్టినటువంటి ప్రణాళిక హేతుబద్ధంగా లేదనో లేక పేదలను కొట్టే విధంగా ఉందనో లేక తెలంగాణ వారిని దోచుకుని ఆంధ్ర ప్రాంతానికి యిచ్చారనో, యివన్నీ విమర్శలు చేయవచ్చు. మేము కూడా మిమర్శ చేయవచ్చు. పోలవరం ప్రాజెక్టును గత నాలుగు సంవత్సరాలుగా అడ్డుకుంటున్నారు అని నేను కూడా అనవచ్చు. కాని దానికి కారణాలు ఉంటే ఉండి ఉండ వచ్చు. ఆ కారణాలను విశ్లేషించవలసినటువంటి అవసరం ఉంది. కానీ ఏదో గుడ్డ కాల్చి నెత్తి మీద వేయాలి కదా అనే ఉద్దేశ్యంతో చేయకూడదు. అవును. మీరు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోరుకోవచ్చు. కానీ ప్రణాళికా బద్ధంగా ఉన్న విషయాలను ఏ విధంగా హేతుబద్ధంగా ముందుకు తీసుకు వెళ్ల వలసిన అవసరం ఉందో తెలుసుకుని మనం ముందుకు వె ళితే బాగుంటందనే ఉద్దేశ్యంతో మీ ద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తూ నాకు సభలో మాట్లాడడానికి ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ ( మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు ) : అధ్యక్షా, బడ్జెటుపైన సమగ్రంగా మాట్లాడడానికి సమయం లేదు కాబట్టి కేవలం రెండు నిమిషాలలో బడ్జెటులో హైదరాబాదు పరిస్థితి ఏమిటో మీ దృష్టి కి తీసుకువస్తాను. ఎందుకంటే మనమంతా హైదరాబాదులోనే ఉన్నాము. హైదరాబాదు నగరాన్ని వరల్డ్ క్లాస్ సిటీగా మారుస్తామని ఈ రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చెప్పడం జరిగింది. థర్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో వరల్డ్ క్లాస్ సిటీగా ఎలా చేయగలం ? హైదరాబాదు నగర ప్రజలకు మంచినీరు కావాలి. మీరు ఈ బడ్జెటు ప్రసంగంలో కృష్ణా, గోదావరి నీటిని హైదరాబాదుకు తీసుకురావడానికి నిబద్ధత ఉందని చెప్పారు. ఎలా నిబద్ధత ఉందనేది బడ్జెటులో డౌట్ వచ్చి నేను చూడడం జరిగింది. కృష్ణా మూడవ దశకు మొత్తం రూ. 1670 కోట్లు కావాలి. కేవలం రూ. 28 కోట్లు కేటాయించారు. బహుశా నిబద్ధత అంటే యిదేనా నాకు తెలియదు. మొత్తం రూ. 1670 కోట్లు ఉండవలసిన ప్రాజెక్టుకు కేవలం రూ. 28 కోట్లతో గోదావరి నదీ జలాలను హైదరాబాదుకు తీసుకురావడం ఎన్ని సంవత్సరాలకు పూర్తవుతుంది ? ఇది రూ. 3300 కోట్ల ప్రాజెక్టు. రూ. 398 కోట్లు అంటే సుమారు రూ. 400 కోట్లు ఈ బడ్జెటులో కేటాయించారు. ఇప్పటికే రూ. 1000 కోట్లు ఖర్చు చేశారని అంటున్నారు. అవి అక్కడ ఎలా ఖర్చు చేశారో అర్థం కావడం లేదు. కానీ వాటిని ఖర్చు పెట్టారని అనుకున్నా కూడా కాస్ట్ ఎస్కలేషన్ మొదలైనవి తీసుకుంటే 15 సంవత్సరాలు సమయం తీసుకుంటుంది. క్రిష్ణా నది మొదటి రెండు దశలు కనుక వచ్చి ఉండకపోతే ఈ రోజు మనం హైదరాబాదులో బ్రతికి బట్ట కట్టకపోయి

ఉండవచ్చు. మనకున్న రెండు రిజర్వాయర్లలో ఉన్న నీరు కనీసం 40-50 శాతం రిక్వైర్‌మెంట్ కూడా సరిపోదు. మరి క్రిష్ణా, గోదావరి నదీ జలాలు కలిపితే రూ. 5 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ రూ. 5 వేల కోట్ల రూపాయలు మద్యం సిండికేట్లను పిండినా వస్తాయి. కనీసం వాళ్ల నన్నా పిండి హైదరాబాదు ప్రజలకు నీరుని త్రాగిస్తే మంచిగా ఉండేది.

ఎమ్.ఎమ్.టి.ఎస్. కోసం గత రైల్వే బడ్జెటులో రూ. 641 కోట్లు కేటాయించినట్లు కేంద్ర రైల్వే శాఖా మంత్రి మమతా బెనర్జీగారు చెప్పారు. దీనిలో మన రాష్ట్ర వాటా 2/3 అంటే మన రాష్ట్రం రూ. 400 కోట్ల పై చిలుకు బడ్జెటును కేటాయించాలి. దానికి గాను కేవలం రూ. 25 కోట్లు మాత్రమే ఈ బడ్జెటులో మన రాష్ట్ర ప్రభుత్వం ఎమ్.ఎమ్.టి.ఎస్. కోసం కేటాయించారు. ఎమ్.ఎమ్.టి.ఎస్.లో ప్రయాణం చేయడం ఎంత చౌక అంటే కనిష్ట ధర కేవలం రెండు రూపాయలు. అదే మెట్రో బస్‌లో అయితే కనిష్ట ధర ఎనిమిది రూపాయలు, ఎమ్.ఎమ్.టి.ఎస్.లో అయితే గరిష్ట ధర ఎనిమిది రూపాయలు. అంత చౌకగా పేదవాడికి ఎమ్.ఎమ్.టి.ఎస్.లో ప్రయాణం అంటే రూ. 400 కోట్లు ఖర్చు పెడితే శంషాబాద్ వరకూ మనం రైలు నడుపవచ్చు. మరి ఈ పని ఎందుకు చేయరు ? ఎందుకు దీనికోసం నిధులు కేటాయించరో అర్థం కావడం లేదు.

అలాగే హైదరాబాదు నగరం చాలా విస్తరించింది. చుట్టుప్రక్కలనున్న మునిసిపాలిటీలన్నీ కూడా హైదరాబాదు మహానగరంలో కలిపారు. శివారులో ఉన్న మునిసిపాలిటీల వాటర్, డ్రైనేజిల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడానికి రూ. 3,753 కోట్లు ఖర్చవుతుందని జి.హెచ్.ఎమ్.సి. అంచనా వేస్తే కేవలం రూ. 100 కోట్లు మాత్రమే యిచ్చారు. రూ. 100 కోట్లతో రూ. 3,753 కోట్ల ప్రాజెక్టు ఎలా చేపడతారు ? హైదరాబాదు శివారు ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రాంతాల ప్రజలకు వాటర్, డ్రైనేజి సదుపాయాలను ఎలా కల్పిస్తారో మాకైతే అర్థం కావడం లేదు. హైదరాబాదు నీళ్ల పరిస్థితే ఇలా ఉంటే, మహబూబ్ నగర్ జిల్లాకు రూ. 800 కోట్లు కేటాయిస్తే ప్రతి పల్లెకూ నీరు యివ్వవచ్చు. మహబూబ్ నగర్ జిల్లా నీళ్ల కష్టాలు ఎవరు తీరుస్తారు ? హైదరాబాదుకు రాష్ట్ర ప్రభుత్వం యివ్వవలసిన రూ. 600 కోట్లు బకాయిలు చాలా తక్కువ మాత్రమే యివ్వడానికి ఈ బడ్జెటులో చెప్పారు. హైదరాబాదు నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులను యివ్వకుండా మరి హైదరాబాదు నగరాన్ని వరల్డ్ క్లాస్ సిటీగా ఎలా డెవలప్ చేస్తారు ? పాత నగరం అభివృద్ధికి కులీ కుతుబ్ షా డవలెప్‌మెంట్ అథారిటీ అని పేరు పెట్టారు. రూ. 4 కోట్లు యిచ్చారు. ఈ రూ. 4 కోట్లతో కులీ కుతుబ్ షా పేరు ఎందుకు సర్, మరొకరి పేరు పెట్టవచ్చు కదా. పెద్ద వాళ్ల పేర్లు పెట్టి, దానికి రూ. 4 కోట్లు యిచ్చి, పాత నగరం మొత్తాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పడం అది ఏ రకంగా న్యాయమవుతుందో నాకైతే అర్థం కావడం లేదు.

చివరగా, హైదరాబాదుకు ఒక చరిత్ర ఉంది. హుస్సేన్ సాగర్ థర్మల్ పవర్ ప్లాంటు ఉండేది. కొన్ని దేశాలకు విద్యుత్ లేనప్పుడు హైదరాబాదు నగరానికి స్వంత విద్యుత్ ప్లాంటు ఉండేది. ఇంత పెరిగిన

తర్వాత ఈ రోజు హైదరాబాదు నగరానికి ఒక స్వంత విద్యుత్ ప్లాంటు లేదు. హైదరాబాదు మహా నగర విద్యుత్ అవసరాలు తీర్చడానికి ఒక డెడికేటెడ్ పవర్ ప్లాంటు పెడితే తప్ప హైదరాబాదు నగరం యొక్క పవర్ రిక్వైర్‌మెంట్స్ మీరు తీర్చలేరు. అలాగే ముంబాయి నగరానికి రూ. 1200 కోట్లతో వర్షం నీటిని తొలగించే వ్యవస్థను తీసుకుని రావడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్ నుంచి 33 మంది పార్లమెంటు సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరంతా కలిసి దయచేసి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఒక రైన్ వాటర్ డ్రైన్ చేసేటటువంటి సిస్టంను అంటే వర్షం నీటిని తొలగించే వ్యవస్థను మన హైదరాబాదు నగరానికి తీసుకురాలేరా ? ఇంత మేరకు కూడా రాష్ట్ర రాజధాని మీద ప్రేమ ఉండకపోతే 8.47 కోట్ల మంది తెలుగు ప్రజలున్న మన రాష్ట్రంలో కోటి మందికి పైగా నివాసమైనటువంటి హైదరాబాదు నగరాన్ని అభివృద్ధి చేయకుండా ఆంధ్రప్రదేశ్‌ను ఎలా అభివృద్ధి చేస్తారో ? అందుకే, హైదరాబాదు నగరానికి జరుగుతున్నటువంటి ఈ నిర్లక్ష్యాన్ని, అన్యాయాన్ని బడ్జెటులో సవరించవలసిందిగా రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రిగారిని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకట రావు ( నామినేటెడ్ ) : అధ్యక్షా, గౌరవ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డిగారు 2012-13 వార్షిక బడ్జెటును రూ. 1,45,854 కోట్లుగా ప్రతిపాదించడం చాలా సంతోషించదగ్గ విషయం. అభివృద్ధిని, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తయారైన బడ్జెటుగా దీనిని నేను భావిస్తున్నాను. అంతేగాక దీనిని ప్రగతిశీలకమైనటువంటి బడ్జెటుగా చెప్పుకోవచ్చు. ఇది పేదల బడ్జెటు. ఈ బడ్జెటును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. మన రాష్ట్రం వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. 58% మంది ప్రజలు వ్యవసాయ రంగం మీదనే ఆధారపడి జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. ఈ రంగానికి అత్యధిక ప్రాధాన్యతను యివ్వవలసినటువంటి అవసరాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గత బడ్జెటు కన్నా రూ. 772 కోట్లు అధికంగా ఈ బడ్జెటులో రూ. 2,572 కోట్లను కేటాయించడం చాలా సంతోషంగా ఉంది.

సాగునీటి రంగానికి వస్తే అత్యధిక ప్రాధాన్యాన్ని అవసరాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 50 భారీ, మధ్య తరహా నీటి ప్రాజెక్టుల ప్రాధాన్యతను గుర్తించి గత సంవత్సరం మాదిరిగానే అత్యధిక కేటాయింపులు కేటాయించినందుకు అభినందిస్తున్నాను. అంతే కాకుండా పౌర సరఫరాల శాఖకు నిధులు పెంచవలసినటువంటి అవసరాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం కంటే రూ. 508 కోట్లు అధికంగా ఈ బడ్జెటులో రూ. 3,175 కోట్లు కేటాయించడం సంతోషంగా ఉంది. పాఠశాల విద్యకు, సాంకేతిక విద్యకు, ఉన్నత విద్యకు మరియు ఇతర అన్ని శాఖలకు కూడా సక్రమంగా ఏవైతే నిధులు కేటాయించవలసిన అవసరముందో వాటిని కేటాయించినందుకు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల ఏభైవేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు పర్మినెంట్ పెరెన్నియల్ ఉద్యోగాలలో పనిచేస్తున్నారు. వీరందరికీ జి.వొ.ఎమ్.ఎస్.నెం. 3 ను తప్పకుండా అమలు చేయాలి. కానీ అది అమలు చేయడం లేదు. ఆ జి.వొ.ను వెంటనే అమలు చేయాలని, ఆ కాంట్రాక్టు ఉద్యోగులందరినీ

పర్మినెంటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని తమ ద్వారా కో      రుతున్నాను.

సా.4.40

అధ్యక్షా, రవాణా వ్యవస్థను తీసుకుంటే, రోడ్లు మరియు భవనాల శాఖకు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం కింద మూడు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టామని అటు గవర్నర్‌గారి ప్రసంగంలోనూ, ఇటు బడ్జెట్‌లోనూ పేర్కొనడం జరిగింది. ఇది 207 కిలోమీటర్ల పొడగు కలిగిన హైదరాబాద్, కరీంనగర్, రామగుండం రహదారి ప్రాజెక్టు. దీని వ్యయం రు.1350 కోట్ల రూపాయలు. ఇది స్టేట్ హైవే నెంబర్ వన్. రెండు లైన్ల రోడ్డుగా ఉన్న దీనిని నాలుగు లైన్ల రోడ్డుగా ఏర్పాటు చేయడానికి హెచ్‌కెఆర్ రోడ్‌వేస్‌తో ఒప్పందం కుదుర్చుకొని నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ నిర్మాణం పూర్తయిన తరువాత 30 సంవత్సరాల వరకు టోల్ ఫీ వసూలు చేసుకునే హక్కు కాంట్రాక్టరుకు ఉంటుంది. కానీ ఈ రోడ్డు నిర్మాణం సక్రమంగా జరగడంలేదు. నాసిరకంగా జరుగుతోంది. 150 ప్రాంతాలలో ప్రమాదకర మలుపులు, 92 ప్రదేశాలలో అత్యంత ప్రమాదకర మలుపులు ఉన్నాయని, ఇది యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా అని ఈ అగ్రిమెంట్‌లోనే పేర్కొన్నారు. కానీ ఆ మలుపులను సరిదిద్దడం గానీ, తిన్నగా వేయడంగానీ చేయనందువల్ల భవిష్యత్తులో ఆ ప్రాంతంలో ప్రమాదాలు విపరీతంగా జరిగే అవకాశాలున్నాయి. దీనిని నివారించడానికి ఒక థర్డ్ పార్టీ టెక్నికల్ కమిటీని వేసి దర్యాప్తు జరిపి, తగిన చర్య తీసుకోవాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

దక్షిణ భారతదేశంలోనే ఏకైక బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థ సింగరేణి కాలరీస్. ఈ సింగరేణి కాలరీస్ తెలంగాణాలోని కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో ఉంది. దీనిలో అరవై ఏడువేల మంది శాశ్వత కార్మికులు, ఇరవై వేల మంది ఒప్పంద కార్మికులు పనిచేస్తున్నారు. గత సంవత్సరం 51.33 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా, ఈ సంవత్సరం 52.4 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయబోతున్నాము. ఇందులో 65 శాతం బొగ్గును తెలంగాణాలోని పరిశ్రమలు నడపడానికి వినియోగిస్తున్నారు. ఈ సంస్థ తరపున గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వానికి రు.900 కోట్లు, కేంద్ర ప్రభుత్వానికి రు.1100 కోట్ల పన్నులు కట్టాము. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వానికి రు.1000 కోట్లు, కేంద్ర ప్రభుత్వానికి రు.1200 కోట్ల పన్నును కట్టబోతున్నాము. అయితే ఇంత పెద్ద సంస్థ గురించి, తెలంగాణాలోనే అతి ముఖ్యమైన ఈ పరిశ్రమ గురించి అటు గవర్నర్‌గారి ప్రసంగంలో గానీ, ఇటు బడ్జెట్‌లో గానీ ఒక్క ముక్క కూడా పేర్కొనలేదంటే ఇది చాలా విచారించదగిన విషయం. భవిష్యత్తులో

అయినా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకొని దీనిని పొందుపరచవలసిందిగా కోరుతున్నాము.

జాతీయ తలసరి ఆదాయం రు.54,835లు ఉంటే, రాష్ట్ర తలసరి ఆదాయం రు.60484లుగా ఉండడం మనందరమూ హర్షించదగిన విషయం. గౌరవనీయులైన ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిగారి నాయకత్వంలో గత సంవత్సర కాలంలో అనేక వినూత్నమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో ముఖ్యంగా రూపాయికి కిలో బియ్యం, రైతులకు వడ్డీలేని పంట రుణాలు, బలహీన వర్గాల కోసం ఇందిర జల ప్రభ, ఇందిరా క్రాంతి పథకం కింద మహిళా స్వయం సంఘాలకు వడ్డీలేని రుణాలు, రాజీవ్ యువకిరణాల ద్వారా రాబోయే మూడు సంవత్సరాలలో పదిహేను లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించడంలాంటి ప్రజోపయోగకరమైన కార్యక్రమాలు ఉన్నాయి. అంతేగాకుండా సంక్షేమ పథకాల అమలు సక్రమంగా జరుగుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి ముఖ్యమంత్రిగారు గత సంవత్సరంలో రెండుసార్లు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి యాభై లక్షల మంది అర్హులైన వారికి గృహాలు, రేషన్ కార్డులు, పెన్షన్‌లు ఇవ్వడం సంతోషించదగిన విషయం. ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజల కోసం ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్న ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. అలాగే అందరూ కూడా అభినందించాలని కోరుతూ ఈ బడ్జెట్‌ను పూర్తిగా సమర్థిస్తున్నాని మరొకసారి తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ అయిలాపురం వెంకయ్య ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ఇది సంక్షేమ బడ్జెట్ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారికి, శాసనమండలి సభ్యులకు శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వాన్ని సంక్షేమ దిశలో నడిపించేందుకు నిరంతరం శ్రమిస్తున్న మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి గారికి ప్రత్యేక శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కొనసాగింపుగా ఈ సంవత్సరం కూడా బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. వ్యవసాయం, సాగునీరు, బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, విద్యా వైద్య రంగాల ప్రగతికి బడ్జెట్‌లో నిధులు అధికంగా కేటాయించినందుకు ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డిగారిని, ఆర్థిక మంత్రి శ్రీ రామనారాయణ రెడ్డిగారిని అభినందిస్తున్నాను. అలాగే మొత్తం బడ్జెట్ కేటాయింపులో అత్యధికంగా 39 శాతం సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించడం ముదావహం. ఈ కేటాయింపులు రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రకటిస్తున్నాయి.

రాష్ట్రంలో సాగునీటి రంగం అభివృద్ధికి 31 శాతం కేటాయించి రైతన్నలకు అండగా ఉండే ప్రభుత్వంగా మరోసారి రుజువు చేసుకుంది. ఈ కేటాయింపుల వల్ల రాష్ట్రంలో వివిధ దశల్లో ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులు మరింత పురోగతిని సాధిస్తాయని నేను నమ్ముతున్నాను. అలాగే రైతులు కూడా

నీటి పారుదల కేటాయింపులతో వ్యవసాయ రంగంపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సాగునీటితోపాటు వ్యవసాయ రంగానికి 16 శాతం నిధులు కేటాయించటం కూడా ఈ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రుజువు చేస్తోంది. రానున్న కాలంలో రాష్ట్రంలో రైతు సగర్వంగా జీవించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సువర్ణబాట వేస్తోందని ఈ కేటాయింపులే తెలియజేస్తున్నాయి.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు మరియు వెనుకడిన తరగతుల వారి సంక్షేమానికి బడ్జెట్‌లో 18 శాతం నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి బడుగు, బలహీన వర్గాల వారి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సంక్షేమ పథకాలకు కేటాయించిన 39 శాతం నిధులతోబాటు ఈ 18 శాతం నిధులు పేద ప్రజల ప్రగతికి దోహదపడతాయని మా విశ్వాసం. అలాగే గృహనిర్మాణానికి 6 శాతం, సాధారణ విద్యకు 30 శాతం నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వంగా మరోసారి నిరూపించుకొంది.

రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగానికి రు.2364 కోట్లు, రాజీవ్ యువ కిరణాల పథకానికి రు.777 కోట్లు, కిలో రూపాయి బియ్యం పథకానికి రు.3000 కోట్లు కేటాయించడంపట్ల యువత, నిరుపేదలు ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటారు. సాంఘిక సంక్షేమానికి రు.2677 కోట్లు, గిరిజన సంక్షేమానికి రు.1540 కోట్లు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రు.3014 కోట్లు, మైనారిటీల సంక్షేమానికి రు.489 కోట్లు కేటాయించినందుకు ఆయా వర్గాల ప్రజల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి గారికి, ఆర్థిక మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి, అన్ని రంగాల ప్రగతికి ఈ బడ్జెట్‌లో తగిన ప్రాతినిధ్యం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఆర్థిక మంత్రిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ కృ తజ్ఞతలు తెలియజేస్తున్నాను. చివరిగా పోలవరం ప్రాజెక్టుకు రు.850 కోట్లు, కృష్ణా డెల్టా ఆధునీకరణకు రు.302 కోట్లు కేటాయించినందుకు కృష్ణాజిల్లా ప్రజానీకం తరపున మరోసారి ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్.వి.చంద్రమోహన్ రెడ్డి ( స్థానిక సంస్థలు ) : సార్, మొట్టమొదట మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొత్తగా ఎన్నికైనప్పటికీ మొదటి బడ్జెట్ సమావేశంలో మాకు అవకాశం కల్పించినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు. బడ్జెట్ మీద పెద్దలందరూ కూడా సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. రెండు విషయాలు ఆర్థికమంత్రిగారి దృష్టికి మీ ద్వారా తీసుకురావాలని అనుకుంటున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారు కర్నూలుకు వచ్చినపుడు కర్నూలులో హంద్రీ నీవా మీద రివ్యూ మీటింగ్ పెట్టారు. హంద్రీ నీవా ప్రాజెక్టు కర్నూలు జిల్లాలో మొదలై చిత్తూరు

జిల్లా వరకు వస్తుంది. అది పత్తికొండ నియోజకవర్గంలో డెబ్బై కిలోమీటర్లు కాలువ తీసి నీటిని తీసుకుపోవడం జరుగుతుంది.

సా. 4.50

ప్రత్తికొండ కాన్‌స్టిట్యుయెన్సీలో రెండు రిజర్వాయర్లు ఉన్నాయి. అందులో దాదాపుగా 11,000 ఎకరాలకు ఆయకట్టుకు సంబంధించి అటు రిజర్వాయర్లకు ఇటు కాల్వలకు అయితేనేమి ఆ ప్రాంతంలో సబ్‌మెర్జ్ కావడం జరిగింది. అలాగే ప్రత్తికొండ కాన్‌స్టిట్యుయెన్సీకి సుమారు 9,000 ఎకరాలకు మాత్రమే ఇరిగేషన్‌లోకి వచ్చింది. ప్రత్తికొండ ప్రాంతం పూర్తిగా ఫ్లోరైడ్ కంటెంట్ ప్రాంతం. త్రాగునీటి కోసం చెరువుల ద్వారా, లిఫ్ట్ ద్వారా నింపి అక్కడి ప్రజలకు త్రాగు నీటి అవసరాలకు మరియు సాగునీటి అవసరాలను తీర్చాలని ముఖ్యమంత్రిగారిని రెవ్యూ మీటింగ్‌లో కోరడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రిగారు కూడా సానుకూలంగా స్పందించి దానిమీద ఒక నివేదికను తయారు చేసి, సమర్పించమని చెప్పారు. దీనికి సంబంధించి అవసరమైన నిధులను ఈ బడ్జెట్‌లో పొందుపరచాలని మీ ద్వారా ఆర్థిక మంత్రికి తెలియజేస్తున్నాను. అలాగే అక్కడ త్రాగునీటి కోసం కూడా తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. అలాగే ప్రత్తికొండ చాలా వెనకబడిన ప్రాంతమని, ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడింది కనుక దీని మీద ప్రభుత్వం కూడా తగిన శ్రద్ధ చూపించాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఈ రోజు 108 అంబులెన్స్‌ల విషయంలో ఎక్కడైనా యాక్సిడెంట్లు జరిగితే, దగ్గరలో ఉన్న హాస్పటల్స్ వరకే వారిని తీసుకువెళ్ళడం జరుగుతోంది. వారిని తాలూకా హెడ్ క్వార్టర్స్ నుంచి జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు తీసుకువెళ్ళాలంటే, 108 అంబులెన్స్ డ్రైవర్లు రావడం లేదు. అక్కడ అంబులెన్స్ లేకపోవడం వలన ఆ పేషెంట్ ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటోంది. కాబట్టి ఆ హాస్పిటల్‌లో ఉన్న డాక్టర్ల సూచనల మేరకు అక్కడ ఉన్నటువంటి పేషెంట్లను జిల్లా హెడ్‌క్వార్టర్లకు కూడా తీసుకువెళ్ళే వెసులుబాటును కల్పించాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

క్రీడా రంగానికి సంబంధించి ఈ సారి బడ్జెట్‌లో రూ.200 నుంచి రూ.220 కోట్లకు పెంచడం చాలా అభినందించతగ్గ విషయం. ఎందుకంటే, మేము క్రీడలలో ఎక్కువగా పాల్గొంటూ ఉంటాము. నేను ఆంధ్రప్రదేశ్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా ఉంటున్నాను కాబట్టి, క్రీడాకారుల సంఘం మరియు క్రీడాకారుల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈరోజు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లోనూ ఒక అవుట్‌డోర్ స్టేడియం కానీ, ఇండోర్ స్టేడియంను నిర్మించడమే కాకుండా, వారికి ప్రోత్సాహకాలు ఇవ్వవలసిన అవసరం కూడా కల్పించాలని

కూడా మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ రోజు క్రీడాకారులు జాతీయ స్థాయికి గానీ, అంతర్జాతీయ స్థాయికి గానీ వెళ్ళినప్పుడు వారికి ఆర్థిక పరమైన ఇబ్బందుల కారణంగా వారు వెళ్ళలేని పరిస్థితుల్లో ఉంటున్నారు. కాబట్టి ప్రభుత్వం తగిన విధంగా వారికి ఆర్థిక వెసులుబాటును కల్పించడమే కాకుండా, తగిన ప్రోత్సాహకాలను కూడా కల్పించవలసిన అవసరం ఉందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

అలాగే ఈ రోజు రాజీవ్ యువకిరణాల ద్వారా సుమారు 15 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. దీనిలో క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం అక్కడ ఉన్నటువంటి వారిలో క్రీడాకారులకు కూడా ఐదు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను. అలాగే జిల్లాలో స్కూళ్ళల్లో క్రీడలను నిర్వహిస్తున్నారు. వాటిల్లో మేము ప్రత్యక్షంగా పాల్గొనడం జరిగింది. వారికి సక్రమంగా నిధులు లేకపోవడం వలన గ్రామాలలో, వారు ప్రజల దగ్గరకు, అక్కడ ఉన్న పెద్దల దగ్గరకు వెళ్ళి చందాలను క్రీడల కోసం డబ్బులను ప్రోగు చేసి, నిర్వహించడం జరుగుతోంది. అటువంటి పరిస్థితి లేకుండా, పాఠశాలలో క్రీడలను నిర్వహించడానికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి, గ్రామీణ క్రీడలను కూడా ప్రోత్సహించాలని కోరుతూ, నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

جناب پیر شبیر احمد (Sri Peer Shabbir Ahmed): جناب چیرمین صاحب! آپ نے مجھے جووقت دیا، میں آپ کا شکریہ ادا کرتا ہوں۔ اس سال ہمارے فینانس منسٹر صاحب نے جو بجٹ پیش کیا ہے، وہ ایک بہت اچھا بجٹ ہے۔ اقلیتوں کے لئے انہوں نے 62% کا اضافہ کیا ہے۔ اسکالرشپس ہوں یا تحفظات ہوں، پچھلے پانچ سال سے یہ سہولیات اقلیتوں کو حاصل ہیں۔ اس کی وجہ سے تقریباً ایک ہزار سے زیادہ مسلمانوں کو medicine میں داخلہ ملا اور انجینئرنگ میں 22 ہزار اقلیتی طلباء کا فائدہ ہوا۔ اسی طرح اسکالرشپس ملنے کی وجہ سے مسلمانوں کو کافی فائدہ ہوا۔ ایک اور بات یہ ہے کہ پانچ سال سے اسکالرشپس دئے جارہے ہیں۔ اسکالرشپس نہ ملنے اور تعلیم مہنگی ہونے کی وجہ سے ساتویں تا دسویں جماعت کے جو طلباء اپنے گھروں میں بیٹھ گئے ہیں، ان کے لئے بھی فنڈ دینا چاہئے۔ ان کو بھی روزگار پر لگانے کے لئے کچھ فنڈ جاری کیا جائے تو ان کا بھی فائدہ ہوسکتا ہے۔ میں چونکہ دینی خدمات کے سلسلہ میں مختلف منڈلوں کا دورہ کرتا ہوں، وہاں پر یہ حالات ہیں کہ چھوٹے چھوٹے کاروبار والے، بنڈی والے، ترکاری اور پھل بیچنے والے، وہاں کے ساہوکاروں سے دس، بیس ہزار روپئے قرض لے رہے ہیں اور پانچ چھ سال سے اس پر سود دیتے جارہے ہیں۔ تو میری آپ سے گزارش ہے کہ کانگریس حکومت نے ہمیشہ اقلیتوں کی بہبود کے لئے کام کیا ہے، تو میں یہ کہنا چاہتا ہوں کہ ان کے لئے کچھ زیادہ فنڈس جاری کریں، اس لئے کہ وہ گاؤں میں رہتے ہیں، ان کو حکومت کی اسکیمات کا علم نہیں ہے، حکومت کیا کرتی ہے، ان کو پتہ نہیں چلتا۔ ایک اور بات یہ ہے کہ فینانس کارپوریشن میں جو امداد دی جاتی ہے، کسی بھی اسکیم میں جو درخواست دی جاتی ہے، اس میں ان کو MRO کے پاس جاکر سرٹفکیٹ لانے کے لئے کہا جاتا ہے۔ جیسے ہی وہ سرٹفکیٹ لاتے ہیں، white card میں آمدنی 19 سے 22 ہزار روپئے سالانہ لکھی ہوئی رہتی، اور ایم آر اوز اس میں 70,000 روپئے لکھ دیتے۔ پچاس ہزار کے اندر ہو تو ان کو امداد دی جاتی ہے، جبکہ پچاس ہزار سے زیادہ ہو تو کچھ امداد نہیں ملتی۔ تو میری گزارش یہ ہے کہ آپ یا تو اس حد کو ستر ہزار کرے یا پھر ایم آر اوز کو پابند کریں کہ white card میں جو لکھا ہوا ہے، اس کو ڈبل کردے، انیس ہزار ہو تو 38,000 کردے۔ اس سے یہ ہوتا ہے کہ رقم کچھ بھی استعمال نہیں ہوتی، اور ساری رقم واپس ہوجاتی ہے۔ ایک اور بات یہ ہے کہ 16 اضلاع میں جہاں اقلیتیں زیادہ ہیں، جیسا کہ ہمارے ممبروں نے کہا، اردو کو جو دوسری سرکاری زبان کا موقف دیا گیا ہے، تو میری گزارش ہے کہ جہاں سب سے زیادہ پسماندہ طبقہ ہے، آپ وہاں packages کا اعلان کیجئے اور پیسے دیجئے۔ وہاں پر Setwin اور ITI جیسے کالجس کھولئے، تاکہ وہاں کے لوگوں کو اس کا فائدہ ہوسکے۔ ان 16 اضلاع میں جہاں آپ نے اردو کو دوسری سرکاری زبان قرار دیا ہے، وہاں پر packages کا اعلان کرنا ضروری ہے۔ ایک اور بات یہ ہے کہ وقف بورڈ کے تعلق سے ہمارے فاروق حسین صاحب اور ہمارے الطاف حیدر رضوی صاحب نے بھی کہا ہے۔ میں آپ کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ 1976ء میں جب محترمہ اندرا گاندھی وزیر اعظم تھیں، اس وقت انہوں نے ساری ریاستوں کو ایک خط لکھا تھا جس میں باضابطہ یہ لکھا ہوا تھا کہ حکومت کے پاس جو اوقافی جائیدادیں ہیں، جن کو حکومت استعمال کررہی ہے، یا تو ان کو واپس کردے یا جو موجودہ ریٹ ہے اس کے حساب سے کرایا دے۔ اس خط کی ایک کاپی میرے پاس موجود ہے، میں اس کو آپ کے پاس بھیجوں گا۔ اگر ہماری اوقافی جائیدادیں ہم کو واپس مل جائیں تو ہمیں جو فنڈس دئے جارہے ہیں، ان کی ہمیں ضرورت نہ ہوگی۔

ہمارا خود اتنا فنڈ ہوگا کہ ہم خود اس کو استعمال کر لیں گے۔ آپ نے جو 489 کروڑ روپے کا بجٹ ہم کو دیا ہے، میرا خیال یہ ہے کہ اگر وقف بورڈ کی ساری جائیدادیں ہمارے پاس واپس آ جائیں تو 2,000 کروڑ روپے ہم کو مل سکتے ہیں۔ ہم کو گورنمنٹ سے کچھ بھی لینے کی ضرورت نہ پڑے گی۔ آپ سے گزارش ہے کہ آپ وقف بورڈ پر توجہ دیں اور ہماری جائیدادیں ہم کو واپس لوٹا دیں۔ آپ نے جو مجھے وقت دیا، میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

*సా 5.00*

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా! ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం కూడా బడ్జెట్‌ని పెంచుకుంటూ, కొత్త కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంది. పేద, బడుగు, బలహీన వర్గాల రిక్వైర్‌మెంట్లను పూర్తి చేసుకుంటూ ఈ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తుంది. మన ఫైనాన్స్ మినిస్టరు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు తమ స్వీట్ వాయిస్‌తో ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినందుకు వారికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాను. ప్రధానంగా ఎడ్యుకేషన్ ద్వారా మాత్రమే ఈ సమాజంలో మార్పు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. సెకండరీ ఎడ్యుకేషన్‌కి అనేక రకాలయిన ఫండ్స్ మనం తెచ్చుకుంటున్నాము. ప్రాధమిక విద్యకు కూడా ఫండ్స్ వస్తున్నాయి కాని అవి విద్యార్ధులకు సక్రమంగా ఉపయోగపడటంలేదు. కాబట్టి ప్రాధమిక విద్యని మనం పటిష్ట పరచినట్లయితే తప్పని సరిగా ప్రైవేటు విద్యా సంస్థలకు వెళ్ళే విద్యార్ధుల సంఖ్య తగ్గి, ప్రాధమిక పాఠశాలలకు వెళ్ళే విద్యార్ధుల సంఖ్య పెరుగుతుంది. తద్వారా ప్రభుత్వం ఏ లక్ష్యంతోనైతే పేద వారికి మంచి విద్యను ఇవ్వాలను కుంటుందో, ఆ లక్ష్యం నెరవేరుతుందని తెలియచేస్తున్నాను. ఇవి సాధించాలంటే ప్రాధమిక విద్య, సెకండరీ విద్యని పరిశీలించడానికి, కొన్ని లక్షల ఉపాధ్యాయ సర్వీసు మాటర్లని పరిశీలించడానికి ఒక ఎడ్యుకేషన్ కౌన్సిల్‌ని ఏర్పాటు చేసి, ఎం.ఎల్.సిల నుంచి ఒకర్ని ఆ కౌన్సిల్‌కు ఛైర్మన్‌గా/మెంబర్‌గా పెట్టి నట్లయితే సమస్యలు ఆ కౌన్సిల్ పరిష్కారం చేసి, చక్కని ఫలితాలను ఇస్తుందని కూడా తెలియచేస్తు న్నాను. సెకండరీ స్కూళ్ళలో టాయిలెట్ల కోసం నిధులు ఇస్తున్నారు. కానీ రన్నింగ్ వాటర్ లేకపోవం వలన ఆ టాయిలెట్స్ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. కాబట్టి రన్నింగ్ వాటర్‌తో కూడిన టాయిలెట్లను ఇప్పించాలని, ఆ విధంగా బడ్జెట్‌ని కేటాయించాలని కోరుతున్నాను. జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, యూనివర్సిటీలకు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి ప్రత్యేక నిధులను కేటాయిస్తే యూనివర్సిటీలకు యు.జి.సిల నుంచి కూడా గ్రాంట్సు రావడానికి కూడా అవకాశం ఉంటుందని తెలియ చేస్తున్నాను.

మీసేవా కార్యక్రమం చాలా అద్భుతమైన కార్యక్రమం. చిత్తూరు జిల్లాలో ప్రాక్టికల్‌గా అమలు చేస్తున్నప్పటికీ, ఈ మీ-సేవ కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలో అమలు చేస్తే గ్రాస్ రూట్ లెవల్లో

ఈ ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. మీ–సేవ కేంద్రాల సేవలను వినియోగించుకోవడం ద్వారా ఎంతో సమయాన్ని ఆదా చేసుకోవచ్చు. అందులో (మీ–సేవ) విద్యార్ధుల తాలూకా స్టడీ, కాండక్టు సర్టిఫికెట్లు, మార్క్స్ లిస్టులు కూడా వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతు న్నాము.

రాజీవ్ యువకిరణాలు ప్రోగ్రాం తీసుకుంటే, అన్ని శాఖలలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మాకు ఉద్యోగాలు రావడం లేదు, ప్రభుత్వము ఖాళీలను భర్తీ చేయడం లేదు, ఆ జీత భత్యాలకు శాంక్షన్ అయిన డబ్బు వేరే రూపంలో ఉపయోగిస్తున్నారు అనే అపోహ ఎన్నో ఏళ్ళుగా నిరుద్యోగ యువతలో వుంది. ఆ అపోహను తొలగిస్తూ, ఈ కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం హయాంలో ఒక లక్షా పదివేల పోస్టు లకు నోటిఫికేషన్లు ఇవ్వడం ద్వారా నిరుద్యోగులకు చక్కని అవకాశాలు కల్పిస్తూ వస్తున్నారు. ప్రభుత్వ శాఖలలో శాంక్షన్ అయిన పోస్టులనే ఇస్తున్నారు కొత్త పోస్టులను క్రియేట్ చేయడంలేదు అనే మాట విని పిస్తుంది. కొత్త పోస్టులో, పాత పోస్టులో నిరుద్యోగ యువతకు ఉద్యోగం కావాలి. ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నందుకు మనస్ఫూర్తిగా మిమ్మల్ని(కిరణ్ కుమార్ రెడ్డి గారిని) అభినందిస్తున్నాను. అదే విధంగా ప్రైవేటు సెక్టార్లలో కూడా అనేక రకాలయిన ఇంటర్వ్యూలను కండక్టు చేసి ఐ.టి.ఐ లను పటిష్ట పరచవల సిన అవసరం ఎంతైనా ఉంది. మన ప్రభుత్వం 10వ తరగతి నుంచి, ఇంటర్మీడియట్ వరకు కూడా డాక్టరు, ఇంజనీరు, సైంటిస్టు ఏ చదువులైనా చదువుకోవడానికి ఇక ముందు పేదరికం అడ్డురాదు, ధైర్యంగా చదువుకోవచ్చు అనే సంకేతం ఇస్తూ ఈ ప్రభుత్వం ఫీజు రియంబర్సు కార్యక్రమం ద్వారా తగిన చర్యలను తీసుకుంటుంది. కిరణ్ కుమార్ రెడ్డి గారు రాక ముందు సుమారు ఫీజు రియంబర్సు మెంటుకు 400 కోట్ల రూపాయలు బకాయిలు ఉంటే, ఇప్పుడు అప్టు డేట్ క్లియర్ చేశారు. అందుకు వారికి హృ దయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఏది ఏమయినప్పటికీ ఈ ప్రభుత్వం ద్వారా అన్ని పథ కాలు సక్రమంగా అమలు జరుగుతున్నాయి. ఈ పథకాల అమలులో ఏమయినా లోపాలు ఉన్నట్లయితే సభ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తుంటాము. వాటికి పరిష్కారం చేసి మంచి ఫలితాలను ఇవ్వాలని ఈ రోజు మీ మీద నమ్మకం పెట్టుకున్నటువంటి ఈ రాష్ట్ర ప్రజలకు, విద్యార్ధులకు, రైతాంగానికి అన్ని వర్గాల వారికి కూడా ఈ ప్రభత్వం చేయూతనివ్వాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: రాజేంద్రప్రసాద్ గారూ, తొందరగా ముగించే ప్రయత్నం చేయండి.

శ్రీ వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్ ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా! వారందరికీ అంత సమయం ఇచ్చి, నన్ను త్వరగా ముగించ మంటున్నారు. నాకు మాట్లాడాలని కూడా అనిపించడం లేదు.

సార్, బడ్జెట్ ప్రసంగం పైన ముగింపు అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియ చేసుకుంటూ, పెద్దలు శ్రీ ఆనం రామనారాయణరెడ్డిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్, వారు ఇక్కడ చదివి వినిపించిన తరువాత, సవివరంగా పరిశీలించాను. ఎలా ఇచ్చారు, ఏమిటి అని. ఇక్కడ చదివేటప్పుడు చాలా గొప్పగా అనిపించింది. ఆనం వారిలాగా సుతిమెత్తగా, నాజూకుగా, ముద్దుగా అనిపించింది. కానీ బడ్జెట్‌ని ప్రశాంతంగా తరచి చూస్తే, మరీ అంత సుతిమెత్తగా లేదు. చాలా కరుకుగా ఉంది. బడ్జెట్ కూడా మినిస్టరుగారి లాగా చాలా స్ట్రాంగ్‌గా, బలంగా ఉందనుకొన్నాను. కానీ మొన్న ఆనంగారు బడ్జెట్ చదు వుతూ మధ్యలో అర్ధాంతరంగా రిటైర్ అయిపోయారు. అలానే బడ్జెట్ కూడా అర్ధాంతరంగా రిటైర్ అవు తుందోనని ఆ అంకెలు, లెక్కలు చూస్తే మాకు భయంగా ఉంది. నిన్న కూడా ముఖ్యమంత్రిగారు గవర్నరు గారి ప్రసంగానికి సమాధానం చెపుతూ, ఎప్పుడూ లేని విధంగా సుమారు రూ. 23,000 కోట్లు ప్రజల సంక్షేమానికి కేటాయించారని చెప్పారు. సంతోషం, ఎప్పుడూ కూడా ఇంత కేటాయించలేదు. వాస్తవమే. ఆనం రామనారయణ రెడ్డిగారు కూడా ఒక్కొక్క రంగానికి గతంలో ఎంతం కేటాయించారో, ఇప్పుడు ఎంత కేటాయించారో పర్సంటేజీలతో సహా ఒక కొత్త కోణంలో చెప్పారు, కానీ ఒకసారి ఫైనాన్స్ మినిస్టరు గారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మీరు 23,000 కోట్ల రూపాయలు సంక్షేమానికి ఖర్చు పెడు తున్నామంటూ, ఆ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా ఉపయోగపడతాయో ముఖ్యమంత్రిగారు అద్భుతంగా అచ్చ తెలుగులో వివరించారు. ఈ రాష్ట్రంలోని ఎనిమిదికోట్ల ఇరవై లక్షల కుటుంబాలకి, ఒక్కొక్క కుటుంగానికి నాలుగు నుంచి ఆరు పథకాలు అందుతున్నాయి అని చెప్పారు. అసలు ఈ రాష్ట్రంలో ఉన్నదే రెండు కోట్ల అరవై లక్షల కుటుంబాలు. కాని ఆయన లబ్దిదారుల సంఖ్యలో చెప్పా రనుకుంటా. వారి స్ట్రాటజీ కూడా కరెక్టే. రెండు కోట్ల అరవై లక్షల కుటుంబాలలో, ఒక్కొక్క కుటుంబంలో ఒక్క పురుషున్ని వేసుకున్నా, అందులో సగం మంది త్రాగుతారు. అంటే సుమారు ఒక కోటీ ఎనభై లక్షల మంది పురుషుల నుంచే మద్యం ద్వారా మీరు ఎంత పిండేసుకుంటారు. రూ. 23,000 కోట్లు సంక్షేమానికి ఖర్చు పెడుతున్నామంటూనే ఎంత జాణతనం చూపించారు బడ్జెట్‌లో. మరి గత సంవ త్సరం బ్రాందీ, విస్కీల ద్వారా సుమారు రూ. 18,000 కోట్లు పన్నుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం రాబట్టు కోవడం జరిగింది. ఈ సంవత్సరం, రాబోయే ఫైనాన్సియల్ ఇయర్ లో సుమారు రూ. 21,000 కోట్ల నుంచి ఎంతవరకు ఉందో మంత్రిగారే చెప్పాలి. రూ. 22,000 కోట్ల వరకు వెళుతుందని అంచనా. దీనిని బట్టి చూస్తే మీరు ఎడమ చేత్తో ఇచ్చి, పుర చేత్తో లాగేసుకుంటున్నారు. ఇంతకంటే అన్యాయం ఇంకొకటి ఉంటుందా. సంక్షేమం చేస్తున్నాము అంటూనే కుటుంబాలకు కుటుంబాలని, వారి ఆరోగ్యాన్ని మొత్తం నడివీధిన పెడుతున్నారు. దయచేసి ఆ విషయాలను పరిశీలించవలసిందిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ, నేను బడ్జెట్ ని ఆమూలాగ్రం పరిశీలించాను. ఒకటికి రెండు సార్లు చదివాను.

5.10pm

అధ్యక్షా, అడగినవి, అడగనివి అన్నీ కూడా ఇచ్చేస్తామంటున్నారు. నేనలా హామీలివ్వను, మా కాంగ్రెస్ పార్టీ నికార్సయినది. నేను రెండే, రెండు హామీలిస్తున్నాను. ఒకటి ముప్పయి కేజీల బియ్యం, రెండవది తొమ్మిది గంటల కరెంటు. ఈ హామీలు కాంగ్రెస్ పార్టీవా? రాజశేఖర రెడ్డి హామీనా? ఎన్నికలు అయిపోయి, రమారమి మూడు సంవత్సరాలు అయిపోయింది. ఇప్పటి వరకు కూడా మీరు ఎందుకు అమలు చేయలేదు. ఆ రెండు హామీలనిచ్చి మీరు ప్రజలనుండి ఓట్లు రప్పించుకున్నారు. ఆ హామీలను అమలు పరచలేదంటే, మీకు ఓట్లు వేసినటువంటి ప్రజల్ని మోసం చేసినట్టు కాదా? వాళ్లకి ద్రోహం చేయడం కాదా? కనుక బడ్జెట్‌లో తొమ్మిది గంటల విద్యుత్, ముప్పయి కేజీల బియ్యం ఇవ్వకపోవటం చాలా అన్యాయం. ఎం.ఎల్.ఏ. లకు ఎం.ఎల్.సీ. లకు ఏ.సీ.డి.పి. ఫండ్స్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు. MLAలకి 50 శాతం వారి వారి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గారికి కేటాయిస్తున్నారు. ఒక నియోజక వర్గం లెవల్ కాబట్టి యాభై లక్షలతో అడ్‌జస్ట్ అవుతున్నారు. కాని ఎం . ఎల్.సీ. లకు వచ్చేసరికి ఒక్కొక్కరికి ఒక్కో జిల్లా , రెండు జిల్లాలు, మూడు జిల్లాలు కొందరైతే స్టేట్ నుండి ఉన్నారు, కొందరైతే గవర్నర్ నుంచి అలకేట్ అయిన వారున్నారు, అసెంబ్లీ నుండి అలకేట్ అయిన వారున్నారు. కనుక దయచేసి మీ ద్వారా మంత్రి గారిని విజ్ఞప్తి చేసేదేమిటంటే మా ఎం . ఎల్.సీ. లకు కెటాయించిన కోటి రూపాయల ఫండ్‌ని పూర్తిగా మా ఎం .ఎల్.సీ. లకే ఉంచవలసిందిగా కోరుతున్నాను. రూ.1కోటి 45 వేలు బడ్జెట్‌లో, ఒక యాభై లక్షలు మీరు ఆశించితే అంత సమంజసంగా ఉండదండి. దయచేసి మంత్రి గారు ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. బడ్జెట్‌లో మంత్రిగారు ఇంకొక చాలా ముఖ్యమైన విషయం చెప్పారు. మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 60,484 అయింది. జాతీయ సగటు రూ. 54,885, జాతీయ స్థాయిలోనే మనము అధిగమించిన సగటుని, మన రాష్ట్రం 60,484 వెళ్లిపోయిందంటే కాని అనుమానస్పదంగా ఉంది, చూస్తేనేమో చాలా సంతోషంగా ఉంది. ఒక్కసారి మనము కౌన్సిల్ బయటకు వెళ్లి, ఏ రిక్షా వాలానో, ఆటో వాలానో ఆపి మీకు సంవత్సరానికి రూ. 60,484 ఆదాయం వస్తుందా? అని నిలబెట్టి అడిగితే వాస్తవాలు బయటకు వస్తాయి. మన జగడ ఆస్తిని, అందరి ఆస్తిని, గత ఆరు సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని దోచి వేసిన లక్షల కోట్ల రూపాయలని కూడబెట్టుకున్న ఆస్తులను అన్నింటిని కూడా ఈ రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల అకౌంటులో వేస్తై ఎలా అధ్యక్షా? నిన్న ఆర్థిక శాఖా మంత్రి గారైన, శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి గారు అసెంబ్లీలో చాలా మంచి మాట చెప్పారు. చాలా సంతోషకరమైన విషయమంటే? ఏస్, ఈ వాస్తవాలు బయటకు రావాలి, ఈ రాష్ట్రాన్ని ఎవరు దోచేసుకున్నారు? ఈ డబ్బులన్ని ఎక్కడకు వెళ్లి పోయాయి? తప్పులు ఎవరు చేశారు? అవన్నీ కూడా ప్రజల ముందుకు సవివరంగా ముందుకు రావాలి. మేము తప్పులు చేసి ఉంటే, ప్రజల సమక్షంలో ఉరి వేయించుకుంటామన్నారు. ఆ వివరాలతోపాటుగా ఆ లక్ష కోట్ల రూపాయలు కూడా తీసుకొచ్చి ప్రజలకు అప్పచెబుతాము అని అంటే, ఆనం రాంనారాయణ రెడ్డి గారు ఎంత అందంగా ఉన్నారండి? మీ అంత అందంగా ఉండేది ఆ మాట. జానారెడ్డి గారితోపాటుగా మీరుకూడా సి.ఎం. పోస్టు స్థాయిని దాటి ముందుకు వెళ్లి పోయేవారు. ఆ ప్రయత్నం రాష్ట్ర ఆర్థిక మంత్రిగా మీరు చేస్తే, సంతోషిస్తామని చెప్పి, ఈ

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో ఏకైక మొనగాడు, మగాడు ఆనం రాంనారాయణ రెడ్డి గారే, ఇది రెండవ స్టేట్‌మెంటు అనుకుంటా? తొడగొట్టి, నిలబెట్టి స్పష్టంగా మాట్లాడుతున్నాడు. ఈ రాష్ట్రాన్ని ఏడు సంవత్సరాలపాటుగా అడ్డగోలుగా దోచినటువంటి వ్యక్తుల్ని నిలబెట్టి కడిగేసి మాట్లాడుతున్నటువంటి వ్యక్తి ఆ విషయంలో మనము ఆయన్ని అభినందించాలి. ఆ లక్ష కోట్లు కూడా తీసుకురండి. ఈ రాష్ట్ర పేద, బడుగు బలహీన వర్గాలందరికి కూడా పంచి పెట్టించండి ఆ రోజు నిజంగా సన్మానం చేయిస్తాం ఆనం రాంనారాయణ రెడ్డి గారు. సాగునీటి రంగం, సరే మీ ప్రయారిటీస్ మారాయి, 86 ప్రాజెక్టులని, 1 లక్షా 85 వేల కోట్లతో చేపడుతున్నామని చెప్పడం జరిగింది. గత ఏడు సంవత్సరాల నుండి వింటున్నాము. ఆ సందర్భంగా 2010 వ సంవత్సరం రెండవ నెలలో రోశయ్య గారు బడ్జెట్‌ని ప్రవేశపెడుతూ, ఈ ఐదు సంవత్సరాల కాలంలో మేము రూ. 50 వేల కోట్లను ఖర్చు పెట్టి 19 లక్షల 96 వేల ఎకరాలకి సాగునీరిచ్చాము, మూడు లక్షల ఎనిమిది వేల ఎకరాల్ని స్థిరీకరించామని చెప్పారు. అదే 2011 రెండవ నెలలో మన ఆర్థిక శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి గారే మాట్లాడుతూ, ఆ రోజున ఇరవై రెండు లక్షల తొంభై నాలుగు వేల ఎకరాలకి కొత్తగా సాగు నీరిచ్చామన్నారు. మూడు లక్షల 87 వేల ఎకరాలని స్థిరీకరించామని చెప్పడం జరిగింది. మళ్లీ ఈ సంవత్సరం వచ్చే సరికి పదహారు లక్షల తొంభై నాలుగు ఎకరాలకు మాత్రమే మేము సాగునీరిచ్చాము. గత సంవత్సరం మీరే ఇరవై రెండు లక్షల తొంభై నాలుగు ఎకరాలకి నీరిచ్చామని, మరీ ఈ సంవత్సరం పెరగాలి గాని ఆరు లక్షలు ఎక్కడకు ఎగిరి పోయాయి? సంవత్సరం సంవత్సరానికి మారి పోతూ ఉంటాయి.

5.20pm.

2010సంవత్సరంలో 98.41లక్షల ఎకరాల ఆయకట్టుకు నూతనంగా నీరు ఇస్తామన్నారు. 22.26లక్షల ఎకరాలకు సంబంధించి స్థిరీకరణ చేస్తామన్నారు. 2011 వచ్చేసరికి ఒక లక్ష ఎకరాలు తగ్గించి 97.46లక్షల ఎకరాల ఆయకట్టుకే నూతనంగా నీరిస్తామన్నారు, అలాగే 22.53లక్షల ఎకరాలకే స్థిరీకరణ అన్నారు. ఈ సంవత్సరం వచ్చేసరికి వారి లక్ష్యం దారుణంగా మారిపోయింది, 97.03లక్షల ఎకరాలకు మాత్రమే మేము నూతనంగా ఆయకట్టుకు సాగునీరిస్తామన్నారు. స్థిరీకరణకు వచ్చే సరికి 9.45లక్షల ఎకరాలన్నారు.

శ్రీ కె. జానారెడ్డిః గౌరవ సభ్యులు కొంచెం బుక్‌లో సరిజూసుకోమని చెప్పండి. 13 ప్రాజెక్టులను సంపూర్ణంగా పూర్తి చేసి 20.90లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పించారు. 16.94లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు, 3.96లక్షల ఎకరాలకు స్థిరీకరణ – మొత్తం కలిపి 20.90లక్షల ఎకరాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వం మీద లేని అపవాదు పెట్టకండి.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ః నేను అపవాదు పెట్టడం లేదు. మీరు ఇందులో రాసింది కరెక్టే. ఈ సంవత్సరం రాసిన దాంట్లో 16.94లక్షల ఎకరాల నూతన ఆయకట్టు, 3.96లక్షల స్థిరీకరణ అన్నారు. గత సంవత్సరం బుక్ ఒకసారి తెప్పించుకుని చూస్తే తెలుస్తుంది. ఇప్పుడు వీళ్ల సుదీర్ఘ లక్ష్యం 97.03లక్షల నూతన ఆయకట్టన్నారు. ఈ సంవత్సరం వచ్చేసరికి స్థిరీకరణ 9.45లక్షల ఎకరాలన్నారు. గత సంవత్సరం 22.53లక్షల ఎకరాలు స్థిరీకరణ చేశామని రామనారాయణరెడ్డిగారు చెప్పారు. ఒక్కసారిగా 11లక్షల ఎకరాలు ఏమయ్యాయి? లక్షలకు లక్షల ఎకరాలు మారిపోతున్నాయంటే .. ఈ సంవత్సరమైనా ఇది ఫైనలైజ్ చేస్తున్నారా? వచ్చే సంవత్సరానికి మళ్లీ మారిపోతాయా? బాధ్యతాయుతమైన ప్రభుత్వానికి ప్రాతినిథ్యం వహిస్తూ, వాటి నాయకులుగా వుండి, మీరు ఇటువంటి బాధ్యతారాహిత్యమైన స్టేటుమెంటు, బడ్జెటు, గవర్నర్ స్పీచ్ లాంటి ..

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా ఈ లెక్కలు సభకు తెలియజేయడం లేదని వారు ఆరోపించడం జరిగింది. గత సంవత్సరంలో 86 ప్రాజెక్టులు పూర్తయితే వచ్చే లక్ష్యాలను బడ్జెటు ప్రసంగంలో గానీ, గవర్నర్‌గారి ప్రసంగంలో గానీ చెప్పడం జరిగింది. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులను తీసుకున్నట్లయితే వాటిని త్వరితగతిన పూర్తి చేయడానికి వీలవుతుంది, నిధులను సక్రమంగా నిర్వహించి వాటికి నిధులను అందజేసినట్లయితే ఆ ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయి . కానీ 50శాతం కొన్ని, 60 శాతం కొన్ని, 70శాతం పనులు అయినవి వున్నాయి. పది శాతం పనులు అయిన దానికి ఎక్కువ నిధులు ఇచ్చి 70శాతం నుంచి 80 శాతం పనులు అయిన దానికి తక్కువ నిధులు ఇస్తే ఆ ప్రాజెక్టులు ఎన్ని సంవత్సరాలైనా అలాగే జరుగుతూ వుంటాయి కాబట్టి ప్రాధాన్యతా క్రమంలో తీసుకుంటే బాగుంటుందని శాసనసభలో, కౌన్సిల్‌లో వుండే రాజకీయ పార్టీల నాయకులు, రెండు సభల్లో వున్న ఫ్లోర్ లీడర్స్ ప్రభుత్వానికి సలహా ఇచ్చిన మీదట, అప్పుడున్న రోశయ్య గారు గానీ, ఆ తర్వాత వచ్చిన కిరణ్‌కుమార్ రెడ్డి గారు ప్రాధాన్యతా క్రమంలో ఈ ప్రాజెక్టులను లిస్టవుట్ చేయడం జరిగింది. దాని ప్రకారమే మేము సంవత్సరం సంవత్సరానికి వచ్చే నిధులతో ఎన్ని ప్రాజెక్టులు పూర్తి అవుతాయి, దానికి వచ్చే స్థిరీకరణ ఎంత, కొత్త ఆయకట్టు ఎంత అన్న ఆ సమాచారాన్నే ఈరోజు మీకు అందించడం జరిగిందే తప్ప బాధ్యత లేకుండా, లేకపోతే కాకి లెక్కలు మీముందు పెట్టాలని ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. మేము అన్నీ సరిజేసుకుని గౌరవ సభకు ఆ వివరాలు ఇవ్వడం జరిగింది. రాజేంద్రప్రసాద్ గారు దాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ః నేను బేస్‌లెస్‌గా చెప్పడం లేదు. గత మూడు సంవత్సరాల గవర్నర్ స్పీచ్‌లున్నాయి. నేను చెప్పిన అంకెలన్నీ అందులో వున్నాయి, బడ్జెటు పుస్తకాలు కూడా వున్నాయి. అందులో మార్క్ చేసి స్పష్టంగా వున్నాయి, వాటిని మంత్రిగారికి పంపిస్తున్నాను.

(తన దగ్గర వున్న సమాచారాన్ని ఆర్థిక శాఖా మంత్రిగారికి పంపించారు.)

878 మండలాలు కరువుతో వున్నాయని, అనేక లక్షల టన్నుల పంటలు పండలేదని చాలా సవివరంగా చెప్పారు, వ్యవసాయం ఇబ్బందుల్లో వుందన్నారు. అంత ఇబ్బందుల్లో వున్న రైతులకు సంబంధించి రిలీఫ్ కోసం ఏమి చేశారు? స్పష్టంగా చెప్పండి. అంతకు ముందు గవర్నర్ స్పీచ్‌లో - రూ.2584కోట్లు కేంద్ర ప్రభుత్వాన్ని అడిగామన్నారు, మరి ఎంత వచ్చిందో చెప్పలేదు. ఆనం రామనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ రూ.3006కోట్లు కేంద్రాన్ని మేము అడిగామన్నారు. ఇంత కరువు వుందని చెప్పారు గానీ ఏమి చేశారన్నది అందులొ చెప్పలేదు. ఎన్ని నిధులు కేటాయించారో బడ్జెటులో చెప్పలేదు. గవర్నర్‌గారు కేంద్రానికి రాసిన లేఖలో కేంద్రాన్ని రూ.2584కోట్లు అడిగామని చెబుతున్నారు. ఫైనాన్స్ మినిష్టర్ గారేమో మేము కేంద్రాన్ని రూ.3006కోట్లు అడిగామంటున్నారు. ఈ తేడా ఏమిటి? గవర్నర్‌కు, మీకు రూ.500కోట్ల తేడా ఎందుకు వచ్చింది? ఈ లెక్కలేమిటి? దయచేసి ఆ తేడాల సంగతి చూడమని కోరుతున్నాను.

కౌలు రైతులకు కార్డులు ఇచ్చామని, కౌలు రైతులకు రుణాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో 40లక్షల మంది కౌలు రైతులుంటే ఈ సంవత్సరం కాలంలో ఐదు లక్షల మందికే మీరు కార్డులు ఇచ్చారు. అందులో రెండు లక్షల మందికే రూ.300కోట్ల వరకు రుణాలు ఇచ్చారు. నిన్న ముఖ్యమంత్రిగారు ఘనంగా చెప్పారు, రూ.46వేల కోట్ల వరకు రుణ సదుపాయం కల్పించామని . రూ.46వేల కోట్ల రుణ సదుపాయంలో మీరిచ్చే రూ.300కోట్లు ఏ మూలకు వస్తాయో ఒకసారి ఆ విషయం మీద సీరియస్‌గా చూడమని కోరుతున్నాను. విద్యుత్ గురించి నిన్న మా వాళ్లు అంతా చెప్పేశారు.

భాగస్వామ్య సదస్సు - జబ్బలు చరుచుకున్నారు. అనేక రకాలైన విన్యాసాలు చేశారు. కానీ వాస్తవాలు ఎలా వున్నాయంటే, మనం చెప్పిందేమంటే రూ.6లక్షల 48వేల కోట్లు దీని ద్వారా పెట్టుబడులు వస్తాయన్నారు. ఇంతకు ముందు రుద్రరాజు పద్మరాజు గారు అనర్గళమైన ఉపన్యాసం చేస్తూ బీభత్సంగా దాన్ని వర్ణించి చెప్పారు. దాని ద్వారా మనకు రూ.6లక్షల 70వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని, అలాగే ఉద్యోగాలు వస్తాయన్నారు. ఎలా వస్తాయి, ఏవిధంగా వస్తాయి? మనకన్నా తక్కువ సెజ్‌లు ఇచ్చిన రాష్ట్రాలలో ఉన్న పరిస్థితి తెలుసా? మన రాష్ట్రం మూడో స్థానంలో వుందన్నారు, కాదు ఆరో స్థానం . గుజరాతులో కేవలం 13 సెజ్‌లు మాత్రమే ఇస్తే, అక్కడ వారికి రూ.20లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మన రాష్ట్రంలో 115 సెజ్‌లు ఇచ్చి సుమారు రెండు లక్షల ఎకరాలను పందేరం పెడితే మనకు వచ్చింది ఈ ఐదారు సంవత్సరాలలో కేవలం రూ.6.5లక్షల కోట్లే, దానికి మనం ఆనందపడుతున్నామంటే పరిస్థితి ఆలోచించండి. మనకంటే వెనుకబడిన కర్ణాటకలో 20, తమిళనాడులో 28, అత్యంత చిన్న రాష్ట్రమైన కేరళలో 7 సెజ్‌లు ఇస్తే, పెట్టుబడుల్లో మాత్రం మనకంటే ముందే వున్నారు. దాన్ని

దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాను. అసలు పెట్టుబడులు రావాలంటే మౌలికసదుపాయా లైన రోడ్లు, భూమి, నీరు, ట్రాన్స్‌పోర్టేషన్, మానవవనరులు కావాలి. అలాగే శాంతిభద్రలుండాలి, విద్యుత్ సంపూర్ణగా వుండాలి, ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు ప్రోత్సాహకరంగా వుండాలి. అంతకంటే మించి బలమైన రాజకీయ నాయకత్వం వుండాలి. అన్నింటి కంటే అత్యంత ముఖ్యమైంది – అవినీతి ఉండకూడదు. క్లీన్ ఇమేజ్ వున్న ప్రభుత్వం వుండాలి. చెప్పిన ఈ ఆరు అంశాలలో ఏ ఒక్క అంశంలో నైనా మేము పరిపూర్ణంగా వున్నాం అని మీరు చెబితే ఆరోజు నిజంగా పెట్టుబడులు వస్తాయి. ఆ పెట్టుబ డులు fruitful అవుతాయి, ప్రాజెక్టులు ల్యాండ్ అవుతాయి.

యన్ఆర్ఇజియస్‌కు సంబంధించి – ఇంత వరకు ఐదారు సంవత్సరాల కాలంలో రూ.17977కోట్లు ఖర్చు పెట్టాం, ఏ రాష్ట్రంలో లేని విధంగా, ఏ దేశంలో లేని విధంగా మన రాష్ట్రంలో ఖర్చు పెట్టామన్నారు. (కం)

సా.5.30

నిజమే అధ్యక్షా. దీనికి సంబంధించి ఖర్చు పెట్టినా ఎక్కడా కంటికి కనపడటం లేదు. ఆ సొమ్ము అంతా బఠాణీలు, పేలాలు, మరమరాల కోసం ఖర్చు అయిపోయింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

ఒక రకంగా చెప్పాలంటే దీనంతటినీ ప్రజలు గమనిస్తున్నారు. వారు కూడా ఆలోచిస్తున్నారు. ఈ 17,977కోట్ల రూపాయల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కాస్తా జాతీయ కాంగ్రెస్ నాయకుల ఉపాధి హామీ పథకంగా మారిపోయిందని రాష్ట్రంలో ప్రజలందరూ ఆలోచిస్తున్నారు. దానికి తగిన సమయంలో, తగిన విధంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా, ఒక పెద్ద పోర్ట్‌ను, షిప్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని అడుగుతున్నామని ప్రభుత్వం పేర్కొనడం జరిగింది. కాని, కేంద్రమే మనదగ్గరకు వచ్చి 2,500 కోట్ల రూపాయలతో ఒక భారీ పోర్ట్, షిప్ యార్డ్‌ను కేంద్ర ప్రభుత్వం తరపున పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పెట్టుబడితో పెడతామంటే భూమి లేదని చెప్పి త్రిప్పి పంపేసిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానిది. సరే, ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత ఇప్పుడేదో భూమిని చూపెడతామని చూపెట్టారు. వాళ్లు దానికోసం అటూ, ఇటూ తిరుగుతున్నారు. అక్కడ జరుగుతున్న ప్రయత్నాలు ఏమంటే.. విశాఖ పట్టణం దగ్గర గంగవరం, విశాఖ పట్టణం రెండు పోర్టులున్నాయి. మరల దీనిని కూడా అక్కడకే తీసికెళ్లి విశాఖ పట్టణం జిల్లాలోనే పెడతామంటున్నారు. లేకపోతే, ఇటువైపుకు పోతే కృష్ణపట్టణం, ఓడపట్టణం అనే రెండు

పోర్టులున్నాయి. క్రొత్త దానిని తీసుకెళ్లి అక్కడైనా పెడతామంటున్నారు. ఈ రెండింటికి మధ్యలో ఈ రాష్ట్రంలోనే అత్యంత పురాతనమైనటువంటి ఓడరేవు మచిలీపట్టణంలో ఉండేది. ఇప్పుడది మూలన పడిపోయింది. దాని అభివృద్ధి కోసం ఇప్పటికే ఒక ప్రయివేట్ సంస్థకు అనుమితి ఇస్తామని చెప్పినా, లాండ్ పాలసీ తేలలేదని ఇంతవరకు ఇవ్వలేదు. కోస్తా ప్రాంతంలో కుడి, ఎడమలు రెండేసి చొప్పున పోర్టులున్నాయి. కాని, మధ్యలో తెలంగాణకు, రాష్ట్ర రాజధానికి అత్యంత దగ్గరగా 270 కిలోమీటర్ల దూరంలో ఉన్న మచిలీపట్టణంలో పోర్ట్ పెట్టడానికి ఎందుకు ఆలోచించరు? దేనికి ఈ వివక్ష? ఏమిటీ ఈ పక్షపాతం? తెలంగాణలో ఏర్పాటు వాద ఉద్యమం వచ్చిన విధంగానే కృష్ణ, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నుండి కూడా ఏర్పాటు వాదం వస్తుంది. అక్కడ ఒక్క పరిశ్రమ కూడా లేదు. ఏమైనా ఉన్నాయా జాని గారూ ఆలోచించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మధ్యలో జాని గారు ఎందుకు?

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, మా జిల్లాల్లో ఏమైనా పరిశ్రమలున్నాయా? ఆ పోర్ట్‌ను, షిప్‌యార్డ్‌ను మచిలీపట్టణంలో పెట్టాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఆ విధంగా లేకపోతే ఏర్పాటు వాదం తప్పనిసరిగా వస్తుందని తెలియజేస్తున్నాను.

అలాగే, సంక్షేమం విషయానికి వస్తే.. సంక్షేమం చాలా బాగుందని అంటున్నారు. సంక్షేమం ఎలా బాగుంటుంది అధ్యక్షా. హాస్టళ్లలో ఉన్నటువంటి లక్షలాది మంది పిల్లలకు ఈ ప్రభుత్వం ఇచ్చేది రోజుకు కేవలం రూ.18లు మాత్రమే. ఆ రూ.18లలోనే ఉదయం టిఫిన్, లంచ్, డిన్నరంట. ఇదేంటి అధ్యక్షా, అదేదో సినిమాలో ఒక నటుడు 50పైసలిచ్చి పండగ చేసుకో అన్న విధంగా ఉంది.

మిస్టర్ డైప్యూటీ ఛైర్మన్ ః రాజేంద్ర ప్రసాద్ గారూ.. మీ అభిప్రాయం మీరు చెప్పండి. తరువాత వారు ఏమి చెబుతారో వినండి.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, 1.45లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌లో పేద, బడుగు, వెనుకబడిన తరగతులకు చెందిన పిల్లలు తినడానికి రోజుకిచ్చేది కేవలం రూ.18లు. ఆ రూ.18లతో ముఖ్యమంత్రిగారిని ఒక్క రోజు గడపమని ప్రశ్నిస్తున్నాను. లేకపోతే ఈ ఆర్థిక శాఖ మంత్రి గారిని గడపమనండి. దానిని బట్టి వారికే తెలుస్తుంది. 2004 వ సంవత్సరంలో దీనికి కేటాయింపులు ఎంత ఉన్నాయని కొందరు అధికార పక్ష సభ్యులు అడుగుతున్నారు. ఆ విషయానికి వస్తే.. 2004 వ సంవత్సరంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం ఎంత ఉంది? పన్నులు ఎంత ఉన్నాయి? ఈరోజున రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం ఎంత ఉంది? పన్నులు ఎంత ఉన్నాయనేది పరిశీలించినప్పుడు,

2004 వ సంవత్సరంలో మద్యం మీద కేవలం రూ.3800కోట్ల ఆదాయం వచ్చేది. ఈరోజున రూ.21,000కోట్ల ఆదాయం వస్తుంది. అప్పటికంటే ఐదు రెట్లు అధికంగా ఆదాయం వస్తుంటే ఎన్ని సంక్షేమ కార్యక్రమాలనైనా చేపట్టవచ్చు. ఎంతైనా ఖర్చు పెట్టవచ్చని తెలియజేస్తున్నాను. అలాగే, సేల్స్‌ట్యాక్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆ రోజున రూ.9,000కోట్ల ఆదాయం వస్తే, ఈరోజున దాదాపు 45,000కోట్ల పైచిలుకు ఆదాయం వస్తుంది.

అదే విధంగా, విద్యుత్తు కోతలు లేవంటున్నారు. రైతులకు నిరంతరాయంగా 7 గంటలు విద్యుత్తును సరఫరా చేస్తున్నామనీ, ప్రజలకు కూడా ఇబ్బందులు లేకుండా విద్యుత్తును సరఫరా చేస్తున్నామంటున్నారు. ఒక్కసారి మంత్రులెవరినైనా మా కృష్ణా జిల్లా పెనమలూరు నియోజక వర్గంలోని రైతుల దగ్గరకు వచ్చి అడిగితే తెలుస్తుంది. ఎంతసేపు విద్యుత్తు సరఫరా ఉంటుందనే విషయాన్ని వారే చెబుతారు. నాణ్యమైన 7 గంటల విద్యుత్తు నిరంతరాయంగా వస్తుందని వాళ్లు చెపితే కనుక, అధికార పక్షం వాళ్లు ఏది చెపితే అది చేస్తాం.

ఇక మున్సిపాల్టీలు, పంచాయతీల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం కాని పరిస్థితి ఉంది. ఎప్పుడు వాటికి ఎన్నికలు జరుగుతాయో తెలియని పరిస్థితి. ఆ విషయం మీద పెద్దలు జానారెడ్డి గారు సభలో ఉన్నారు కాబట్టి క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఇక పన్నుల విషయానికి వస్తే.. మహాకవి శ్రీశ్రీ గారు చెప్పారు. కుక్కపిల్ల,అగ్గిపుల్ల, సబ్బుబిళ్ల కాదేది కవితకు అర్హమన్నారు. అలాగే, మన ఆనం వారు మనం ధరించేటటువంటి వస్త్రాలకు, పంచదారకు, చివరికు దేవుడికి పెట్టుకొనే ధూప, దీప, నైవేధ్యాలకు చివరికి కనపడిన వాటన్నింటికి పన్నులు వేసి కాదేది పన్నుకు అనర్హం అంటున్నారు మన ఆనం వారు. ఇది ఎంత అన్యాయం? దయచేసి ఒకసారి ఆలోచించండి. పైగా మళ్లీ మేము ఇక్కడ చూపెట్టకపోయినా పోలీసు దెబ్బల్లాగా అంటే కనబడకుండా వేసే దెబ్బలులాగా పన్నులు వేయడానికి మధ్య, మధ్యలో అవసరాన్ని బట్టి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది.

ఈ మధ్య కాలంలో మన ముఖ్యమంత్రి గారు ఒక విస్తృతమైన ప్రచారం చేపట్టారు. ఎక్కడ చూసినా సినిమా హాళ్లలో, బస్సుల మీద, రోడ్ల మీద, రైళ్ల మీద అసలు ఎక్కడ పడితే అక్కడ హోర్డింగ్‌లు ఆ ప్రచారానికి సంబంధించి మనకు కనపడుతుంది. చివరకు ఆ ప్రచారాన్ని ప్రజల వీపులకే అంటించలేదు. అందులో ఉన్న అంశాలన్నింటిని ప్రక్కన పెట్టి ఒక్క అంశాన్ని మాత్రం చూద్దాం. ఆయన పేర్కొనేదేమిటంటే.. "ముందున్నది మరింత మంచి కాలం". వెరీ గుడ్ అధ్యక్షా. అది ఎలా ఉందంటే.. ముందున్నది ముసళ్ల పండుగ అని అన్నట్లుగా ఉంది. మా అభిమాన నటుడు చిరంజీవి గారు in front of

crocodile function అని చెపుతారు. నిజంగానే, చిరంజీవి గారు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తరువాత.. ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ఇన్‌ఫ్రంట్ ఆఫ్ క్రొకడైల్ ఫంక్షనే. అందుకని, ఆయనను తీసుకొని ముఖ్యమంత్రి గారు హెలికాప్టర్‌లో అక్కడకు, ఇక్కడకు, సమ్మక్క, సారాళ్లమ్మ దగ్గరకు, అటు, ఇటు త్రిప్పుతున్నారు. ఏమి జరిగినా, ఏదైనా, మా ప్రియమైన నటుడు చిరంజీవి గారి విషయానికి వస్తే.. ఒక సినిమాలో ..

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః రాజేంద్ర ప్రసాద్ గారూ.. బడ్జెట్‌కు సంబంధించి మాట్లాడండి. బయట విషయాలు ఎందుకు? వేరే విషయాలు మాట్లాడితే ఎట్లా?

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, అలాగే . వాళ్లు కూడా అనేక రాజకీయాలు మాట్లాడారు. అనేక రాజకీయాలు చెప్పారు. అనేక ఛాలెంజ్‌లు విసిరారు. నా అనుభవాన్ని చెపుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః సభలో లేని వ్యక్తి గురించి మాట్లాడటం తప్పు కదా.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, వాళ్లు కూడా అనేక మంది గురించి మాట్లాడారు కదా. సభలో లేని అంశాలు చాలా చెప్పారు వాళ్లు. సరే. నేను చెప్పేది కూడా వారు వినాలి కదా.

నేను సైతం ప్రపంచాగ్నికి సమిధిని ఒక్కటే ఆహుతినిచ్చానంటే.. నేను సైతం అవినీతి యజ్ఞానికి సమిధిని ఒక్కటే ఆహుతినిచ్చానని చెప్పి మార్చి వేయడం జరిగింది. అదే విధంగా, నేను సైతం భువనఘోషకు వెర్రిగొంతుకలు ఒక్కటే విచ్చి మోసానంటే.. నేను సైతం అసత్య ఘోషకు వెర్రిగొంతుక ఒకటి ఇచ్చి మోసానట్లున్నది అధ్యక్షా. అలాగే, నేను సైతం, నేను సైతం విశ్వ వృష్టికి అశ్రువొక్కటే ధారపోసానంటే.. నేను సైతం, నేను సైతం విశ్వ దోపిడికి 17 మంది ఎం.ఎల్.ఏలను ధారపోశానని చెప్పుకున్న విధంగా ఈ రాష్ట్రంలో పరిస్థితి తయారైపోయింది.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, రాజేంద్ర ప్రసాద్ గారు ఏమి మాట్లాడుతున్నారు? సబ్జెక్ట్‌కు సంబంధించి మాట్లాడమనండి.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ః ( రామచంద్రయ్య గారిని ఉద్దేశించి) సార్, నిన్న, మొన్న మీరు సభలో లేరట్లున్నది. అనేక మంది ఇర్రెలవెంట్‌గా మాట్లాడారు. నేను ఏమీ అనలేదు. దయచేసి, నన్ను కంక్లూడ్ చేయనివ్వండి.

(అంతరాయం)

5.40pm

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, నేను రిలవెంట్‌గానే మాట్లాడుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి అంతరాయం)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః మీ చంద్రబాబునాయుడుగారు వ్యవసాయం దండగ అని అన్నారు.... మనసులోని మాట తీయండి.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయం దండగ అన్నారని మీరు నిరూపించండి, నేను రాజీనామా చేసి వెళ్లిపోతాను. నిరూపించలేకపోతే మీరు రాజీనామా చేయండి. ఆన్ రికార్డ్ నేను ఛాలెంజ్ చేస్తున్నాను. మీకు దమ్ము, ధైర్యం ఉంటే చంద్రబాబు నాయుడుగారు ఆ మాట అన్నారని మీరు నిరూపించండి. ఈ రకంగా చాలామాటలు అన్నారు, కోర్టులనుండి స్టేలు తెచ్చుకున్నారని... ఇంకా అనేక మాటలు అన్నారు.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, ఉదయం నుండి సభ ఎంత ప్రశాంతంగా జరిగింది. సభ్యులు ఈ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. We can't draw the attention of the Media. Mr. Y.V.B. Rajendra Prasad you express the defects of the Government.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః మంత్రిగారూ, నేను మిమ్మల్ని ఉద్దేశించి అనడం లేదు. నిన్న మొన్న ఈ సభలో చాలా మాటలు అన్నారు. సరే, నేను కంక్లూడ్ చేస్తాను.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, సభ్యులన్న మాటలను రికార్డులనుండి తొలగించండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః అలాగే, రికార్డులనుండి తొలగిస్తాము.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, జాతీయ వృద్ధి రేటు విషయానికి వస్తే .....

SRI C. RAMACHANDRAIAH: Can I say that he has sacrificed the interests of the M.Ps at Delhi ? Should I say this ?

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః అవన్నీ చెప్పుకుంటే చాలా వస్తాయండీ, మాట్లాడుకుందామంటే నేను రెడీ.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః రాజేంద్రప్రసాద్ గారు! ఉదయం నుండి ఎంత ప్రశాంతంగా ఈ సభ జరిగింది. బడ్జెట్‌పై ఏదన్నా ఉంటే మాట్లాడండి. దానికి మంత్రిగారు సమాధానం చెబుతారు. దయచేసి రెచ్చగొట్టే విధంగా మాటాడవద్దు. కంక్లూడ్ చేయండి.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, జాతీయప్రాజెక్టులు సాధించుకొస్తామని చెప్పారు. ప్రాణహిత చేవెళ్ల, పోలవరం ప్రాజెక్టులకు జాతీయహోదా తీసుకువస్తామని గత బడ్జెట్‌లో కూడా చెప్పారు. ఈ సంవత్సరం బడ్జెట్ స్పీచ్‌లో, గవర్నర్ ప్రసంగంలో పోలవరం ఎటుపోయిందండీ, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ఎటు పోయిందండీ? చాలా బాధకలుగుతోంది. మనకంటే వెనక వచ్చిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వాళ్లకి రెండు జాతీయ ప్రాజెక్టులను అనౌన్స్ చేశారు. ఇంతమంది కాంగ్రెస్ నాయకులు ఉండి ఒక్క ప్రాజెక్టు కూడా మన రాష్ట్రానికి తీసుకురాకపోవడం చాలా బాధ కలుగుతోంది. అన్ని అభివృద్ధి రేట్లు, అన్ని అభివృద్ధి సూచికలు విపరీతంగా పెరిగిపోయాయి. జాతీయస్థాయిలో కూడా లేనటువంటి గ్రోత్ ఈ రాష్ట్రంలో అన్ని రంగాలలో ఎక్కువగా ఉందని అన్నారు. యస్. కరక్ట్. ఈ రాష్ట్రంలో ప్రజలు కష్టపడి పనిచేసుకుంటుంటే, అన్ని రంగాలలో ముందుకు రావడం జరిగింది. కానీ, ఈ సూచికలన్నింటితోపాటు అవినీతి సూచిక కూడా చాలా అత్యధికంగా ఉన్నది. జాతీయ సూచికకంటే, ఇతర రాష్ట్రాలకంటే చాలా ఎక్కువగా ఉంది. దీనిని అరికట్టడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయవలసిందిగా సూచిస్తున్నాను.

చెరకు రైతుల విషయం చాలా దయనీయంగా ఉన్నది. ఈనాడు వాళ్లకు సపోర్టింగ్ ప్రైస్ కూడా ఇవ్వడం లేదు. ఏమన్నా అంటే కోర్టులో కేసు ఉందని అంటున్నారు. మూడు, నాలుగు సంవత్సరాలనుండి ఇదే మాట చెబుతున్నారు. ఎందుకు ఆ కేసును లిఫ్ట్ చేయడానికి ప్రయత్నం చేయడం లేదని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇలా చెప్పడానికి చాలా అంశాలు ఉన్నాయి. మీరు నాకు ఈ అమూల్యమైన సమయం ఇచ్చినందుకు గౌరవ డెప్యూటీ ఛైర్మన్‌గారికి నా కృతజ్ఞతలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY CHAIRMAN: Now, reply by the Minister for Finance.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, రాజేంద్రప్రసాద్‌గారు మాట్లాడిన తరువాత నేను ఎక్కువ సేపు మాట్లాడవలసిన అవసరం లేదనుకుంటాను. బడ్జెట్‌ను ఆమూలాగ్రం, క్షుణ్ణంగా పరిశీలించినటువంటి సభ్యులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరల నేను దాని గురించి చెప్పి కాలం వృథా చేయడం ఎందుకనే నిర్ణయానికి వచ్చాను.

అధ్యక్షా, శాసనమండలిలో 2012-13 బడ్జెట్ ప్రతిపాదన మా సహచర మంత్రివర్యులు చేశారు. దానిపై నిన్న, ఇవాళ గౌరవ సభ్యులు సర్వశ్రీ శ్రీ పోట్ల నాగేశ్వరరావుగారు, పి.జె..చంద్రశేఖర్‌రావుగారు, పాలడుగు వెంకట్రావుగారు, సి.హెచ్. సీతారాములు, ఫరూక్‌హుస్సేన్, ఎం .వి.ఎస్. శర్మ, సయ్యద్ అల్తాఫ్ రజ్వీ, బి. మోహన్‌రెడ్డి, ఆర్.పద్మరాజు, ఆర్. రెడ్డప్పరెడ్డి, కె.ఎల్. దుర్గేష్ ప్రసాదు, కె.ఎస్. లక్ష్మణరావు, టి.జి.వి. కృష్ణారెడ్డి, డా. కె. నాగేశ్వర్, బి. వెంకట్రావు, ఐలాపురం వెంకయ్య, ఎస్.వి. చంద్రమోహన్, పీర్ షబ్బీర్ అహ్మద్ , డా. రాయపాటి శ్రీనివాసులు చివరిగా వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడారు.

అధ్యక్షా, అనేక అంశాలపై శాసనమండలిలో సవివరంగా చర్చ జరగడం చాలా సంతోషకరమైనటువంటి విషయంగా నేను మనవిచేస్తున్నాను. గడచిన సంవత్సరంతో పోలిస్తే, ఈ సంవత్సరం శాసనసభలోనూ, శాసనమండలిలోనూ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ ప్రతిపాదనలపై పూర్తి స్థాయిలో చర్చించి గౌరవ సభ్యులు అనేక సూచనలివ్వడం జరిగింది. అనేక రకాల అభ్యర్థనలు వచ్చాయి, అనేకమంది గౌరవ సభ్యులు సహృదయంతో విమర్శలు చేశారు, పొగడ్తలు చేశారు. ఈ సందర్భంలో నేను గౌరవ సభ్యులకు మనవిచేసేదేమంటే వారిచ్చిన సూచనలను తప్పనిసరిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం గమనంలోకి తీసుకుంటుంది. విమర్శలు తప్పవు. ఒక సభలో వివిధ రాజకీయ పార్టీల తరపున మనం ఉన్నప్పుడు ఆ పార్టీల యొక్క ఆలోచనా విధానాన్ని సభలో స్పష్టం చేయవలసిన బాధ్యత సభ్యులపైన ఉంటుంది. అందులో కొన్ని వ్యత్యాసాలు ఉండవచ్చు. కొందరు తక్కువ విమర్శించవచ్చు, కొందరు మన రాజేంద్రప్రసాద్‌లాగా ఎక్కువగా కూడా విమర్శించవచ్చు. మొత్తానికి విమర్శ విమర్శే.

సా. 5.50

ఆ విమర్శలను కూడా సద్విమర్శలుగానే మేము తీసుకుంటాము. వాటిని కూడా ఈ ప్రభుత్వానికిస్తున్నటువంటి సలహాలుగానే తీసుకుంటాము. మరింత మెరుగైనటువంటి లక్ష్యాలను, ఆర్థిక విధానాలను, ఆర్థిక ప్రగతిని ఈ రాష్ట్ర ప్రజానీకానికి అందివ్వడానికి ఈ రోజు మా ప్రభుత్వం కృషి చేస్తోందని నేను ఈ సందర్భంగా సభకు తెలియచేస్తున్నాను. అటు శాసనసభలో, ఇటు శాసన మండలిలోని సభ్యులు చాలా మంది చాలా రకాలుగా సలహాలు, సూచనలు యిచ్చిన తరువాత సభలో జరిగినటువంటి చర్చలలోనే కాకుండా ఈ బడ్జెటు ప్రవేశపెట్టిన తరువాత అనేక మంది సామాజిక వేత్తలు, మేధావులు, ఎకానమిస్టులు, అందరూ కూడా చాలా అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపారు. కొందరైతే తమ అభిప్రాయాలను పేపర్ల ద్వారా, కొందరు ఉత్తరాల ద్వారా, కొందరు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా చర్చల్లో భాగంగా ఈ ప్రభుత్వానికి దానిలో ఉన్నటువంటి లోటుపాట్లను ఎత్తి చూపడం జరిగింది. వారందరికీ కూడా నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే, నేడు ఈ బడ్జెటును మేము సభ ముందుంచి ఆమోదించాలని కోరుతున్నామంటే ఇది ఒక వ్యక్తికో, పార్టీకో లేక ప్రభుత్వానికో లబ్ది చేకూరేది కాదు. ఎనిమిది కోట్ల జనాభా కలిగిన ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క బాగోగులు కోసం, వారికి మంచి భవిష్యత్తును యివ్వడం కొరకు, భవిష్యత్తు ప్రణాళికలను వారి ముందు ఉంచి ఈ చర్చలో వారు కూడా ముందుంటే తద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక మేలైనటువంటి సుపరిపాలనను, పారదర్శక పరిపాలనను అందిచగలమనే ఆలోచనతో వారందరి యొక్క సలహాలు, సూచనలు కూడా తీసుకోవడం జరుగుతుంది. కాబట్టి తప్పనిసరిగా వారందరికీ కూడా ఈ సభ ద్వారా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

నేను నా బడ్జెటులోనే ముందుగా చెప్పినట్లుగానే, గడచిన సంవత్సరం 2011-12 సంవత్సరంలో ఏర్పాటు వాద ఉద్యమాలు జరిగినాయి. ఆ ప్రాంతంలోనూ మరియు ఈ ప్రాంతంలోనూ కూడా జరిగాయి. అలాగే, తీవ్రమైనటువంటి కరవు పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఈ మధ్యలో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలతో కూడిన వరదలు సంభవించాయి. ఇన్ని రకాల ఆటుపోట్లు మధ్య మా ప్రభుత్వం 2011-12 ఆర్థిక సంవత్సరానికి మా వనరులు సమకూర్చుకుంటూ, ఈ రాష్ట్ర సంక్షేమానికి, రాష్ట్ర ప్రగతికి, రాష్ట్ర అభివృద్ధికి ఎటువంటి కొరత లేకుండా చేసే ప్రయత్నం చేశాము. దానిని ఇంకా మెరుగుపరచవలసి ఉంది. ఆ ప్రక్రియను ఈ 2012-13 సంవత్సరం బడ్జెటులో ఈ డాక్యుమెంటులో మీ ముందు పెట్టడం జరిగింది. రూ. 1,45,854 కోట్లు బడ్జెటు పెట్టారు. ఇంత పెద్ద భారీ బడ్జెటు పెట్టి ఈ నిధులను ఖర్చు చేస్తారా లేదంటే బడ్జెటులో కోతలు విధిస్తారా అని కొంతమంది సభ్యులన్నారు. గడచిన సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 14% అదనంగా బడ్జెటును కేటాయించుకోవడం జరిగింది. ఒక విషయం గమనిస్తే, 2004 వ సంవత్సరం మా కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాటికీ, నేటికీ ఈ రాష్ట్ర స్థూల అభివృద్ధిని గానీ చూస్తే జి.ఎస్.డి.పి. 2004

సంవత్సరంలో రూ. 1,90,017 కోట్లు ఉంటే, నేడు 2011-12 చివరికి వచ్చేటప్పటికి జి.ఎస్.డి.పి. రూ. 6,76,234 కోట్లకు పెరిగిందని చెప్పి ఈ సందర్భంగా నేను సభకు తెలియచేస్తున్నాను. ఈ పెరుగుదల దాదాపుగా 255 % ఉంది.

(సభలో ట్రెజరీ బెంచీల నుంచి చప్పట్లు )

నేడు ప్రభుత్వం యొక్క పనితీరు, పరిపాలనా విధానం, ఆర్థిక పరిస్థితుల యొక్క అవగాహన, ఆర్థికపరమైనటువంటి విధానాల యొక్క రూపకల్పన యివన్నీ బేరీజు వేయాలంటే యిది కేవలం ఏదో ఒక సెక్టార్‌లో, ఒక సోషల్ వెల్ఫేర్‌లోనో, లేకుంటే ఒక మైనారిటీ వెల్ఫేర్ లోనో, లేకుంటే ఒక రోడ్డు నెట్‌వర్క్‌లోనో లేకుంటే ఒక మునిసిపల్ కౌన్సిల్ లో ఆ ప్రాంతంలో త్రాగునీరు సమస్యనో, లేకుంటే గ్రామ పంచాయితీ రాజ్ రోడ్లనో మనం బేరీజు వేస్తే రాష్ట్ర అభివృద్ధిని మనం గమనించలేము. వీటన్నింటికీ ఈ రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఒక విధానం అనేది ఉంది. ప్రభుత్వాల పని తీరుకు అవి అద్దం పట్టే విధంగా ఆ గణాంకాలు మన ముందుంటాయి. వాటిని చూస్తే ఏ రాష్ట్రం ఏ స్థాయిలో అభివృద్ధి చెందుతుందో, ఏ రాష్ట్రం ఏ స్థాయి నుంచి ఏ స్థాయికి పెరుగుతుందో అనే ఆలోచన జాతీయ స్థాయిలోగానీ లేదా అంతర్జాతీయ స్థాయిలో గానీ ఈ ప్రామాణికలను పాటించవలసిన అవసరం ఉంది. ఈ ప్రామాణికాలను చూసినట్లయితే మన రాష్ట్ర బడ్జెటు 2011-12 నాటికి రూ. 1,22,000 కోట్లు బడ్జెటు ఉంటే, 2003-04 సంవత్సరం చూస్తే రూ. 43,480 కోట్లు మాత్రమే ఉండి, బడ్జెటులో ఇది 182% పెరుగుదలగా ఉంది. కాబట్టి జి.ఎస్.డి.పి. 2004 వ సంవత్సరంలో 22.88 % గా ఉంటే 2012 - 13 సంవత్సరానికి వచ్చేటప్పటికి జి.ఎస్.డి.పి.లో మా బడ్జెటు 18.84%. దానికి అనేక రకాలైన ఆర్థిక సంస్కరణలు తీసుకురావడం, ఆర్థిక వనరులను సక్రమంగా ఈ రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేసే విధానం వల్ల గడచిన ఏడు, ఎనిమిది సంవత్సరాలలో ఈ ఆర్థిక సంవత్సరానికి కలిపి 2004 వ సంవత్సరంలో ఈ కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక చర్యలను తీసుకుని నా కంటే ముందుగా ఈ రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా సేవలందించిన పెద్దలు శ్రీ కె. రోశయ్యగారు చేసినటువంటి అనేక ప్రయత్నాలు, గడిచిన సంవత్సరం, ఈ సంవత్సరం తీసుకున్న అనేక నిర్ణయాల యొక్క ఆలోచనా విధానం వల్ల నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది ఈ రాష్ట్రంలో అని చెప్పక తప్పదు. నేడు జి.ఎస్.డి.పి.లో బడ్జెటు సైజు చెప్పడం జరిగింది. రూ. 6,76,234 కోట్లలో రూ. 1,22,861 కోట్లు 2011-12 సంవత్సరానికి బడ్జెటును కేటాయించుకుంటే 18.17% ఉంది. నేను శాసనసభలో కూడా చెప్పాను. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి పోలికను గురించి సభ్యులు శ్రీ రాజేంద్రప్రసాద్ గారు మరియు ఇతర సభ్యులు కూడా చాలా మంది మాట్లాడారు. 2004 వ సంవత్సరంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అధికారంలో ఆనాడున్న తెలుగుదేశం పార్టీతో నేను పోలిక పెట్టుకోవడం లే దు. ఎందుకు పోలిక పెట్టుకోవడం లేదంటే ఏ ప్రామాణికాలలో

తీసుకున్నా ఈ కాంగ్రెసు ప్రభుత్వంతో ఆ ప్రభుత్వానికి పోలికే లేదు. అసలు నేను సరి చూసుకోడానికి కూడా అది సరిపోదు.

(సభలో ట్రెజరీ బెంచీల నుంచి చప్పట్లు )

సా.6.00

అధ్యక్షా, లక్షా నలభై కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టి ఈ రాష్ట్ర ప్రజలను సంతోష పెట్టాల్సినటువంటి నేను మాలో భాగస్వాములైన కొందరు సోదరులను బాధ పెట్టడం ఇష్టం లేక ఈ బడ్జెట్‌ను ఆ ఫిగర్స్‌తో కంపేర్ చేయడం లేదు. మేము మొట్టమొదటి సంవత్సరం అధికారంలోకి వచ్చిన రోజు ఈ బడ్జెట్ జి.యస్.డి.పి చూస్తే 22.76 శాతం ఉండగా, క్రమేణా ప్రభుత్వం తీసుకున్న అనేక రిఫార్మ్స్ వల్ల, ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచి తద్వారా ఆర్థిక వనరును సమకూర్చుకుని ఈ రాష్ట్ర ప్రగతికి మేలు చేయడం వల్ల దానిని 18.17 శాతానికి తెచ్చాము. 2012-13 కి జి.యస్.డి పి రు.7,54,288 కోట్ల రూపాయలకు పెరుగుతుందని మీ ముందుపెట్టి 18.84 శాతానికి దానిని సరిచేసుకుంటున్నామని చెప్పడం జరిగింది.

పూర్తి సమాచారానికి వెళ్ళాలంటే చాలా సమయం వెచ్చించాల్సి వస్తుంది కాబట్టి ముఖ్యమైన పాయింట్స్ వరకు మా దగ్గర ఉన్న స్టేట్‌మెంట్‌లోని డీటైల్స్ మాత్రం మీ ముందు పెడతాను. అలాగే అప్పు గురించి జి.యస్.డి.పిలో ఏ విధంగా ఉందో చూస్తే 2004 సంవత్సరంలో 29.55 శాతం అప్పు ఉంటే, 2011-12 పూర్తయ్యే నాటికి 20.65 శాతానికి తగ్గించాము. అప్పు తేవడం తప్పు కాదు. అప్పు తెచ్చినా, ఆ అప్పు తెచ్చినటువంటి నిధులను సద్వినియోగం చేసుకొని, ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆస్తులను పెంచాలి. ఈ రాష్ట్ర ప్రజలకు మీ మీద ఎలాంటి భారం ఉండదనే భరోసా ఇవ్వడానికి నేను చేసిన ప్రయత్నంలోనే అప్పు తీసుకు వచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పుకు బడ్జెట్‌కు తేడాలో చూస్తే నాడు 29.55 శాతంగా ఉంటే, ఇవాళ 20.65 శాతానికి తీసుకువచ్చాము.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అప్పు తెచ్చి వృధా చేస్తున్నారు. అప్పుల భారం పెరిగి పోయిందనీ, ప్రతి ఒక్కరికీ ఈ రాష్ట్రంలో ఆర్థిక భారం పెంచేశారని చెప్పారు. 2004-05, 2008-09 చూస్తే రు.34,797 కోట్లను అప్పుగా తెచ్చారు. ఇదే కాలానికి మా యొక్క పెట్టుబడి ఆస్తుల రూపంలో రు.55,710 కోట్లకు అంటే 160 శాతం ఆస్తులకు పెంచింది ఈ రాష్ట్ర ప్రభుత్వం. మేము అప్పు తీసుకొని వచ్చి ఏదో ధారాదత్తం చేయడంగానీ, పారబోయడం గానీ చేయలేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆస్తులను పెంచగలిగాము. గతంలో ఒకసారి చూస్తే రు.34,865 కోట్లు అప్పు తెస్తే ఆనాడు ఈ రాష్ట్ర ఆస్తులను పెంచింది కేవలం రు.23,616 కోట్లు. అంటే 67.74 శాతం ఆస్తులు మాత్రమే వాళ్ళు చేయగలిగితే, గడిచిన ఏడు సంవత్సరాలలో 160 శాతం

ఆస్తులను పెంచింది ఈ రాష్ట్ర ప్రభుత్వం. ఈ పెరిగినది ప్రజల యొక్క ఆస్తులని చెప్పడానికి కూడా నేను వెనుకాడడంలేదు.

రాష్ట్రంలో ఇవాళ మేము చూపించే అప్పు, బడ్జెట్ ప్రక్రియ కంపేరిజన్ చేస్తే, దీనిలో 2004 సం॥లో 35.1 శాతం ఉంది. మేము వచ్చిన మొదటి సంవత్సరం 29.82 శాతానికి తెచ్చాము. ఈ 2012-13 సంవత్సరానికి వచ్చేటప్పటికి ఈ అప్పుకి, బడ్జెట్ ప్రతిపాదనకు వ్యత్యాసం 9.83 శాతానికి తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా అది సాధిస్తామన్న నమ్మకం మాకుంది.

ఇక పర్ కాపిటా ఇన్‌కం, పర్ కాపిటా డెట్ గురించి చెప్పారు. అలాగే అప్పు తెచ్చి ఏ విధంగా ఖర్చు చేస్తున్నారని అడిగారు. అధ్యక్షా, దీనిలో ఒక విషయం చెప్పాలి. డెట్ బారోయింగ్స్ 2003-04 సం॥లో రు.8687 కోట్లు తీసుకువచ్చి 21 శాతం బారోయింగ్స్‌లో ఖర్చును వాళ్ళు చూపించారు. 2004-05 సం॥లో మేము వచ్చేక దానిని 17 శాతానికి తగ్గించాము. 2012-13కి వచ్చేటప్పటికి మధ్యలో రెసిషన్ వచ్చినా, ప్రపంచీకరణలో అనేక ఆర్థిక మాంద్యాలు వచ్చినా ఇవాళ దానిని 14 శాతానికి తీసుకురావడానికి ఆమోదం కొరకు మీముందు పెట్టడం జరిగింది. ప్రతి వ్యక్తిపైనా ఇంత భారం మోపారని అంటున్నారు. ప్రతి వ్యక్తికి వచ్చిన ఆదాయాన్ని గురించి చెప్పడంలేదు. కంపేరిజన్ ఎప్పుడు వస్తుంది? ఈ రాష్ట్రంలోని పర్ కాపిటా ఇన్‌కంతోటి పర్ కాపిటా డెట్‌ను పోల్చినపుడు మాత్రమే ఈ ప్రభుత్వం పనితీరును అంచనా వేయడానికి వీలుంటుందే తప్ప కేవలం ఒక కాలంలోని ఫిగర్‌ను తీసుకుని ప్రభుత్వాన్ని విమర్శించాలని చేసే ప్రయత్నం సరియైనది కాదని మనవి చేస్తున్నాను.

2011-12 సంవత్సరం మార్చి 31 నాటికి పూర్తవుతుంది. అయినా ఇప్పటికే మాకున్న సమాచారం ప్రకారం ఈ రాష్ట్రంలో పర్ కాపిటా ఇన్‌కం రు.71,540లకు పెరిగింది. పర్ కాపిటా డెట్ రు.16,483లు. వాటిని కంపేర్ చేయండి. ఇన్‌కం పెరుగుతూ ఉన్నపుడు కేవలం పర్ కాపిటా డెట్‌ను మాత్రమే లెక్క చూపించి ఈ రాష్ట్రం ప్రతి ఒక్కరి మీదా అప్పుల భారం వేసేసింది. ప్రతి ఒక్కరినీ అప్పుల ఊబిలో కూర్చేసింది అంటే రు.71,540ల ఆదాయాన్ని కూడా చూపించాలి. 2004-05 సం॥లో ఆ రోజు గ్రోత్ ఆఫ్ పర్ కాపిటా ఇన్‌కం చూస్తే 33 శాతం ఉంది. ఇవాళ దానిని 23 శాతానికి తగ్గించి ఆ భారాన్నుంచి మన రాష్ట్ర ప్రజలకు ఊరట కలిగించే విధంగా పర్ కాపిటా ఇన్‌కంను పెంచడం జరిగింది.

ఇక నా సంగతి కూడా చెప్పుకోవాలి కదా అధ్యక్షా, ఈ ఆర్థిక వనరులు ఎలా వస్తున్నాయి? ఏ విధంగా నిర్వహిస్తున్నామని చెప్పాలి. 2004 సం॥లో అధికారంలోకి వచ్చాక 2005-06 సం॥లో కేంద్ర ప్రభుత్వం యొక్క ఫైనాన్స్ కమీషన్ వారి రెకమండేషన్స్‌తో ఎఫ్.ఆర్.బి.యం యాక్ట్ తెచ్చుకున్నాము. ఈ ఎఫ్.ఆర్.బి.యం యాక్టులో పరిమితులకు మించే ఖర్చులు గానీ, వనరులను అప్పు తెచ్చుకోవడం గానీ

ఉండాలి. దానికి మించి ఉండడానికి అవకాశం లేదు. అంతకు ముందు ఉన్నటువంటి ప్రభుత్వాలు దాదాపు ఐదు శాతానికి పైగా జి.యస్.డి.పిలో ద్రవ్య లోటును తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుంటే, మేము 2005-06 సంవత్సరంలో ఎఫ్.ఆర్.బి.యం చట్టం వచ్చాక 2006-07 సంవత్సరం వచ్చేటప్పటికే ఆ యొక్క రెవెన్యూ లోటును పూడ్చి, మిగులు సాధించి ద్రవ్య లోటును మూడు శాతానికి తీసుకురాగలిగామని మీకు మనవి చేస్తున్నాము. మూడు శాతానికి ఉండవచ్చంటే మేము 1.87 శాతానికి తీసుకురాగలిగాము. 2008-09 సంవత్సరం వచ్చేటప్పటికే ఈ రెవెన్యూ లోటును సున్నా స్థాయికి తీసుకురావడం, దానితోపాటు మూడు శాతానికి తగ్గించాలనుకోవడం లాంటివన్నీ జరిగాయి. 2010-11 సంవత్సరానికి వచ్చేటప్పటికి ఎఫ్.ఆర్.బి.యం చట్టానికి లోబడి జి.యస్.డి.పిలో ద్రవ్య లోటును 3 శాతానికి పరిమితం చేయడం జరిగింది.

సా.6.10

2010-11వ సంవత్సరం వచ్చేటప్పటికి ఎఫ్.ఆర్.బి.ఎమ్ చట్టానికి లోబడి జిఎస్‌డిపిలో ద్రవ్యలోటును 3 శాతానికి పరిమితం చేయడం జరిగింది. 13వ ఫైనాన్స్ కమీషన్ ఈ ద్రవ్య లోటు పరిమితిని 2011-12కి 3 శాతంగా కొనసాగించాలని వాళ్ళు సిఫారసు చేశారు. 2010-11 లో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఉంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. అప్పుడు కేవలం మూడు శాతానికే తీసుకురాగలిగినా, 2011-12 కూడా 3 శాతానికే పరిమితులు విధించుకోమని చెప్పి, 13వ ఫైనాన్స్ కమీషన్ మాకు సిఫారసు చేసినా, మా లెక్కల ప్రకారం ఇవన్నీ సరిచేసుకుని, 2010-11 సంవత్సరానికి వచ్చేసరికి జిఎస్‌డిపిలో ద్రవ్యలోటును 2 శాతంగానే నమోదు చేసుకోగలిగాము. అంటే, ఈరోజు అప్పులు తేవడంలోగానీ, తెచ్చిన అప్పులను సరిగ్గా ఖర్చు పెట్టడంలో గానీ, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌లోకి వెళ్ళడంలో గానీ, వీటన్నింటిలో చట్టానికి లోబడి మాత్రమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే, రెవెన్యూ సర్‌ప్లస్, డెఫిసిట్ అండ్ ఫిజికల్ డెఫిసిటు 2004-05వ సంవత్సరంలో -3.65 శాతం ఉన్నది. 2011-12 మార్చి మాసం పూర్తి అయ్యేటప్పటికి -2.63 శాతానికి దానిని తీసుకురావడం జరుగుతుంది. 2012-13కు సంబంధించి ఈ రోజు మీ ముందు పెట్టిన బడ్జెట్ యొక్క ఫలితం, -2.58 శాతానికి దానిని సరిచేసుకుని ఎఫ్.ఆర్.బి.ఎం చట్టానికి లోబడి ఈ అనుమతులను ఉపయోగించడం జరుగుతోంది.

ఇక వేస్ అండ్ మీన్స్‌కు సంబంధించి, ఓవర్ డ్రాఫ్ట్ ఫెసిలిటీ ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నుంచీ, రిజర్వు బ్యాంకు నుండి మన ప్రభుత్వానికి ఉన్నాయి. కానీ, 8 సంవత్సరాల మా ప్రభుత్వంలో 2009-10 సంవత్సరంలో ఒక్క రోజు సుమారు రూ.33కోట్లకు వేస్ అండ్ మీన్స్‌కు వెళ్ళాము. 2010-11 సంవత్సరానికి వచ్చేసరికి రెండు రోజులు రూ.218.15 కోట్లకు వెళ్ళాము. గతంతో పోలిస్తే వేస్ అండ్ మీన్స్ 676 రోజులు. సంవత్సరానికి 150 రోజులు, 164 రోజులు చేశారు. ఓవర్ డ్రాఫ్ట్ అయితే నాలుగు

సంవత్సరాలలో 524 రోజులు చేశారు. మేము ఒక్క రోజు కూజా ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్ళలేదు. ఈ రోజు మా ఆర్థిక విధానాలు ఏవిధంగా ఉన్నాయని చెప్పడానికి ఇది ఒక్కటే మచ్చుతునక.

(సభ్యుల చప్పట్లు)

నేను ఎంత క్రమశిక్షణగా ఈ నిధుల వినియోగం, నిధులను విడుదలచేయడంలో మా ప్రభుత్వం పని తీరుకు ఇది అడ్డంపడుతుంది. అలాగే సంక్షేమానికి కేటాయింపులు లేవని, సంక్షేమ రంగం తగ్గిపోతుందని అన్నారు. ఇవి ఎక్కడ, ఏమి చూసి అంటున్నారో నాకయితే తెలియడం లేదు. మరి, వారు చెప్పినప్పుడు వాటితో కంపేర్ చేయాలి. కంపేర్ చేయడం అంటే నాకిష్టం లేదు. అసలు వచ్చిన చిక్కు అది. దానిని వాళ్లు అడ్వాంటేజ్ చేసుకున్నారు. దీనిని వాళ్లు ముందుగానే కనుక్కున్నారు. ఎందుకంటే, ముందుగానే శాసన సభలో మాట్లాడాను కాబట్టి, మాతో కంపార్ చేయరులే అని చెప్పేస్తున్నారు.

ఈ రోజున స్కాలర్‌షిప్పులు, ట్యూషన్ ఫీజు రీ-యింబర్స్‌మెంట్‌కు సంబంధించి 2011-12వ సంవత్సరంలో రూ.2,999కోట్లు పెడితే, 2012-13కు వచ్చేసరికి రూ.3.820కోట్లు కేవలం విద్యార్థుల స్కాలర్‌షిప్పులు, ఫీజు రీ-యింబర్స్‌మెంట్‌కే పెట్టడం జరిగింది. దీనిని పెంచామే కానీ, తగ్గించింది లేదు. అదేవిధంగా మైనారిటీలకు సంబంధించి గత సంవత్సరం రూ.301కోట్లు అయితే, ఈ సంవత్సరం రూ.481కోట్లు పెంచడం జరిగింది. ఇది దాదాపు 62శాతానికి పెంచడం జరిగింది. 2012-13కు సంబంధించి ఎస్.సి. సబ్‌ప్లాన్‌లో కూడా రూ.8,002కోట్లను 11.34 శాతంగా పెట్టాము. 2012-13 లో రూ.3,421కోట్లతో 6.98శాతంగా ఎస్.టి. సబ్‌ప్లాన్ కూడా పెట్టడం జరిగింది.

ఇక బలహీనవర్గాల సంక్షేమానికి గతంలో ఇటు మా ప్రభుత్వంలో కానీ, గతంలో ఉన్న ఆ ప్రభుత్వాలతో పోల్చినా అసలు ఎక్కడా పొంతన లేదు. ఈ ఒక్క సంవత్సరం రూ.3,014కోట్లను 2012-13 సంవత్సరానికి బలహీన వర్గాల సంక్షేమానికి ఇవ్వడం జరిగిందని నేను మీకు మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు బి.సి. ఫెడరేషన్లకు బడ్జెట్ పెంచారని చెప్పి, సంతోషమన్నారు. అధ్యక్షా, వారు సంతోషం వెలిబుచ్చినందుకు ప్రత్యేకంగా వారికి నా ధన్యవాదాలు. ఫెడరేషన్లకు ఈ సంవత్సరం రూ.89కోట్ల 56 లక్షలు పెడితే, బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌కు సుమారు వందకోట్ల రూపాయలకు పెంచడం జరిగింది. ఈ విధంగా వెల్ఫేర్ సెక్టార్‌లో పూర్తి స్థాయిలో నిధులను మంజూరు చేసుకునే ప్రయత్నం చేయడం జరిగింది.

అలాగే, నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెరుగుతోందని అన్నారు. ఇది తప్పదు అధ్యక్షా. ఈ రోజున నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెరగడమనేది అన్ని ప్రభుత్వాలలో కూడా జరుగుతుంది. అయితే, నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ దేనివలన పెరిగింది? ఎలా పెరిగిందంటే, రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగుల జీతభత్యాలు ఉంటాయి, వారికి సంబంధించిన పెన్షన్లు, గ్రాంట్సు, సబ్సిడీలు ఉంటాయి. అంతేగాక బియ్యం సబ్సిడీ, విద్యుత్ సబ్సిడీ కూడా ఇందులోనే ఉంది. అలాగే మన బారోయింగ్స్ గానీ, రీ పేమెంట్స్ గానీ, వాటి ఇంట్రెస్ట్ మొదలైనవన్నీ ఉంటాయి కావున నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ కొంత ఎక్కువగానే కనపడుతుంది. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ అంతా ఎక్కువ ఖర్చుకే సరిపోతుంది. దీనివలన పెద్దగా ఫలితం లేదనుకోవడం పొరపాటు. ఇది మానవ వనరుల అభివృద్ధికి ఈ నాన్‌ప్లాన్‌లో కూడా కొంత అభివృద్ధిని కేటాయించుకుని, అందులో కొంత భాగాన్ని అభివృద్ధికి కేటాయించుకోవడం జరుగుతుంది. అలాగే ఈ నాన్‌ప్లాన్ అనే దానిలో ఇప్పటికే రంగరాజన్ కమిటీ ఒకటి ఉంది. ఆ రంగరాజన్ కమిటీ మన రాష్ట్రంలో కూడా విచారించడం జరిగింది. వారికి కూడా మనం చెప్పాము. నాన్‌ప్లాన్, ప్లాన్ అనేటటువంటివి రెండు విభాగాలుగా వార్షిక పద్దులు లేకుండా, ఒకే సిస్టంలోకి తీసుకుంటే బాగుంటుందనే ఆలోచనను కూడా మనం చెప్పడం జరిగింది. ప్లాన్, నాన్‌ప్లాన్ అనేది రెండూ లేకుండా ఒకటిగానే తీసుకోమని చెప్పడం జరిగింది. అందుకు మేము కూడా సహకరిస్తామని చెప్పి రంగరాజన్ కమిటీకి సిఫారసు చేయడం జరిగింది.

అయితే, అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఈ బడ్జట్‌లో దాదాపు రూ.20,000కోట్లు, ఈ ఆదాయం ఎక్కడ నుండి వస్తుందనీ, అది ఎక్కడా చూపించలేదని, దీనిలోనే తెలిసిపోతోందని, క్రొత్తగా పన్నులు వేయబోతున్నారని వారు చెప్పడం జరిగింది. అధ్యక్షా, బడ్జెట్‌లోగానీ, బడ్జెట్‌కు సంబంధించిన ఎక్స్‌పెండిచర్‌లో గానీ, రూ.20,000 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం బారోయింగ్స్ ద్వారానూ, అప్పుల ద్వారాను తీసుకోవడానికి మాకు అవకాశం ఉంది. అందులో రూ.28,000 కోట్ల వరకూ మాకు పరిధి ఉంది. అందులో మేము కేవలం రూ.20,000 కోట్ల వరకే పెట్టుకుంటున్నాము. అవసరాన్నిబట్టి డబ్బు తెచ్చుకుంటున్నాం తప్ప, అప్పు ఇస్తున్నారు కదా అని మొత్తం తెచ్చి, ఇక్కడ పెట్టుకుని, గతంలో లాగా మేము దానిని వృధా చేసే పరిస్థితి మాకు లేదు.

అదేవిధంగా, పరిశ్రమలకు, ప్రోత్సాహకాలకు, సబ్సిడీలకు నిధులను పెంచడం జరిగింది. ఈ రోజు బడ్జెట్ ఎక్స్‌పెండిచర్ అంతా లెక్కలలోనే ఉంటుందని, దీనిని ఎక్కడా పూర్తి చేయడం లేదని చెప్పడం జరిగింది. దాదాపుగా అంతకు ముందు 5 సంవత్సరాలు గానీ, మేము అధికారంలోకి వచ్చిన తరువాత 5 సంవత్సరాలను గానీ చూసినట్లయితే, 2004-05లో 89 శాతం ఖర్చు పెట్టడం జరిగింది. ఇప్పుడు దానిని పెంచుకుంటూ వచ్చి, 2010-11కు 91 శాతానికి తెచ్చాము. 2011-12 మార్చి చివరి నాటికి బహుశా అది

92, 93 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నాము. ప్రతి సంవత్సరం కూడా బడ్జెట్‌లో వచ్చిన దానిని పూర్తిస్థాయిలో ఖర్చు చేయడానికి మెరుగైనటువంటి విధానాల ద్వారా తీసుకురావడం జరుగుతుంది.

సంక్షేమ రంగానికి సంబంధించి దాదాపు రూ.24,000 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. గ్రామీణాభివృద్ధిలో, వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సరైన ప్రాధాన్యత లేదని పెద్దలు చెప్పారు. అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ.5,891కోట్లు పెట్టాము. వ్యవసాయ రంగానికి సంబంధించి చాలామంది దృష్టి ఎలా ఉందంటే, వరి పైరు పెట్టుకోవడం, అందులో ధాన్యం గింజలు తెచ్చుకోవడం, లేదంటే, చెరకు, ప్రత్తి ఇలాంటివి చేసుకోవడం అనేది ఉంది.

*సా 6.20*

వ్యవసాయ రంగంలో ఫాం మెకనైజేషన్ అనే స్కీమునుతీసుకొని దానికి, పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నాము. రైతుకు మరింతగా ఖర్చులు తగ్గించే ప్రయత్నం చేస్తున్నాము. కేవలం ఒక్క వ్యవసాయ రంగం పైననే ఆధారపడకుండా అనుబంధ రంగాలైన మత్స్య పరిశ్రమ, పశువుల సంరక్షణ, కోళ్ళ పెంపకం, ఉద్యానవనాలు, సెరీకల్చర్ ఇలాంటి రంగాలన్నిటికీ నిధులు పెంచడం జరిగింది. ఆ విధంగా ప్రతీ అనుబంధ రంగాలనూ జోడించినట్లయితే, రైతులు ఒక సంవత్సరం ఒక పంటలో నష్టం జరిగినా, మరొకటి ఆధారం అవుతుందని, ఒక సమగ్రమైన అభివృద్ధిని, ఆర్థిక అభివృద్ధిని రైతులు సాధించాలంటే అనుబంధ రంగాలకు కూడా నిధులు కేటాయించాలనే ఉద్దేశ్యంతో, ఈ సంవత్సరం అనుబంధ రంగాలకు కూడా నిధులను ఎక్కువగా కేటాయించాము.

ఇరిగేషన్, గ్రామీణాభివృద్ధి నీటి సరఫరా వీటన్నిటికీ నిధులు కేటాయించడం జరిగింది. వ్యవసాయానికి ఒక్క బోరు వేస్తే 10 ఎకరాలకు నీళ్ళు పారతాయా, ఇది నిజమా? లేక పోతే ప్రభుత్వం ఏమైనా మ్యాజిక్ చేస్తుందా? అంటున్నారు. ఇందిరమ్మ 20 సూత్రాల ఆర్థిక ప్రణాళికలో భూమిలేని నిరుపేదకి బంజరు భూములను పంచి, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మిగులు భూములన్నింటినీ, భూమిలేని నిరు పేదలకు ఇవ్వాలని చేసిన ప్రయత్నంలో, నాటినుంచి నేటి వరకు కూడా లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచాము. గడిచిన ఏడు సంవత్సరాలలో దాదాపు 6 నుంచి 7 లక్షల ఎకరాలు మా ప్రభుత్వంలో 2004 వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు మేము కూడా పంచాము. కానీ ఒక్క విషయంలో మాత్రం వెనకబడ్డాము. పేదవానికి భూమి అయితే ఇచ్చాము కానీ అతను భూమి దున్నాడా లేదా చూడలేదు. నీటి సౌకర్యం వచ్చిందా లేదా, విత్తనం నాటే స్థోమత ఉన్నదా? లేదా చూడలేదు. ఇన్ని రకాలుగా మనం ఇచ్చిన భూమి నిరుపయోగం అయిపోతుంది. బీడు భూమి, బీడుగానే ఉంది, పేద వాడు పేద వానిలాగానే మిగిలిపోయాడు. రైతుగా మారడం లేదని, సమగ్ర ఆలోచన చేసిన ఈ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఈ కార్యక్రమంలో

భాగం చేసుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను వెచ్చించి, రెండింటిని సమన్వయం చేసి ఈ సంవత్సరం సుమారు 10 లక్షల ఎకరాలకి, రాబోయే రెండు సంవత్సరాలలో మరొక 10 లక్షల ఎకరాలకి దాదాపుగా 20 లక్షల ఎకరాలను సాగులోనికి తేవాలి అనుకున్నాము. కానీ వారికి ప్రత్యేకమైనటువంటి కాలువలో, ప్రాజెక్టులో వచ్చే అవకాశం లేదు కాబట్టి కేవలం భూగర్భ జలాల మీద ఆధార పడాలి, అందుకు బోర్లు, మోటర్లు వేసి, ఆ బోర్లకు, మోటార్లకు విద్యుత్ సరఫరా ఇప్పించి, భూమిలోని భూగర్భ జలం కూడా ఆ 10 ఎకరాలకి పూర్తిగా అందించలేదు కాబట్టే లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టం అనే అధునాతనమైన టెక్నాలజీని తీసుకువచ్చి, ఈ రోజు ఉద్యానవన పంటల ద్వారా కుటుంబాలు నిలదొక్కుకునే ప్రయత్నం ప్రారంభించాము అధ్యక్షా, ఇందిర జల ప్రభ పథకం ద్వారా. ఇది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. మా ఆలోచన 20 లక్షల ఎకరాలు ఇందిర జల ప్రభలో పేద, దళిత, గిరిజన, బలహీన, మైనారిటీ కుటుంబాల వారెవరైతే ఉన్నారో, వారికి మెరుగైన వ్యవసాయ విధానాన్ని అందించాలని ప్రయత్నం చేస్తున్నాము.

మానవ వనరుల అభివృద్ధికి – విద్యా, వైద్య, ఆరోగ్య రంగాల తోడ్పాటు అధ్యక్షా. ఈ విద్యారంగం గురించి ఒకటి చెప్పాలి సార్. ఎందుకంటే ప్రధానమైనటువంటి మానవ వనరుల అభివృద్ధికి విద్యారంగం ఎంత గానో తోడ్పడుతుంది. గతంలో యూనివర్సిటీలు ఉండేవి, వీటికి సరిగా గ్రాంట్స్ వచ్చేవి కాదు. వాటికి సక్రమంగా నిధుల విడుదల జరిగేది కాదు. అందుకనే యూనివర్సిటీలన్నిటినీ నాన్–ప్లాన్ సిస్టంలోకి తీసుకువచ్చి, ఖచ్చితంగా ప్రతి క్వార్టర్‌కి నిధులు విడుదల చేసే విధంగా కేటాయించుకున్నాము కాబట్టే విద్యారంగానికి ఇవాళ సుమారు రూ. 19,428 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. మరి మానవుని యొక్క ఆరోగ్యం, మంచి ఆరోగ్యం గల సమాజం ఉన్నప్పుడు ఈ రాష్ట్రం కూడా ఆరోగ్యంగా ఉంటుందని నమ్మినటువంటిది ఈ ప్రభుత్వం అధ్యక్షా. అందుకనే రాజీవ్ ఆరోగ్య శ్రీ కానీ, 104,108లు కానీ వీటన్నిటికీ నిధులు కేటాయించి, గతంలో అనేక సందర్భాలలో పెండింగులో ఉన్న బకాయిలన్నింటినీ పూర్తి చేసి సుమారు రూ. 5,890 కోట్లు ఇవాళ బడ్జెట్‌లో ప్రవేశ పెట్టి, అమోదం కోసం మీ ముందు పెట్టడం జరిగింది అధ్యక్షా. చాలా మంది సభ్యులు చాలా వివరాలు అడిగారు, ఆ వివరాలు చెప్పాలంటే చాలా సమయం పడుతుంది.

తరువాత, రాజధానికి సంబంధించి మన హైదరాబాదు నగరాన్ని తీసుకుంటే, ఇవాళ గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కేటాయింపు సరిగా లేదని ప్రస్తావన వచ్చింది. అందులో ఇవాళ ఓ.ఆర్.ఆర్ (అవుటర్ రింగు రోడ్డు)కి సుమారు రూ. 660 కోట్లు కేటాయించాము. హుస్సేన్‌సాగర్ లేక్ ప్రాజెక్టుకు సుమారు రూ. 144 కోట్లు, ఓ.ఆర్.ఆర్ ప్రాజెక్టులో ఇప్పటికే పూర్తి అయిన పనులకి (ప్రతి సంవత్సరం నిధులు చెల్లించడం) సుమారు రూ. 415 కోట్లు, గోదావరి జలాలను హైదరాబాదు నగరానికి తీసుకురావడానికి సుమారు రూ. 400 కోట్లు కేటాయించాము. హైదరాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ (హడ్‌కో) వేయి కోట్లు రుణం పొందటానికి ప్రభుత్వం అమోదం తెలిపింది. కృష్ణా ఫేజ్ 3 గురించి చెప్పారు. దీనికి మా ప్రభుత్వం ఇవాళ కట్టుబడి ఉంది.

ముఖ్యమంత్రిగారు ఆలోచన చేసి, ఫేజ్ 3 కృష్ణా ప్రాజెక్టుని హైదరాబాదు నగరానికి తీసుకురావడానికి ఆమోదం తెలిపారు. బడ్జట్‌లో నిధుల కేటాయింపు తక్కువగా ఉందని అభిప్రాయ పడ్డారు. ఒక టోకెన్ ప్రొవిజన్ పెట్టాలి కాబట్టి పెట్టాము. కృష్ణా ఫేజ్ 3 కి నిధులు సమకూర్చడానికి జె.బి.ఐ.సి, హడ్‌కో సంస్థలతో మాట్లాడుతున్నాము. బహుశా ఈ నెలలోనే అది ఒక కొలిక్కి వస్తుంది. ఏ సంస్థ నుంచి నిధులు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ కి ఇస్తారో నిర్ధారణ అయిన తరువాత, ఏ సంస్థ వారు అయినా జి.హెచ్.ఎం.సికో, హైదాబాద్ మెట్రోవాటర్ బోర్డుకో ఈ నిధులను అప్పుగా ఇస్తారు. తిరిగి చెల్లించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది. కాబట్టి వాటికి సమయానుకూలంగా, అవసరమైనపుడు నిధులను అధికంగా కేటాయించడం జరుగుతుంది. మెట్రో రైలు ప్రాజెక్టు మనకు వచ్చిన తరువాత మధ్యలో ఒకటి రెండు సంవత్సరాలు జాప్యం జరిగిన మాట వాస్తవం. భూసేకరణకి రాష్ట్ర ప్రభుత్వం నిధులను వెచ్చించాల్సిన కమిట్‌మెంట్ మనకుంది కాబట్టి, ఈ సంవత్సరం హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు సుమారు 500 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. ఎంఎంటిఎస్‌ని జి.హెచ్.ఎం.సి పరిధిలో నడుస్తుంది కాబట్టి ;సుమారు 25 కోట్ల రూపాయలను కేటాయించాము.

6.30pm

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి : అధ్యక్షా, భూ సేకరణకి రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించాల్సిన కమిట్‌మెంట్ మనకు ఉంది కాబట్టి. ఈ సంవత్సరం హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ. 500 కోట్లు మేము కెటాయించడమైనది. జి.హెచ్.ఎం.సి. పరిధిలో ఈ ఎం.ఎం.టి.ఎస్. నడుస్తుంది కాబట్టి, దానికి రూ.25 కోట్లు కేటాయించాము. అదేవిధంగా అదనంగా నిధులు కావాలని జి.ఎచ్.ఎం.సి. వస్తుంది. దానిని తరువాత చూస్తాము. ఈ రోజునున్నటువంటి వాటర్ సప్లై నెట్‌వర్క్‌కి నిధులు కావాలని అడిగితే, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ అంతా కూడా వాళ్లకు ఉన్నటువంటి వనరుల నుండి వారు అభివృద్ది చేసుకోవాలి. కాని అధనంగా నిదులు కావాలని అడిగితే ఈ యొక్క డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌కి రూ.50 కోట్లు కెటాయించడం జరిగింది. పెద్దలు చాలా మంది మాట్లాడారు. వారందిరికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, వారు చెప్పినటువంటి ప్రతి అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని, ఈ యొక్క పరిపాలనలో వాళ్ల సూచనలని, ఆలోచనలని భాగస్వాములని చేస్తు, దానికి అవసరమైన నిధులని విడుదల చేయడంలో గాని, ఎలాగైన రాష్ట్రంలో మంచి పరిపాలన అందించడంలో ఈ ప్రభుత్వం చిత్తశుద్దితో ఉంటుందనీ. ప్రత్యేకంగా కొన్ని శాఖల గురించి, కొన్ని అంశాల గురించి, కొన్ని ప్రత్యేకమైన ప్రాజెక్టుల గురించి గౌరవ సభ్యులు కోరారు. వాటి గురించి వారికి నేరుగా నేను ఉత్తరం ద్వారా తెలియజేస్తాను. దయచేసి ఈ రోజు జనరల్ బడ్జెట్ డిస్కషన్ కాబట్టి పెద్దలందరు పాల్గొని వారి సూచనలని, సలహాలని ఇచ్చినందుకు మరొక్కసారి పెద్దలందరికి ధన్యవాదాలు తెలియజేస్తు, శాసన మండలిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా, ఎలాంటి నిరసన లేకుండా ఈ యొక్క బడ్జెట్‌ని ఆమోదించాలని తమ ద్వారా గౌరవ ప్రతిపక్ష సోదరులని, మా పార్టీ నాయకులని, గౌరవ సభ్యులనందరినీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, మంత్రిగారు ఏమి నిరసనలు లేకుండా ఆమోదించమన్నారు. మేము కొన్ని కండీషన్స్ పెడతాము, ఆయన అంగీకరిస్తే, మేము ఆమోదిస్తాము. ఆమోదించక పోయినా, ఆమోదించబడక పోదు. నిజానికి బడ్జెట్ మీద సరియైనటువంటి చర్చలు చట్ట సభల్లో జరగట్లేదని. దీనికి పరిష్కార మార్గం ఏమిటంటే? లోక్‌సభలో, రాజ్యసభలో ఏవిధంగా నైతే స్టాడింగ్ కమిటీస్ ఉన్నాయో? ఆ స్టాండింగ్ కమిటీస్ తాలుకా పద్ధతిని మన చట్ట సభలో కూడా ప్రవేశ పెట్టవలసిన అవసరం ఉంది. గతంలో మేము ఇక్కడ కోరినప్పుడు, ముఖ్య మంత్రి రోశయ్య గారు స్టాండింగ్ కమిటీస్‌ని పరిశీలన చేయమని, స్టడీ కమిటీని వేశారు. ఛైర్మన్ గారి సారథ్యంలో స్టడీ కమిటీ వచ్చింది. మేమంతా ఢిల్లీ వెళ్లాం. ప్రధాన మంత్రిని కూడా కలిశాము. ప్రధాన మంత్రి గారు స్వయంగా చెప్పారు, నేను చెప్పానని చెప్పండి, నేను కూడా మాట్లాడుతాను మీ ముఖ్యమంత్రి గారితో, స్టాండింగ్ కమిటీస్ చాలా అవసరం. మీరు చెయ్యండి అని చెప్పడం జరిగింది. ఇటీవల మన ముఖ్య మంత్రి గారికి చెప్పినప్పుడు, దానిని పరిశీలన చేస్తానని చెప్పారు. ఈ స్టాండింగ్ కమిటీస్‌లో సుదీర్ఘమైనటువంటి చర్చ జరుగుతుంది. తొంభై మంది కూర్చునేటువంటి ఈ సభలో, ఇందులో ఇన్‌ట్రస్టు ఉన్నటువంటి వారు ఎంత మంది? ఒక సంవత్సరం పాటు దేశం తాలూకు, రాష్ట్రం తాలూకు ఆర్థిక స్థితి గతుల్ని డైరెక్షన్ ఇచ్చేటువంటి ఈ చర్చలో పాల్గొనేటువంటి ఇంట్రెస్ట్ ఎందుకు రావటం లేదనేటువంటిది మనము ఆలోచించాలి. కాబట్టి, మంత్రి గారికి చెబుతున్నాం, ఢిల్లీకి వెళ్లినప్పుడు, పార్లమెంటులో రామ చంద్రయ్య గారు మేము కలవడం కూడా జరిగింది. అసలు స్టాండింగ్ కమిటీస్‌ని ఇంట్రడ్యూస్ చేస్తే, కొంచెం డిపార్టుమెంటు వైజు స్టడీ చేయడం. అందులో ఇంట్రస్ట్ ఉన్నవారు దీనిని బాగా పరిశీలన చేసి, న్యాయమైనటువంటి సలహాలు, ప్రభుత్వానికి సహాయకారిగా ఉండడం అనేది జరుగుతుంది. ప్రధానంగా ఆర్థిక శాఖ మంత్రి గారికి అసిస్టెన్స్ ప్రాపర్‌గా ఇచ్చే దానికి అవకాశం ఉంటుంది కాబట్టి ముందుగా అధ్యక్షుల వారిని కోరుతున్నాను. రెండవది, బడ్జెట్ పెంచుకుంటూ పోయాము, లక్షా నలభై ఐదు వేల కోట్లు అని అంటున్నారు. గతంతో చూసినట్లయితే 2008-09 లో 24 శాతం కోత, 2009-10 లో 21 శాతం కోత, 2010-11లో చూసినట్లయితే 22 శాతం కోత, ఈ సంవత్సరం ఎలా ఉంటుందనేది చూడాలి. మనము ఊరికే బడ్జెట్ తాలూకూ వాల్యూమ్‌ని పెంచుకుంటూ పోతున్నాము, నిజమైనటువంటి రాబడి రావడం లేదు. ఆ రాబడి రావడం కోసమని మనము అనేకమైనటువంటి అడ్డతోవలలో వెళ్లేటువంటి పరిస్థితికి రావడం అనేటువంటిది జరుగుతుంది. బ రితెగించి కార్యక్రమాలు చేయడమనేటువంటిది జరుగుతుంది. ఇందులో చాలా స్పష్టంగా పన్నుల ద్వారా సమీకరిస్తామని చెప్పడం జరిగింది. మూడవది, 2003-04 లో, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో చూసినట్లయితే, పన్నుల తాలూకు రాబడి రూ.18,874 కోట్లు, వివిధ పన్నుల ద్వారా వచ్చేటువంటి రాబడి 2010-11 కి 73,264 కోట్లు. పన్నుల తాలూకు వచ్చేటువంటి రాబడిని, కాంగ్రెస్ ప్రభుత్వం విపరీతంగా పెంచడం జరిగింది. ఇప్పుడు కూడా గవర్నర్ గారి ప్రసంగంలో చాలా స్పష్టంగా చెప్పారు. ముఖ్య మంత్రి చెబుతూనే ఉన్నారు. తేనే టీగ మకరందాన్ని తీసుకునే విధంగా. కాని ఇప్పుడు తేనేటీగ లాగా కాకుండా కందిరీగ లాగా తయారయ్యారు వీరు. అందు చేత తేనటీగ కాదు, ఇది కందిరీగ

పరిపాలన. ప్రెస్టేజికి పోయి, ప్రజల మీద పన్నుల భారం వడ్డించేదిగా వస్తే ఇబ్బంది. బాగా వడ్డిస్తే మాకే మంచిది, నెక్ట్ ఇయర్ మేము గవర్నమెంటులోకి వస్తము. ప్రజా రంజకమైనటువంటి స్కీములు పెట్టేయడం, అనౌన్సు చేయడం బాగుంది. కాని ఎంత వరకు అమలు జరుపుతున్నాము అనేది కూడా చూడాలి. ఇందులో రైతులకు పావలా వడ్డీ ఋణాలు ఇచ్చామని చెప్పారు. ఇప్పుడది అసలు వడ్డీ లేనటువంటి ఋణాలు ఇస్తామని చెప్పడమనేటువంటిదని జరిగింది. కాని దాని మీద వైట్ పేపర్ ప్రింటు చేయండి, పావలా వడ్డి రైతులకు ఎంత వరకు చేశారు? మహిళలకి పావలా వడ్డీ ఎంత వరకు అమలు పరిచారు. ఈ పావలా వడ్డీ ఇంట్రడ్యూస్ చేసిన తరువాత 2008 నుండి పావలా వడ్డి ఋణాలు ఎంతెంత ఋణాలిచ్చారు, ఆ ఋణాల మీద ఎంతెంత పావలా వడ్డీ ఇచ్చారు? ఒక వైట్ పేపరు పబ్లిష్ చేసి, ఈ సభలో ప్రవేశ పెట్టండి డిటేల్డ్‌గా, అప్పుడు నమ్ముతాము. మాకున్నటువంటి ఇన్‌ఫర్మేషన్ ప్రకారం రైతులకు వన్ టెన్త్ కూడా వచ్చేటువంటి పరిస్థితి లేదు. అలాగే మహిళలకి కొంత మందికి వస్తున్నాయి తప్ప, మేజర్ గ్రూపులైనటువంటి డ్వాక్రా గ్రూపులకి రావడం లేదు. కాబట్టి మనము రైతులకి 2008 నుండి చూసుకున్నట్లయితే పావలా వడ్డి క్రింద 2008 నుండి రూ. 1 లక్షా 10 వేల కోట్లు పంట ఋణాలిచ్చారు మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం. అంటే లక్షా పది వేల కోట్ల రూపాయలు పంట ఋణాలు అంటే, దాని మీద రూ. 4,400 లక్షల కోట్ల ఋణం ప్రభుత్వం రాయితీ క్రింద ఇవ్వాలి. కాని ప్రభుత్వం రిలీజ్ చేసినటు వంటి డబ్బు రూ.300 కోట్లు మాత్రమే, అది కూడా మొన్న కొత్త ముఖ్య మంత్రి గారు వచ్చిన తరువాత. అంతకు ముందు అదీ లేదు. పథకాలు ప్రకటించారు తప్ప, గతంలో పథకాలకు డబ్బు రిలీజ్ చేసినటువంటి పాపాన పోలేదు. అది మొన్న ముఖ్య మంత్రి గారు కూడా చెప్పారు, పాత బకాయిలు తీర్చుకోవడానికే సరిపోతుంది నా బ్రతుకు అని. రెండవది మహిళలకి చూసినట్లయితే రూ. 10 వేల కోట్లకు అంచనా వేశారు.

6.40 p.m.

అంటే రెండింటికీ కలిపి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలంటే, ఆ స్కీము సక్సెస్‌ఫుల్‌గా జరగాలంటే మీరు ఇచ్చిన అంచనాల ప్రకారం రూ.3800కోట్లు కావాలి. కానీ మీరు రూ.1075కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. అందులో రకరకాల కండిషన్స్ పెట్టారు. మీరు సక్రమంగా వడ్డీ కట్టాలి, మీరు సక్రమంగా అసలు చెల్లించాలి, ఒక సంవత్సరం అయిన తర్వాత ఆ లెక్కలు, ఈ లెక్కలు చూసి అప్పుడు మీకు రీయింబర్స్‌మెంట్ చేస్తామంటున్నారు. అన్‌కండిషనల్‌గా, ఏ కండిషన్స్ పెట్టకుండా వడ్డీ లేని రుణాలు ఇచ్చే పరిస్థితికి మీరొస్తే, అప్పుడు మిమ్ములను నమ్మే పరిస్థితి ఉంటుంది, స్కీము ఇంప్లిమెంటేషన్ జరుగుతుంది. లేదంటే వాడుకునే వారు వాడుకుంటారు లేదంటే లేదు.

జలయజ్ఞం చాలా ఇంపార్టెంట్ సబ్జెక్ట్ . అందులో కేటాయింపులు చేస్తున్నామే గానీ ఖర్చు లేదు. 2009-10లో రూ.17వేల కోట్లు కేటాయిస్తే రూ.11వేల కోట్లు ఖర్చయింది 2010-11 లో రూ.15వేల కోట్లు కేటాయిస్తే రూ.10వేల కోట్లు మాత్రమే ఖర్చయింది. 2011-12లో రూ.15వేల కోట్లు కేటాయిస్తే

రూ.8400కోట్లు మాత్రమే ఖర్చయింది. ముఖ్యమంత్రిగారు మొన్న చెప్పారు, గతంలో ఖర్చు పెట్టలేక పోయాం కాబట్టే ఈసారి తగ్గిస్తున్నామని, అందుకే రూ.1511కోట్లు మాత్రమే కేటాయిస్తున్నామన్నారు. దాన్ని పెంచాలి, ఖర్చు పెట్టించాలి. ఖర్చు పెట్టలేకపోతున్నామనే నిస్సహాయ స్థితిలో మనం ఉండకూడదు. ఇదే సభలో మేము అనేక రకాలుగా పోరాటం చేస్తుంటే ఇరిగేషన్ మినిష్టర్, ఇంకొక మంత్రి గారు ... ప్రయారిటీస్ అంటున్నారు, అసలు మీ ప్రయారిటీస్ ఏమిటి? ఏ ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తి చేస్తారంటే .. ఇదిగో ప్రయారిటీ లిస్టు రేపు ఇస్తాం, రేపు సభలో సర్క్యులేటు చేస్తామంటున్నారు గానీ మరచిపోతున్నారు. లిస్టు ఇవ్వకుండానే సభ కాగానే వెళ్లిపోవడం ఆనవాయితీ అయిపోయింది. ఈసారైనా ఆ ప్రయారిటీ లిస్టులను సభ జరిగే సమయంలో ఇవ్వండి, మాకూ ఒక అవగాహన వస్తుంది . ఏ ప్రాజెక్టుకు ఎంత కేటాయిస్తున్నారు, ఎప్పుడు పూర్తి చేస్తారో క్లారిటీ ఇస్తే మేము ఒక అంచనాకు వస్తాం .

ఇక పవర్ విషయానికి వస్తే – మూడు రోజులు పవర్ కట్ అంటే మేము భరించలేమని పారిశ్రామికవేత్తలందరూ ఆందోళన చేసే పరిస్థితి వస్తోంది. గృహావసరాలకు కూడా పూర్తి స్థాయిలో ఇచ్చే పరిస్థితి లేదు. పల్లెటూర్లలో 8, 9గంటల పాటు కరెంటు పోయే పరిస్థితి వుంది. విద్యుత్ ఉత్పత్తిని పెంచవలసిన అవసరం వుంది. బయట నుంచి పవర్‌ను కొనలేమని ముఖ్యమంత్రిగారి ప్రకటన వచ్చింది, అదెంత వరకు నిజమో తెలియదు. బయట నుంచి కొనవలసిన అవసరం వుంది, ఖచ్చితంగా కొనాలని చెబుతున్నాం . ఇంతవరకు యావరేజ్‌గా 11300మెగావాట్ల ఉత్పత్తి ఉండడం జరిగింది. డిమాండ్ 12100మెగావాట్లుంది. ఇప్పటికే మనకు 800మెగావాట్ల షార్టేజ్ వుంది. రేపు 31లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు పెడితే, అవి గ్రౌండ్ అయితే వాటికి 8683మెగావాట్ల విద్యుత్ కావాలి. అసలు అంచనా వుందా, పొంతన వుందా? ఇన్ని వేల కోట్లు ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చు పెడుతున్నారు, వాటిని మెయిన్‌టెయిన్ చేయడానికి రేపు పవర్ లేదు, ఒకవేళ పవర్ వచ్చినప్పటికీ సంవత్సరానికి రూ.10వేలకోట్లు ఖర్చవుతుంది. సక్రమంగా ప్లాన్ చేసి వర్కవుట్ చేస్తే తప్ప దాన్ని అమలుపరచే పరిస్థితి వుండదు.

మద్యం మీద ఈరోజు ప్రజలు యాజిటేషన్‌కు రావడం జరిగింది. ఇప్పటికే మద్యం మీద రూ.18వేల కోట్లు సంపాదిస్తున్నారు. దానికి అదనంగా మద్యం మీద సంపాదించాలని ప్రయత్నం చేస్తే అది మంచిది కాదని నాతాలూకు అభిప్రాయం . మంత్రిగారూ, దీన్ని ఇంకా పెంచుకోవాలని ప్రయత్నం చేయడం సమంజం కాదేమో ! దాని మీద ఆధారపడడం మంచిది కాదని మా అభిప్రాయం . ఎక్కువ రేట్లతో ఆక్షన్ పాడారు కాబట్టే ఈ రకంగా జరుగుతోందని చెప్పారు. రేపు అంత మొత్తానికి ఆక్షన్‌లో పాడరు, రేపు మీ విధానం మార్చుకోవచ్చు, రేపు తగ్గే పరిస్థితి ఉంటుంది, రాబడి పెరిగే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో వుండదు.

ముఖ్యంగా సంక్షేమ కార్యక్రమాల విషయంలో పర్సంటేజీ ప్రకారం చూస్తే, మీరు తక్కువ పర్సంటేజీ కేటాయిస్తున్నారు, కోత వుంది . 2011-12కి సంబంధించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్

మెంటుకు రూ.3500కోట్లు కేటాయించారు, అందులో కేవలం రూ.1200కోట్లు మీరు రిలీజ్ చేశారు . 1/3వంతు రిలీజ్ చేశారు, 2/3వంతు రిలీజ్ చేయాలి. ఇప్పుడు మీరు కేటాయించిన డబ్బు 2011-12లో వున్న డ్యూస్ కే సరిపోతుంది, 2012-13లో ఫీజులు చెల్లించడానికి ఒక్క రూపాయి కూడా ఉండదు. కాబట్టి ఖచ్చితంగా మీరు అదనంగా మరో రూ.3500కోట్లు కేటాయిస్తే తప్ప రాబోయే సంవత్సరంలో ఫీజు రీయింబర్స్‌మెంటు చేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో వుండదు. మళ్లీ దాని మీద విద్యార్థులు ఆందోళన చేయడం, కాలేజీలు మూసేసే పరిస్థితి వస్తుంది. లోపాలుగా కనిపించినవి కొన్ని మాత్రమే చెప్పాం, వాటన్నింటినీ సవరించి, మేము మెన్షన్ చేసిన వాటిని పెంచుతాం అని మీరొక హామీ ఇస్తే మేము ఏకగ్రీవంగా దీన్ని ఆమోదించడానికి మాకు అభ్యంతరం లేదు.

శ్రీ జల్లి విల్సన్ ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, రామనారాయణరెడ్డి గారి బడ్జెటు, దాని వివరణ మీద మాకు కొన్ని అనుమానాలున్నాయి. ఈరోజు రాష్ట్రం మొత్తం మీద కరవు మండలాలను ప్రకటించారు. ఆ ప్రాంతాలలోని రైతులకు, కూలీలకు, చేతి వృత్తుల వారికి సహాయం చేయడానికి ప్రభుత్వం నుంచి నిర్థిష్టంగా ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే దానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయూత నిస్తుంది? రాబోయే కాలం వేసవి కాలం . పశుగ్రాసం, తాగునీటి సరఫరాలకు సంబంధించిన సమస్యలున్నాయి. కరువు మండలాల ప్రకటనకే పరిమితం గాకుండా దాని మీద నిర్థిష్టమైన చర్యలు తీసుకుంటామనే హామీ ఉండాలని కోరుతున్నాను.

రెండు – కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చుకుంటున్నాం, దాన్ని ఇతర రంగాలకు కూడా విస్తరించినట్లు చెప్పారు. కూలీలకు వలసలు, పస్తులు లేకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో తీసుకొచ్చిన పథకాన్ని సక్రమంగా అమలు చేసి కూలీలకు రెగ్యులర్‌గా ఉపాధి దొరికేలా , గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు అందులో జరిగేలా చర్యలు తీసుకోవాలి.

ఎలక్ట్రిసిటీ సరిగా లేక గ్రామాలలో, పట్టణాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లల్లో వుండే వారే గాకుండా ఈరోజు పరిశ్రమలు కూడా చాలా ఇబ్బందుల్లో వున్నాయి, ఆ సంగతి మనందరికీ తెలుసు . దాని వల్ల ఉత్పత్తి పోతోంది. కార్మికులకు ఉపాధి పోయే పరిస్థితి కనబడుతోంది. రాబోయే గడ్డు కాలాన్ని దృష్టిలో పెట్టుకుని, ముందు చూపుతో తగిన పద్ధతిని అవలంబిస్తూ, ప్రభుత్వం ఒక నిర్థిష్టమైన అంచనాకు రావలసిన అవసరం వుంది. చేతి వృత్తుల వారిని ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలి.

ఇంతకు ముందు మన యల్‌ఓపి గారు చెప్పారు. జలయజ్ఞంలో నిధులు ఖర్చు కావడం లేదనే విషయం మనకు అర్థమవుతోంది. వచ్చిన డబ్బులు బకాయిలు తీర్చడానికే సరిపోతున్నాయి. ప్రాధా

న్యత అని చెప్పుకుంటూ వెళుతున్నాం గానీ ఏది ప్రాధాన్యత అనే దాని మీద క్లారిటీ ఉండవలసిన అవ సరం వుంది.

సా.6.50

అధ్యక్షా, ఈ రోజు పోలవరం ప్రాజెక్ట్ విషయానికి వస్తే .. జనాలందరికీ కాలువలు చూపిస్తున్నారు. కట్టాల్సిన చోట ప్రాజెక్ట్ కట్టలేదు. దీనిని జాతీయ ప్రాజెక్ట్‌గా తీసుకుంటామని కేంద్రం చెప్పింది. అలాగే, ప్రాణహిత-చేవెళ్ల. ఇవ్వన్నీ మనం పూర్తి చేసుకోకపోతే ఇటువంటి సమస్యలన్నీ వస్తాయి. ఏది ప్రాధాన్యత, ఏది అవసరం, ఏది ఉపయోగపడుతుందనే వాటి మీద సవివరంగా తెలియజేయాలని కోరుతున్నాను. ప్రాజెక్టులపై ఒక నిర్ధిష్టమైన అంచనా ఉండాలనీ, అలాగే సరైన ఆలోచనకు ఆర్ధిక మంత్రి గారు వస్తేనే ఈ బడ్జెట్‌కు ప్రజామోదం, మా ఆమోదం కూడా ఉంటుందని తెలియజేస్తున్నాం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, బడ్జెట్‌కు సంబంధించిన విషయాలు ఇప్పటికే మాట్లాడాము. గత సంవత్సరం బడ్జెట్‌లోనే 22 శాతం ఖర్చు పెట్టలేదు. ఈ సంవత్సరం 14 శాతం బడ్జెట్‌ను అదనంగా పెంచామని మంత్రి గారు చెప్పారు. విద్యుత్తుకు కేటాయించిన నిధులు ఏ మూలకు సరిపోవు. ఆ నిధులను పెంచాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. కేటాయించిన డబ్బులు డిస్కంల పాత బాకీలకే పోతుందని ప్రభుత్వం ఇచ్చిన నివేదికలోనే ఉంది. డిస్కంలు ప్రజల మీద భారం వేయడానికి ఒక నివేదిక ఇచ్చారు. దానిని ఈ ప్రభుత్వం తిరస్కరించాలని మేము కోరుతున్నాము. మేము ప్రజల మీద పన్నులు వేయం అని సభలో ప్రకటించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అదే విధంగా, రైతాంగానికి విద్యుత్తు కోతలు లేకుండా 7 గంటలు నిరంతరాయంగా కరెంట్‌ను అందించి, రైతాంగాన్ని ఆదుకుంటామని ఈ సభలో ప్రకటించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అదే విధంగా, రెవెన్యూ లోటును పూడ్చుకోవడానికి ప్రజల మీద అదనపు పన్నులను వేయం, మమ్ములను నమ్మండని ఈ ప్రభుత్వం సభలో ప్రకటిస్తే నమ్మడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే పన్నులు పెంచుతారనే అభిప్రాయం ప్రజలలో కలగడానికి అవకాశం ఉంటుంది కాబట్టి పన్నులు పెంచబోమని స్పష్టంగా చెప్పాలి.

తరువాత, ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ నిధులకు చట్టబద్దత కల్పించి నిధులు ప్రక్కదారి పట్టకుండా ఖర్చు పెడతామని హామీ ఇవ్వాలి. దీనిని సంవత్సరాల తరబడి చెబుతున్నా ప్రభుత్వం ఈ నిధులను ప్రక్కదారి పట్టిస్తుంది. ఇప్పుడైనా సభకు హామీ ఇవ్వాలని కోరుతున్నాను. అనేక సంక్షేమ పథకాలకు కోతలు పెట్టకుండా ఖర్చు పెట్టాలని కోరుతున్నాను. ఇందిరమ్మ ఇళ్లు, కార్డులు, పెన్షన్లు, వికలాంగ

పెన్షన్లు రాని అర్హులైన వారు రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. అర్హులైన వారందరికీ ఈ సంక్షేమ పథకాలను అమలుచేస్తామని చెప్పాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాం.

అదే విధంగా, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, గౌరవ వేతనం పేరుతో లక్షలాది మంది ఉద్యోగాలు చేస్తున్న వారున్నారు. వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. వాళ్లందరినీ రెగ్యులరైజ్ చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని సభలో హామీ ఇవ్వాలని ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

కరవును ఎదుర్కొంటామని హామీ ఇవ్వాలని కోరుతున్నాను. కరవును ఈ ప్రభుత్వం ఎదుర్కొంటుందనే విశ్వాసం ప్రజలలో రావడం లేదు. ఎందుకంటే.. ఈ బడ్జెట్‌ను కాని, మంత్రులు చెప్పే మాటలను చూస్తే ఆ విధంగా అనిపిస్తుంది. రాష్ట్రంలో కరవు చాలా తీవ్రంగా ఉంది. కరవును తక్కువగా అంచనా వేయడానికి వీలు లేదు. అందుకని, కరవును సమగ్రంగా, సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజా న్యాయం చేస్తామని హామీ ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాం. నేను అడిగిన హామీలిస్తే తప్ప, ఈ బడ్జెట్‌ను ఆమోదించడమనేది సాధ్యమయ్యే పని కాదు. నేను అడిగినవాటికి ప్రభుత్వం హామీ ఇస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణరావు : అధ్యక్షా, తెలంగాణలో ఉపాధి లేక, ఉద్యోగాలు లేక వేలాది మంది గల్ఫ్ దేశాలకు పోతున్న విషయం అందరికీ తెలుసు. గల్ఫ్ దేశాలకు వెళ్లుతున్న వారిలో నూటికి తొంభై మంది తెలంగాణ ప్రాంత వాసులే. అయితే, అక్కడకు వెళ్లిన వారు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకొని చనిపోతున్నారు. వారిని ఆదుకునేందుకు కనీసం వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించాలనీ, వారికి ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కాని, ఈ బడ్జెట్‌లో అసలు అటువంటి ప్రస్తావన లేదు. వాళ్లు కష్టాలు పడుతున్నారు కాని పైసలైతే కేటాయించలేకపోతున్నాం, కష్టపడటం నిజమేనని గుర్తించినట్లు బడ్జెట్ ప్రసంగంలో లేదు. వాళ్ల కొరకు ఈ బడ్జెట్‌లో కొంతైనా కేటాయించడానికి అవకాశం ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మరొకటి, గల్ఫ్‌లో చనిపోతున్న వారి మృత దేహాలను ప్రభుత్వమే తీసుకువచ్చేందుకు ఏదైనా నిధిని ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తుందా? కేరళ నుండి గల్ఫ్‌కు పోయిన వాళ్లు ఎవరైనా చనిపోతే ఆ మృతదేహాన్ని తీసుకురావడం కొరకు కేరళ ప్రభుత్వం ఒక నిధిని, ఒక ఏజెన్సీని ఏర్పాటు చేసింది. అక్కడ ప్రభుత్వం తమ స్వంత ఖర్చుతో డెడ్‌బాడీస్‌ను ఇక్కడకు తీసుకువస్తుంది. కాని, మన రాష్ట్రంలో ఆ విధంగా జరగడం లేదు. వాళ్లు ఆర్థిక ఇబ్బందులతో చనిపోతున్నా, ఆ కుటుంబాల వాళ్లే ఆ మృత దేహాన్ని ప్రయాస పడి తీసుకురావలసి వస్తుంది. ఆ కుటుంబాల వాళ్లే తీసుకురావడానికి కొద్ది నెలల సమయం పడుతోంది. అందుకని, మన రాష్ట్రం నుండి గల్ఫ్ వెళ్లి అక్కడ చనిపోయిన వాళ్ల మృత దేహాలను ఇక్కడకు తీసుకురావడానికి ఒక నిధిని ఏర్పాటు చేసే అవకాశం ఏమైనా ఉందా? లేదా? అనేది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

చేనేత కార్మికులకు రుణ మాఫీ విషయానికి వస్తే.. 312కోట్ల రూపాయల చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా 29 కోట్ల రూపాయలు మాత్రమే మాఫీ చేయడం జరిగింది. మిగతావి ఈ సంవత్సరమైనా మాఫీ చేస్తారా అని మీ ద్వారా ఆర్థిక మంత్రి గారిని అడుగుతున్నాము.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు రెండు, మూడు వరాలు ఇవ్వాలని ఇంతకు ముందే చెప్పాను.

మొదటిది, రాష్ట్రంలో ఉన్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి జీవో నెం.3ను అమలు చేయడానికి వీలుగా నిధులను బడ్జెట్‌లో కేటాయిస్తారా? లేదా? రెండవది, విద్యా రంగానికి సంబంధించి.. యూనివర్శిటీ వాళ్లు అడిగిన బడ్జెట్‌ను కేటాయించి బయట వాళ్లు బిచ్చమెత్తుకొనే దానికి వీలు లేకుండా తగిన ఆర్థిక పరిపుష్టి కల్పించాలని కోరుతున్నాను. మూడవది, హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు భోజనానికి రోజుకు రూ.50లు కేటాయించాలి. ఆ రకమైన కేటాయింపులు బడ్జెట్‌లో చేస్తారా? లేదా? చెప్పమని కోరుతున్నాం.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, as we have seen, in this year's budget, the Government looked very determined, especially when it comes to the Sports budget. Our Hon'ble Chief Minister, being a sportsman, got it increased from Rs.20 crores to Rs.220 crores. I really feel that the Budget should have been increased a little bit more in bankable schemes implemented through Minorities Finance Corporation. From Rs.11 crores it has been increased to Rs.25 crores. We feel that this Budget should be increased more on this. With regard to Protection of Wakf Properties, previously Government has provided Rs.50 Lakhs and in this year it has increased by another Rs.20 Lakhs only. Therefore, we strongly feel that some additional Budget should be provided to this. Sir, the Biodiversity Summit is coming in this year. Some budget should be allocated specifically for this work to beautify the City because lot of people from all over the world are coming to Hyderabad and I think we should give a very good impression of our City and our State. So, I would like the Hon'ble Finance Minister to increase the budget in these three areas. At the end, I fully support and welcome the budget from my Party side.

7.00pm

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు హెల్త్ కార్డులు ఉగాదినుండి అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఎయిడెడ్ మునిసిపల్

ఉపాధ్యాయులను కూడా అందులో చేర్చాలని, దానికి తగ్గ బడ్జెట్‌ను ఈ రాష్ట్రప్రభుత్వం కేటాయించాలని కోరుతున్నాము. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పేద విద్యార్థులు లక్షమందిదాకా చదువుతున్నారు. మధ్యాహ్నభోజన పథకం పదవ తరగతి వరకే అమలు చేస్తున్నాము. కాలేజీ విద్యార్థులకు కూడా ఎక్స్‌టెండ్ చేయడానికి తగ్గ ఏర్పాటు చేయాలని, ఎయిడెడ్ విద్యా సంస్థలను రక్షించాలని , అందుకు తగ్గ బడ్జెట్‌ను కేటాయించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి దగ్గర నుండి మాదాకా, ఇంకా ఎంతో మంది ఎయిడెడ్ విద్యాసంస్థలలో చదువుకొని వచ్చినవారమే. నిధులు లేక, సరైన సదుపాయాలు లేక, ప్రభుత్వం నుండి స్పందనలేక ఎయిడెడ్ విద్యాసంస్థలు నిర్వీర్యం అవుతున్నాయి. కాబట్టి వాటిని కాపాడుకోవలసిన అవసరమున్నది. ఈ మధ్య అరకులో ఎమ్ఎల్ఏలు, ఎమ్ఎల్‌సీలు ట్రైనింగ్ అయిన సందర్భంలో అక్కడ ఎస్టీలకోసం ఉన్న డి.ఎడ్ ట్రైనింగ్ సెంటర్‌ను రీఓపెన్ చేస్తామని అన్నారు. దానికి తగ్గ బడ్జెట్ కేటాయించవలసిందిగా కోరుతున్నాము. గురుకుల విద్యాసంస్థలను ఒక యూనిట్‌గా తీసుకువచ్చి చేయాలని మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాము.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అనేక సూచనలు చేశారు. స్టాండింగ్ కమిటీల గురించి సభ్యులు చెప్పారు. గతంలో బిఏసిలో కూడా దీనిగురించి చర్చించడం జరిగింది. ఆ విషయంలో నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, ఛైర్మన్‌గారు, ఫ్లోర్ లీడర్స్ అందరితో మాట్లాడి ఒక ఆలోచన చేద్దాము. ఏసిడిపి నిధుల విషయమై గత సంవత్సరం నుండి కౌన్సిల్ మెంబర్లకు కూడా ఇవ్వడం జరుగుతోంది. అంతకుముందు అది కూడా లేదు. గత సంవత్సరం నుండి ఎమ్ఎల్‌సీలకు కూడా ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అసెంబ్లీలో ఏ విధంగా ఫాలో అవుతున్నామో అదే విధానాన్ని ఇక్కడ కూడా అనుసరిస్తున్నాము.

కరవు విషయంలో ప్రభుత్వం ఇప్పటికే జిల్లా కలెక్టర్లనుండి నివేదికలు తెప్పించుకోవడం జరిగింది. మేము కంటిజెన్సీ ప్లాన్ కూడా తయారు చేసుకుంటున్నాము. ఇప్పుడు అగ్రికల్చరల్ సీజన్ జరుగుతోంది. ఈ మార్చికి ముగుస్తుంది కాబట్టి, అయిన వెంటనే అక్కడ వ్యవసాయ కూలీలకు, పశుగ్రాసానికి, త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఏరకమైన చర్యలు తీసుకోవాలో, కంటిజెన్సీ ప్లాన్ ప్రకారం తప్పనిసరిగా జిల్లాకలెక్టర్ నివేదికలను బట్టి నిధులు విడుదల చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

ఆలయజ్ఞం గురించి సభ్యులు మాట్లాడారు. ప్రయారిటీ ప్రాజెక్టు వివరాలు ఓపెన్‌గా నెట్‌లోనే ఉన్నాయి. ఇవ్వమంటే నాకేమీ అభ్యంతరం లేదు. మొత్తం 86 ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో దాదాపు 46 ప్రాజెక్టులవరకూ ప్రయారిటైజ్ చేశారు. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో పూర్తయ్యే

ప్రాజెక్టులన్నింటికీ  ప్రతి సంవత్సరం నిధులు కేటాయించాలనేది ప్రభుత్వ ఉద్దేశం.  తప్పనిసరిగా లక్ష్యాలు సాధించే దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

విద్యుత్ విషయంలో –రూ.5,500కోట్ల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది. ఇది అనేక స్కీముల క్రింద ఎలక్ట్రిసిటీ డిస్కమ్స్ నుండి వచ్చేదానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సబ్సిడీని ఇవ్వడం జరుగుతోంది. రైతులకు రెండు విడతలలో 7గంటలు కరెంటు ఇవ్వడమనేది  జరుగుతోంది. ఈ సంవత్సరం పీక్ సమయంలో కొంత ఇబ్బంది కలిగిన మాట వాస్తవం. సింగరేణి కాలరీస్ లో సకలజనుల సమ్మె వల్ల కొంత ఇబ్బంది కలిగింది. మనం బయటనుండి బొగ్గును ట్రాన్స్‌పోర్టు చేసుకోవడానికి రైల్వే సమ్మె రావడం వంటి ఇబ్బందులు జరిగాయి. ఇవాళ మనం ఆ ఇబ్బందులను అధిగమించి తిరిగి మన యూనిట్లను సిస్టమైజ్ చేసి పవర్ సప్లైని  పెంచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము. రైతులకు, ప్రజలకు వీలైనంతవరకూ ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరాను చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నా ను.

గల్ఫ్ బాధితుల విషయంలో – నిన్న కూడా  శాసనసభలో బిజెపి సభ్యులు అడిగారు.  ఇక్కడ కూడా లక్ష్మణరావుగారు  అడిగారు. రెండు సంవత్సరాల క్రితం  మన రాష్ట్రంలో ఈ  ఇష్యూ వచ్చింది. కరీంనగర్, ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాలనుండి  ఉపాధికోసం చాలామంది వెళ్లడం, అక్కడ ఉపాధి దొరకక ఇబ్బంది పడడం, తరువాత వారు  ఇక్కడకు రావాలనుకుంటే ఏ విధంగా రావాలో తెలియని పరిస్థితులలో  రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నది.  మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు గారికి ఎన్.ఆర్.ఐ సబ్జెక్టును అప్పగించి చూడమనడం జరిగింది. వారు  ఇతర దేశాల అధికారులతో మాట్లాడి  బాధితులను ఇక్కడకు తీసుకువచ్చి వారికి ఉపాధిని కల్పించడం జరిగింది.  మృత దేహాలను  ప్రత్యేక విమానాలలో తీసుకురావడం జరిగింది. అందుకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఏమీ కేటాయించలేదా అనడం భావ్యం కాదు. బడ్జెట్‌లో  రూ.5కోట్లు నిధులు కేటాయించడమైనది. అవసరమనుకుంటే ఇంకా అదనంగా కేటాయిస్తాము. కేరళ రాష్ట్రంలో ఇచ్చారు అని అంటే ఆ రాష్ట్రంలో  దాదాపు 25 నుండి 30 శాతం ఎకానమీ విషయంలో  గల్ఫ్ దేశాలనుండి వచ్చే డబ్బు  ఆ రాష్ట్రంలోని ప్రభుత్వ బ్యాంకుల్లో, కోపరేటివ్ బ్యాంకుల్లో పెట్టడం జరుగుతోంది. మన రాష్ట్రంలో అలా కాదు కదా! మనవారు ఇక్కడ ఉపాధిలేక అక్కడకు వెడుతున్నారు. గతంలో మేము రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పరిశీలిస్తే, చాలామందికి పాస్‌పోర్టు, వీసాలు లేవు.  అందుకని ప్రత్యేకంగా ఎంబసీలతో మాట్లాడి మనం ప్రత్యేక విమానాలు ఏర్పాటుచేసి తీసుకువచ్చాము. కాబట్టి, ఇలాంటి విషయాలు ఉన్నప్పుడు ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, మంత్రిగారు మేము రైజ్ చేసిన  అంశాలమీద సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదు కాబట్టి, మేము ఈ బడ్జెట్‌పై ఏకీభవించలేకపోతున్నాము. కాబట్టి మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, ఈ బడ్జెట్‌పై మేము కూడా ఏకీభవించడం లేదు. కాబట్టి వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ(ఎమ్) సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, ఈ బడ్జెట్‌పై మా నిరసన వ్యక్తం చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

MR. DEPUTY CHAIRMAN: The House is adjourned to meet at 10.00 a.m., tomorrow.

(Then the House adjourned at 07.09 p.m., to meet again at 10.00 a.m., on Friday, the $02^{nd}$ March, 2012.)